Volume V

Book No. 3

10 th August, 1988
Wednesday
(19 Sravan, 1910 S E.)

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1. | ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు .... | 251 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు .... | 275 |
| 3. | సభా కార్యక్రమము .... | 279 |
| 4. | ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజాప్రాముఖ్యముగల విషయములు : | |
| | (1) తాటిపత్రిలో పోలీసులు శ్రీ టి. సుబ్బన్నను అరెస్టు చేయుటను గూర్చి : ... | 283 |
| | (2) కరీంనగర్ జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు శ్రీరాం సాగర్‌నుండి ఎత్తిపోతల పథకాలను గూర్చి : .... | 290 |
| | (3) మీరాలంమండి, సబ్జిమండి ప్రాంతాలలోని చెత్తను తొలగించుటను గూర్చి : .... | 298 |
| 5. | సభా సమక్షమునందు వుంచిన పత్రములు : .... | 305 |

[Continued on 3rd Cover]

Printed by the Director of Printing Govt., of A. P. Hyderabad
at Sri Venkateswara Press, on behalf of M/s. The N.P.A., Nellore.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ జి. నారాయణరావు |
| ఉప సభాపతి | : | శ్రీ ఏ. వి. సూర్యనారాయణరాజు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బషీరుద్దీన్ బాబుఖాన్ |
| | | శ్రీ ఏ. మహిపాల్ రెడ్డి |
| | | శ్రీ కె. వివేకానంద |
| | | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | | శ్రీ శివరావు షేట్కార్ |
| | | శ్రీ డి. చిన్నమల్లయ్య |
| కార్యదర్శి | : | శ్రీ ఇ. సదాశివరెడ్డి |
| సంయుక్త కార్యదర్శులు | | శ్రీ ఏ. వి. జి. కృష్ణమూర్తి |
| | | శ్రీ సి. వెంకటేశన్ |
| ఉప కార్యదర్శులు | | శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి |
| | | శ్రీ పి. వి. కె. ఎల్. ఎన్. వి. రాఘ |
| | | శ్రీ కె. ఆర్. గోపాల్ |
| సహాయ కార్యదర్శులు | | శ్రీ టి. మురళీధరరావు |
| | | శ్రీ వి. వి. భాస్కరరావు |
| | | శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి |
| | | శ్రీ బి. కె. రామారావు |
| | | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| | | శ్రీ ఏ. ఈశ్వరశాస్త్రి |
| | | శ్రీ పి. పద్మనాభన్ |
| | | శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి |
| | | శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ ఎం. హెచ్. కేశవరావు |

సభా సమక్షమునందు పెట్టిన పత్రములు :

(1) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సభ్యులుగా నమోదువేయుటకై ఉద్దేశించిన మార్గ దర్శక సూత్రాలు : .... 306

(2) జంటనగరాలలో కొన్ని బూటకపు సంస్థలు గల్ఫ్ దేశాలలో ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానంతో 1984 నుండి అమాయక ప్రజలను మోసం చేసినట్టి కేసుల వివరాలు : .... 309

(3) 1985-86, 1986-87, 1987-88 మరియు 1988-89 సం.ల. వార్షిక ప్రణాళిక వ్యయము మరియు ఖర్చుల వివరాలు : .... 311

ప్రభుత్వ బిల్లులు :

(1) 1988 హైదరాబాదు మహానగర నీటి సరఫరా (సిటీ రేట్లు మరియు సర్వీసుచార్జీల చెల్లుబాటు) బిల్లు : (ప్రవేశ పెట్టబడినది) .... 333

(2) 1988 ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు. (ప్రవేశ పెట్టబడినది) .... 333

(3) 1988 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల (రెండవ సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది) — 333

(4) 1887 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాలు (నాల్గవ సవరణ) బిల్లు : (1987 సం.పు 46 నెం.ఎల్.ఎ. బిల్లు) (కొనసాగించుటకు ప్రవేశ పెట్టబడినది) .... 334

8. హోం శాఖా మంత్రి ప్రకటన :
- నల్గొండ పట్టణంలో ఉద్రిక్త వాతావరణం గురించి : .... 334

9. సభా కార్యక్రమము : .... 338

10. 1988-89 సంవత్సరమునకు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెటు):
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్ధనలపై
అభ్యర్ధన నెం. XLV శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, పరిసరాలు.
అభ్యర్ధన నెం. XXXVII నీటి పారుదల. — 345

అభ్యర్థన నెం. XXXVIII చిన్నతరహా నీటిపారుదల.
అభ్యర్థన నెం. XXXIX విద్యుచ్ఛక్తి అభివృద్ధి .... 343

11. ఎక్సైజు శాఖామంత్రి ప్రకటన :
1988-89 సంవత్సరమునకు ఎక్సైజు విధానము : .... 369

12. 1988-89 సంవత్సరము ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెటు)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్ల కొరకు అభ్యర్థన
అభ్యర్థన నెం. XLV శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన, పరిసరాలు.
అభ్యర్థన నెం. XXXVII నీటి పారుదల.
అభ్యర్థన నెం. XXXVIII చిన్నతరహా నీటి పారుదల.
అభ్యర్థన నెం. XXXIX విద్యుచ్ఛక్తి అభివృద్ధి
(ఆమోదింపబడినవి) .... 371

13. చట్టబద్ధ తీర్మానం :
"1988, మే 18వ తేదిన గవర్నరు జారీచేసిన 1988,
ఆంధ్రప్రదేశ వినోదముల పన్ను (సవరణ) (ఆర్డినెన్సు)
1988 సం.పు ఆంధ్రప్రదేశ్ 8 నెం. (ఆర్డినెన్సు) ను
ఈ సభ నిరాకరిస్తున్నది." (నిరాకరింపబడినది) .... 42

14. ప్రభుత్వబిల్లు :
"1988, ఆంధ్రప్రదేశ వినోదముల పన్ను (సవరణ) బిల్లు
(1988 సం.పు 17 నెం. ఎల్. ఎ. బిల్లు)
(ఆమోదించబడినది) .... 42

15. సభాకార్యక్రమము .... 433

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

పదకొండవ సమావేశము - పధమూడవ రోజు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారము, 10 ఆగస్టు, 1988.

(సభ ఉదయం 8-30 గం. సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు — వ్రాగ్రూప సమాధానములు

## సరస్వతీ విద్యా సంస్థచే పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం కోసం నిధులు వసూలు

21—

*8865 సర్వశ్రీ ఎస్. వి. ఎల్. నరసింహరాజు (బొమ్మవాడ) బి. పండరి :- (జుక్కల్) విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) నిజామాబాద్‌లోని సరస్వతీ విద్యా సంస్థ యొక్క యాజమాన్య సంఘం, పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రానికి భవనాల నిర్మాణం కోసం లక్షలాది రూపాయలను వసూలు చేసిన విషయం వాస్తవమేనా :

(ఆ) అయినచో యింతవరకు వసూలు చేసిన మొత్తమెంత దానికై ఖర్చు చేసినదెంత?

విద్యాశాఖ మంత్రి ( శ్రీ పి. ఇంద్రారెడ్డి):-

(అ) అవునండి.

(ఆ) కలెక్టరు నివేదిక ప్రకారం, 20-4-1981 వ తేదిన రూ. 15 లక్షల విరాళం ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం జరిగింది.

శ్రీ బి. పండరి:- అధ్యక్షా, నిజామాబాదు సరస్వతీ విద్యాసంస్థ రూ. 40 లక్షలు విరాళాలు వసూలు చేశారు, అయితే ప్రభుత్వం యొక్క ఖాతాకు మాత్రం రు. 15 లక్షలు జమ చేశారు. మరొక రు. 20 లక్షలు పర్సనల్ ఖాతాకు పెట్టారు. కనుక దానిని రాబట్టడానికి సి బి.సి.ఐ.డి. తో ఎంక్వయిరీ చేయిస్తారా

---

*An astreick before the name indicate confoirmation by the member

శ్రీ ఎ మహిపాల్ రెడ్డి (ఆర్మూరు) :- ప్రజా విరాళాలను పోగు చేసిన ఈ సంస్థ వాటిని సద్వినియోగం చేయకుండా కేవలం రు. 15 లక్షలను మాత్రమే ప్రభుత్వ ఖాతాకు జమ చేసి రు. 25 లక్షలు "విండ్ అండ్ ఫాన్సీస్" కి వాడుకుంటున్నారు. కలెక్టరు గారు కూడా నివేదిక ఇచ్చారు. ప్రాసిక్యూషన్ చేయమన్నారు. దయచేసి ఇప్పుడు గల ఫండ్స్ ఫ్రీజ్ చేసి అపరేట్ చేయకుండా ఆదేశాలిస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- 1980 లో పి. జి. కేంద్రం స్థాపించాలని సరస్వతీ విద్యా సంస్థ వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాకపోతే దీనికి సంబంధించిన పి. జి. కేంద్రాన్ని తెరవాలనుకున్నపుడు, అక్కడ గల ఆనాటి గౌరవ సభ్యులు ప్రజల నుంచి సుమారు రు. 17 లక్షల 50 వేలు విరాళాలు వసూలు చేశారు. ఆ మేరకే ఆనాటి ముఖ్యమంత్రికి దరఖాస్తు పెట్టుకున్నారు. 15-1-1981 న ఈ సంస్థకు విజ్ఞప్తి మేరకు కలెక్టరు గారు ఒక సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టరు గారిని ఈ సంస్థకు గౌరవాధ్యక్షుడుగా ఉండాలని కోరితే వారు ఒప్పుకున్నారు. ఆనాటి సమావేశంలో స్వంత విరాళాలు రు. 17 లక్షల 50 వేలు మొత్తంతో ఓపన్ చేయాలని, దానికి సంబంధించిన పి. జి. కేంద్రాన్ని ప్రోత్సహిస్తూ, గిరిరాజ్ విద్యా సమితి వారు తాత్కాలికంగా వసతి ఏర్పాటు చేయాలని తీర్మానం అయింది. రు. 17 లక్షల 50 వేలు జమ చేయకుండా, రు. 15 లక్షలే ప్రభుత్వ ఖాతాకు జమ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం పి. జి. సెంటరును ప్రయివేటు యాజమాన్యానికి యివ్వకుండా ప్రభుత్వ పరిధిలో నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. కాకపోతే పండరి గారు, మహిపాల్ రెడ్డిగారు విరాళాలు రు. 40 లక్షలన్నారు. దీని విషయంలో విద్యాశాఖ ద్వారా అవసరమైన విచారణ చేసి విద్యాశాఖ పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. పండరి:- రు. 40 లక్షలు సుమారుగా విరాళాల రూపంలో వసూలు చేశారు పర్సనల్ బిజినెస్‌లు పెట్టుకుంటున్నారు. జార్స్ కాటన్ మిల్స్ నడుపుకుంటున్నారు కనుక సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేస్తే బాగుంటుంది. మేనేజింగ్ కమిటీ సభ్యుల పేర్లు చెబుతారా?

మిస్టర్ : స్పీకర్ ఆ వివరాలు ఇప్పుడెందుకు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- చర్య తీసుకుంటాము. విచారణ చేయించడం జరుగుతుంది. ఏ స్థాయిలో వారైనా సరే, వారిపై చర్యలు తీసుకుంటాము. సభాముఖంగా హామీ ఇస్తున్నాను.

(ఇంటరప్షన్)

ముందు విచారణ చేయాల కదా?

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి:- కలెక్టరు గారు విచారణ చేశారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అయితే రిపోర్టు తెప్పించి, వాస్తవాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటాము. అవసరం అయితే సొసైటి.......

శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి:- ఆ సొసైటీ ఇప్పుడు పని చేయడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్):- సభ్యులు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ అంటున్నారు. ఒప్పుకుంటే సరిపోతుంది కదా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- సి.బి.సి.ఐ డి. ఎంక్వయిరీకి వెనుకాడేది లేదు.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి (మలక్ పేట):- మంత్రి గారు ఒప్పుకున్నారు. సంతోషం. ఎందుకు ఇట్లా కలెక్ట్ చేశారు. కలెక్టరును ఇన్వాల్వ్ చేసి, మిస్‌యూజ్ చేసే అవసరం ఏమొచ్చింది? వెంటనే ఆ ఎవరెంట్ ఆపరేట్ చేయకుండా, సీజ్ చేయాలి. అవసరమైతే ఎంక్వయిరీ చేస్తాము. అవసరమైతే చర్య తీసుకుంటాము అనే రకంగా సమాధానాలు చెప్పరాదు. అవసరమైతే సభకు ప్రశ్న వస్తుంది. కనుక వెంటనే ఆ రిపోర్టు తెప్పించి, ఎకౌంట్సు సీజ్ చేసి, మిస్‌ఎప్రాప్రియేషన్ ఉంటే పర్సనల్ ప్రాపర్టీస్‌ని వెంటనే జప్తు చేస్తామని ముఖ్యమంత్రి గారు హామి ఇవ్వాలి. లేకపోతే పుట్టగొడుగుల వలె ఇటువంటి సంస్థలు వచ్చి, ప్రజలను మోసం చేస్తాయి.

ముఖ్యమంత్రి (ఎన్. టి. రామారావు):- అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు అడిగారు సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ చేయాలంటే, ముఖ్యమంత్రిగారు ఆమోదించారు. సభ్యులు అనుమానించనవసరం లేదు. సి.బి.సి.ఐ.డి. చే ఎంక్వయిరీ చేయించబడుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల):- సి.బి . సి. ఐ. డి. వేయడానికి నాన్-అఫీషియల్స్ మీద జ్యుడీషియల్ కంట్రోల్ లేదు.

మిస్టర్ స్పీకర్ :- క్రిమినల్ కేసులకేమిటి? అఫీషియల్స్‌కి కాని నాన్ ఆఫిషయల్స్‌కి కాని పెట్టవచ్చు.

## రామగుండం 'ఎ' తాప విద్యుత్ కేంద్ర నుండి ఫ్లైయాష్ రవాణా

122—

*9526 సర్వశ్రీ ఎస్. వేణుగోపాలాచారి, (నిర్మల్) పి. సుబ్బయ్య (పలమనేరు), కె. సత్యనారాయణ, (ఇబ్రహీం పట్నం), కె. ఎర్రన్నాయుడు

(హరిశ్చంద్రాపురం), కె. వివేకానంద (గోపాలపురం), జి. ఎస్. ఎస్. శివాజి (సోంపేట), విద్యుచ్ఛక్తి శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రామగుండం "ఏ" తాప విద్యుత్ కేంద్రం నిల్వ చేసిన 50-60 లారీ లోడుల ఫ్లై యాష్‌ను కొందరు కాంట్రాక్టర్లు షోలాపూర్, పర్భని, నాందేడ్ లకు రవాణా చేస్తూ కోట్లాది రూపాయలు సంపాదించుచున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో, విద్యుచ్ఛక్తి మండలికి పెద్ద మొత్తంలో సొమ్ము వచ్చునట్లుగా చేయుటకై ఫ్లైయాష్‌ను వేలం వేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి (శ్రీ ఎన్. రాజారెడ్డి) :-

(అ) లేదండి. కాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి నుండి కొనుగోలు చేసిన కొంత బూడిదను కొంతమంది కాంట్రాక్టర్లు రవాణా చేశారు.

(ఆ) బహిరంగ టెండర్లను పిలువుట ద్వారా ఎప్పటికప్పుడు బూడిదను అమ్మివేయడం జరుగుతున్నది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :- అధ్యక్షా, రామగుండం "ఎ" థర్మల్ పవర్ స్టేషన్‌ను ఎప్పుడు క్లోజ్ చేశారు. ప్రారంభించబడిన తరువాత క్లోజ్ చేసేవరకు బొగ్గు ద్వారా పవర్ స్టేషన్ పని చేస్తుంది కనుక ఎంత మేరకు బూడిద ఉత్పత్తి అయింది? ఓపెన్ టెండర్ల ద్వారా ఇంత వరకూ అమ్మగా వచ్చిన మొత్తం ఎంత? ఎన్ని టన్నుల బూడిద ఇంకా ఆ పరిసరాలలో ఉంది? దేవేంద్ర గౌడు 1987 లో టెండరు వేసిన మాట వాస్తవమా? ఒకవేళ ఆ టెండర్ కన్‌ఫర్మ్ అయితే ఆరు మాసాల వరకు వర్క్ ఆర్డర్ ఎందుకు ఇవ్వలేదు? ఆర్డర్ ఇచ్చే లోపుగా విద్యుచ్ఛక్తి శాఖ తాలూకు బూడిదలో కొంత అంతకు ముందే రవాణా చేసి, స్వంత ఆస్తులకు తరలించి ఆ సొమ్ము విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎన్. రాజారెడ్డి :- పవర్ "ఎ" స్టేషన్ 1957 లో కమిషన్ అయింది. 1984 లో క్లోజ్ అయింది. బూడిదను ఓపెన్ టెండర్ల ద్వారా అమ్మడం జరిగింది. అప్పటి నుండి 14 మంది కాంట్రాక్టర్లు ఇప్పటి వరకు టెండర్లు తీసుకున్నారు. ఆఖరి కంట్రాక్టరు హరిజన్ కో ఆపరేటివ్ సొసైటీ, వరంగల్ వారు మాగ్జిమం ధర పెట్టారు. రు. 125.55 అంతకు ముందు చేసిన కంట్రాక్టర్లు మాగ్జిమం రు. 51 పెట్టారు. 1962 నుంచి రు. 6 తో ప్రారంభించి 1984 వరకు రు. 51 కి వచ్చి, 1988 లో మాత్రం రు. 125-55కి పెరిగింది. ఆ ప్రకారం కంట్రాక్టు అమలులో ఉంది.

# విశాఖపట్నంలో సముద్ర సంబంధ విషయాల సాంకేతిక సంస్థ

123—

*8478 సర్వశ్రీ జి.ఎస్.ఎస్. శివాజి, కె. ఎర్రన్నాయుడు :- పశు సంవర్ధక మరియు మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విశాఖపట్నంలో సముద్ర సంబంధ విషయాల సాంకేతిక సంస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా?

(ఆ) అయినచో, వాటివివరములేవి?

పశు సంవర్థక, మత్స్య శాఖా మంత్రి (శ్రీ రెడ్డి సత్యనారాయణ):

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

8-40 శ్రీ జి. శ్యాంసుందర శివాజి :- అధ్యక్షా, ఈ మెరైన్ టెక్నాలజికిసంబందించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిందా? లేదా? కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో గల మెరైన్ టెక్నాలజికి సంబంధించిన డిపార్టుమెంట్ కాని వాటి తాలూకు బ్రాంచిలు కాని మన రాష్ట్రంలో ఉన్నాయా, ఉంటే ఎక్కడ ఉన్నాయి? వివరాలు చెపుతారా?

శ్రీ రెడ్డి సత్యనారాయణ :- ఇటీవల సెంట్రల్ ఎక్స్పర్ట్స్ కమిటీ వచ్చింది. సి.ఐ.బి.ఎ. హెడ్ అఫీసు మద్రాసులో ఉంది. విశాఖపట్టణంలో ఇండిపెండెంట్‌గా పెట్టడానికి స్థలం కోరారు. 17 ఏకరాలను భూమిగా ఇవ్వడానికి అవసరమయితే అదనంగా భూమిఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే ఆమోదించారు. కనుక వారు నిర్ణయించుకొనవలసిన అవసరం ఉంది. ఈ సంస్థ అనుబంధ సంస్థలను గురించి అడిగారు. 7, 8 సంస్థలున్నాయి. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చి ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూషన్ బ్రాంచెస్ ఉన్నాయి. సి.ఐ.ఎఫ్.ఆర్.ఐ. బ్రాంచి ఉంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ బ్రాంచి ఉంది. అంతే కాకుండా ముఖ్యంగా సి.ఐ.బి.ఎ. బ్రాంచి ఇక్కడకు రావాలని ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తోంది.

## కేంద్ర చిట్ ఫండ్ చట్టాన్ని రాష్ట్రమునకు విస్తరింపజేయుట

124—

*9129 శ్రీ సి.హెచ్. జయరాం బాబు (గుంటూరు-2) .- ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్రంలో కేంద్ర చిట్ ఫండ్ చట్టాన్ని అమలు చేయటానికి యేదైన ప్రతిపాదన కలదా ?

(ఆ) లేనిచో, అందుకు కారణాలేమి ?

(ఇ) దానిని అమలు చేయుటవలన రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మేరకు డిపాజిట్లు వచ్చును ?

ముఖ్యమంత్రి తరపున ఆర్థికశాఖమంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్)

(అ) అవునండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ చట్టాన్ని అమలులోకి తెస్తేతప్ప ఎంత మొత్తం మేర డిపాజిట్లు పొందేది అంచనా కట్టడానికి వీలుకాదు.

శ్రీ సి హెచ్. జయరాంబాబు :- అధ్యక్షా, ఈ చిట్ ఫండ్ కంపెనీల విషయంలో సభ్యులు అందరూ ఎంతో ఆందోళన చేశారు మీకూ తెలిసినదే. ప్రతి గ్రామంలోను. పట్టణంలోనూ అన్ రిజిస్టర్డ్ కంపెనీలు పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారు. రిజిస్టర్డ్ సంస్థలు కూడా-లియో, సుదర్శన్ వంటివి బోర్డులు త్రిప్పేసి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారు. దీనికి సెంట్రల్ యాక్టు ఉంది. దాని ప్రకారంగా ఇక్కడ కూడా యాక్టును అమలు చేస్తే డిపాజిట్ కొంత గవర్నమెంటు వద్ద ఉంటుంది కనుక తద్వారా ప్రజల సొమ్ముకు హామీ ఉంటుంది. 1984 లో కౌన్సిల్‌లో హవుస్ కమిటీ వేశారు. శ్రీ పి. నర్సారెడ్డిగారు అధ్యక్షులు అప్పటినుంచి ఇప్పటివరకు ఆ రికమెండేషన్లని ఏవైనా ప్రభుత్వం అమలు చేసిందా చేయకపోతే కారణాలు ఏమిటి

శ్రీ పి. మహేంద్రనాథ్ :- సెంట్రల్ యాక్టు మన రాష్ట్రంలో అమలు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందని ప్రభుత్వం అంగీకరించింది. హౌస్ కమిటీ రిపోర్టులో సిఫార్సు చేశారు. ఆ సిఫార్సులను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. వారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా డ్రాఫ్ట్ రూల్స్ పంపారు. ఈ హవుస్ కమిటీ సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని, కొన్ని

సవరణలు చేసి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు పంపాము. వారి ఆమోదము వచ్చిన వెంటనే ఈ శాసనాన్ని మన రాష్ట్రంలో కూడా తెచ్చి, నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర (హిమయత్ నగర్) :- రాష్ట్రంలో రిజిస్టర్డ్ చిట్ ఫండ్స్ కంపెనీలు ఎన్ని అన్ రిజిస్టర్డ్ కంపెనీలు ఏమయినా ప్రభుత్వ దృష్టికి వచ్చాయా ప్రజల సొమ్మును చిట్ ఫండ్స్ పేరుతో ఇంతవరకూ రాష్ట్రంలో కొల్లగొట్టిన కంపెనీలెన్ని వివరాలు చెబుతారా ఈ ప్రశ్న వేసిదాదాపు 7, 8 మాసాలయింది. రిజర్వ్ బ్యాంకుకి పంపమన్నారు. ఎప్పుడు హవుస్ కమిటీ రికమండేషన్స్ ఏమిటి 1984 నుంచి 88 వరకు వాటిని తీయకుండా ఉన్నారా ఈ ప్రశ్న వేసిన తరువాత పంపారా వేయకముందా

8.50 శ్రీ పి. మహేంద్రనాథ్ :- 20 సంస్థల పట్ల ఫిర్యాదులు వచ్చాయి. రెండిటి క్రింద చర్య తీసుకొని వైండప్ చెయ్యాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :- నేను వేసిన నాలుగు ప్రశ్నలకు సమాధానం రాలేదు. రాష్ట్రంలో ఎన్ని రిజిస్టర్డు కంపెనీలు ఏన్ని? అన్ రిజిష్టర్డు కంపెనీలు ఫ్రాడ్ చేసినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది? అన్ రిజిస్టర్డు కంపెనీలెన్ని? ఎంతసొమ్ము పోయింది? ఆ సొమ్ము తిరిగి ఆయా బాధితులకు చెల్లించేందుకు ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుందా?

మిస్టర్ స్పీకర్ :- ఇది సింపుల్ ప్రశ్న. సెంట్రల్ చిట్ ఫండ్స్ యాక్టుని—

శ్రీ ఏ. నరేంద్ర :- సప్లిమెంటరీస్ ఉత్పన్నం అవుతాయి కదా? అదీ గాక వారు సమాధానం చెప్పిన దానిని బట్టి సప్లిమెంటరీస్ ఉంటాయి.
ఆయినా రిజిస్టర్డు కంపెనీలు ఎన్ని అనే వివరం ప్రభుత్వం వద్ద ఉండదా? లేదంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ : సెంట్రల్ చిట్ ఫండ్స్ యాక్టు ఇంప్లిమెంట్ చేయకపోవడానికి కారణం ఏమిటని అడిగారు.

శ్రీ ఎ. నరేంద్ర :- అమలు చేయాలనే సూచన హవుస్ కమిటి చేసింది. దానిని దృష్టిలో పెట్టుకుని చేశారు. అందరికి తెలుసు. కౌన్సిల్‌లో పెద్ద రభస అయింది.

మిస్టర్ స్పీకర్ :- ఏన్నోసార్లు చర్చించడం జరిగింది.

శ్రీ ఏ. నరేంద్ర :- ఆనాటి నుంచి ఇప్పటివరకు సమాధానం లేదు.

రెండిటిమీద చర్య తీసుకున్నట్లు చెప్పారు. రెండిటిమీద మాత్రమే చర్య తీసుకోవడానికి కారణం ఏమిటి? మిగతావి ఫ్రాడ్ చేయలేదా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- ఆంధ్రప్రదేశ్‌లో 3,170 సంస్థలున్నాయి. అందులో 3,150 పంక్షన్ చేస్తున్నాయి. 20 సంస్థలు డీఫంక్టు అయినవి. వాటి గురించే అభ్యంతరాలు, ఫిర్యాదులు వచ్చినాయి. వాటిగురించి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది.

శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు-1) :- లియో చిట్ ఫండ్ లాంటి సంస్థలు కొన్ని లక్షల రూపాయలు ప్రజల సొమ్ము తీసుకొని ఐ.పి. ప్రకటించడం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఆ సంస్థలు ప్రజలకువున్న బాకీలను ఇప్పించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొంటున్నది మొత్తంగా ఈ చిట్ ఫండ్స్ ప్రజలను మోసం చేస్తున్నాయి. కాబట్టి ఈ చిట్‌ఫండ్ కంపెనీలను, ఫైనాన్స్ కంపెనీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం కోసం ఏమైనా ఆలోచన వున్నదా

శ్రీ పి. మహేంద్రనాథ్ :- మనరాష్ట్రంలో ఈ చిట్‌ఫండ్ యాక్టు అనుసరించి దీని నిర్వాహకులు చిట్ అమౌంట్‌లో సగము డిపాజిట్ చేయమని మాత్రం ఆదేశం వుంది. ఆ మేరకు చేస్తున్నారు. మిగతా సగానికి సెక్యూరిటీ లేనందు వలన ఇబ్బందులు వస్తున్నాయి. కనుకనే ఇప్పుడు సెంట్రల్ యాక్టులో మొత్తం చిట్ అమౌంట్‌కు సరిపోయినంత మొత్తం డిపాజిట్ చేయాలని ఆదేశం వుంది. దానివల్ల రక్షణ కలుగుతుందని సెంట్రల్ యాక్టును రాష్ట్రంలో ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ మహమ్మద్ జానీ :- లియో చిట్‌ఫండ్ లాంటి సంస్థలు లక్షలాది రూపాయలు ప్రజలు ఎగగొట్టారు. ఆ డబ్బులు ఇప్పించడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకొంటున్నదా అని అడిగిన దానికి సమాధానం రాలేదు. నేను స్పెసిఫిక్‌గా సంస్థ పేరు కూడా చెప్పాను.

మిస్టర్ స్పీకర్ :- ఏదో సంస్థ పేరు చెప్పినారంట. దానిగురించి చెప్పండి

శ్రీ పి. మహేంద్రనాథ్ :- నేను ఇంతవరకు మనవిచేశాను. 20 సంస్థల గురించి ఫిర్యాదులు అందినవి, చర్యలు తీసుకొంటున్నాము. అవి డీఫంక్టు అయినవి.

మిస్టర్ స్పీకర్ :- స్పెసిఫిక్‌గా వారు సంస్థ పేరు చెబుతున్నారు. దాని విషయం చెప్పండి. ఏ సంస్థ అది.

శ్రీ మహమ్మద్ జానీ :- లియో చిట్‌ఫండ్ అనే సంస్థ లక్షలాది రూపాయల ప్రజల సొమ్ము ఎగ్గొట్టింది. ఆ సొమ్మును తిరిగి వారికి ఇప్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదా? ఈ విధంగా ప్రజలను మోసం చేస్తున్న ఆ మొత్తం సంస్థలను గవర్నమెంట్ టేకోవర్ చేసుకొంటుందా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :-సెంట్రల్ యాక్టు ఇక్కడ ఎన్‌ఫోర్సు అయిన తరువాత ఏ, ఏ చర్యలు తీసుకోడానికి వీలు వుంటుందో అవి తీసుకోవడం జరుగుతుంది. ఇప్పుడున్న యాక్టులో అలాంటి అవకాశాలు ఏమీ లేవు.

శ్రీ మహమ్మద్ జానీ :- మరి ఏవిధంగా చేయదలచుకున్నారు?

శ్రీ పి మహేంద్రనాథ్ :- ఇతర శాసనాల క్రింద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. హౌస్ కమిటీ చేసిన సిఫార్సుల ప్రకారము తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :- మంత్రిగారు చిట్‌ఫండ్ల సంఖ్య ఎన్ని డీఫంక్టు అయినవి చెప్పారు. హౌస్ కమిటీ సంగతి కూడా చెప్పారు. కోటి రూపాయలకు మించి టర్నోవర్ వున్న చిట్‌ఫండ్ కంపెనీలు రాష్ట్రంలో వున్నవి ఎన్ని ఎన్ని? చిట్‌ఫండ్ కంపెనీలపై ఇన్‌కం టాక్సు వారు రెయిడ్ చేసి వాళ్ళ రికార్డ్సు సీజ్ చేసి వారి మీద చర్యలు తీసుకోవడం జరిగింది అంతేగాక హవుస్ కమిటీ నిర్ణయం లోపల ఈ ప్రభుత్వమునే ఒక చిట్‌ఫండ్ నడపమని ఏమయినా సలహాలు యివ్వడం జరిగిందా

శ్రీ పి. మహేంద్రనాథ్ :- అధ్యక్షా, ప్రధానంగా 861 సంస్థలు వున్నట్లు మన హవుస్ కమిటీ వారు గుర్తించారు. అందులో వారు 13 కోట్ల 24 లక్షల 98 వేల 990 రూపాయలు పెట్టుబడిగా సర్క్యులేషన్ మనీ 448 కోట్ల 81 లక్షల 33 వేల 240 రూపాయలు వుంటుందని తెలియజేశారు.

Mr. SPEAKER : Before you give that information, do you have any information. ఒక కోటి రూపాయలకన్నా మించి ఆపరేట్ చేసున్న చిట్‌ఫండ్ కంపెనీల లిస్ట్ ఏమయినా వున్నదా వాటి పేర్లు వున్నాయా

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఇన్‌కమ్ టాక్సు వారు కొన్ని చిట్‌ఫండ్సు కంపెనీల మీద రెయిడ్ చేశారండి?

మిస్టర్ స్పీకర్ :- ఇన్‌కమ్‌టాక్సు రెయిడ్ చేస్తే, మరి దాని ఇన్‌ఫర్మేషన్ మీ దగ్గర వున్నదా?

SRI D.K. SAMARASIMHA REDDY :- There is a House Committee Report which gives all the information.

ఆ సమాచారం సభముందు పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్ :- రిపోర్ట్ వచ్చిన తరువాత పెట్టాలి గదా, రాలేదా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :- దానికి సంబంధించి ప్రత్యేకంగా సమాచారం లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- హవుస్ కమిటీ రిపోర్టు సంగతి వేరే. అది వచ్చిన తరువాత పెట్టమనండి. కోటి రూపాయలకు మించి టర్నోవర్ వున్న చిట్ ఫండ్ కంపెనీలు ఎన్ని? అనే దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. ఆ కంపెనీలు ఎన్ని వున్నవి, ఎన్ని కంపెనీల మీద ఇన్‌కన్‌టాక్స్ వాళ్ళు రెయిడ్ చేసినది, ఎన్నిచోట్ల రికార్డులు సీజ్ చేసినది అనే దానికి జవాబు చెప్పాలి. వారి క్రింద ఒక డిపార్టుమెంట్, ఒక మిషనరీ, ఒక ఇంటలిజెన్స్ వింగ్ వుంది. అలాం టప్పుడు వారు ఇంతమటుకు ఇన్‌ఫర్మేషన్ తెచ్చుకోకుంటే ఇంక ప్రభుత్వం వుండేది ఎందుకు? చాలా మంది ప్రజల దగ్గర డబ్బులు తీసుకొని ప్రజలను మోసము చేసి వారు మాత్రము హోటల్ బిజినెస్‌లు, పత్రికల బిజినెస్‌లు ఇలా ఎన్నో బిజినెస్‌లు చేస్తున్న సంస్థలు కొల్లలుగా ఈ రాష్ట్రంలో వున్నవి. అలాం టప్పుడు ఆ వివరాలను సభ ముందు వుంచితే మంచిది.

ఉదాహరణకు ఇక్కడ గరుడా చిట్ ఫండ్ అనేది ఎంతో మందిని మోసము చేసింది. పేదవారు, ఉద్యోగస్తులు డబ్బులు కట్టి నానా అవస్థలు పడుతున్నారు. మరి వాళ్ళ సంగతి ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :- మీదగ్గర ఏదయినా రిపోర్ట్ వుంటే సభముందు పెట్టండి.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహీరాబాద్) :- తమరు మాదగ్గర రిపోర్టు వుంటే పెట్టమని సెలవిచ్చారు. ఇది ప్రభుత్వమా అండి? మహేంద్రనాథ్‌గారు ఇండి విడ్యువల్ అయితే మేము అడిగేవారము కాము. రిపోర్టు లేకపోతే తెప్పించి పెట్టాలి. ఇన్‌కమ్ టాక్స్‌వారు రెయిడ్ చేసిన విషయాలు కూడా మనం కళ్లు మూసుకొని, చెవులు మూసుకొని కూర్చొని వుంటే లాభంలేదు. చాలామందికి మోసము జరుగుతూ వున్నది కాబట్టి వారి దగ్గర రిపోర్టు వున్నా, లేకున్నా తెప్పించి పెట్టమనండి.

శ్రీ ఏ. నరేంద్ర :- అధ్యక్షా, ఇప్పుడు హవుస్ కమిటీలో పజెస్ట్ చేసినా రని మేము విన్నాము. రాష్ట్రంలో మనం ఇప్పుడు ఫైనాన్స్ క్రైసెస్‌లో వున్నాము. ఈ చిట్‌ఫండ్‌లన్నిటినీ కూడా మనం మూసివేసి, అందరి లైసెన్స్‌లు రద్దుచేసి ప్రభుత్వమే చిట్‌ఫండ్ నడిపినట్లయితే ఎన్నో కోట్ల రూపాయలు ఆదాయం రావ డానికి అవకాశం వున్నది, దానిని వారు పరిశీలించారా? హవుస్ కమిటీలో

అలాంటి రిపోర్ట్ ఏదయినా వున్నదా! అది సభకు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :- హౌస్ కమిటీ రిపోర్టు సబ్‌మిట్ చేయండి.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :- అది మన రెవిన్యూకు సంబంధించినది.

శ్రీ ఎం. బాగారెడ్డి :- ఇన్‌కమ్‌టాక్స్ రెయిడ్ చేసిన రిపోర్ట్ తెప్పించి పెట్టమన్నాము.

## పొరుగు రాష్ట్రాలకు బియ్యం దొంగ రవాణా

125—

*9669- సర్వశ్రీ పి. రామయ్య (నిడుమోలు), పి. వెంకటపతి (సత్తెనపల్లి), జె. వెంకయ్య (అల్లూర్), ఎన్ రాఘవరెడ్డి :- ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా!

(అ) కృష్ణా, గుంటూరు మరియు గోదావరి జిల్లాలనుండి పొరుగు రాష్ట్రాలకు బియ్యం పెద్ద ఎత్తున దొంగరవాణా జరుగుతున్న విషయం వాస్తవమేనా!

(ఆ) అయినచో, దానిని అరికట్టుటకు తీసుకొన్న చర్యఏమి!

ముఖ్యమంత్రిగారి తరపున పౌరసరఫరాలశాఖామంత్రి (శ్రీ ఎం. గోపాలకృష్ణ

(అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల నుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యం భారీ ఎత్తున దొంగరవాణా చేసే కేసులు దొరకలేదు కానీ మన రాష్ట్రంలో పొరుగు రాష్ట్రాలకు ఆనుకొనివున్న జిల్లాల నుంచి ఈ సంవత్సరం సుమారు 71 కేసులను బుక్ చేయడం జరిగింది. 52 మందిని అరెస్టు చేయడం జరిగింది. 1 కోటి 11 లక్షల 64 వేల 40 రూపాయల విలువైన ఆస్తులను సీక్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇప్పుడు మంత్రిగారు లేదన్నారు. ఇదివరకు వారే ఏప్రెల్ 24వ తేదీన కాకినాడ గెస్ట్‌హౌస్‌లో విలేఖరుల సమావేశంలో ఉభయ గోదావరి జిల్లాల నుంచి, కృష్ణా నుంచి పెద్ద ఎత్తున స్మగ్లింగ్ జరుగుతున్నదని చెప్పారు. ఆ విషయం పత్రికలలో వచ్చింది. అంతేగాకుండా సామర్లకోట లోని రెండు పార్శిల్ లారీ ఆఫీసుల నుంచి బియ్యం అక్రమ రవాణా జరుగుతూ వున్నదని ప్రజలు అధికారులకు తెలియజేయడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాధ

రెండు పార్శిల్ ఆఫీసులపై దాడి చేసి 330 క్వింటాల్స్ సూపర్‌ఫైన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారని మంత్రిగారే తెలిపారు. ఈ బియ్యం బినామీ పేర్లతో పశువుల దానా నూకలుగా చెలామణి చేయచూసారని, ఈ విషయంలో పార్శిల్ ఆఫీస్ మేనేజర్‌లకు, డెలివరీ ఇచ్చే వారికి సంబంధం వుంటుందని చెప్పారు. మరి అప్పుడేమో అలా చెప్పారు, ఇప్పుడేమో ఇలా చెబుతున్నారు. దీని అర్థం ఏమిటి?

ఉ॥ 8 40 శ్రీ ఎం. గోపాలకృష్ణ :- ఇతర రాష్ట్రాలకు వెళ్లిన వాటిగురించి అడిగారు. ఇక్కడ్నుంచి పంపిస్తున్నప్పుడు మధ్య దారిలో పట్టుకోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్లు పరిగణించకూడదు. ఇంటర్‌స్టేట్ స్మగ్లర్స్‌గా పరిగణించడం జరిగింది. సామర్లకోటలో పట్టుకున్నమాట వాస్తవమే. ఈస్ట్ గోదావరిలో ఏప్రెల్ 22వ తేదీన ఎస్.ఆర్.ఎమ్.టి. పార్శెల్‌లో భారత మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసులో పట్టుకోవడం జరిగింది. వాటిని సీజ్ చేసి వారిని అరెస్ట్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మన రాష్ట్రంలో తిరగడానికి అవకాశం వుంది. కోళ్ళ దానా, నూకలు అని చెప్పి ఇతర రాష్ట్రాలకు వెడుతున్నాయికదా

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్లిన కేసెస్ ఉన్నాయి. ఈ సంవత్సరం ఆరు మాసాలలోనే మనరాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు వెళ్ళిన సందర్భాలు వున్నాయి. 71 కేసులను బుక్ చేయడం, 52 మందిని పట్టుకోవడం, 1,11,84,000 రూపాయల విలువగల ధాన్యాన్ని సీజ్ చేయడం జరిగింది. మనరాష్ట్రంలోనే మిగులు జిల్లాల నుండి తరుగు జిల్లాలకు వెళుతున్నవాటిలో 77 కేసులను బుక్ చేయడం, 85 మందిని అరెస్టు చేయడం, 96,44,458 రూపాయల విలువైన ఆహారధాన్యాలను సీజ్ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలనుండా? లేక మొత్తం రాష్ట్రం నుండా?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :- మొత్తం రాష్ట్రం నుండి.

శ్రీ పి. వెంకటపతి :- రాష్ట్రంలో బియ్యం ధర విపరీతంగా పెరిగింది. రైతుల చేతుల్లో ధాన్యం వున్నంతవరకూ ధరలు తక్కువగా వున్నాయి. వారి చేతుల నుండి బయటకు పోగానే ధరలు పెరిగి ఈనాడు కిలో బియ్యం ఆరేడు రూపాయల వరకూ వుంది. ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు వెడితే స్మగ్లింగు కాదు. ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి వెడితేనే స్మగ్లింగ్ అంటారు. ఆ స్మగ్లింగును అరికట్టి బియ్యం ధరలు తగ్గించటానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- బియ్యం ఎక్కడకు సరఫరా చెయ్యాలన్నా

పర్మిట్ ద్వారా చెయ్యాలితప్ప ఇతరత్రా చేయకూడదు. ఇది కేంద్రప్రభుత్వ పాలసీ.

శ్రీ ఎం. బాగారెడ్డి :- జిల్లా నుండి జిల్లాకు రవాణా అయ్యేదానిపై నిబంధన పెట్టటంవల్ల ఆర్టిఫిషియల్ స్కేర్సిటీ ఏర్పడి బియ్యంధరలు పెరుగుతున్నాయి. నా నియోజక వర్గం, మెదక్ జిల్లా, కర్ణాటక, మహారాష్ట్ర బోర్డర్‌లోవుంది. అక్కడ నుండి పెద్దఎత్తున స్మగ్లింగ్ జరుగుతూ వుండేది, ఇప్పుడది పూర్తిగా ఆగిపోయింది అందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అలా ఆగిపోవడానికి కారణము మన రాష్ట్రంలో కర్ణాటక రాష్ట్రంలో బియ్యంధర సమానంగా వుంది. ఒక జిల్లానుండి ఇంకో జిల్లాకు పోకుండా నిబంధన వుంది కనుక ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి. కేంద్రం జిల్లాల మధ్య పెట్టాలని అనలేదు. ఈ ప్రభుత్వమే నిబంధనపెట్టి అవసరమైన స్కేర్సిటి కల్పిస్తున్నది కనుక అటువంటి నిబంధన తొలగిస్తారా?

శ్రీ ఎం గోపాలకృష్ణ :- ఇతర రాష్ట్రాలకు వెళ్ళేవాటిలో 1,11,64,000 రూపాయల విలువైన ఆహారధాన్యాలను సీజ్ చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాలలో ఎక్కువధర లేకపోతే ఇక్కడ్నుంచి అక్కడకు తీసుకువెళ్ళవలసిన అవసరంలేదు. ఇతర రాష్ట్రాలలో ఎక్కువరేటు వుండటం వల్లనే స్మగ్లింగ్ అవుతున్నది.

శ్రీ పి. వెంకటపతి :- వీరు పట్టుకున్నవి రవాణా[బస్సులలో తీసుకువెళ్ళే మూటల అనుకుంటాను వ్యాపారుల నుండి పెద్దఎత్తున వెడుతూనేవున్నాయి....

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- 71 కేసులను బుక్ చేయడం 52 మంది వ్యాపారస్తులను పి.డి. యాక్టు క్రింద అరెస్టు చేయడం జరిగింది.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని) : కరీంనగర్ జిల్లాలో మహదేవపూర్, మంథెనల నుండి పోతున్నాయి. కరీంనగర్ జిల్లాలో ఎన్ని కేసులు బుక్ చేశారో చెప్పగలరా?

9-10 శ్రీ ఎం. గోపాలకృష్ణ :- కరీంనగర్‌లో పెద్దఎత్తున స్మగ్లింగ్ కేసులు పట్టుకోవడం జరగలేదు.

శ్రీ డి. శ్రీపాదరావు :- ఏ ప్రాంతమ్లో జరిగితే పట్టుకున్నారు?

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- 1987-88 సంవత్సరంలో కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి ప్రాంతాలలో 17 కేసులలో 32 మందిని పట్టుకోవడం జరిగింది. రు. 22,414 విలువగల ఆహారధాన్యాలను వారి నుండి సీజ్ చేయడం జరిగింది. ఇతర జిల్లాలకు తీసుకువెడుతున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, చిత్తూరు, మహబూబ్‌నగర్, నిజామాబాదు, అదిలాబాదు, నెల్లూరు జిల్లాల నుంచి ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు స్మగ్లింగ్ జరుగుతూ ఉంటుంది. 6 నెలలలో 71 కేసులు పట్టుకొని రు. 1 కోటి, 11 లక్షల విలువగల్గ ఆహార ధాన్యాలను....

శ్రీ డి. శ్రీపాదరావు :- కరీంనగర్ జిల్లాలో ఎక్కడ అని అడిగినాను.

శ్రీ ఎం. గోపాలకృష్ణ :- ఈ సంవత్సరం జరగలేదు.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి (రామాయాపేట) :- అధ్యక్షా, 71 కేసులను మన రాష్ట్రంలోనే పట్టుకోవడం జరిగిందా ఇతర రాష్ట్రాలలోనా కృష్ణా, గోదావరి నుంచి పట్టుకున్న వాటిని ఇంటర్ స్టేట్స్ అని ఎట్లా అంటారు. మెదక్ జిల్లానుంచి ఎన్ని కేసులను పట్టుకున్నారు.

శ్రీ ఎం. గోపాలకృష్ణ ; మెదక్ జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్ళినవి లేవు. అది బార్డర్ స్టేట్ కాదు. బార్డర్ స్టేట్స్ నుంచి పట్టుకున్నవి ఇంటర్ స్టేట్స్ అంటారు.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి :- మెదక్ జిల్లా బార్డర్ స్టేట్. మంత్రిగారికి నైసర్గికం కూడా తెలియకపోతే ఎట్లా

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్) :- బియ్యం దొంగ రవాణా జరుగుతున్న విషయం వాస్తవం అన్నారు. లారీలు, మూటల ద్వారా కాకుండా రైల్వే అధికారులు సహకరించడం వల్ల వేగన్ల ద్వారా కూడా ఎక్కువగా జరుగుతోందనే విషయం తెలుసా అటువంటి వాటిని సీజ్ చేశారా ఆ పవర్స్ ఉన్నాయా లేకపోతే కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం తెలిపిందా

శ్రీ ఎం. గోపాల కృష్ణ :- రైల్వేల ద్వారా పెద్దఎత్తున స్మగ్లింగ్ జరుగుతున్నట్లు సమాచారం వచ్చింది. వాటిపైన కేంద్రప్రభుత్వానికి వ్రాశాము. రైల్వేలో ఎవరైనా బినామీ పేరుతో వాగన్ బుక్ చేసి షుగర్, సిమెంటు వంటి నిత్యావసర వస్తువులను కలకత్తా సైడ్ పంపిస్తున్నట్లు సమాచారం వుంది. రైల్వేలు కనుక సహకరిస్తే, రాష్ట్రప్రభుత్వం కూడా కృషి చేస్తుంది ఈ విషయంలో అని వ్రాశాము. కేంద్రప్రభుత్వం కూడా అంగీకరించింది.

## గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయులకు వృత్తిపని వారి గిల్డు

126—

*9058 - శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం) :- ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) నిపుణులు మరియు సాంకేతికంగా అర్హులైన ప్రవాస భారతీయులకు, ప్రత్యేకంగా గల్ఫ్ దేశాలలోని వారికి, వృత్తిపని వారి గిల్డును ఏర్పాటు

చేయుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

(ఆ)అది ఏ ప్రయోజనముల నిమిత్తం ఏర్పాటు చేయబడింది. అది ఎప్పటికి కార్యరూపమును దాల్చు అవకాశం గలదు?

ముఖ్యమంత్రి తరపున అటవీశాఖమంత్రి (శ్రీగాలి ముద్దుకృష్ణమనాయుడు)

(అ) అవునండీ?

(ఆ) సాంకేతిక అర్హతలు పొందివుండీ, నిపుణులైన ప్రవాస భారతీయుల విదేశీ మారక ద్రవ్యం పొదుపు మొత్తాలను సమీకరించి, వారి నైపుణ్యాన్ని, ఉత్పత్తి కార్యక్రమాల కోసం వినియోగించుకోవాలన్నదే దీని ముఖ్య ఉద్దేశం. ఇందుకు అనువైన భూమిని సేకరించి, జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి ద్రవ్య సహాయం పొందిన తరువాత ఒక ఏడాది కాలంలో ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది.

శ్రీ కె. నాగేశ్వరరావు :- మంత్రిగారు మొదటి ప్రశ్నకు "అవును" అని చెప్పారు. ఇంతవరకూ మన రాష్ట్రంనుంచి ఎంత మందిగల్ఫ్ దేశాలకు వెళ్లారు? అక్కడ నుంచి ఎంత మంది రాష్ట్రానికి తిరిగి వచ్చారు? వారినుంచి ఎంత విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేశారు? జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల సహకారంతో ఒక సంవత్సరంలో పూర్తి చేస్తామన్నారు. సాధ్యమేనా?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు :- ఎక్స్‌పెరిమెంటల్‌గా ముందు ఒక 60 మందికి చూద్దామని అనుకున్నాము. అది సంవత్సరంలో పూర్తి కాగలదని చెప్పాను. ఎంత మంది వెళ్లారనే వివరాలు కేంద్రప్రభుత్వం వద్ద ఉంటాయి. 19-3-88 నాటికి లక్ష మంది భారతదేశానికి వస్తే, వారిలో 20 శాతం మన రాష్ట్రం వారు. వారి వద్ద ఎంత ఉందో తెలియదు. వారు వచ్చి ఇంత పెట్టుబడి పెట్టగలం అంటే, సహకరించాలని బాలానగరులో కాంప్లెక్స్ మెన్ గిల్డుకి రు. 50 లక్షల వ్యయంతో మూడంతస్థుల భవనం, 60 యూనిట్సు నిర్మించేందుకు నిర్ణయించి, ముందుకు వచ్చినవారికి సహకరించాలని ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్‌గా ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## రాష్ట్రంలోని ఎం.డి.ఓ.లు మరియు ఎం.ఆర్.ఓ.లు

127—

*9899-సర్వశ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ), యు.నారాయణరావు (మునుగోడు), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట) :- పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) ప్రస్తుతం రాష్ట్రంలో (1) ఎం.డి.ఓ.లు (2) ఎం. ఆర్. ఓలు ఎంతమంది ఉన్నారు?

(ఆ) 31-5-88 నాటికి వారిలో ఎంతమంది ఎస్. సి. లు, ఎస్. టి. లు ఉన్నారు.

పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు)

(అ) ప్రస్తుతం రాష్ట్రంలో 842 మంది మండల అభివృద్ధి అధికారులు 1105 మంది మండల రెవెన్యూ అధికారులు ఉన్నారు.

(ఆ) రాష్ట్రంలో 31-5-88 నాటికి షెడ్యూలు కులానికి చెందినవారు 19 మంది షెడ్యూలు తెగలకు చెందినవారు ఇద్దరు మండలఅభివృద్ధి అధికారులుగా పనిచేస్తున్నారు. అదే విధంగా 31-5-88 నాటికి షెడ్యూలు కులానికి చెందినవారు 78 మంది షెడ్యూలు తెగలకు చెందినవారు 9 మంది మండల రెవిన్యూ అధికారులుగా పనిచేస్తున్నారు.

శ్రీ ఎం.బి. చౌహాన్ :- అధ్యక్షా, 842 మంది మండలాభివృద్ధి అధికారులున్నారని చెప్పారు. 1105 మండలాలు ఉన్నాయి కదా? బాహూశా మిగతా వాటికి ఎగ్రికల్చర్ ఆఫీసరు, వెటర్నరీ ఆఫీసరును పంపాలంటే, వెటర్నరీ డాక్టరు ద్విపాత్రాభినయం చేయాల్సి వస్తుంది. పని సరిగ్గా జరగదు. పంచాయతీరాజ్‌కి సంబంధించిన మేరకు ఎస్.టి.,ఎస్.సిలు ఎందరున్నారు? మండలాభివృద్ధి అధికారులు కానీ మండల రెవిన్యూ అధికారులు కాని ఎందరు? వివరాలు చెబుతారా? మన ప్రభుత్వం ఎస్. సి. లకు 15 శాతం, ఎస్. టి. లకు 6 శాతం అంటూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పెట్టినా, అమలు కావడంలేదు. డి.పి.సి. (ప్రమోషన్స్ కమిటీ) లు ఇచ్చే ప్రమోషన్స్‌లో కూడా ప్రభుత్వం పెట్టిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారంగా ఎస్. సి., ఎస్. టి. లకు బి.సి. లకు కేటాయింపులు చేయాలని ఆదేశివ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరం ఉందా? ఎస్. టి. లకు 66, ఎస్. సి. లకు 165 శాతం రావాలి. దానిని ఇంప్లిమెంట్ చేయిస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు :- ఎం.డి.ఒ. లకుసంబంధించినంత వరకు 15-1-1987 నుంచి 330 మంది బి డి.ఓ. లను ట్రాన్స్‌ఫరు మీద తీసుకున్నాము. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కాదు. దానిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉంది. ఆ తరువాత పంచాయతీరాజ్ సంస్థల మానేజర్లు ప్రమోషన్స్ కావాలని అడిగితే 404 మందికి ఇవ్వడం జరిగింది. మిగతా 350 మందికి ఏప్పాయింట్‌మెంట్స్ ఇచ్చేటప్పుడు తప్పకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం జరుగుతుంది.

శ్రీ డి. చిన మల్లయ్య (ఇందుర్తి) - ప్రమోషన్స్ మీద భర్తీ చేశా

మన్నారు. సరే, అయినా ఇంకా భర్తీ చేయాల్సినవి ఉన్నాయి. చాలా ముఖ్యమైన పోస్టులు కనుక రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలున్నాయి కనుక ఆ కాటగిరిని సక్రమంగా ఫిలప్ చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు :- తప్పకుండా ప్రయత్నిస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు :- అదహాక్ బేసిస్ మీద నియమించ బడినారా? లేక రెగ్యులరుగానా? మండాలాలు ఏర్పాటుకు ముందు ఉన్న సమితుల కంటే రెండు, మూడు రెట్లు అధికంగా మండలాలు ఉంటాయి కనుక పరిపడా ఎం.డి.ఓ. లను రిక్రూటు చేయకుండా, ట్రెయినింగ్ ఇవ్వకుండా, అడ్‌హాక్‌గా ఎంతకాలం తీసుకుంటారు? దానివల్ల పరిపాలన దెబ్బతింటుంది. అడ్‌హాక్‌గా తీసుకోవడం లేదా మేనేజర్లను తీసుకోవడం కాకుండా రెగ్యులరుగా రిక్రూటుమెంటు చేస్తారా? ఎప్పుడు

శ్రీ కరణం రామచంద్రరావు :- గతంలో 330 మంది రెగ్యులరుగా మేనేజర్లు కోర్టుకు వెడితే 404 మందిని పర్మనెంటు బేసిస్ మీద నియమించడం జరిగింది. వారు కోర్టుకు వెళ్ళగా తీసుకోవడమైంది. ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల నుంచి మిగతావారిని తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయం. త్వరలో రెగ్యులర్‌గా చేస్తాము.

శ్రీ ఎం ఓంకార్ (నరసంపేట) :- ఈ మండల వ్యవస్థ ఏర్పాటు చేసేటప్పుడు అనాడుగల లెక్కలు పరిశీలించి కొత్తగా ఎవరిని రిక్రూటుచేసే అవసరం లేదు. ఉన్న సిబ్బందేచాలు అన్నారు. ఆ దృష్ట్యా ఉన్న స్టాఫ్‌కి అదనంగా రెండు, మూడు బాధ్యతలు ఇవ్వకుండా ఎవరిని ఎం.డి.ఓ. లుగా ఉంచ దలచుకున్నారో వారినే ఫైనల్ చేస్తారా! అట్లాగే ఎం.ఆర్.ఓ.ల విషయం కూడా. అదనంగా తీసుకొనవలసి వస్తే ఎంత మంది అని అంచనా ఉందా!

శ్రీ కరణం రామచంద్రరావు :- ఎం.డి.ఓ. లకు సంబంధించి అదనంగా క్రొత్త రిక్రూటుమెంటు అవసరంలేదు. బై ట్రాన్స్ఫరు తీసుకుంటున్నాము. పంచాయతీ సమితి మేనేజర్లు కోర్టుకి వెళ్లడం వలన ఆలస్యానికి కారణమైంది. అది సెటిల్ అయింది. వారికి ప్రమోషన్స్ ఇచ్చారు. 357 వేకన్సీలను ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల నుంచి ఆప్షన్ తీసుకొని చేస్తారు. దానికి కోర్టులో జి.ఓ. కొట్టేశారు. ఆలస్యం అయింది. దానికి సవరణ చేసి రూల్స్ ఇచ్చారు. 357 పోస్టులలో. బై ట్రాన్స్ఫరు ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ రిక్రూటు చేస్తాము.

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ) :- రాష్ట్రంలో ఎం.డి.ఓ.లు, ఎం.ఆర్.ఓ. నియామకాలలో బై ట్రాన్స్ఫరులో అయినా రూల్ ఆఫ్ రిజర్వేషన్ వర్తిస్తుంది కనుక సక్రమంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలి.

ఉ॥ 9 20 ఒకవేళ క్వాలిఫైడ్‌వారు లేకపోతే క్వాలిఫికేషన్స్‌లో రిలాక్సేషను ఇచ్చి వారి కున్నటువంటి బ్యాక్‌లాగ్‌ను పూర్తి చేస్తారా?

)(సమాధానం లేదు)(

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :- మంత్రిగారు ఎక్స్‌టెన్షన్ ఆఫీసరులనుంచి తీసుకుంటామని చెప్పారు. వివిధ డిపార్టుమెంట్సులో ఇ.ఓ.లు ఉన్నారు. వివిధ డిపార్టుమెంట్సులో ఉన్న ఇ.ఓ.ల నందరినుంచి తీసుకుంటారా? లేకపోతే ఒక సెక్షను ఇ.ఒల నుంచి తీసుకుంటారా? రిజర్వేషను ఏ రకంగా చేస్తారు? దానిని దృష్టిలో ఉంచుకొని ఎంతమందిని భర్తీచేయాలో అంతమందిని చేస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు :- గతంలో పంచాయతీ సమితులలో చేస్తున్నటువంటి అన్ని కేటగిరీల ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సుకు ఈ అవకాశం కల్పించడం జరిగింది. వారితో బాటు పంచాయతీ సమితులలో సూపరింటెండెంటుగా పని చేస్తున్నవారికికూడా దానిలో ఎప్పియర్ కావడానికి అవకాశం కల్పించడం జరిగింది. వారికి వ్రాత పరీక్ష పెట్టి, మౌఖిక పరీక్ష పెట్టి తీసుకొంటున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :-అది ఇదివరకు జరిగింది, ఇప్పుడు ఏమిచేస్తున్నారు

శ్రీ కరణం రామచంద్రరావు :- ఇంతకుముందు సూపరింటెండెంట్సుకు ఇవ్వలేదు. మేనేజర్సుకు మాత్రమే ప్రమోషను ఇచ్చాము. సూపరింటెండెంట్సుకు కూడా పే రివిజను కమీషనువారు పే స్కేలు ఈక్వల్ చేశారు కనుక వారి డిమాండు ఉంది, వారిని కన్సిడర్ చేయాలని. అందువల్ల గతంలో సమితులలో పని చేస్తున్న అందరు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్సుకు - సూపరింటెండెంట్సుగా ఉన్నవారికి అవకాశం కల్పించి వారికి వ్రాత పరీక్ష పెడుతున్నాము, తరువాత మౌఖిక పరీక్ష పెడుతున్నాము. పెట్టిన తరువాత రూల్ ఆఫ్ రిజర్వేషన్‌కు గతంలో ఏ విధానం అయితే అనుసరించారో అదేమాదిరిగా పెట్టి రూల్ ఆఫ్ రిజర్వేషను తప్పకుండా పాటించాలని నిర్ణయం చేసాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- మంత్రిగారు ఎం.ఆర్.ఓల ఎం.డి.ఒల సంఖ్య చెప్పారు. ఎం.డి.ఒలలో ఎస్.సిలు 11 మంది, ఎస్.టిలు ఇద్దరు ఉన్నారని మంత్రిగారు చెప్పారు. ఎం.ఆర్.ఒలలో 78 మంది ఎస్.సిలు, 9 మంది ఎస్.టిలు ఉన్నారని చెప్పారు. రూల్ ఆఫ్ రిజర్వేషను పర్సంటేజికి సరిపడి ఉన్నట్లు లేదని మంత్రిగారు ఒప్పుకున్నట్లుగా చెప్పారు. దీనిని ఏవిధంగా భర్తీ చేస్తారని అంటే రిక్రూట్‌మెంటుద్వారా, ట్రాన్స్‌ఫర్‌ద్వారా, ప్రమోషనుద్వారా అని చెబుతున్నారు. All recruitments are banned and no promotions are to be given according to G.O.Ms.No. 100. ఒక ప్రక్క ఆ జి.ఒను

ఉంచి మంత్రిగారు ఆవిధంగా ఈసభలో చెప్పడంలో గల అర్థం ఏమిటి? ఆ జి.ఒను వెంటనే రద్దుచేసే ప్రతిపాదన ఏమైనా ఉందా, Otherwise it would not fit in the answer.

శ్రీ కరణం రామచంద్రరావు :- ఎం.ఆర్.ఒలే కాకుండా మిగిలిన కేటగిరీస్-తహశీల్దార్లు, డెప్యూటీ తహశీల్దార్లు పనిచేస్తున్నారు. డెప్యూటీ తహశీల్దార్లకు డైరెక్టు రిక్రూట్‌మెంటు ఉంది, తహశీల్దారుకు బై ప్రమోషను, డైరక్టు రిక్రూట్‌మెంటులేదు. రిక్రూట్‌మెంటు సమయంలో రూల్ ఆవ్ రిజర్వేషను పాటిస్తున్నారు. గౌరవసభ్యులు అడిగింది పాలసీ మాటరు కనుక నేను ఇదమిద్ధంగా ఇప్పుడు చెప్పలేను. దానిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :- ఈ జి.ఒ.ఎమ్.ఎస్. నెం. 100 క్రింద ప్రమోషన్సు, ట్రాన్స్‌ఫర్స్, రిక్రూట్‌మెంటు అన్నీ బ్యాన్డు. ఈ పరిస్థితులలో మీరు ఎలాగ రిక్రూట్‌మెంటు చేస్తారు? ఈ డిస్పారిటీ ఎలాగ తీసివేస్తారని అంటే నేను చెప్పలేనని అంటున్నారు. He may come farward by specifically saying that by this time we are going to abolish this G.O.

శ్రీ కరణం రామచంద్రరావు :- 357 ఎం.డి.ఒలకు సంబంధించినంతవరకు ఈ జి.ఓ వర్తింపు చేయకుండా వారిని ఫిలప్ చేస్తున్నాము. దానిలో రూల్‌ఆవ్ రిజర్వేషను తప్పకుండా పాటిస్తాము. ఎ .డి.ఒలుగా ప్రమోషను ఇవ్వడానికి స్టేట్ గవర్నమెంటు ఇస్యూ చేసిన జి.ఒకు ఫ్రేం చేసిన రూల్సును ట్రిబ్యునల్‌వారు కొట్టివేయడంవల్ల ఆలస్యం జరిగింది. ఇందులో పంచాయతి సమితి మేనేజర్సు కోర్టుకు పోవడంవల్ల కోర్ట్ డైరక్షను ఇంప్లిమెంటు చేయడంలో ఆలస్యం అయింది. కనుక మళ్ళీ ఇప్పుడు ఫ్రెష్ జి.ఒ. ఇస్యూ చేస్తున్నాము. రూల్సు అమెండు చేసాము ట్రిబ్యునల్ డైరక్షను ప్రకారంగా. దానికి అనుగుణంగా మిగిలిన 357 మందిని వేరియస్ ఎక్‌స్టెన్షన్ ఆఫీసర్సునుంచి ట్రాన్స్‌ఫర్‌ద్వారా అప్పాయింటు చేయబోతున్నాము. ఈ జి.ఒ. ఎమ్.ఎస్. నెం. 100 వర్తింపు కాకుండా వారిని అప్పాయింటు చేస్తున్నాము.

)(ఇంటర్షను)(

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- హరిజనులకు, గిరిజనులకు ఇవ్వవలసిన కోటా కన్నా తక్కువ ఇచ్చారు, ఇప్పుడు వారికి ఇవ్వవలసిన అవసరం ఉంది. మంత్రిగారు సదుద్దేశ్యంతో వీటిని ఫిలప్ చేస్తామని చెప్పారు. మాకు సంతృప్తే. గ్రామాభివృద్ధి ఒక విధంగా కుంటుపడుతున్నది. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఆఫీసర్సును చాలామందిని అడిషనల్ ఛార్జిగా పెట్టారు. వారు తమ డిపార్టుమెంటు వర్కు చూసుకొంటున్నారు, అడిషనల్‌గా ఇదికూడా చూసుకొంటు

న్నారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ చేస్తామని మంత్రిగారు చెప్పారు. జి.ఓ.ఎం.ఎస్. నెం 100 ప్రకారం రిక్రూట్‌మెంటు, ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్స్ చేయడానికి అవకాశం లేదు. అది అలాగ ఉంచి ఎస్.సి., ఎస్.టి లకు న్యాయంఎలాగ చేస్తారు! డబుల్ పోస్టులలో ఎవరైతే ఉన్నారో వారివల్ల అభివృద్ధి కుంటుపడుతున్నది. దానిని ఎట్లాగ సాల్వ్ చేస్తారు? జి.ఓ ఎమ్.ఎస్. నెం. 100 ను రద్దు చేస్తారా! లేకపోతే దానికోసం లెజిస్లేషను తీసుకుంటారా, ఏమి చేస్తారు, కొంత మంది అధికారులు డబుల్ పోస్టులలో ఉండడంవల్ల ఎస్.సి.,ఎస్.టిలకు అన్యాయం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు :- మిగిలిన 357 మందిని రిక్రూట్‌చేయడానికి కొత్త రిక్రూటుమెంటు అవసరం లేదు. ఇతర డిపార్టుమెంట్సులో ఉన్నటువంటి ఎక్స్టెన్షన్ ఆఫీసర్సునుంచి బై ట్రాన్స్‌ఫర్ ప్రమోషను ఇస్తున్నాము. జి.ఓ. 540, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటు డేటెడ్ 3-11-1972 లో రూల్ఆఫ్ రిజర్వేషనుకు కావలసిన నియమాలు రూపొందించడం జరిగింది. దాని ఆధారంగా ఇప్పుడు ఆ రూల్ ఆఫ్ రిజర్వేషను పాటిస్తూ చేస్తున్నాము.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :- అధ్యక్షా ఈ ఎస్.సి., ఎస్ టి.లతోబాటు బి.సి.ల రిజర్వేషను కూడా ప్రభుత్వం పాటిస్తుందా, ఎంతమంది బి.సిలు ప్రమోషనులో ఉన్నారు‹ అగ్రికల్చరు డిపార్ట్‌మెంటునుంచి, పశువైద్య డిపార్ట్‌మెంటునుంచి ఎమ్.డి.ఒలుగా ప్రమోషను ఇచ్చి మండల ప్రజా పరిషత్తుకు వేయడంవల్ల వారికి పంచాయతి రూల్సు తెలియక మండల ప్రజాపరిషత్ యొక్క పరిపాలన స్థంభించి పోతున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? నా నియోజక వర్గంలో జరిగిన విషయం మనవి చేస్తాను. ఎం.డి.ఓ. గారికి రూల్సు తెలియక వచ్చిన చెక్‌ను రెండునెలలు మూడు నెలలు పేమెంటు చేయకుండా ఆపుతున్నారు. వారికి రూల్సు తెలియడం లేదు. అందువల్ల వారికి క్లాసులు ఏమైనా నిర్వహిస్తారా?

ఉ॥ 9 20 శ్రీ పి. వెంకటపతి :- సూటిగా సమాధానం యివ్వండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి) :- గౌరవసభ్యులు చెప్పిన విషయానికి నేను వ్యతిరేకిస్తున్నాను. మండలాలలో అసలు పరిపాలనా ఉందా?

శ్రీ కరణం రామచంద్రరావు :- మండలాలలో పరిపాలన స్థంభించి పోయిందని వారు చెప్పే మాట సరియైనది కాదు. పరిపాలన సాగుతూనే ఉంది. 357 మంది రిక్రూట్‌మెంటు కానందువలన కొన్నిచోట్ల యిబ్బందులు కలుగుతున్నవి కోర్టుల యిబ్బందుల వలన జాప్యము జరిగింది. కోర్టు అడ్డంకులు త్వరలోనే పూర్తిచేసి పరిపాలన సౌలభ్యము చేసేందుకు ప్రయత్నం జరుగుతుంది.

MR. SPEAKER ;- The question of competency or incompetency need not be discussed here.
మంత్రిగారు సమాధానం చెప్పాక కూడా దానిమీద చర్చిస్తె ఎట్లాగండి. మనకు టైం లిమిట్‌గా ఉంది.

(చాలామంది సభ్యులు లేచారు)

శ్రీ మహామ్మద్ జానీ :- వందలాది సంస్థలు కుంటుపడుతున్నాయి.

మిస్టర్ స్పీకర్ :- బడ్జెట్‌లో ఈ విషయం డిస్కస్ చేయవచ్చును. ఒక ప్రశ్నలో ఏమి మునిగిపోతుంది.

[illegible]

## కుంభగురి సహకార సంఘంలో వంచన

128—

*9075-సర్వశ్రీ వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల), జి. ప్రతాప్‌రెడ్డి (ఆళ్లగడ్డ) :- సహకారశాఖమంత్రి దయచేసి ఈక్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడపజిల్లా, అట్లూరు మండలం లోని కుంభగిరి సహకార సంఘం లో భూస్వాములు బినామీ లావా దేవీలలో 1.30 లక్షల రూపాయలమేరకు వంచన చేసిన విషయం వాస్తవమేనా.

(ఆ) అయినచో, ఈ విషయంలో దర్యాప్తు ఏదైనా జరిపించినారా, దాని ఫలితమేమి?

సహకార శాఖామంత్రి (శ్రీ ఎన్. యతిరాజారావు) :

(అ) అవునండి. రూ. 1.14 లక్షల మొత్తం దుర్వినియోగం అయింది.

(ఆ) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద విచారణను జరిపించడం జరిగింది. రూ 1,14,156-85ల, మొత్తానికిగాను రూ. 1,00,000 మొత్తాన్ని మాజి అధ్యక్షులు చెల్లించారు. నిందితునికి సర్ చార్జినోటీసు ను జారీ చేస్తూ ఆయనపై సివిలు చర్యను ఆరంభించడమయింది. క్రిమినల్ చర్య కూడ జరుగుతున్నది.

డాక్టరు వై. యస్. రాజశేఖరరెడ్డి :- సహకార సంఘాల అధ్యక్షుల యొక్క పరిస్థితి ఎట్లాగు ఉందంటే—కుంభగిరి సహకార సంఘాల అధ్యక్షుల వారు బినామీ లోన్సు తీసుకుంటూ మెంబర్‌షిప్ ఫీజు కూడా భోజనము చేశారు. గుడినీ, గుడిలో లింగాన్ని మ్రింగేశారు. కంప్లయింట్స్ యిచ్చిన తరువాత కొంత చర్య తీసుకోవడం జరిగింది. కొంత డబ్బు వసూలు చేశారు ఎంతడబ్బు వసూలు చేశారు, క్రిమినల్ కేసు అంటే జైలుకు పోయే పరిస్థితిలేదు. రుజువు అయిన తరువాత మిస్‌ఎప్రోప్రియేట్ చేశారని తెలిసాక వారి దగ్గర నుంచి వసూలు చేస్తే అది ఏదో ఘనత అని గవర్నమెంటు అనుకొంటూంది. ఈ విధంగా పెద్దఎత్తున వారికి శిక్షలు పడే కార్యక్రమము గవర్నమెంటు చేపట్టాలి. కనీసము వారికి నాలుగైదు సంవత్సరాలు జైలుశిక్ష పడితే గాని ఇటువంటి దుర్వినియోగ పనులు అరికట్టబడును. ఇప్పుడున్న శిక్షలను యింకా పెంచేందుకు ఏదైనా చట్టంలోమార్పు తీసుకుని రావడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా?

They will act os deterrent to the further misappropriation.

శ్రీ యస్. యతిరాజారావు :- గౌరవ సభ్యులు చెప్పినట్లుగా షేర్ కాపిటల్ తిన్నమాట వాస్తవమే. దీనికి సంబంధించి 7045 రూపాయలు శ్రీ యస్. సుబ్బిరెడ్డి, 4211 రూపాయలు పి. రామిరెడ్డి గార్ల వద్ద నుంచి మొత్తం 14,156 రూపాయలు రావలసి ఉంది. జైలు శిక్ష నిర్ణయించేది కోర్టులు కాని మేముకాదు. శిక్షలుపెంచే విషయంలో సెంట్రలు గవర్నమెంటు కన్‌కరెన్స్ కోసము ఫారెస్టు డిపార్టుమెంటు, ఎక్సైజుడిపార్టుమెంటుల మాదిరిగా పెంచాలని కోరుతూ పంపడం జరిగింది. అదేవిధంగా ప్రాసిక్యూషను విధానం అవలంభించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డాక్టరు వై.యస్. రాజశేఖరరెడ్డి :- ఫ్యూచరులోనైన వారికి యింకా ఎక్కువగా శిక్షలు పడే విధంగా చట్టంలో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ యస్. యతిరాజారావు :- పరిశీలిస్తాము. ఎమెండుమెంటు తెస్తున్నాం. యిదివరలో కొన్ని సంవత్సరాలు దాకా ఆడిట్ జరిగేది కాదు. అటువంటిది కోఆపరేటివ్ సంవత్సరము పూర్తికాగానే దానిని వారు ఆడిట్‌వారికి అందచేస్తే నాలుగు నెలల్లో పూర్తి చేయాలని సెక్షనులో పెట్టడం జరిగింది. సెక్షను 51 క్రింద ఎంక్వయిరీ నాలుగు నెలలలోగా పూర్తిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆరు నెలలలోగా కంప్లీటు చేయాలని చట్టపరంగా ఆదేశాలు కోఆపరేటివ్ అధ్యక్షులకు యివ్వడం జరిగింది.

# చిన్న గుమ్మలూరులో ఒక స్త్రీ హత్య

129—

*9457 శ్రీ కె. సూర్యరాజు (పాయకరావుపేట) :- అంతరంగిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) విశాఖపట్టణంజిల్లా, ఎస్. రాయవరం మండలం, చిన్నగుమ్మలూరు గ్రామంలో 4-3-1988 నాడు శ్రీమతి కోసూరు సరోజినీదేవి అను పేరుగల స్త్రీని పాశవికంగా హత్యచేసిన విషయం వాస్తమేనా?

(ఆ) ఆమె భర్త చేసినఆరోపణలపై అమాయకులైన నల్గురు వ్యక్తులను పోలీసు కస్టడీలో ఉంచిన విషయం కూడా వాస్తవమేనా!

(ఇ) ఐనచో, దర్యాప్తు ఎంతవరకు వచ్చినది, పోలీసు కస్టడీలో ఉన్న నల్గురు వ్యక్తులను విడుదల చేయటానికి తీసుకొన్న చర్యలేమి?

హోంశాఖామంత్రి (డాక్టరు. కె. శివప్రసాదరావు)

(అ) అవునండీ.

(ఆ) కాదండీ.

(ఇ) ఐ పి సి 302, 380 సెక్షన్ల క్రింద నేరం నెం. 14/88 గా కేసును నక్కపల్లి పోలీసు స్టేషనులో నమోదు చేయడం జరిగింది. అది దర్యాప్తులో పిర్యాదుదారుడే అని గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. రిమాండుకు పంపడం జరిగింది.

శ్రీ కె. సూర్యరాజు :- ఈ హత్య విషయంలో పోలీసు డిపార్టుమెంటు చాలా చక్కగా ఇన్వెస్టిగేటు చేయడం జరిగింది. అయితే ఆయన మాజీ ప్రసిడెంటు రాజకీయ విభేధాలు కారణంగా మాపై తప్పుడు ప్రకటనలు చేయడం, పత్రికా ప్రకటనలపై తప్పుడు ఆరోపణలు చేసి భార్య హత్యకేసులో ఇరికించడానికి ప్రయత్నాలు చేయడం జరిగింది. అయినప్పటికి మొత్తం పోలీసు డిపార్టుమెంటు ఎంతో శ్రద్ధ తీసుకుని ఇన్వెస్టిగేషను జరిపి గుర్తించడం జరిగింది. పంచాయతీ ఎన్నికల సందర్భంగా—

మిస్టర్ స్పీకర్ :- సప్లిమెంటరీ అడగాలి.........నెక్స్టు క్వశ్చన్ నెంబరు

130 (*8690)

## తెలుగు ప్రజాసేవ బ్యాంకు

130—

*8690 సర్వశ్రీ ఎన్ ఇంద్రసేనారెడ్డి, ఎ. నరేంద్ర, బి. బాల్‌రెడ్డి (కారవాన్) సి. హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :- అంతరంగిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా,

(అ) "తెలుగు ప్రజాసేవ బ్యాంక్" అను పేరుగల నకిలీబ్యాంక్ ఇండ్ల స్థలాలు, ఇండ్లు, వాహనములు, భూములు మొదలగువాటి యజమానులకు హామీపై 50 పైసలు వడ్డీ రేటుతో డబ్బు అప్పు ఇచ్చుచున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినదా,

(ఆ) కరపత్రాలలో ప్రచురించిన చిరునామాలో అట్టి బ్యాంకు ఉన్నదా?

(ఇ) ఐనచో, అందుపై తీసుకున్న చర్య యేమి?

డా॥ కె. శివప్రసాదరావు :- సమాధానం

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

ఉ॥ 9-40 శ్రీ ఎ. నరేంద్ర లేదని, ఉత్పన్నము కాదని ఈ సమాధానం యివ్వడం మామూలే. ప్రశ్న, వేయడం అనేది ఏదయినా వుంటేనే వేస్తాము. తెలుగు ప్రజా బ్యాంకు అని చెప్పి, కరపత్రాలు పంపి పెద్దఎత్తున ప్రచారం చేయడం జరిగింది. ఇది మీ దృష్టికి రాకపోవడం శోచనీయం. అది ఎక్కడుందో తెలుసు కుంటారా, ఇప్పటికే కొంత మంది దగ్గర నుండి ఎడ్వాన్సు రూపంలో మార్జిన్ మని కట్టుకోవడం జరిగింది. ఇది వాస్తవమేనా? ఛరోగా ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ డా॥ కె. శివప్రసాదరావు :- అలాంటి కేసులు గత సంవత్సరంలో చర్చించడం జరిగింది. అలాంటి సంస్థలను ప్రారంభించే ముందు ప్రభుత్వ పరంగా పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదు. కొంతమోసము చేసిన తరువాత అప్పుడు ప్రత్యేము దృష్టికి రావడం, ఆ తరువాత చర్యలు తీసుకోవడం జరుగు చున్నది ఈ కేసుకు సంబంధించి ఎవరు కూడారిపోర్టు యివ్వలేదు. అందువల్ల చర్యలు తీసుకోలేదు. దానికి సంబంధించినవివరాలు ఇస్తే, తప్పకుండా చర్యలు తీసుకొంటాను.

శ్రీ ఎ నరేంద్ర :- ఇలాంటి సంస్థలు తెలిస్తే పర్మిషన్ తీసుకోవలసిన అవసరం వుంది. అయితే పర్మిషన్ తీసుకోవలసిన అవసరం లేదని అన్నారు.

స్వల్పవ్యవధి ప్రశ్న - వ్రాతపూర్వక సమాధానములు

అది చాలా తప్పుదు త్రోవన పట్టించే సమాధానంగా వుంది. బ్యాంకులన్నీ, చిట్‌ఫండ్ కంపెనీలన్నీ, ప్రభుత్వం యొక్క పర్మిషన్ తీసుకోవలసిన అవసరం ఉంది. రిజిస్ట్రేషన్ అయినా చేయాలి. రిజిస్టర్ నెంబరుఅయినా వుండాలి. అది కూడాలేదని అంటే ప్రభుత్వ దృష్టికి రావాలని అంటేఇది ఆశ్చర్యకరంగా వుంది.

**MR. SPEAKER :-** The concerned Minister is in Delhi to attend the Review Committee meeting. That is why I am not taking that question now (97-*>791) She has gone to attend the Central Governmment Meeting. I am postponing it to some oher date, so that Government reply comes comprehenoively.

## పాఠ్యపుస్తకాల అలభ్యత

130ఎ—

*10070- ఎసర్వశ్రీ వి. రాంభూపాలు చౌదరి, ఎస్. చెంగారెడ్డి :- గౌరవ నీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) రాష్ట్రంలో అన్ని తరగతుల పాఠశాల విద్యార్థులకు "పాఠ్య పుస్తకాలు" లభ్యంకావడం లేదను విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, ఈ సమస్యను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుంది?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:-

(అ) లేదండీ. రాష్ట్రంలోని అన్నితరగతుల పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లభ్యం కావడంలేదనే విషయం వాస్తవము కాదు. సాధారణ అమ్మకానికి అవసరమైన పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పెద్దమొత్తంలో సరఫరా చేయడం జరిగింది.

(ఆ) పాఠ్యపుస్తకాల ముద్రణాలయం పాఠ్య పుస్తకాలను ముద్రించడం కొనసాగిస్తుంది. అయితే పాఠ్య పుస్తకాల సరఫరాను మరింతగా మెరుగు పర్చేందుకు వీలుగా ప్రయివేటు ముద్రణాలయాలకు కూడా పాఠ్య పుస్తకాల ముద్రణను అప్పగించింది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :- మంత్రిగారు అన్నితరగతుల పుస్తకాలను సప్లయి చేశామని అన్నారు. 3-5-6 క్లాసుల ఇంగ్లీషు రీడర్ బుక్స్, 6వ తరగతి జనరల్ సైన్సు, 7వ తరగతి జనరల్ సైన్సు 1?వ తరగతి ఇంగ్లీషు

టెక్ట్స్, 4వ తరగతి ఉరుదు గత 2 సంవత్సరములనుండి టెక్స్టు బుక్స్ లేవు. టెక్స్టుబుక్స్ ప్రింట్ చేయడానికి ప్రభుత్వము ప్రెస్ ఎన్ని పుస్తకాలను ప్రింటు చేయగలుగుతుంది, వేరే ప్రెస్సుకు ఎందుకు యిచ్చారు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- 3-5-6-7-10 తరగతుల టెక్స్టు బుక్స్ మార్కెటులోకి రావడం లేదని అన్నారు. అది వాస్తవంకాదు. గౌరవ సభ్యులు ఒకటి అర్థము చేసుకోవలెను. ఈనాడున్న పంపిణీ విధానాన్ని ప్రభుత్వము చాలా క్రమబద్దీకరణ చేసింది. కాకపోతే, నూతనంగా 1-5 తరగతుల తెలుగు వాచకాలకు కొత్త పాఠ్య ప్రణాళికను రూపకల్పన చేసినందువల్ల, ఈ సంవత్సరము కొంత జాప్యము జరిగింది కానీ మార్కెట్‌లో అందుబాటులో కావడంలేదన్న మాట వాస్తవం కాదు.

)(ఇంటరప్షన్స్)(

రామభూపాల్ చౌదరిగారు ప్రభుత్వం యాజమాన్యములో వున్న ముద్రణాలయాలలో ఎన్ని పుస్తకాలను ప్రింట్ చేస్తున్నారు? అని అడిగారు. ఈ సంవత్సరం సుమారుగా కోటి 60 లక్షల పుస్తకాలను టార్గెటుగా యిచ్చాము. యిచ్చిన టార్గెట్‌ను ప్రెస్ ప్రింట్ చేసింది. అంతే కాకుండా సుమారు కోటి 23 లక్షల పుస్తకాలను, ప్రయివేటు ప్రెస్‌కు ముద్రించే కార్యక్రమాన్ని అప్పజెప్పాము. 88 లక్షల పుస్తకాలను ఇంతవరకు ముద్రించి, అందించడం జరిగింది. మిగతా 35 లక్షలను ప్రయివేటు యాజమాన్యంలో వున్న ప్రెస్ ముద్రించవలసివుంది. అదికూడా పూర్తి చేస్తారు. గౌరవ సభ్యులు పుస్తకాలు లభ్యము కావడంలేదని తెలియజేశారు. 3-5-6-7-10 తరగతులకు సంబంధించి పుస్తకాలు రాలేదని అన్నారు. స్పెసిఫిక్‌గా ఏ జిల్లాలో లభ్యము కాలేదో చెబితే ప్రభుత్వము చర్య తీసుకొంటుంది. అవసరం అనుకుంటే, ఏ జిల్లాకు ఎన్ని పుస్తకాలు సప్లయి చేశామో స్టాటిస్టిక్స్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ వి. రామ భూపాల్ చౌదరి :- నాలుగవ క్లాసు ఉరుదు టెక్స్టుబుక్ గత 2 సంవత్సరాల నుండి లేదు.

డా ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :- కడప జిల్లాలో 2-5 క్లాసుల తెలుగు పుస్తకాలు దొరకడం లేదు. మంత్రిగారు అన్ని పుస్తకాలు దొరుకుతున్నాయని అన్నారు. అక్కడ 5వ తరగతి "తెలుగు భారతి" అన్న పుస్తకాలు రెండున్నాయి. అందులో ఏది ఒరిజినల్ పుస్తకమో ఏది డూప్లికేటు పుస్తకమో చెబితే మంత్రిగారికి రు. 100లు బహుమానము ఇస్తాను. డూప్లికేట్ కాపీ రు. 6లకు అమ్ముతూ బ్లాక్ మార్కెటు చేస్తున్నారు. ఇంకొక విషయం ఏమిటంటే, 1వ తరగతి తెలుగు పుస్తకానికి సంబంధించి మంత్రిగారు ఒక కమిటీని వేసి నిర్ణయం

చేశారు; అయినప్పటికి అందులో

"ఆదివారం నాడు అరటి మొలిచింది

సోమవారం నాడు సుడిలేసి తిరిగింది

మంగళవారం నాడు మూరాకు తొడిగింది

బుధవారం నాడు పొట్టిగెల వేసింది.

గురువారం నాడు గుబురులో దాగింది

శుక్రవారం నాడు చెకచెకా గెలకోసి అందరికి అరటి పొత్తములు

అబ్బాయి అమ్మాయిలకు అరటి పండ్లు ఇవ్వు అని వ్రాశారు. అయితే ఇందులో శనివారం మరచినారు. రామారావు గారు ఇందులో ఒక పీఠిక వ్రాస్తూ, "తాయిలం" అందిచానని అన్నారా. "తాయిలం" లా శనివారం కూడా మరిచిపోయి నారేమో చూడండి. ఇంకొకటి ఏమిటంటే "య" క్ర్యావ యమకం అని వ్రాశారు. ఒకటవ తరగతి పిల్లలకు ఈ యమకం అంటే అర్థం చేసుకోగలరా? చదవగలరా? అధ్యక్షా, ఈపుస్తకాన్ని చిన్న పిల్లల నుండి తెచ్చాము. తమరు దయచేసి గమనించి దానిని వెనక్కి ఇమ్మని కోరుతున్నాను. (పుస్తకమును స్పీకర్ గారికి అందించడం జరిగింది.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- మైసూరారెడ్డి గారు 6వ తరగతి పుస్తకాలు రెండు డూప్లికేటు నడుస్తున్నాయని ఒరిజినల్, ఏదో, డూప్లికేట్ ఏదో కనుగొనమని అన్నారు. అందులో ఏది ఒరిజినలో, ఏది డూప్లికేటో వారే తెలిసికొన గలిగితే ప్రభుత్వ పరంగా ప్రెజెంటేషన్ ఇవ్వడం జరుగుతుంది.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- అందులో ఒకటి ఒరిజినల్ ఒకటిడూప్లికేట్ వుంది. ఏది ఒరిజినలో, ఏది డూప్లికేటో నేను కనుక్కొంటాను. నాకు వంద రూపాయలు బహుమానం ఇప్పించండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- నేను ఇంద్రారెడ్డిగా, వ్యక్తిగతంగా రు. 100 లు ప్రెజెంటేషన్ ఇస్తాను, తెలుసుకుంటే.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- నేను కనుక్కొంటాను. ఒరిజినల్ఒకటి, డూప్లికేట్ ఒకటి వుంది. వేరే వాళ్లు బాగా ముద్రించి అమ్ముతున్నారు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- బాధ్యతగల ప్రయివేటు యాజమాన్యానికి ముద్రించే కార్యక్రమం గురించి ఇవ్వడం జరిగింది. వెరిఫయి చేయించి ఎంక్వయిరీ చేయిస్తాను. ఒకటవ తరగతిలో శనివారం గురించి వ్రాయలేదు, మరచిపోయారని

అన్నారు. అది ప్రింటింగ్ మిస్టేక్ జరిగివుంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. దాన్ని రెక్టిఫయి చేయిస్తాము.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :- పుస్తకాలను సకాలంలో ప్రింట్ చేస్తున్నామని మంత్రిగారు అన్నారు. ఇప్పటికీ కొన్ని ప్రింట్ కాలేదని మంత్రి గారే ఒప్పు న్నారు. సకాలంలో ప్రింటు చేసినా పంపకంలో లోపం వుందనేది గ్రహించాలి. నల్గొండ జిల్లాలో జిల్లా ప్లానింగ్ రివ్యూ కమిటీలో ఈ ఇష్యూ సీరియస్‌గా వచ్చింది. పాఠశాలలు జూన్ 12న ప్రారంభమయినాయి. జూలై దాకా బుక్స్ దొరకలేదు. వాటిని అమ్మడానికి నల్గొండ జిల్లాలో ఒక్క సూపర్ మార్కెటుకు ఇస్తూ, అది కూడా అధ్యాపకులే లేదా హెడ్మాస్టర్సు వచ్చి, కావలసిన బుక్సు లిస్టు ఇస్తే బుక్స్ ఇస్తామని అంటున్నారు. వచ్చి, పోవడానికి ఖర్చుల క్రింద ప్రతి విద్యార్థి దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. సక్రమంగా పంపిణీ చేయడంలో లోపం జరిగింది. లాభము, నష్టమూ లేకుండా, మండలాల జనరల్ ఫండ్సు నుండి డబ్బులు వస్సూలు తీసుకొని వాటితో బుక్సుకొని, అన్ని మండలకేంద్రాలలో అమ్మేటట్లు చేస్తారా?

రెండవ తరగతి బుక్ చూడండి. చిన్న పిల్లలకు సిగరెట్ గురించి చెప్పారు. తమరు కూడా 2వ తరగతి బుక్ చూడండి. చిన్న పిల్లలకు సిగరెట్‌ను గురించి అప్పుడే ఎందుకు చెప్పాలి? చెక్ చేయకుండానే ఈ విధంగా ప్రింట్ చేయనిస్తారా?

شری ایم باگا ریڈی - ایک سوال جو پوچھا گیا ہے کہ اردو کی چوتھویں جماعت کی کلہ کتاب پرنٹ نہیں ہورہی ہیں۔ اس کے متعلق منسٹر صاحب جواب دیں اور یہ بھی بتلائیں کہ اس کی وجہ کیا ہے -

ఉ॥ 9-50 شری ابراہیم بن عبداللہ مسقطی - خود منسٹر صاحب بھی یہ کہہ رہے ہیں کہ یہ کتاب بازار میں نہیں مل رہی ہے جناب اسپیکر صاحب یہ کتاب تقریباً دو سال سے پرنٹ نہیں ہورہی ہے پھر آپ خود بتائیے یہ کتابیں کس پرنٹنگ پریس میں چھپ رہی ہے تاکہ لوگ وہاں پر جاکر خرید سکیں - آپ اردو اکاڈیمی کو پیسے دے رہے ہیں وہ لوگ یہ کتابیں نہیں چھپوا رہے ہیں پھر کیا فائدہ - آپ پھر عوام کو یہ بتائیں کہ کونسی پریس کو [illegible] کتاب دے رہے ہیں -

శ్రీ పి. ఇంద్రారెడ్డి :- రాఘవరెడ్డిగారు పంపిణీ కార్యక్రమం క్రమబద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వం, దీని విషయంలో ఆలోచన చేసి, నిర్ణయం తీసుకొంటుంది. నల్గొండ జిల్లాలో వారు చెప్పినట్లుగా, మేము 13 లక్షల 6 వేల పుస్తకాలను పంపిణీ చేయవలసివుంటే, సుమారు 11 లక్షల 57 వేల పుస్తకాలను నల్గొండ జిల్లాకు పంపిణీ చేశాము. వారు మండల కేంద్రాలలో పంపిణీ చేయించాలని అన్నారు. ఇపుడు రాష్ట్రంలో హాకా, ఫెడ్‌కాన్ ద్వారా సప్లయి చేయడం జరుగుచున్నది. 1559 కేంద్రాలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశాము. ఇంకా ఎఫెక్టివ్‌గా క్రమబద్ధీకరణ చేయవలసిన అవసరం వుంది. రాఘవరెడ్డి గారు చేసిన

సూచనలను ప్రభుత్వము గౌరవిస్తుంది. బాగారెడ్డి గారు, మస్కతి గారు చెప్పారు ఉరుదు పుస్తకాల వంపిణీ కార్యక్రమం కొరకు కూడా ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించుకోవడం జరిగింది. ఉరుదు, మరాటి, కన్నడం, తమిళం పాఠ్యపుస్త కాలను త్వరితగతిని ముద్రించి మైనారిటీ భాషలకు సంబంధించిన విద్యార్థులకు నష్టము కలుగకుండా, జాప్యము నివారించడానికి ప్రభుత్వము సక్రమమైన చర్యలు త్వరితగతిన తీసుకొంటుంది.

شری ابراہیم بن عبداللہ مسقطی - آپ کمیٹی میں ہم لوگوں کو نہیں رکھتے
ہیں ۔ آپ کم سے کم کسی اچھے لوگوں کو اس کمیٹی کے ممبر بنائیے تاکہ
اردو کتابیں بھی بہ آسانی بازار میں مل سکیں - آپ نے اس کمیٹی میں
صرف اپنے چمچوں کو رکھ لیئے ہیں - اس سے اردو والوں کو کوئی فائدہ
نہیں ہوتا ہے -

شری بی اندرا ریڈی - آپ کمیٹی میں آکر بیٹھئے اور آپ اپنی رائے دیجئیے
ہم آپ کی رائے پر عمل کرینگے -

మిస్టర్ స్పీకర్ :- స్వల్పవ్యవధి ప్రశ్న - వ్రాతపూర్వక సమాధానములు ముగిసినవి.

## సభా కార్యక్రమము

శ్రీ ఎం ఓంకార్ :- నిన్న పత్రికలలో ఒకటి ప్రముఖంగా వచ్చింది. ఇంతవరకున్న నిరుద్యోగులకు ఉద్యోగము పొందడానికి వయఃపరిమితి 34 సంవత్స రాల నుండి దాన్ని ఎక్స్‌టెండ్ చేయకుండా, 28 సంవత్సరాలకు కుదించారు. గత 2-3 సంవత్సరాల నుండి ఉద్యోగ నియామకంలో బ్యాన్ వుంది కొత్త వారిని తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్ :- ఇది 74 రూలు క్రింద కన్సిడరేషన్లో వుంది. అది అడ్మిట్ అవుతుంది. పోస్ట్ చేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఓంకార్ గారికి తెలియనట్లుంది. నిరుద్యోగుల సంఖ్య తగ్గించాలంటే 34 ను 28 సంవత్సరములు చేస్తే, సరిపోతుందని చెప్పి, ఉద్యోగుల నియామకంలో కూడా ప్రభుత్వము నిషేధం ఒక వైపు వచ్చింది కాబట్టి 28 లక్షల నిరుద్యోగుల సంఖ్యను తగ్గించడానికి ఈ పని చేశారు.

శ్రీ ఎం ఓంకార్ :- రూలు 74 క్రింద అడ్మిట్ అయినందుకు థ్యాంక్స్.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము.

కాంగ్రెసు పార్టీ మండలాధ్యక్షులను కొందరిని సస్పెండ్ చేశారు. దానిమీద నోటీసు ఇస్తే తమరు డిసలౌ చేశారు.

మిస్టర్ స్పీకర్ :- మీరు మరొక రూపములో మోషన్ ఇవ్వండి. అడ్మిటు చేస్తాను.

శ్రీ ఎం. బాగారెడ్డి : అది వేరే రూపంలో ఇవ్వబడింది. తమరు కన్సిడర్ చేయాలి. యింకొకటి, ఈ రోజు 304 క్రింద ఒకటి కూడా లేదు. కారణం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ : నిన్ననే చెప్పాను. 304 తీసుకుంటే కాలింగ్ అటెన్షన్స్ రావడానికి లేదు. ప్రతిరోజూ పోస్టుపోన్ చేయడం జరుగుచున్నది. కనుక, ఒక రోజు అవి, యింకొక రోజు ఇవి తీసుకుంటే అన్నింటికి న్యాయం చేసినట్లవుతుంది. అన్నీ ముఖ్యమయినవే కాబట్టి ఆ విధంగా చేశాము.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ (కల్వకుర్తి) : నేను కాలింగ్ అటెన్షన్ యిచ్చాను. మా నియోజక వర్గములో పార్షియల్ హెడ్ఏక్ తోనూ, కలరాతోనూ దాదాపు పది మంది చనిపోయినట్లు వెల్లడయింది. మహబూబ్ నగర్ కోపరేటీవ్ బ్యాంక్ ఫండ్స్ మిసప్రాప్రియేషన్ చేస్తున్నారు. 304 క్రింద నోటీసు ఇచ్చాను. మొత్తం ఆలు డిపార్టుమెంటల్ ఫండ్సు కోపరేటీవ్ బ్యాంకు వస్తూలు చేసారని నా బోర్డుకు తప్పుడు సమాచారం ఇచ్చారు. దీనిమీద చర్చించడానికి ఫండ్స్ రిలీజ్ కాకుండా చర్యలు తీసుకోవలెనని నోటీసు యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ :- దానిని గురించి నేను నిన్ననే నిర్ణయం చేశాను. మీ ఆవేశం అర్థం చేసుకొన్నాను. మీ పార్టీ సెక్రిటరీ వస్తే వారికి యివ్వండి. ప్రయారిటీస్ ఫిక్స్ చేస్తారు. ఈచ్ మెంబరు వచ్చి అడుగుతున్నందున దానిలో కొంత జాప్యము జరుగుతుంది. చెంగారెడ్డి గారికి యివ్వండి. వారు నా వద్దకు వస్తారు. అంతేగానీ ఇండివిడ్యువల్‌గా రెప్రిజెంట్ చేస్తే కష్టమవుతుంది.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :- మహబూబ్ నగర్ జిల్లాలో కోపరేటీవ్ బ్యాంక్స్‌లో ఫండ్సు దుర్వినియోగమయ్యాయి. దానికి మంత్రి గారు జవాబు చెప్పలేదు. నేను నోటీసు ఇంతకు ముందే యిచ్చాను. దానిమీద ఏమి చర్య తీసుకోలేదు.

(సమాధానం లేదు.)

శ్రీ సి నర్సిరెడ్డి :- పాయింటాఫ్ ఆర్డర్ అధ్యక్షా. మన సభలో క్వశ్చన్ అవర్‌లో ఏ మంత్రికి సంబంధించిన ప్రశ్నలకు ఆ మంత్రినే సమాధానం చెప్పాలి అది వారి బాధ్యత కూడా. తమకు కూడా మాకు జవాబు యిప్పించే హక్కు

వుంది. ఆ విధంగా కాకుండా. ముఖ్యమంత్రిగారు ఒక సబ్జెక్టు కూడా సమాధానము చెప్పకుండా వున్న పోర్ట్‌ఫోలియోలన్నింటికి సమాధానము చెప్పటకు ఇతర మంత్రులకు అప్పజెప్పారు. అది రూల్సుకు విరుద్ధమవుతుంది. సభకు బాధ్యతగా వారు తప్పకుండా జవాబు చెప్పాలి. తమరు ఎందుకు ఆ విధంగా ఎలా చేస్తున్నారు. అది న్యాయం కాదు. ఇక ముందు నుంచయినా తమరు రూలింగ్ యిచ్చి, ఎవరికి సంబంధించిన శాఖలకు వారే జవాబు చెప్పవలసిందిగా రూలింగ్ యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- నేను రూలింగ్ ఇస్తాను.

శ్రీ మొహమ్మద్ జానీ :- నల్గొండ జిల్లాలో కర్ఫ్యూ విధించారు. ప్రభుత్వము స్టేట్‌మెంటు ఇవ్వాలని........

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు స్టేట్‌మెంటు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. ఇస్తారు.

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- బడ్జెటు ప్రసంగములోనైతేనేమి, తరువాత జరిగినప్పుడయితేనేమి, ముద్రగడ పద్మనాభం గారి విషయంలో ఫైల్స్ మీ దగ్గర పెడతామని అన్నారు. ఇంతవరకు పెట్టలేదు.

MR. SPEAKER :- I have already taken necessary steps. You can come to my chambers and know more details. I do not know the technicalities.
నా చేంబరుకు వచ్చి నాకు చెప్పండి-

శ్రీ వి. రామభూపాల్ చౌదరి : కర్నూలు జిల్లాలో పొలిటికల్ మర్డర్సు ఆల్‌మోస్ట్ ఆల్టర్‌నేటివ్ డే జరుగుచున్నాయి. కుక్కలను చంపుకొన్నట్లు చంపుకొంటున్నారు. హోం మినిస్టరు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని - నిన్న మండల్ ప్రెశిడెంటును చంపారు.

MR. SPEAKER :- You can explain those details in the Chambers. I will take necessary steps.

శ్రీ డి. చినమల్లయ్య : కరీంనగర్ జిల్లాలో ఒక అబలను తోటపల్లి వెంకటలక్ష్మిని గత 2 సంవత్సరాల క్రిందట తన భర్త ఎక్కడనో మాయంచేసి రెండో అమ్మాయితో కాపురం చేస్తున్నాడు ఆ అమ్మాయి ఎక్కడుందో తెలియదు. దానిని గురించి నేను 74 క్రింద నోటీసు ఇచ్చాను ఇంతవరకు రాలేదు. రెండవది మంత్రిగారు........

మిస్టర్ స్పీకర్ :- మీ పార్టీ లీడరుకు యివ్వండి. వారు ప్రాధాన్యతను

బట్టి ఇస్తారు. దాని ప్రకారం అడ్మిట్ చేస్తున్నాను.

శ్రీ డి. చిన మల్లయ్య :- దీని విషయంలో న్యాయం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- ఆల్ రైట్.

శ్రీ ఎన్. విజయరామరాజు (నాగూరు) :- విజయనగరు జిల్లాలో మొత్తం ఉపాధ్యాయులు డి. ఇ. ఒ. ఎడ్ మెంటు ఆటిట్యూడ్‌కు వ్యతిరేకంగా చేస్తున్నారు. వారం రోజులయిపోయింది. వారు రెప్రజెంట్ చేసుకోడానికి ఇదివరకు లెజిస్లెటివ్ కౌన్సిల్ వుండేది. ఇవుడు లేదు. కౌన్సిల్‌లేని లోటు కొట్టవచ్చినట్లుంది. దీని మీద నేను 304 నోటీసు సోమవారం ఇచ్చాను.

మిస్టరు స్పీకరు :- ఎస్. ఎస్. క్యూ. అయితే నేను చూస్తాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ : నేను నల్గొండలో జరిగిన లా ఎండ్ ఆర్డరుకు సంబంధించి 304 నోటీసు ఇచ్చాను. అక్కడ ఇంకా ప్రశాంతత నెలకొనలేదు మంత్రిగారు సమాధానము మరల ఈ వాళ అన్నారు.

మిస్టరు స్పీకరు :- మంత్రిగారు స్టేట్‌మెంటు ఇస్తారు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- తమరిద్వారా విద్యార్థులకు జరుగుచున్న అన్యాయం చెబుతున్నాను. ఎంట్రెన్స్ టెస్టు పి. జి. కోర్సుకోసం జరిగింది. అవతల యూనివర్సిటీ వాళ్లు రిజల్ట్సు యివ్వడంలో ఆలస్యం అయింది. వారి ఫలితాలను తీసుకొని, మార్కుల్సు లిస్టు తెచ్చినా కూడా ఎంట్రెన్స్ టెస్టులో ర్యాంక్ వచ్చినాకూడా రెజెక్టు చేస్తున్నారు. తీవ్రమైన అన్యాయం జరుగుచున్నది. వారిని కోర్టుకు వెళ్లి ఆర్డర్సు తెచ్చుకోమని అంటున్నారు. ప్రతియొక్కరు కోర్టుకు వెళ్లి ఆర్డర్సు తేవాలంటే కష్టము. దానివల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుంది. వెంటనే ఈ విషయంలో తగిన చర్యలు చేపట్టాలి. లేకపోతే 304 క్రింద రెయిజ్ చేయడం జరుగుతుంది. మంత్రి గారిని జోక్యము చేసుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ కె. ఆదెన్న (సంతనూతలపాడు) :- కదిరి కోఆపరేటివ్ బ్యాంకులో

ఉ॥ 10.00 మాజీ బ్యాంకు అధ్యక్షులు 50 లక్షల రూపాయలు స్వాహా చేసారు. దానిమీద నేను నోటీసు ఇచ్చాను.

మిస్టరు స్పీకరు :- అది యిదివరకే ఎడ్మిట్ అయింది. ఆ విషయం సభ్యులకు కూడా తెలుసు.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- నేను విద్యా సమస్య మీద లేవనెత్తిన విషయంలో ఏమి చేశారు?

మిస్టరు స్పీకరు :- దాని విషయంలో ఒక నోటీసు యివ్వండి.

# ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రాముఖ్యత గల విషయములు

## (1) తాడిపత్రిలో పోలీసులు శ్రీ టి. సుబ్బన్నను అరెస్టు చేయుటను గూర్చి.

డా॥ కె. శివప్రసాదరావు :- పోలీసులు కొట్టారని ఆరోపించిన శ్రీ తగిరసపు సుబ్బన్న 1983 నుండి మద్దిపల్లి గ్రామంలోని ఒక ముఠాకు నాయకుడు. ఆయన కాంగ్రెసు ఐకి చెందినవారు కాగా తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రత్యర్థివర్గం నాయకుడు ఇంజా పెద్దనాగిరెడ్డి. ఈయన టి. సుబ్బన్న అన్న కుమారుడయిన రామాంజనేయులును ఓడించి సర్పంచిగా ఎన్నిక కావడం జరిగింది. పంచాయతీ ఎన్నికల నుండి ఇరువర్గాల మధ్య విభేదాలు పాతుకుపోయాయి. ఈ ఇరువర్గాలవారు ఒకరిపై ఒకరు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటివరకు సుబ్బన్న వర్గంపై 6 ఫిర్యాదులు, సర్పంచ్ వర్గంపై 7 ఫిర్యాదులు, మొత్తం ఆ రెండు వర్గాలపై 13 కేసులను రిజిష్టరు చేయడం జరిగింది.

20-6-1988 వ తేదీన సుబ్బన్న వర్గానికి చెందిన వెంకట్రామిరెడ్డి, మరో వ్యక్తికి చెందిన విద్యుత్ మోటారులకు సర్పంచ్ వర్గానికి చెందిన మద్దతుదార్లు నష్టంకలిగించారని ఆరోపిస్తూ నాయకుడయిన సుబ్బన్న తన 30మంది మద్దతుదార్లతో 21-6-1988 తేదీన మధ్యాహ్నం సుమారు 2 గంటలకు సర్పంచ్ పెద్దనాగిరెడ్డిగారి బత్తాయి పండ్లతోటలోనికి అక్రమంగా ప్రవేశించి ఆయిల్ ఇంజనులు, ప్లాస్టిక్ పైపులు మున్నగు వాటిని నాశనం చేశారు. మరల ఒకగంట తర్వాత శ్రీ సుబ్బన్న మరో 33 మంది సర్పంచి వర్గానికి చెందిన శ్రీ వెంకటనారాయణరెడ్డి తోటలోనికి అక్రమంగా ప్రవేశించి 183 బత్తాయిచెట్లను నరికివేశారు. ప్లాస్టిక్ పైపులను ధ్వంసం చేశారు. తోటలోని గుడిసెలోనికి బాంబు విసిరిన ఫలితంగా గుడిసెకు నిప్పు అంటుకున్నది. ఆ తరువాత వారు తుపాకులతో కాల్పులుకూడా జరిపారు. సుబ్బన్న తదితరులపై ముచ్చుకోట పోలీసు స్టేషనులో రెండు క్రిమినలు కేసులను రిజిష్టరు చేయడం జరిగింది. సుబ్బన్నతో సహా 16 మంది నిందితులను అరెస్టుచేసి 21-7-1988న రిమాండుకు పంపడం జరిగింది.

ఆయనను దిగంబరునిగా చేసి ఫైర్‌లెన్ స్థంభానికి కట్టివేసి: నోటిలోను, కళ్ళలోను కారంపొడిజల్లి ధర్మవరం అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు, తాడిపత్రి

పోలీసులు కొట్టారన్న విషయం నిజంకాదు. ముఠా కలహాలుగల వ్యక్తులతో ఆమె కఠినంగా వ్యవహరించడంలో పేరుపొందిన అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు గనుక ఆమెనుండి జామీనుమీద ఆయన విడుదల కాలేకపోయారు. శ్రీ టి.సుబ్బన్నను మెజిస్ట్రేటు ముందు హాజరు పరచినప్పుడు ఈ సావధాన తీర్మానంలో ఆరోపించి నట్లుగా ఆయనపట్ల అనుచితంగా ప్రవర్తించినట్లుగా ఫిర్యాదు ఏదీచేయలేదు.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారే ఈ సుబ్బన్న 80 సంవత్స రాల వృద్ధుడని ఆయన కాంగ్రెసు పార్టీకి చెందినవారని ఒప్పుకున్నారు. గత 3 సంవత్సరాలుగా గ్రామ కక్షలతో ఏలాంటి సంబంధ లేకుండా ఆయనమీద కేసులు ఏమీలేవు. మంత్రిగారు 6,7 కేసులు ఆయనమీద ఉన్నాయని అన్నారు. కాని అవేమీ లేవు. 80 సంవత్సరాల వృద్ధుడు తాడిపత్రిలో ప్రశాంతంగా జీవితం గడుపుతున్న వారు యీవిధంగా చెట్లు కొట్టాడని, మోటార్లు పగలగొట్టాడని అనడం సత్యదూరం. అదీకాకుండా 20 వ తేదీన అతనికి సంబంధించిన కొన్ని మోటార్లు పగలగొట్టారని చెప్పారు. అది ఎపుడో తెల్లవారుజామున జరిగితే 21వ తేదీన సుబ్బన్నగారికి సంబం ధించని చెట్లు కొట్టారని అంటున్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే సుబ్బన్న గారు ఒక గూపులో లేరు. ఈ పంచాయతీ ఎలక్షన్సు జరుగుతున్నప్పుడు వారు మెజారిటీ గ్రూపులో ఉన్నారు. ఈ ఎలక్షన్సులో పోటీచేశారు కాని వారికి నామ మాత్రం ఓట్లు వచ్చాయి తప్ప మెజారిటీలేదు. గత ఎలక్షన్సులో అయితే వారు పోటీ చేయలేదు. అటువంటివారు పట్టపగలు చెట్లుకొట్టి మోటార్లు ధ్వంసము చేయడానికి అవకాశం ఉందా ? దీనికి కారణం ఒకటి కనబడుతున్నది. ఈ సుబ్బన్నగారి అల్లుడు అనంతపురం కాంగ్రెసు సెక్రటరీగా ఉన్నారు. అయనను తెలుగుదేశం పార్టీలోకి రమ్మనమని అంతకుముందునుంచి బలవంతం చేస్తున్నారు. అట్లాగ తెలుగుదేశం పార్టీలోకి వస్తె కాంగ్రెసు బలం తెలుస్తుంది. నీవు తెలుగుదేశంపార్టీ లోకి రాకుండాపోతే కష్టాలు అనుభవించాల్సి వస్తుందన్నారు. అంతేకాదు ఈసుబ్బన్న గారిమీద కేసులు పెట్టినమాట వాస్తవం. ఈ సుబ్బన్నగారు ఏ.ఎస్.పి గారిని పలు సార్లు కలిసారు. నేను 80 సంవత్సరాల వృద్ధుడను చెట్లు ఏరకంగా కొడతాను. సుత్తి ఏవిధంగా ఎత్తగలను అనికూడా అన్నారు. దానిమీద ఏ. ఎస్. పి గారు సుబ్బన్నా నీవు ఏమీచేయలేదు. బాంబులుకూడా ఏమీ వేయలేదు. అని అన్నారు. కాని 17వ తేదీన మంత్రిగారు అనంతపురం వచ్చారు. ఈ ఏస్. ఎస్. పి. గారి భర్త పెనుగొండలో ఏ. ఎస్. పి. గా పనిచేస్తున్నారు. ఆ భార్యాభర్తలను యిద్ద రినీ కరీంనగర్ ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఒకరిని నక్సలైట్సు స్పెషల్ ఆఫీ సరుగానూ, మరొకరిని కరీంనగర్ ఎడిషనల్ ఎస్. పి. గానూ వేశారు. అందువల్ల ఆ రకమైన అల్లకల్లోల ప్రాంతాలు మాకువద్దు. ఎక్కడైనా ప్రశాంతంగా ఉన్నచోట

వేయవలసిందిగా మంత్రిగారిని వారుకోరడం జరిగినట్లు తెలుస్తున్నది. దానిమీద మంత్రిగారు అన్నది ఏమిటంటే మీరు తాడిపత్రిలో ఏమిచేస్తున్నారు? మా పార్టీ వారు కాంగ్రెసు వారిమీద కేసులు పెడితే ఏమీచేయలేదు. అక్కడవారికి సరైన దండన, శిక్ష యివ్వండి. ఆ తరువాత మీ ట్రాన్స్ఫర్ విషయం ఆలోచన చేస్తామని మంత్రిగారు చెప్పినట్లు తెలుస్తున్నది.

(బెల్)

మిస్టర్ స్పీకర్ :- నేను మధ్యలో బెల్ కొట్టటానికి కారణం ఏమిటంటే మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చిన తరువాత క్లారిఫికేషన్స్ అడగాలికాని స్పీచ్లు యివ్వడానికి అవకాశం లేదు. దీనిమీద యింకా ఐదుగురు సభ్యులు మాట్లాడాలి.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- వాస్తవంగా సుబ్బమ్మను 18వ తేదీన అరెస్టు చేయడం జరిగింది. ఆయన బట్టలు ఊడతీసారు. వేలాదిమంది చూస్తూఉండగా పోలీసు స్టేషన్లో కొట్టారు. కారం పట్టించారు. డిక్టేటర్షిప్ రాజ్యంలో జరుగుతున్న విధంగా కళ్ళకు గంతలుకట్టి బాధించారు. ప్రజలుకూడా దీనిని అరికట్టడానికి ప్రయత్నించారు. ఇపుడు అధికారంలో ఒకరు ఉండవచ్చు. తరువాత మరొకరు రావచ్చు. అధికారంలో ఉన్నవారు యీవిధంగా పోలీసులను పోషిస్తే ఏరకంగా ఉంటుందో దయచేసి ఆలోచన చేయాలని కోరుతున్నాను. కాబట్టి దీనిమీద ఒక కమిటీని వేయండి. కారం పట్టించడం అభూతకల్పన అని మంత్రిగారు స్టేటుమెంటుచేశారు. కాని అది అభూతకల్పన కాదు. దీనిమీద ఒక హవుస్ కమిటీనికాని, జుడిషియరీ కమిటీనిగాని వేస్తే ఎంక్వయిరీలో అన్ని విషయాలు తెలుస్తాయి.

శ్రీ సి. నర్సిరెడ్డి :- కాల్ ఎటెంషన్లో క్లారిఫికేషన్స్ అడగాలి. స్పీచ్లు యివ్వడంవల్ల సభాసమయాన్ని వృధాచేస్తున్నారు.

డా॥ కె. శివప్రసాదరావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చక్కని కథను అల్లడానికి ప్రయత్నించి విఫలమయ్యారని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను. ఎందుకంటే 17వ తేదీన అనంతపురం వెళ్ళినమాట వాస్తవంకాని ప్రోటాకోల్ ప్రకారం ఏ. ఎస్. పి. రావలసివుండగా రాలేదు. వారిని ఇంతవరకు చూడలేదని మనవిచేస్తున్నాను. ఇక వాస్తవాలకు వస్తే సుబ్బన్నగారు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. సుబ్బన్నగారి ముఠామీద 6 కంప్లయింట్స్ ఉన్నాయి. వరు చాకచక్యంగా తెరవెనుక వుండి ముఠాతగాదాలను నడుపుతున్నమాట వాస్తవం. ఇప్పుడు జరిగిన ఘటనలో వారు ప్రత్యక్షంగా వుండి నరికారని చెప్పలేదు. కాని వారు లీడ్చేశారని పోలీసు దర్యాప్తులో తేలింది. ఎలాంటి పక్షపాతం లేకుండా రెండో ముఠామీదకూడా

కేసులు బనాయించడం జరిగింది. ముద్దాయిలపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందులో పార్టీప్రమేయం లేదు. పోలీసులు కఠినంగా వ్యవహరించకపోతే అక్కడి ముఠాతగాదాలను ఉద్రిక్త పరిస్థితులను అరికట్టడం. శాంతిభద్రతలను పరిరక్షించడం కష్టం. ఇరువర్గాల వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది, ఇందులో పార్టీల ప్రసక్తేలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- చక్కటికథ అల్లారని మంత్రిగారు చెప్పారు. మంత్రిగారు నిర్వహిస్తున్న శాఖలు హోం మరియు చలనచిత్ర అభివృద్ధి శాఖలు. చలనచిత్రం అంటే మనకు తెలుసు-లేనిది ఉన్నట్టూ, ఉన్నదిలేనట్టుగా చూపించడం. వారికి ఆ అలవాటు వున్నట్టుగా ఉంది. నేను తమద్వారా మనవిచేసేది—
I am not going into the facts of what Mr. Diwakar Reddy has said. I will just go by the statement of the Home Minister. Let me say. ఈ మంత్రిగారికి మంత్రికాకముందు ఇలాంటి వాటిలో చాలా అనుభవం ఉంది. కాబట్టి వారికి బాగా తెలిసేవుంటుంది.

Mr. Speaker : There are two things. Somewhat we have to avoid expressing excited indignation. You have gone on attacking. He is a leading doctor and hi is not involved in politics before. ఫార్బీవల్ విషయాలు మీకు తెలుసు.

Sri D. K. Samarasimha Reddy :- Even todas cases are pending against him. If the Hon. Speaker is going to give some good conduct certificate better I withdraw.
వారు ఇచ్చిన జవాబునుబట్టి నేను చెబుతున్నాను.

Mr. Speaker : You also gei good conduct certificpte I am prepared to give you

Sri D. K. Samarasimha Reddy :- What is the basis for this ? వారు చెప్పిన జవాబులో సుబ్బన్న వర్గంపై ఆరుకేసులు, సర్పంచు వర్గంపై ఏడు కేసులు ఉన్నాయని చెప్పారు. అంటే ఎవరిపై ఎక్కువ కేసులు ఉన్నాయోచూడండి ఎక్కువ కేసులు ఉన్నవారిని ఎందుకు అరెస్టు చేయలేదు. వారిని ఇదేపద్ధతిలో ఎందుకు ట్రీట్ చేయలేదని అడుగుతున్నాను. 1965 నుంచి అనేకనేరాలకు సుబ్బన్న కారకుడు అని చెప్పారు. అలా చెప్పడానికి బేసిస్ ఏమిటి ? 1965 నుంచి అంటే గత 25 సంవత్సరాల్లయుంచి ఆయనను ఒక్క కేసులోకూడా ఇంప్లీడ్ చేయలేదు. కాని ఈరోజున కేసులు పెడుతున్నారు. అంటే ఇంతకంటే పచ్చిఅబద్ధం, ఇంత కంటే చిత్రీకరించడం ఏమైనా ఉందా ? ఇది పక్షపాత ధోరణి కాకపోతే ఏమిటని అడుగుతున్నాను.

డా॥ కె. శివప్రసాదరావు :- అధ్యక్షా, నేను చలనచిత్ర అభివృద్ధి శాఖను నిర్వహిస్తున్నమాట నిజమేకాని—గౌరవ శాసనసభ్యులుకూడా నిర్వహించారను కొంటాను. ఇఫ్ ఐ రిమెంబర్ కరెక్ట్‌లీ. తమకు ఇంతకుముందు మనవిచేశాను. నామీద నేరం నిరూపిస్తే శాసనసభ సభ్యత్వానికిగాని, మంత్రిపదవికిగాని రాజీనామా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. పుకార్లమీద మీకు మాట్లాడటం సమంజసంకాదని మనవిచేస్తున్నాను.

(అంతరాయము)

ఇక సావధాన తీర్మానం వచ్చినంత మాత్రాన వాస్తవంకాదు. ఇందులో చెప్పినట్లు సుబ్బన్న వర్గంమీద ఆరు కేసులు, సర్పంచు వర్గంమీద ఏడుకేసులు వున్న మాట వాస్తవమే. అయితే కాల్ ఎటెన్షన్ వచ్చినంత మాత్రాన సుబ్బన్నమీద పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారనడం కరెక్టుకాదు. అదేవిధంగా కాల్ ఎటెన్షన్ రాక పోయినాకూడా సర్పంచు వర్గానికి చెందినవారుకూడా నాదగ్గరకువచ్చి తమను వేధిస్తున్నారని, కేసులు పెట్టారని చెప్పడం జరిగింది. రాయలసీమ ప్రాంతంలో ముఠా తగాదాలు, కక్షలు వుండడంవల్ల అక్కడ శాంతిభద్రతలను కాపాడడంకోసం ప్రత్యేకమైన అధికారులను నియమించడం జరిగింది. అక్కడ అక్రమంగావున్న ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం, తగాదాలకు పాల్పడే అన్నివర్గాల వారిపట్ల కటినమైన చర్యలు తీసుకోవడం వాస్తవం అని మనవిచేస్తున్నాను.

(అంతరాయము)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : నేను చెప్పేది ఓపికగా వినండి.

మిస్టర్ స్పీకర్ :- నాకు చాలా ఓపికవుంది.

Do not suddenly change. You withdraw certificates which you were earlier issued. Without notice do not withdraw the certificates.

Sri D. K. Samarasimha Reddy : We do compliment the Hon. Speaker.
వారు రిజిగ్నేషన్ ఇస్తామన్నారు కాబట్టి చెబుతున్నాను.
Expunged on ordered by the chair.

)(ఇంటరప్షన్)(

శ్రీ కె. వి. నారాయణరావు :- వారు చెప్పింది ఎక్స్‌పంజ్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :- (శ్రీ కె. వి. నారాయణరావును ఉద్దేశించి) : మంత్రి గారి గురించికాదు, కాల్ ఎటెన్షన్‌లో పేర్కొన్న ముద్దాయిల గురించి అడిగారు. ఒక వర్గంపై 6 కేసులు, మరొక వర్గంపై 7 కేసులు వున్నాయి, వారిపై ఏమిచర్య తీసుకోబోతున్నారని అడిగారు, అంతే.
If they are there they may be expunged. I have already ordered.

డా॥ కె. శివప్రసాదరావు -- కాల్ ఎటెన్షన్‌కు సంబంధించిన విషయాన్ని కూడా గౌరవసభ్యులు ప్రస్తావించారు కాపట్టి దానికి సమాధానం చెప్పడానికి 3, 4 నిముషాలు టైం ఇవండి, ఎక్స్‌ప్లయిన్ చేస్తాను.

Mr. Speaker : Not necersary. Let us go by.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : సమరసింహా రెడ్డిగారు మంత్రిగారిపై ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణల గురించి సమ్మాధానం చెప్పడానికి మూడునిమిషాల సమయం ఇవ్వాలని మంత్రిగారు అడిగారు. కాబట్టి వారికి సమయంఇస్తే బాగుంటుంది లేకపోతే మంత్రిగారిపై వారుచేసిన ఎలిగేషన్స్ నిజమని భావించవలసి వస్తుంది కదా ? హోం మినిస్టరుగారు లాకప్‌లో వున్నారని చెప్పడం—ఇవన్నీ భరించడానికి మేము సిద్ధంగా లేము. అందువల్ల మంత్రిగారికి వారి అభిప్రాయాలు చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయము)

శ్రీ మహమ్మద్ జానీ : మంత్రిగారిని ఒక ప్రత్యేకమైన రిటన్ స్టేట్ మెంట్‌తో ముందుకు రమ్మనండి, ఈ ప్రశ్న అడగను.

Mr. Speaker ; Those unwauted remarks have been taken out of the records. Further the question of replying docs not arisc.

శ్రీ సి హెచ్. విద్యాసాగర్ : నామీద కేసులు రుజువయితే రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నానని మంత్రిగారు అన్నారు. అయితే గౌరవసభ్యులు ఏమన్నారు అంటే వారిపై వున్న కేసులు విత్‌డ్రా చేస్తూ జి.ఓ. జారీచేయడం జరిగింది. కాబట్టి కేసులు రుజువుఅయ్యే అవకాశంలేదు అన్నారు. కాబట్టి మంత్రిగారికి వివరించే అవకాశం ఇవ్వాలి. ఒకవేళ మీరు ఎక్స్‌ఫంజ్‌చేస్తే ఒక్క పోర్షన్ మాత్రమే కాకుండా కాల్ఎటెన్షన్‌తో సంబంధంలేని విషయాలన్నింటినీ ఎక్స్‌పంజ్‌చేస్తే ఫలవాలేదు.

మిస్టర్ స్పీకర్ : కాల్ ఎటెన్షన్‌తో సంబంధంలేని ఏవయితే అన్‌పాంటెడ్ రిమార్క్స్ వున్నాయో వాటిని ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

డా॥ కె. శివప్రసాదరావు : తీవ్రమైన ఆరోపణలు చేశారు కాబట్టి ఎక్స్‌పంజు చేయడం కాదు, నాకు అవకాశంయిస్తె ఎక్స్‌ప్లయిన్ చేస్తాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : మంత్రిగారు సమాధానం చెపుతాను అన్నారు కాబట్టి అవకాశం యివ్వండి. ఉ॥ 10-00

All the things which have been expunged may kindly be restored Sir

Mr. Speaker : I think now those remarks have been taken out.

ఇది సైడ్ ట్రాకింగ్ ఇస్యూ అయిపోతోంది.

I am conducting the proceedings.

శ్రీ మహమ్మద్ జానీ : ఇక్కడ ఎన్ని కేసులు ఉన్నాయనేది ప్రధానమైన సమస్యకాదు. వాళ్లు ఏ పద్ధతిని అవలంబించారన్నది.

శ్రీ కె. ఎర్రన్నాయుడు : కాల్ ఎటెన్షన్ తరువాత డిబేట్ వుండకూడదు, కాని ప్రతిరోజూ అట్లాగే జరుగుతోంది. దానివల్ల సభకు అంతరాయం కలుగుతోంది కాబట్టి ఇకముందు కాల్ ఎటెన్షన్ నోటీసుకు రిప్లయి ఇచ్చాక క్లారిఫికేషన్స్ మాత్రమే అడగాలి. లేకపోతే డిమాండ్స్ చర్చకు రాకుండాపోతున్నాయి.

శ్రీ పి. నర్సిరెడ్డి : సభ్యులు మాట్లాడేటప్పుడు ఒకరినొకరు చాలెంజ్ చేస్తూ ఇటుప్రక్కవారు, అటుప్రక్కవారు రిజిగ్నేషన్ ఇస్తామంటున్నారు. అలా చెప్పడమేకాని ఎవ్వరూ ఇవ్వడంలేదు. అందువల్ల వారు స్పీకర్‌దగ్గర కండిషనల్‌గా రిజిగ్నేషన్ లెటర్స్ పెడితే బాగుంటుంది.ఆ విధంగా అయినా స్పీకర్ దగ్గర పెడితే బాగుంటుంది. మరలా పద్ధతి మార్చకండి.

శ్రీ మహమ్మద్ జాని : అధ్యక్షా, ఎంతమందిమీద కేసులు పెట్టారనేది సమస్యకాదు పోలీసుల ప్రవర్తన ప్రధాన సమస్య. వారు యిక్కడ అమానుషంగా దారుణంగా ప్రవర్తించారనేది మీ దృష్టికి తెస్తున్నాను. ఎ.ఎస్.పి అయిన శ్రీమతి తేజస్వి మీద క్రిమినల్ కేసెస్ వున్న విషయం ప్రభుత్వానికి తెలుసా? అనంతపూర్ మునిసిపల్ చైర్మెన్‌ను అక్రమంగా, అమానుషంగా కొట్టినందుకు, అనంతపూర్‌లో విద్యార్థులను కొట్టినందుకు వారు కేసులు పెట్టినమాట వాస్తవమా? తిమ్మిడి కేసు పెండింగులో వుందా?

మిస్టరు స్పీకరు : క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి.

శ్రీ మహమ్మద్ జాని : అధ్యక్షా, నా వుద్దేశం శ్రీమతి ధర్మతేజస్వి దీప అనే ఎ. ఎస్. పి. పోలీస్ ఆఫీసరులాగా కాకుండా ఉగ్రవాదిలాగా వ్యవహరిస్తున్నదని చెప్పడమే నా ఉద్దేశ్యం. అటువంటి ఆఫీసర్ సుబ్బన్నగారిని స్థంభానికి కట్టి కొట్టినట్లు సాక్ష్యాధారాలు వున్నాయి. స్థంభానికి కట్టివేసినమాట వాస్తవమా? నిజానిజాలు బయటకు రావడానికి విచారణ కమిటీ వేస్తారా ?

డా॥ కె. శివప్రసాదరావు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఎ.ఎస్.పి. గారు ఉగ్రవాదిగా పనిచేస్తున్నమాట వాస్తవంకాదు. వరికి సమర్ధవంతమైన ఆఫీసర్‌గా పేరువుంది. ఆ ప్రాంత గ్రామాల్లో ముఠా తగాదాలు, విపరీతంగా మర్డర్స్, రైతువర్గానికి ఆదాయం తెచ్చిపెట్టె పండ్లచెట్లను నరకడం మొదలైనవి ఎక్కువగా జరుగుతున్న పరిస్థిలలో, పరిస్థితులను అదుపులోనికి తీసుకురావడానికి కాస్త కటినంగా వ్యవహరిస్తున్నమాట వాస్తవమే సుబ్బన్నగారిని స్థంభానికి కట్టి కొట్టి కళ్ళల్లో కారంపొడి చల్లడం అనేది వాస్తవంకాదు.

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, ఆవిడమీద కేసులు వున్నాయా లేదా అని అడిగాను. క్లారిఫికేషన్ ఏమయినా యిప్పిస్తారా ?

డా. కె. శివప్రసాదరావు : అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు కేసులు ఏవీ బుక్ కాలేదు.

శ్రీ జె. సి రివాంరరెడ్డి : అధ్యక్షా, ఒకపార్టీకి సంబంధించిన వారినే అరెస్టు చేస్తున్నారు. యింకొకవైపు వారిని అరెస్టు చేయడంలేదు.

## (2) కరీంనగరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు శ్రీరాంసాగర్ నుండి ఎత్తిపోతల పధకాలను గూర్చి :

(భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి) శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, కరీంనగరు, వరంగల్లు, నలగొండ జిల్లాలలో అనావృష్టి ప్రాంతాలలోని ప్రజలు సాగునీటి సదుపాయాల నిమిత్తం ఆందోళన చేస్తున్నారు. ఆ ప్రాంతాలలోని ప్రజల విజ్ఞప్తులను పురస్కరించుకొని ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించింది. శ్రీరాంసాగరు ప్రాజెక్టులో లభ్యమవుతున్న 20 శతకోటి ఘనపుటడుగుల నీటిని వినియోగించుకుంటూ, కరీంనగరు, వరంగల్లు, నలగొండ జిల్లాల ప్రాంతాలకు వర్తించే విధంగా 2.2 లక్షల ఎకరాల ఆయకట్టును సాగుచేసే నిమిత్తం ప్రాధమిక దర్యాప్తులనుబట్టి, రూ. 858.30 కోట్ల తాత్కాలిక ఖర్చుతోకూడిన పధకానికి సంబంధించిన సాధ్యాసాధ్యాల నివేదికను తయారుచేయడం జరిగింది. దీనితోపాటు మంచి

## (2) కరీంనగర్ జిల్లాలోని మెట్టప్రాంతాలకు శ్రీరాంసాగర్‌నుండి ఎత్తిపోతల పధకాలనుగూర్చి

నీటిసదుపాయాలనుకూడ సమకూర్చాలని ప్రతిపాదించడమయింది. వివిధబాలెన్సింగు రిజర్వాయర్ల క్రింద ముంపుకు గురవుతున్న ప్రాంతంతోపాటు ఈ పధకం కోసం సేకరించిన భూమి విస్తీర్ణం సుమారు 50,828 ఎకరాలు. నీటిని తోడడానికి కావలసిన విద్యుచ్ఛక్తి సుమారు 88.5 మెగవాట్లు ఎకరాకు రూ. 29,831/-ల ఖర్చుకాగలదని అంచనా వేయడమైనది.

ఈ పధకాల నివేదికను కేంద్ర జలసంఘానికి పంపడమయింది. కేంద్ర జలసంఘం తెలియజేసిందేమిటంటే ప్రస్తుతం ఊహించినట్లుగా ప్రాజెక్టుకు పెట్టుబడి వ్యయం నిర్వహణ ఖర్చు ఎక్కువ అవుతుంది. కనుక వెనుకబడిన ప్రాంతాలకు ప్రయోజనం చెకూర్చే దృష్టితో ప్రత్యేకించి ఈ ప్రాజెక్టు నిమిత్తం కేంద్ర ప్రభుత్వం నుండి తగినంత పెట్టుబడి విరాళాన్ని పొందే అవకాశం ఉన్నప్పుడుమాత్రమే దానిపై తదుపరి చర్య తీసుకోడానికి వీలుఅవుతుంది.

అధిక పెట్టుబడి, అధిక నిర్వహణ వ్యయం దృష్ట్యాను, అధికభాగం ముంపుకు గురౌతున్న దృష్ట్యాను ప్రాజెక్టు అమలుపరచదగినదిగా లేదని కేంద్ర జలసంఘం అభిప్రాయపడింది. అందువల్ల వరదనీటిని పొందడంకు అనుగుణంగాను, ఎత్తిపోతద్వారాను వినియోగించుకొంటూ ఆ ప్రాంతానికి సాగునీటి సదుపాయాలను సమకూర్చే నిమిత్తం ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించవలసిందిగా ప్రభుత్వం కోరింది. పెద్దవాగుపై ప్రతిపాదించిన రిజర్వాయరు స్థానంలో రెండు చిన్న బాలెన్సింగు రిజర్వాయర్లను ప్రతిపాదించడం ద్వారా ముంపు ప్రాంతాన్ని తగ్గించే నిమిత్తం పరిశీలనలు పురోగతిలో ఉన్నాయి. అధికంగా ముంపుకు గురయ్యే ప్రాంతాన్ని పంట మార్పిడి విధానంద్వారా తగ్గించడానికి పరిశీలనలు జరుగుతున్నాయి. పధకం వ్యయాన్ని తగ్గించేందుకు వీలుగా, కొంతభాగం ఎత్తిపోతవిధానాన్ని కొంతమేరకు పారుదల కాలువను ఏర్పాటు చేయడంద్వారా పంపింగ్ విధానంద్వారా కాగల అధిక ఖర్చును తగ్గించవచ్చునని ఉద్దేశించడమైనది. ఈపధకం ఇంకా పరి ఉ॥ 10;
శీలనలో ఉంది.

శ్రీ డి. చినమల్లయ్య : ఇప్పుడు వారు ఏదయితే 4 వేలు, 8 వేలు ఎకరాలు అని ఏదయితే అంటున్నారో అది తప్పు. ఇటు 4 వేల ఎకరాలు అంటే మేము చెరువులు, కుంటలు నింపే ప్రోగ్రాము అడుగుతున్నాము. చెరువులు, కుంటలు నింపినందువల్ల మెట్టప్రాంతాల బావులలో ఊటలువచ్చి మంచినీరు దొరికి ఆ ప్రాంతము సస్యశ్యామలం కావలసింది. మేము చెరువులు, కుంటలు అన్నప్పుడు ఒక్క శిఖరం చెరువు క్రిందనే 4 వేల ఎకరాలు ఉంది. వారికి తప్పుడు లెక్కలు అందిస్తున్నారు. 50 వేల ఎకరాలకు కాస్ట్ అని లెక్కకడుతున్నారు.

(2) కరీంనగర్ జిల్లాలోని మెట్టప్రాంతాలకు
శ్రీరాంసాగరు నుండి ఎత్తిపోతల పథకాలనుగూర్చి

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : నేను వారు ఇచ్చిన 304 చదువుతాను.

మిస్టరు స్పీకరు : పర్కులేషన్ టాంక్స్ గవర్నమెంటు పెట్టాలని ఒక నిర్ణయానికి....

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : వారు 2 లక్షల చిల్లర ఎకరాలకు అంటే మేము ఫ్లడ్ ఫ్లో కెనాల్ క్రింద అని తయారుచేసినది. వారు ఇప్పుడు చెరువుల గురించి అడుగుతున్నారు. ఆ సమాచారం ప్రస్తుతం నా దగ్గరలేదు.

మిస్టర్ స్పీకర్ : వారుచెప్పేది పర్కులేషన్ టాంక్స్‌లో నీరునిండితే అండర్‌గ్రౌండు వాటర్ లెవెల్ పైకివస్తుంది. డ్రైక్రాప్స్‌కి లాభం కలుగుతుందని, దానిక్రింద వేలాది ఎకరాలని చెప్పడం జరుగుతోంది?

శ్రీ డి. చినమల్లయ్య : కరీంనగర్ జిల్లాలో శ్రీరాంసాగర్ నుంచి ఎత్తిపోతల పథకాల స్కీమ్‌వారి దృష్టికి తెచ్చాము. అది ఎత్తిపోతల పథకం గురించి మేము 2 లక్షల ఎకరాలని చెప్పలేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : నాకు ఇచ్చినది సర్వశ్రీ విద్యాసాగరరావు, మహమ్మద్ రజబ్ అలీ, డి. చినమల్లయ్య, చౌహాన్, యాదగిరిరెడ్డి, కరీంనగర్ జిల్లాలోని మెట్టప్రాంతాలకు శ్రీరాంసాగర్ క్రింద ఎత్తిపోతల పథకాలు అమలు పరచడం ద్వారా ఆ ప్రాంతాలలో ఉన్న తీవ్రమైన కరువుకాటకాల ప్రాంతాలకు మంచినీటి సౌకర్యం అందించడంతోపాటు సుమారుగా 2 లక్షల ఎకరాలకు నీరు అందించడానికి అక్కడ అవకాశం ఏర్పడుతుంది కనుక మెట్టప్రాంతాలకు ఎత్తిపోతల పథకాలు చేపట్టడానికి మంత్రివర్యులు ప్రకటన అంటే రెండు లక్షల ఎకరాలు అన్నప్పుడు ఈ ప్రాజెక్టేకాని ఇంకో ప్రాజెక్టు కాదు.

శ్రీ డి. చినమల్లయ్య : రెండు లక్షలు అనేది పొరపాటు. కుంటలు, చెరువులు నింపడంద్వారా లక్ష ఎకరాలు సాగయ్యే అవకాశం ఉంది. వారు ఎకరా కాస్ట్ గురించి తీసుకువస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ఉంది. లిఫ్టు ఇరిగేషన్ ఉంది. ఈ రెండింటితో సక్రమంగా సాగుబడి అవుతుంది. ఈ రెండింటిని కలిపి వారు చెప్పవచ్చు. కాని దీనికి క్వశ్చన్ ఇస్తే అని టెక్నికాలిటీస్ పెట్టడం బాగోలేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : తమద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. వారు ఒక రిప్రజెంటేషన్ ఇస్తే తప్పకుండా పరిశీలిస్తాము.

## (3) మీరాలంమండి, సబ్జిమండి ప్రాంతాలలోని చెత్తను తొలగించుట గూర్చి

పురపాలక శాఖామంత్రి (శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి) : అధ్యక్షా, హైదరాబాదులోని మీరాలమ్ మండి మరియు సబ్జిమండి రెండును వ్యవసాయ మార్కెటింగు కమిటీ అధీనములో వున్నవి. అక్కడ, చెత్తా చెదారములను సెప్టెంబరు, 1987 వరకు హైదరాబాద్ నగరపాలక సంస్థవారు తీసివేశారు. అట్టి చెత్తా చెదారములు తీయుటకుగాను నగరపాలక సంస్థకు మార్కెటింగు కమిటీవారు పరిహారం చెల్లించుచుండిరి. సెప్టెంబరు, 1987 వరకు రూ. 9.87 లక్షలు చెల్లించవలసియున్నది. నగరపాలక సంస్థకు బాకీఉన్న డబ్బును చెల్లించమని కోరగా వ్యవసాయ మార్కెటింగు కమిటీవారు చెల్లించలేదు. పైగా వ్యవసాయ మార్కెటింగు కమిటీవారు తామే మీరాలమ్‌మండి మరియు సబ్జిమండిల నుంచి చెత్తాచెదారం సెప్టెంబరు, 1987 నుండి తీసివేయుదమని మరియు పారిశుద్ధ్య బాధ్యతను తామే స్వీకరింతుమని తెలిపియున్నారు. కావున: పైరెండు స్థలముల నుండి చెత్తాచెదారం తీసివేసే బాధ్యత వ్యవసాయ మార్కెటింగు కమిటీపై యున్నది. హైదరాబాదు నగరపాలక సంస్థవారు సెప్టెంబరు, 1987 నుండి మీరాలమ్ మండి నుండి మరియు సబ్జిమండి నుండి చెత్తా చెదారం తీసివేసే బాధ్యతనుండి విరమించుకున్నారు. అయితే ఈ స్థలల్లో చెత్తాచెదారం విపరీతంగా పెరిగిపోయినందున అంటువ్యాధులు ప్రబలే అవకాశముందని ప్రభుత్వ దృష్టికి రావడంతోనే, మున్సిపల్ కార్పొరేషన్ వారిని, మీరాలమ్ మండి మరియు సబ్జిమండిల నుండికూడా యుద్ధప్రాతిపదికపై చెత్తాచెదారం తొలగించవలసిందిగా కోరడమైనది. ప్రభుత్వం కోరిన ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్‌వారు చెత్తాచెదారం తీసివేసే కార్యక్రమాన్ని చేపట్టినారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి : హైదరాబాదు సిటీలోని మీరాలం మండి, సబ్జిమండిల నుంచి చెత్తాచెదారం ఎత్తివేయవలసిన బాధ్యత ఉంది. ఇప్పుడు మార్కెటింగు డైరెక్టరువారు తీసుకున్న నిర్ణయాలు చెప్పారు. వారుమాత్రం మీరాలంమండి, సబ్జిమండిల నుంచి ఒక నెలరోజుల నుంచి చెత్తాచెదారం ఎత్తడంలేదు. అక్కడ ఉన్నటువంటి వర్షంనీరు కాలువనుంచి - దానికి కట్టలు లేవు కనుక మురికి అంతా బయటకు వస్తోంది. హయిదరాబాదు, సికింద్రాబాదుల నుంచి కూరగాయలకోసం ఈ మండీలకు వచ్చేవారు వేలసంఖ్యలో ఉన్నారు. అక్కడ మురికిగుంటల మధ్య కూరగాయలు కొంటే కలరా, అతిసార వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. మీరాలం మండిలో కూడా డ్రెయినేజ్ నీరు, వర్షము నీటితో ఆ ప్రాంతం నిండిపోయి ఉంది.

(3) మీరాలమండి, సబ్జిమండి ప్రాంతాలలోని
చెత్తను తొలగించుట గూర్చి.

ఈ డ్రైయినేజ్ నీరు క్లీన్‌చేసే బాధ్యత కార్పొరేషన్‌ది. ఇటు కార్పొరేషన్ కాని, అటు మార్కెటింగు కమిటీవారుకాని వీటిల్ని క్లీన్‌చేయడలలేదు. ఇవేకాకుండా భాగ్య నగరంలోని ఏగల్లీచూచినా, ఏ వీథి చూసినా అక్కడ పెంటకుప్పలు పర్వతాల మాదిరిగా చెత్తాచెదారంతో పేరుకుపోయి ఉన్నాయి. ఈ కార్పొరేషన్ సిబ్బంది ఏమాత్రం పనిచేయడంలేదు. మరి ఎం. ఐ. ఎం అధికారంలోకి వచ్చిందని పని చేయడం లేదా, అధికారుల నిర్లక్ష్యంవల్ల పనిచేయడంలేదా, సిబ్బంది ఎందుకు పని చేయడంలేదు. ఈ మూడు విషయాలపైన మంత్రిగారు చెప్పాలి. నీలోఫర్ హాస్పిటల్‌లో ఒక అమ్మాయి చనిపోయింది. ప్రతిరోజు 20 నుంచి 50 మంది అడ్మిట్ అవుతున్నారు నీలోఫర్‌లో. అదేరకంగా గోల్కొండలో మొన్న అయిదవ తేదీన అడ్మిట్ అయిన ఒకరు....

మిస్టర్ స్పీకర్ : మీరు సబ్జక్టుకి కన్‌సైన్ అయి చెప్పండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి : ఈ చెత్తాచెదారం పేరుకుపోవడం వల్ల కలరా, అతి సార వ్యాధి నగరములో రావడంవల్ల ఇప్పటికే ఇద్దరు చనిపోవడం జరిగింది. మరి మంత్రిగారు యుద్ధప్రాతిపదికపై పనిచేస్తున్నారని చెపుతున్నారు కాని అది ఎంత వరకు చేస్తున్నారన్నది నాకు అనుమానంగా వుంది. రెండురోజుల క్రితం మంత్రి గారిని స్వయంగా తీసుకుపోయి చూపించడం జరిగింది. మంత్రిగారు చెప్పినా పని చేయడంలేదా ? అంటువ్యాధులు రాకుండా వారు ఏమిచర్యలు తీసుకున్నారు? నీవర్ హాస్పిటల్‌లో రోజుకు 50 మందికి పైనే అడ్మిట్ అవుతున్నారు. గోల్కొండలో కూడా అలాగే. అడ్మిట్ అవుతున్నారు.

మిస్టర్ స్పీకర్ - మీరు చెప్పినది వాస్తవంకాదని నేను అనడంలేదు. మీరు సబ్జెక్టు డైల్యూట్ చేశారు. ఎవరు బాధ్యులో చెప్పకుండా ప్రభుత్వం, మంత్రిగారు అంటే మంత్రిగారు రమ్మంటే వచ్చి ఉంటారు. కార్పొరేషన్ ఉంది, కమీషనర్ ఉంటారు, మేయర్ ఉంటారు. సిటీకి ఆ వ్యవస్థ ఉంది. అది అంతా వదలిపెట్టి మంత్రిగారు అంటే, దినికి ఎట్లా బాగుచేయాలి అనేది అందరు ఆలోచన చేయాలి.

శ్రీ ఎ. నరేంద్ర : అధికారులు ఏమిచేస్తున్నారు? మంత్రిగారు చెప్పినా ఏక్షన్ తీసుకోలేదుకదా! ఎక్షన్ ఏమి తీసుకున్నారు. వారు ఆర్డర్సు ఇచ్చినా పని చేయడంలేదు.

(2) కరీంనగర్ జిల్లాలోని మెట్ట ప్రాంతాలకు
శ్రీరాంసాగర్‌నుండి ఎత్తిపోతల పథకాలనుగూర్చి

మిస్టర్ స్పీకరు : మీరు పూర్తిగా కాకుండా సగం చెప్పడముతో ఆయన ఇరకాటంలోపడి ఆయన సక్రమమైన సమాధానం చెప్పే పరిస్థితి ఉండదు ఎవరి లోపం ఉంది ? అది తొలగించడానికి సరయిన ఆలోచనచేసి చెప్పండి.

శ్రీ బి వి. మోహనరెడ్డి : అధ్యక్షా, ఈ మీరాలంమండి, సజ్జిమండి విషయంలో 1982 నుంచి 87 వరకూ చెత్తాచెదారాలు మునిసిపల్ కార్పొరేషన్‌వారు తీసి వేసారు. దీనిని తీసివేసేందుకు అక్కడున్న మండీలనుంచి కొంత కాంపెన్సేషన్ వసూలు చేసేవారు. 27 సెప్టెంబరు వరకూ డబ్బు ఇవ్వకపోతే మునిసిపల్ కార్పొరేషన్‌వారు కమిటీవారిని డబ్బు ఇవ్వమని అడిగారు. డబ్బు ఇవ్వకపోవడంవల్ల మునిసిపల్ కార్పొరేషన్‌వారు పారిశుద్ధ్య కార్యక్రమం ఆపివేయడం జరిగింది. ప్రభుత్వ దృష్టికి తెచ్చిన వెంటనే కమీషనర్‌ను, సంబంధించిన అధికారులను పిలిచి తగిన ఆదేశాలు ఇచ్చాము. యుద్ధప్రాతిపదికమీద తీసివేయాలని చెప్పడం జరిగింది. గట్టిగా ఆ కార్యక్రమం నిన్నా, మొన్నాకూడా లారీన్‌పెట్టి తీసివేయడం జరుగుతోంది. మునిసిపల్ కార్పొరేషన్‌వారి బాధ్యతా, లేక మార్కెట్‌యార్డ్‌ల బాధ్యతా అన్నదానికి రెండురోజుల క్రితమే మీటింగుపెట్టి, మార్కెటింగుయార్డ్‌కు సంబంధించిన అధికారులను మాకు సంబంధించిన అధికారులను పిలిపించి మాట్లాడటం జరిగింది. ఆ మీటింగులో మునిసిపల్ కార్పొరేషన్ వారిదే బాధ్యత అని, పారిశుద్ధ్యం వారే చేయాలని నిర్ణయిం చేయడం జరిగింది. వారికి ఇచ్చే రు. 9 లక్షల కాంపెన్సేషన్ కూడా ఇమీడియట్‌గా మునిసిపల్ కార్పొరేషన్ వారికి ఇవ్వాలని చెప్పడం జరిగింది. రాబోయే దినాలలో ఎక్కడయినా సరే మండీస్‌వద్ద పారిశుధ్యం చేయడం మునిసిపల్ కార్పొరేషన్‌వారి విధి అని చెప్పడం జరిగింది. బాల్‌రెడ్డిగారు చెప్పినట్లు నేను కూడా స్పెషల్ ఇన్స్‌పెక్షన్ చేశాను దానిమీద చర్యతీసుకోవడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దాదాపు 120 లారీలు పనిచేస్తున్నాయి కొన్ని చెడిపోయాయి అన్నారు. వాటిని రిపేర్ చేయించమని చెప్పడం జరిగింది. దానితో బాటు లారీన్ ప్రయివేటుగా తీసుకొన్నారు. ఇంకా అవసరం అయితే ఇంకో 50 లారీలనుకూడా ప్రయివేటుగా తీసుకోమని కమీషనర్ గారికి తెలియజేయడం జరిగింది. వెంటనే పారిశుధ్యం కార్యక్రమం చేపట్టాలని చెప్పడం జరిగింది. ఉ. 10 30

ఆరోగ్య విషయంలో కలరా వచ్చి ప్రజలు భయాందోళనలు చెందుతున్నారని గౌరవ సభ్యులు అన్నారు ఎక్కడా జంటనగరాలలో కలరాలేదు. అతిసార వ్యాధి సంవత్సరం పొడుగునా అక్కడక్కడా వుంటుంది. లేదని నేను చెప్పడం లేదు. దానివల్ల ప్రజలు భయాందోళనలు చెందవలసిన అవసరంలేదు. స్లమ్‌ఏరియాస్‌లో, లో లెవెల్ ఏరియాస్‌లో కలరా ఇంజక్షన్లు, కలరా మందులు, బ్లీచింగ్‌పౌడరు ఇవ్వాలని మునిసిపల్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నారు.

## (3) మీరాలంమండి, పత్తిమండి ప్రాంతాలలోని చెత్తను తొలగించుట గూర్చి

شری محمد ابراهیم بن عبدالله مسقطی - ابھی بھی کم سے کم 30، 40 لاریوں کا کچرا موجود ہے پتھرخانہ کی جو روڈ ہے وہاں پر دونوں طرف کچرا ابھی بھی موجود ہے - آج ایوان میں مارکٹنگ منسٹر مسٹر وسنتا ناگیشور راؤ صاحب اور میونسپل کارپوریشن کے منسٹر مسٹر پی موہن ریڈی صاحب دونوں بھی موجود ہے - موہن ریڈی صاحب یہ قبول کررہے ہیں کہ اس کی ذمہ داری میونسپل کارپوریشن والوں کی ہے لیکن مارکٹنگ والے منڈی میر عالم میں مارکٹنگ فیس وصول کرتے ہیں - منڈی میر عالم میں ایک یونین بھی موجود ہے - وہ خود بھی اپنے طور پر کچرا اٹھا لے سکتے ہیں آپ کی کوئی ضرورت نہیں ہے - جب ہم مارکٹنگ والوں کو کچرا اٹھانے کیلئے کہتے ہیں تو وہ یہ کہتے ہیں کہ یہ کام ہمارا نہیں ہے بلکہ میونسپل کارپوریشن کا ہے - بہرحال ان دونوں کے درمیان منڈی میر عالم میں مہینوں سے کچرا پڑا ہوا ہے جس سے گندگی پھیل رہی ہے یہاں سے شہر حیدرآباد میں ترکاری جاتی ہے - مسٹر اسپیکر صاحب آپ کے گھر میں بھی یہیں سے ترکاری آتی ہوگی - ہمارے گھروں میں بھی یہیں سے ترکاری آتی ہے - کچرا سڑ کر بدبو پیدا ہوگئی ہے جس سے شہر میں ہیضہ پھیلنے کا خدشہ ہے - مسٹر اسپیکر صاحب میں آپ سے گذارش کرتا ہوں کہ اس کچرے کو اٹھانے کیلئے کسی ایک کو ذمہ دار بنا دیں - یہ کہا جارہا ہے کہ مجلس اور کانگریس میونسپل کارپوریشن میں اقتدار پر ہے لیکن میونسپل کارپوریشن کوئی کام نہیں کررہا ہے - میں یہ بتانا چاہتا ہوں کہ کارپوریشن میں برابر اسٹاف موجود نہیں ہے اور گورنمنٹ بلدیہ کو کوئی گرانٹ نہیں دے رہی ہے - پھر کام کس طرح ہوگا - اگر گورنمنٹ بلدیہ کو گرانٹ دیں تو کام ہوسکتا ہے -

شری اسپیکر - مسقطی صاحب آپ اسپیکر کے بدلہ اردو میں کوئی متبادل لفظ استعمال کریں کیا کوئی متبادل لفظ نہیں ہے -

شری محمد ابراهیم بن عبدالله مسقطی - ضرور ہے استعمال کرونگا -

شری اسپیکر - آپ جو کہہ رہے ہیں وہ بالکل حقیقت پر مبنی ہے اسمیں کوئی جھوٹ بات نہیں ہے منڈی میر عالم کا کچرا اٹھانے کیلئے میونسپل کارپوریشن والوں کو پیسہ نہیں مل رہا ہے لیکن پورے شہر کا کچرا پڑا ہوا ہے وہاں کا کچرا بھی تو نہیں اٹھایا جارہا ہے - کیا وہاں کیلئے بھی پیسہ نہیں مل رہا ہے ؟

شری ابراهیم بن عبدالله مسقطی - اسپیکر صاحب میری ایک گذارش ہے -

شری اسپیکر - آپ سارے آندھراپردیش کے ممبر ہے یہ آپ پر ذمہ داری عائد ہوتی ہے کہ آپ پورے آندھراپردیش کی بھلائی کیلئے سوچیں نہ صرف سبزی منڈی یا میر عالم منڈی -

(3) మీరాలంమండి, సబ్జిమండి ప్రాంతాలలోని చెత్తను తొలగించుటగూర్చి

شری ابراہیم بن عبداللہ مسقطی - ٹھیک ہے لیکن اب پورے شہر میں گندگی کی وجہہ سے بیماریاں پیدا ہونے کے زیادہ امکانات پیدا ہوگئے ہیں -

شری اسپیکر - میونسپلٹی کو چاہئیے کہ وہ ٹھیک طریقہ سے کام کریں مسٹر مسقطی صاحب آپ بھی اس کے ممبر ہیں لیکن یہاں پر کانگریس پارٹی یا جو بھی برسراقتدار پارٹی ہے اسکی ضرورت نہیں ہے ہمیں چاہئیے کہ شہر ایک بالکل صاف ستھرا رہے کیونکہ یہاں بہت لاکھوں لوگ باہر سے آتے ہیں یہ شہر ایک بہت ہی خوبصورت شہر مانا جاتا ہے اسلئے کارپوریشن کو چاہئے کہ شہر کو صاف ستھرا بنائیں اور ہر ایم ایل اے اور ہر کونسلر کی یہ ذمہداری ہے کہ اس تعلق سے سونچیں -

شری ایم باگا ریڈی - میں ایک چیز عرض کرنا چاہتا ہوں کہ تفصیل میں گئے بغیر آپ نے جو ریمارک کئیے ہیں وہ قابل ستائش ہیں - مقدس شہر حیدرآباد کے محلوں کے اندر جو کچرا پڑا ہوا ہے اس کو اٹھانے کی ذمہداری میونسپل کارپوریشن پر ہے مگر یہاں پر سوال یہ ہے کہ مارکٹنگ کمیٹی فیس وصول کرتی ہے یہ چیز آج ہی سے نہیں بلکہ گذشتہ کئی سالوں سے یہ روایت رہی ہے کہ مارکٹنگ کمیٹی فیس وصول کرتی تھی اور میونسپل کارپوریشن کو یہاں کا کچرا اٹھانے کیلئے کتہ پر پیسہ دے کر اٹھانے لگواتی تھی اس وقت یہ دیکھا جارہا ہے کہ مارکٹنگ کمیٹی کافی پیسہ وصول کررہی ہے اور اب بہت پیسہ جمع کرلی ہے اور میونسپل کارپوریشن والوں کو نہیں دے رہی ہے اسلئے کارپوریشن والے یہ کچرا نہیں اٹھا رہے ہیں -

(3) మీరాలమండి, సబ్జిమండి ప్రాంతాలలోని
చెత్తను తొలగించుట గూర్చి.

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, ఇక్కడ జీరో హవర్‌లో లేపిన తరువాత, ఇక్కడ చర్చకు వస్తున్న దృష్ట్యాగాని లేక మంత్రిగారు వెళ్ళి పరిశీలించిన మహత్యం వల్ల గాని రాత్రి టీ.వి లో చూసాము. వాళ్ళు మొత్తం ప్రశ్నించారు. అక్కడ వున్న మురుగు ఎప్పుడు తొలగిస్తున్నారూ అంటే ఈరోజు పగలు 3 గంటలనుంచి తొలగిస్తామన్నారు. పగలు మూడుగంటలకు పని ప్రారంభించారు- అసలు ఎంత కాలం నుంచీ తీయలేదూ అంటే 3 నెలల నుంచీ తీయలేదు అన్నారు. ప్రశ్నలు, జవాబులు టీ.వి లో చూపించారు, మునిసిపాలిటీ, మార్కెట్ కమిటి వీరిద్దరిమధ్యా విరుద్ధంగా ఉండి అసలు ఈ సమస్య ఉత్పన్నం అయింది. అత్తమీద కోపంతో కడుపున పుట్టిన బిడ్డను బావిలో వేసుకొన్నట్లు ఉంది. నిన్నటి ధోరణి టి.విలో చూపించిన దానినిబట్టి చెబుతున్నాను - బహుశా ఈ కాల్ అటెన్షన్‌చర్చ అయిన తరువాత మళ్ళీ ఎక్కడ పని అక్కడే ఆగిపోయే ప్రమాదం ఉంది. అలాకాకుండా పారిశుధ్యం పూర్తిగా మునిసిపల్ కార్పొరేషన్ మాత్రమే తీసుకొనేటట్లు ఆదేశాలు జారీచేయండి. రెండింటిమధ్యా పొత్తు పెట్టకండి. మార్కెట్‌కమిటీ నష్టపరిహారం గానీ, ఎవరు ఎవరికి ఇవ్వవలసివచ్చినా, తత్‌సంబంధాలకు మంత్రిగారు అధికారులు కూర్చొని నిర్ణయం చేయండి. పారిశుధ్యం బాధ్యత పూర్తిగా మునిసిపల్ కార్పొరేషన్‌కే ఉండేలా చూసి, రెగ్యులర్‌గా చెత్త పేరుకోకుండా చూడవలసిన బాధ్యత ఉంది. ఇప్పటికయినా చర్య తీసుకొంటారా ?

మిస్టర్ స్పీకర్ : లాస్ట్ 4 సెంటెన్సెస్‌లో క్లియర్‌గా లేదు. బాధ్యత ఎవరి మీద ఉన్నదో చెప్పండి. దానిప్రకారం వారు చెబుతారు.

శ్రీ ఎం. ఓంకార్ మునిసిపల్ కార్పొరేషన్ వారిమీద బాధ్యతఉంది. అందు కోసం దానికి సంబంధించిన ఆజ్ఞలు జారీచేయాలి: చర్యలు తీసుకోవాలి.

శ్రీ బి. వి. మోహనరెడ్డి : అధ్యక్షా, నేను గతంలో జవాబులో చెప్పడం జరిగింది. గట్టిగా చర్యలు తీసుకోవడం జరిగింది. మునిసిపల్ కార్పొరేషన్ విది అని చెప్పడం జరిగింది. నిన్న మీటింగులో పెట్టడంకూడా జరిగింది. నిర్ణయం ఆయి పోయింది. మండీలలో చెత్తాచెదారం తీసివేసే కార్యక్రమం మొదలయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, నాకు అర్థంకానిదొకటి ఉంది. ఇప్పుడు మంత్రి బి. వి. మోహనరెడ్డిగారు చెప్పినదిచూస్తే 1985 వరకూ మునిసిపాలిటీ ఎత్తి వేసింది. 1985 నుంచి ఇప్పటిదాకా మార్కెట్ కమిటీ తానే ఎత్తివేసుకొంటాను

(3) మీరాంమండి. సబ్జిమండి ప్రాంతాలలోని
చెత్తను తొలగించుటగూర్చి

కనుక మీకు పైసలు ఇవ్వను పొమ్మంది. మాది మేమే శుభ్రం చేసుకొంటాము అన్నది కనుక మేము ఊరుకొన్నామని మునిసిపాలిటీ వారన్నారని మంత్రిగారు చెప్పారు. మునిసిపల్ కార్పోరేషన్‌కుగాని, పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటుకుగాని ఒక బాధ్యతఉంది. ఎక్కడయినా నాఇల్లు, మురికి జమచేసుకొంటాను అంటే నీ ఇంటివల్ల ఊరంతా వ్యాపిస్తున్నదని వారిమీద చర్య తీసుకొనే హక్కు మీకు ఉంది. నోటీసు ఇచ్చి చర్య తీసుకోవచ్చుగదా? ఆ రకంగానయినా పబ్లిక్ హెల్తు డిపార్టుమెంటు ముందుకువచ్చి వెంటనే నోటీసు ఇచ్చి దానిద్వారా నేనే చెత్త ఎత్తివేస్తాను నీపైన జరిమానా వేస్తాను అని చేయవలసిన అవసరం ఉంది ఆ పని ఎందుకు చేయలేదు అన్నదే ఇక్కడ ప్రశ్న. మీన మేషాలు లెక్కపెట్టవలసిన అవసరంలేదు.
విషయం క్లియర్‌గానే ఉంది. వారు చేయకపోతే ఆ పని మీరుచేసి డబల్ కూలీపెట్టి చేయించి, చేసిన మొత్తం వారినుంచి వసూలుచేయండి. మళ్లీ అలాటివి జరగవు. మన్కుతీగారు ఒకమాట చెప్పారు. ఇకముందు మునిసిపాలిటీకి ఈ రైట్ ఉంటే మంచిది అన్నారు. అధ్యక్షులవారు చెప్పినదానికి తోడు వెంటనే ఉంది. పట్టణంఅంతా శుభ్రంగా ఉందా ఒక్కడ ఒక్కచోటే లేదా అన్నారు. పట్టణం అంతా చెత్త పేరు కొని ఉంది. మునిసిపాలిటీ తన బాధ్యతను సక్రమంగా నిర్వహింపడంలేదని నరసింహారెడ్డిగారు, బాల్‌రెడ్డిగారు చెప్పారు. అన్యాపదేశంగా స్పీకర్‌గారి ఉద్దేశ్యం కూడా అదేఉంది. మన్కుతీగారు కోరుతున్నది ఏమంటే బల్దియా కార్యక్రమం సక్రమంగా నిర్వహించేట్లు చూడండని. దానిమీద అల్లరిచేస్తే ప్రభుత్వం నోటీసు ఇస్తుంది. అది ప్రతిపక్షం అందుకే ప్రభుత్వం దీనివెంటబడింది అని మనం అనడానికి అవకాశం ఉంది. మునిసిపల్ కార్పోరేషన్ ప్రభుత్వం నోటీసు యివ్వకుండా చూడవలసిన బాధ్యతకూడా ఉంది. దయచేసి పారిశుధ్య వాతావరణం పట్టణంలో నెలకొల్పడానికి మునిసిపల్ కార్పొరేషన్‌వారు బాధ్యత వహించవలసి ఉంది. దానిని గుర్తింపుచేస్తూ, ప్రభుత్వం తనయొక్క బాధ్యతను వెంటనే ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి. పనిచేస్తారా; లేకపోతే మమ్మలను చేయించమంటారా అని అడిగి, అది చేయకపోతే చర్య తీసుకోవడానికి మీరు సిద్ధం అయితేతప్ప పట్టణ పారిశుధ్యం కనపడదు. రోగాలు వ్యాపించడానికి కారణం అవుతుంది. డిల్లీ పరిస్థితి మీరు చూస్తున్నారు. కలరా వ్యాపించి దేశ రాజధానిగా ఉన్నచోట 300 మంది చచ్చిపోయారు. 13 నుంచి 15 వేలమంది కలరా సోకి హాస్పిటల్స్‌లో ఉంటే దిక్కులేని పరిస్థితి ఒకవైపు ఉంది భారతదేశం అంతా తల వంచుకోవలసిన పరిస్థితి ఇంకొకవైపు కనపడుతోంది. మనం మొట్టమొదటి చర్యగా జాగ్రత్తలు తీసుకోకపోతే రాజధానిలో లాగా మన పరిస్థితికూడా అవుతుంది కనుక ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకుని

(3) మీరాలంమండి, సబ్జిమండి ప్రాంతాలలోని
చెత్తను తొలగించుట గూర్చి.

ఎప్పటికప్పుడు మునిసిపల్ కార్పొరేషన్ వారిని హెచ్చరిస్తూ అది తన బాధ్యతను నిర్వహించకపోతే. మార్కెట్ కమిటీగాని, మునిసిపాలిటిగాని వారివారి బాధ్యతలు నిర్వహించకపోతే వారిపైన తగినచర్య తీసుకొని అమలుజరిపే పని ప్రభుత్వం చేయాలని మనవిచేస్తున్నాను.

شری ابراهیم بن عبدالله مسقطی ۔ ابھی راگھوا ریڈی صاحب یہ کہہ رہے تھے کہ میں بھی کارپوریشن بورڈ کا ایک ممبر ہوں جبکہ پر بھی اس کی ذمہداری ہے کہ بلدیہ کو توجہ دلاؤں ۔

شری اسپیکر ۔ جناب مسقطی صاحب وہ آپ کا نام نہیں لئے ہیں بلکہ مباحث میں بڑے بغیر ہیں چاہئے کہ شہر کو صاف ستھرا رکھنا ضروری ہے اس کے لئے گورنمنٹ کو چاہئے کہ وہ میونسپل کارپوریشن کو ہدایت دیں کہ وہ سارے شہر کا کچرا صاف کروائیں ۔

شری ابراهیم بن عبدالله مسقطی ۔ جناب اسپیکر صاحب میں یہ گذارش کرنا چاہتا ہوں کہ اب منسٹر صاحب بھی ایوان میں موجود ہے میں نے بھی آپ سے اس تعلق سے کہنے کیلئے تقریباً 10 اور 20 مرتبہ ملنے کی کوشش کیا آپ وقت دینے کا وعدہ کیا لیکن وہ آپ کا وعدہ بھی ایک معشوقہ کا وعدہ رہا جو کبھی پورا ہونے والا نہیں ۔ آپ نے میٹنگ طلب کرنے کیلئے جس میں میونسپل کارپوریشن اور قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھارٹی کے عہدیدار بھی شریک رہینگے لیکن آج تک کوئی میٹنگ نہیں بلوائی ۔

شری اسپیکر ۔ آج چار بجے میٹنگ رکھ رہا ہوں آپ تشریف لائیے ۔

شری ابراهیم بن عبدالله مسقطی ۔ آپ اپنے چیمبر میں کیا میٹنگ رکھ رہے ہیں مجھے معلوم ہے فٹ پاتھوالوں کی موت پکار رہی ہے اسی تعلق سے آپ اپنے چیمبر میں میٹنگ طلب کر رہے ہیں ۔

شری اسپیکر ۔ آپ کچرا اٹھانے کے تعلق سے ہی بات کرنا دوسری بات نہیں کرنا ۔

## మీరాలంమండి, సబ్జిమండి ప్రాంతాలలోని చెత్తను తొలగించుట గూర్చి

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) : అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. మంత్రిగారు మీరాలంమండి గురించి చెబుతూ, టాక్స్ తగాదావల్ల చెత్త క్లీన్ చేయలేదన్నారు. మొత్తం హాయిదరాబాద్ అంతా మీరాలంమండి అయిపోతుంది హాయిదరాబాదులో ఏ సందులో చూసినా చెత్తాచెదారం తీయడంలేదు. కంపు వాసన కొట్టి కలరావచ్చే ప్రమాదం ఉంది. మేము బస్తీలలోకి వెళితే ప్రజలు మమ్మలను తిడుతున్నారు. ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నాము. కార్పొరేషన్‌వారు శ్రద్ధ తీసుకోవడంలేదు. కమీషనర్‌గారుకూడా శ్రద్ధ తీసుకోవడంలేదు. ప్రభుత్వంకూడా శ్రద్ధ చూపడంలేదు హాయిదరాబాదు సిటీ మహానగరంగా చేస్తామన్నారు. ఇది గ్రామ పంచాయతీ నగరం అయ్యేట్లుంది. ఈ పరిస్థితులలో హాయిదరాబాదు నగరం ప్రమాద పరిస్థితిలో పడుతుంది. వెంటనే చర్యతీసుకోకపోతే ఇంకో పది సంవత్సరాలలో హాయిదరాబాదు మనచేతికి రాకుండా పోతుంది. రోడ్లుకూడా బాగలేవు. చెత్తఉంది.

శ్రీ బి. వి. మోహనరెడ్డి : దీనిపైన ఎదయినా సరే గట్టిచర్య తీసు తీసుకోవాలని రెండురోజులనుంచి అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. చెత్తాచెదారాలు ఎత్తివేయడంలోగానీ. ఈ నగరంలోని పారిశుధ్యం విషయంలోగాని గట్టిచర్య తీసుకొంటామని హామీ ఇస్తున్నాను. మార్కెటు కమిటీవారు మునిసిపల్ కార్పొరేషన్ వారికి ఇచ్చే దాదాపు 9 లక్షల, 27 వేల రూపాయల విషయంలోకూడా చర్య తీసుకోవడం జరిగింది. అక్కడ మీరాలం మండీలో శిస్తులు వసూలుచేస్తున్నాము. 50 శాతం మార్కెట్‌వారు, 50 శాతం మునిసిపల్ కార్పొరేషన్‌వారు భరాయిస్తున్నామని చెప్పడం జరిగింది. యుద్ధప్రాతిపదికపై చెత్తాచెదారం తీసివేయడం జరుగుతూవుంది. ఈవిషయంలో ఎవరిని సహించేదిలేదు. ఎందుకంటే గౌరవ సభ్యుల ఆందోళన వుంది కాబట్టి దీనికి తగినటువంటి చర్య తీసుకోదలిచాము. ఉ. 11-01

شری ابراهیم بن عبدالله مسقطی - کچرا اٹھانے کے علق سے ہم کہتے ہیں تو منسٹر صاحب یہ کہلے رہے ہیں کہ ایک نئی مارکٹ بنانے کیلئے آدھے پیسے قلی قطب شاہ والے دے رہے ہیں ...

شری اسپیکر - جناب مسقطی صاحب منسٹر صاحب یہ جواب دے رہے ہیں کہ وہ کسی بھی پارٹی کا ذکر نہیں کررہے ہیں بلکہ وہ یہ کہہ رہے ہیں کہ یہ ذمہ داری ہم پر فرض ہوجاتی ہے چاہے وہ منڈی میرعالم کا کچرا ہو یا سارے شہر کا کچرا ہو

Mr. Speaker : Now, I will stop. I think for the first time we have completed our business by 11 '0' clock and....

Sri P. Ramachandra Reddy (Sangareddi) : Sir, I know you are helpless being the Presiding Officer.

(3) మీరాలమండి, సబ్జిమండి ప్రాంతాలలోని
చెత్తను తొలగించుట గూర్చి

Mr. Speaker : No, do not say that I am helpless. I have concern over the matter and do not say I am helpless. I am not helpless.

Sri P. Ramachandra Reddy : Sir, the subject whice I am going to say, you are helpless because it pertains to your Constituency.

(Interruption)

I went to your Constituency Maharajgunj and Feelkhana nnd for a distance of one furlong, it took fifteen minutes.

గుంతలు అన్నీ వున్నాయి. అక్కడ చెత్తతీయక నెలరోజులు అయివుంటుంది. ఈ సిటీలో పందులు అయినా లేవు. వాటినన్నిటిని వూరిబయటకు పంపించినారు. అవి వుండివుంటే శుభ్రము చెసేపని అయినా చేసివుండేవి. మీ నియోజకవర్గంలో వున్నంత గలీజు నా నియోజకవర్గంలో ఒక గ్రామంకూడా ఆ విధంగాలేదు. మీరు హౌజ్‌లో కూర్చొని అనలేరు. కనుక మీ సహాయం కొరకు నేను నిలబడ్డాను. పని మనుషులు లేరనికాదు. వందలాదిమంది స్వీపర్లు వున్నారు. డ్యూటీ చేయడంలేదు. కనుక గౌరవనీయ మంత్రిగారు సిటీలో అన్నీ చేస్తున్నారు గనుక ప్రత్యేకంగా మీ నియోజకవర్గంలో డ్యూటీ చేసేటట్లు వారిద్వారా హామీ తీసుకోమని తమతో కోరుతున్నాను.

Mr. Speaker : Thank you for your comments. I have gone to the extent of donating vehicles to the Corporation, you should know because the corporation has failed to do it. I have asked my constituency people to collect funds and give to the Corporation to purchase new vehicles for removal of garbage. So, we have taken steps and in my constituency transport is provided and garbage is being removed. It is done every day. It is not the question of one constituency. At the same time we cannot blame anybody because basically there is something wrong....because of the insufficiency of funds...

శ్రీ బి. బాల్‌రెడ్డి : అవకాశం ఇచ్చిన ప్రతిసారీ....

మిస్టర్ స్పీకర్ : ఆగండి బాల్‌రెడ్డిగారు, మీకు అవకాశం యిస్తాము. తొందరపడితేకాదు. ఒకసారి అవకాశం యిచ్చాను. ప్రతిసారి మీరే లేస్తున్నారు. కూర్చోండి. ఒక క్వశ్చన్ గురించి లిమిటేషన్ వుంటుంది, అంతవరకే చూడాలి. ఒకసారి రూల్స్ పుస్తకం చదవండి.

(ఇంటరప్షన్)

మీరాలంమండి, సబ్జిమండి ప్రాంతాలలోని
చెత్తను తొలగించుట గూర్చి

శ్రీ బి. బాల్‌రెడ్డి : నేను గౌరవముతో మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. నేను కూర్చోమంటే కూర్చోవాలి. మీరు చాలావరకు అనవసరమైన మాటలే మాట్లాడుతున్నారు.కూర్చోమంటున్నాను. I know how to control the House. Pleaee sit down. I am asking pou to resume your seat.
మీరు మాట్లాడటం అవసరమా, అనవసరమా అనేది నేను నిర్ధయించాలి. మీరు నిర్ణయించడంకాదు. దట్ యు షుడ్ రియలైజ్. ఇది పద్ధతికాదు. అందరికీ తెలుసు. ఇక్కడ నేను కూర్చున్నది హౌజ్‌ను కండక్టు చేయడానికి. ఏదో ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే సహించేదిలేదు.
Please.

(Interruption)

Everybody knows how you are behaving in the House.
Please sit down. You are unnecessarily disturbing the proceedings' I know how to control the House Mr. Vidyasagara Rao, you should control the Member. Otherwise, I will have to deal with him. He is defying the Chair He has to keep quiet.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : ఇప్పుడు రామచంద్రారెడ్డిగారు అన్న తరువాతనే బాల్‌రెడ్డిగారు మాట్లాడడానికి లేచారు. అంతకు తప్పించి వేరే ఏమీలేదు.

మిస్టర్ స్పీకర్ : వారు మాట్లాడడానికి నా పర్మిషన్ కావాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : తమరి పర్మిషన్ కొరకే లేచారు.

మిస్టర్ స్పీకర్ : నేను రిక్వెస్టు చేశాను. ప్లీజ్ అంటున్నాను. కాని వినడం లేదు. ఇంక ఇక్కడవున్న నా బాధ్యత ఏమిడి ? మీరువచ్చి ఇక్కడ ఒక్కనిముషం కూర్చొని హవుజ్‌ను కంట్రోల్ చేయండి.
There cannot be a debate on that.
మస్కతిగారు ఏమన్నారంటే నా నియోజకవర్గమంత పరిశుభ్రమైన నియోజకవర్గం వేరేలేదన్నారు అంటే డిబేట్‌లోకి పోవలనా నేను. మాట్లాడే అవకాశం చాలా తక్కువ వుందికి దొరుకుతున్నది. ప్రతిసారి వారే మాట్లాడాలంటే అవకాశంరాదు. Whenever you want to displease the Speaker, you know the consequences.

(Interruption)

No, I am asking you to sit down. Do not stand up.

(3) మీరాలంమండి, సబ్జిమండి ప్రాంతాలలోని
చెత్తను తొలగించుట గూర్చి.

శ్రీ ఎం. బాగారెడ్డి : మీరాలంమండీ విషయానికి పర్మనెంట్‌గా సొల్యూషన్ కావాలంటే మొత్తం స్టేట్‌లో మార్కెట్ కమిటీలు రెండుశాతం కమీషన్ చార్జి వసూలు చేస్తున్నాయి. కాని వెజిటబుల్, ఫ్రూట్‌గ్రోవర్స్‌తో మార్కెట్‌లో నాలుగు శాతం కమీషన్ వసూలు చేస్తున్నాము. నాలుగుశాతం యాక్టులో వుంది. కాని యాక్చు వల్‌గా కలెక్టుచేస్తున్నది 10 శాతం. ఈ విషయం ఎన్నోసార్లు సభదృష్టికి తెచ్చాను. మరి ఇంతడబ్బు వున్నతరువాత మరి మార్కెట్ కమిటీయొక్క బాధ్యత ఏమిటి?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, గతంలో మీటింగు పెట్టడం జరిగింది. వారుకూడా సహాయం చేస్తూన్నారు, లోడ్ ఎత్తేదానిలో 50 శాతం మార్కెట్‌కమిటీ మిగతా 50 శాతం కార్పొరేషన్ భరాయిస్తామని చెప్పడం జరిగింది.

(ఇంటరప్షన్)

Mr. Speaker : Anyway, I think I was the gladest person to-day because everything went off well and by 11-0' clock we coold finish the matters placen on the agenda to-day. Everyday I expect the same thing to step the proceedings 11 0' clock whether a Member is on his lens or not and whether the matter is over or not. I hope the members will co-operate with me and we shall go accordtng to the agenda and shall not deviate At times we expect the House to be heated and tension be released. Every day something is happening and there is a debate and so on and so forth.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : ఈ సమస్యకు పరిష్కారం కావాలి. మీరు చాలా సజేషన్స్ ఇచ్చారు. చాలా విషయాలు వచ్చినాయి. మంత్రిగారుకూడా 10 సార్లు గట్టిగా ఇదిచేస్తాము, అదిచేస్తాము అని అన్నారు. వాస్తవమే. బాగారెడ్డి గారుకూడా చెప్పారు. అసలు డబ్బులు ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చినప్పుడు మునిసిపల్ కాని, మార్కెట్‌వాళ్లకాని వెనకాముందు అవుతున్నారు. అంతకుముందు మార్కెట్ వాళ్ళు టాక్సు ఏదో కలెక్టు చేస్తున్నారు. మార్కెట్ యార్డుకు సంబంధించిన డబ్బులు వాళ్ళ కస్టడీలో పెట్టుకోవలసింది పెట్టుకోకుండా గవర్నమెంటు ట్రెజరీకి కడుతున్నారు. డబ్బులు వాళ్ళ చేతులలో లేవు. అతి ప్రధానమైన విషయం. అలాంటప్పుడు తమరు దయచేసి గౌరవనీయ మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావుగారితోను మునిసిపల్ మంత్రిగారితోను మీటింగుపెట్టి ఆ డబ్బులగురించి వారిని అడగండి. అయినా అగ్రికల్చర్ మినిష్టర్ ఏమో హెల్ప్‌లెస్. ఆయన చేతిలో ఒక్క పైసాలేదు వాళ్ళపేరిట బ్యాంకులో పెట్టుకొనేది పెట్టుకోలేదు.

This is the actual problem. I know peisonally.

# సభా సమక్షమునందు వుంచిన పత్రములు

Mr. Speaker : All the papers to be laid on the Table are deemed to have been laid on the Table of the House.

Notification containing amendmenis to the T. A. Rules to Ministers for Assumption and Relinquishment of Office and for tours raising the Daily Allowance and mileage to Ministers on tours.

1. Copy of of the notification containing amendments to the Travelling Allowances Rules to Ministers for Assumption & Rolinquishment of Office and for tours raising the Daily Allowance aud Mileage to ministers on tours issued in G. O. Ms. No. 546- G.A. (Elec.A) Department dated 18-11-1987, as required under sub- section (3) of section 13 of the Andhra Pradesh Payment of Sala- ries and Pension and Removal of disqualifications Act, 1953.

Notification containing amendments to the A. P. Legislature members T. A. Rules, 1961 raising the Daily Allowance to M.L.As etc.

2. A copy of the notification containing amendments to the Andhra Pradesh Legislature members Travelling Allowances Rules, 1961 raising the Daily Allowances to M.L.As issued in G.O. requi- red under sub-section (3) of section 13 of the Andhra Prades Pay- ment of Salaries and Pension and removal of Disqualifications Act' 1953.

Notification containing amendments to the T. A. Rules to Ministers for assumption and Relinquishment of Office and for tours defining the day for purdoses of claiming daily allowance etc.

3. A copy of the notification amendments to the Travelling Allowances Rules to Ministers for assumption and Relinquishment of Office and for tours defining the day ;or porposes of claiming daily allowance ifsued in G. O. Ms. No. 99, G.A. (Elec.A) Depart- ment dated 26-2-1988, as as required under sub-section (3) or sec- tion 13 of the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualification Act, 1955.

సభా సమక్షమునందు పెట్టిన పత్రములు

(1) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సభ్యులుగా నమోదు చేయుటకై ఉద్దేశించిన మార్గదర్శక సూత్రాలు.

# సభా సమక్షమునందు పెట్టిన పత్రములు

## (1) వ్యవసాయ సహకార సంఘాలలో సభ్యులుగా నమోదు చేయుటకై ఉద్దేశించిన మార్గదర్శక సూత్రాలు

శాసన సభ్యులు శ్రీ వి. రాంభూపాల్ చౌదరి, ఎం. నాగిరెడ్డి గారలు ఇచ్చిన ప్రశ్న నెం.8658 లోని (బి) ఖండానికి సంబంధించి సభా సమక్షంలో ఉంచిన సమాధానం.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార కేంద్ర బ్యాంకులు స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలను మంజూరు చేసేటప్పుడు ఈ క్రింది ప్రాధాన్యతలను అనుసరించడం జరిగింది.

(ఎ) వ్యవసాయ ఋణాలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలి. ఇది సహకార కేంద్రబ్యాంకుల, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వనరులపై మొదటి ఛార్జిగా ఉండాలి.

(బి) జాతీయ నూనెగింజల అభివృద్ధి కార్యక్రమం క్రింద (యన్. ఒ. డి. పి.) నాబార్డ్ ప్రత్యేక పరపతి సౌకర్యాన్ని కల్పించినందున దీనిని పూర్తిగా వినియోగించాలి.

(సి) కేంద్రప్రభుత్వం, నాబార్డు, రాష్ట్రప్రభుత్వం మెట్ట వ్యవసాయానికి వాటర్ షెడ్ అభివృద్ధికి, పప్పుధాన్యాల అభివృద్ధికి ప్రాముఖ్యతను ఇస్తున్నందున వ్యవసాయశాఖ ప్రతిపాదించిన చోటల్లా ప్రాధాన్యతా ప్రాతిపదికపై ఈ పథకాలకు తగిన పరపతి సౌకర్యాన్ని ఇవ్వాలి.

(డి) చెరకు, పొగాకులకు ఆర్థికసహాయం చేయడంవంటి సంబంధం కల్పించే ఏర్పాట్లక్రింద ఋణసహాయానికికూడా ప్రాధాన్యతను ఇవ్వాలి.

(ఇ) సంఘాల సభ్యులకు ఋణాలను ఇచ్చేటప్పుడు ఆ ఋణంలో 15శాతం, షెడ్యూలు కులాల రైతులకు, 6 శాతాన్ని షెడ్యూలు తెగల రైతులకు కేటాయించాలి.

## సభా సమక్షమునందు పెట్టిన పత్రములు

### (1) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సభ్యులుగా నమోదు చేయుటకై ఉద్దేశించిన మార్గదర్శక సూత్రాలు

(ఎఫ్) సన్నకారు, రైతుల పరపతి అవసరాలను తీర్చేందుకు ప్రాధాన్యత ను ఇవ్వాలి.

(జి) నాబార్డ్ గుర్తించిన ప్రయోజనానికి మాత్రమే వ్యవసాయేతర రుణాలను అందజేయాలి. దీనికి డిఫెష్ట్రోరిన్సు లభ్యమవుతున్నవి.

(హేచ్) ఆర్థిక పరిమాణానికి అనుగుణంగా వ్యవసాయ ఉత్పత్తుల అవసరాలను తీర్చడానికి రుణాలను ఇవ్వాలి. వాటిని సకాలంలో ఇవ్వాలి. అవి తగినంతగా ఉండాలి.

(ఐ) రుణవినియోగాన్ని అన్ని స్థాయిలలో తగిన విధంగా పర్యవేక్షించాలి

6. స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలను మంజూరు చేసేటప్పుడు సహకారా కేంద్ర బ్యాంకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఈ క్రింది మార్గదర్శక సూత్రాలనుకూడా పాటించాలి.

(I) రుణాన్ని తిరిగి చెల్లించిన ప్రతి సభ్యునికి అర్హతనుబట్టి కొత్త రుణాన్ని ఇవ్వాలి.

(II) సహకార కేంద్ర బ్యాంకు తిరిగి ఆర్థిక సహాయం చేసినప్పుడు లేదా బలహీనవర్గాల వారికి ప్రభుత్వం కేటాయించిన నిధుల మేరకు మాత్రమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు వినియోగ రుణాలను మంజూరు చేయదగును. ఈ రుణాలు తప్పనిసరిగా ఐ.ఆర్.డి.పి., యన్.ఆర్.ఇ పి. వంటి ఇతర ఆదాయ సముపార్జనకు రుణాలిచ్చే కార్యక్రమాలతో ఈ రుణాలకు తప్పనిసరిగా సంబంధం ఉండాలి.

(III) సాధారణంగా వ్యవసాయదార్లు ఒక ఉమ్మడి కుటుంబంగా ఉంటారు. వారికి అనేక రుణాలను ఇవ్వడాన్ని కటినంగా అరికట్టాలి ఒక విస్తీర్ణంగల భూమికి ఒకే రుణం ఇవ్వాలి. ఒకే ఆదాయ వనరునుండి తిరిగి చెల్లించలేకపోవడం వల్ల బకాయిలు పేరుకుపోవడాన్ని అరికట్టాలి.

(IV) రుణాలు ఇవ్వాలని ఉద్దేశించిన వ్యక్తులకు సంబంధించి భూమి రిజిష్టరును రుణపరిమితి దరఖాస్తులను, రునాన్ని తీసుకునే దరఖాస్తులను తయారుచేయడం, డిక్లరేషను పొందడం, భూమిమీద చార్జి ఏర్పాటు చేయడం విషయంలో ఎట్టి

సభా సమక్షమునందు పెట్టిన పత్రములు

(1) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సభ్యులుగా నమోదు చేయుటకై ఉద్దేశించిన మార్గదర్శక సూత్రాలు

పరిస్థితుల్లోను నిరాకరించరాదు. ఏరకమైన రుణం ఇవ్వాలి_ఎంత ఇవ్వాలి, సకాలంలో ఇచ్చేలా చూడటం గురించి పర్యవేక్షణ అధికారుల పరిశీలకు ఈ రికార్డులన్నీ ఆధారంగా ఉంటాయి. భవిష్యత్ కాలంలో శీఘ్రగతిని అభివృద్ధి చెందడానికిగాను గట్టి పునాదులు వేసేందుకు ఈ అంశాలన్నింటిని జాగ్రత్తగా దృష్టిలో వుంచుకోవాలి.

(V) నిర్ణీత ఆర్థిక సహాయ పరిమితులను పాటించకపోవడం, కాలానుగుణంగా రుణాన్ని ఇవ్వడం, సాంకేతిక వర్గంవారు నిర్ణయించిన వసూళ్ళకు సంబంధించి సూత్రాలను పాటించకపోవడం నియమాలను ఉల్లంఘించడం అవుతుంది.

(VI) దీర్ఘకాలిక రుణగ్రహీతలకు ఉత్పత్తికి సంబంధించిన రుణాలు తప్పనిసరిగా మంజూరు చేయాలి. ప్రాథమిక స్థాయిలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను ఏకంచేయడమే దీని ప్రధాన లక్ష్యం.

(VII) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నిర్ణయించదగు పరిమితిలో అంతర్ వనరులను సేకరించడంలో సమాన కృషి జరిగినప్పుడు పరోక్షంగా ఆర్థిక సహాయం అందుతుందని హామీఉన్నప్పుడు మాత్రమే సహకార కేంద్ర బ్యాంకులు పరపతి సదుపాయాన్ని అధికం చేయడానికి పూనుకోదగును.

(VIII) రుణాలను తిరిగి చెల్లించడం జరిగితేనేతప్ప మధ్యకాలిక వ్యవసాయ రుణాలను మంజూరు చేయరాదు. ఎందుకంటే భవిష్యత్తులో రుణాలు ఎక్కడికక్కడే స్తంభించిపోయే అవకాశానికి దారితీస్తుంది. కృషి మందగిస్తుంది. ఇందుకు బదులుగా ఈ ప్రయోజనం కోసం దీర్ఘకాలిక రుణాలను వినియోగించుకోవచ్చును.

(IX) తను పండించిన దానిని నిర్ణీత ఏజెన్సీద్వారా అమ్మతానని అట్టి ఉత్పత్తిని కొనుగోలుచేసే ఏజెన్సీనుండి తన రుణమొత్తాన్ని తగ్గించుకోడానికికూడా సంఘానికి అధికారమిస్తూ ప్రతి ఎస్.ఎ.ఒ. రుణగ్రహీత నుండి ఒప్పందాలు తీసుకోవాలి.

(X) వ్యవసాయేతరులకు భూములులేని కూలీలు మొదలయిన వారికి చేయవలసిన సేవా స్వభావానికి సంబంధించి తిరిగి ఆర్థికంగ సహాయంచేసే నాబార్డ్ పథకాల క్రింద తగిన పథకాలు లక్ష్యంగా ఉన్నాయి. గుర్తింపులేని ఉత్పత్తి చేయని ప్రయోజనాలకు విచక్షణలేని ఆర్థిక సహాయం చేయడానికి పూనుకోరాదు.

## ప్రభుత్వ బిల్లులు :

### 1) 1988, హైదరాబాదు మహానగర నీటి సరఫరా (నీటిరేట్ల మరియు సర్వీసు చార్జీల చెల్లుబాటుబిల్లు)

Sri B. V. Mohan Reddy : Sir, 1 beg to move "That leave be granted to introduce the Hyderabad Metropolitan Water Supply (Validation of Water Rates and Service charges) Bill, 1988."

Mr. Speaker : Motion moved.

The question is :

"That leave be granted to introduce the Hyderabad Metropolitien Water Supply (Validation of Water Rates and Service Charges) Bill, 1988."

The motion was adopted and the Bill was introduced.

### 2) 1988 ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (సవరణ) బిల్లు

Sri B. V. Mohan Reddy : Sir, I beg to move "That leave be granted to introduce the Andhra Pradesh Municipalitios (Amendment) Bill, 1988".

Mr. Speaker : Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1988".

The motion was adepted and the Bill wasintroduceed.

### 3) 1988 ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకాల రెండవ సవరణ బిల్లు

Minister for Commercial Taxes (Sri K. Kala Venkata Rao) Sir, I beg to move "That leave be granted to Introduce the Andhra Pradesh General Sales Tax (Second Amendment) Bill, 1988."

Mr. Speaker : Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh General sales Tax (Second Amendment) Bill, 1988."

The motion was adopted and the Bill was introduced.

ప్రభుత్వ బిల్లులు :

## 4) 1987, ఆంధ్రప్రదేశ సాధారణ అమ్మకాల (నాల్గవ సవరణ) బిల్లు : (1987 సం॥రపు 46 నెం. ఎల్. ఎ. బిలు)

Sri K. Kala Venkata Rao : Sir. I beg to move "That leave be granted for the continuance of the Andhra Pradesh General Sales Tax (Fourth Amendment) Bill, 1987."

Mr. Speaker : Motion moved.

The question is :

"That leave be granted for ihe continuance of the Andhra Pradesh General Sales Tax (Fourth Amendment) Bill, 1997."

The motion was adopted and the Bill was continued.

Mr. Speaker : The House is adjourned for 15 minutes for tea break.

(The House then adjourn at 11-13 a. m.)

సభ తిరిగి ఉదయం 11-33 గంటలకు సమావేశమైనది. (ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

Mr. Deputy Speaker I now request the hon'ble Home Minister to makea statement.

## హోంశాఖా మంత్రి ప్రకటన :

## —నల్గొండ పట్టణములో ఉద్రిక్త వాతావరణం గురించి.

డా॥ కె. శివప్రసాదరావు : అధ్యక్షా, ఈనెల 6, 7 తేదీలలో నల్లగొండ పట్టణంలో ఉద్రిక్త వాతావరణములో సంఘ వ్యతిరేక సంఘటనలు జరిగాయి. 6వ తేదీ సాయంత్రము సుమారు 8 గంటల ప్రాంతములో మహబూబ్ అనే 21 సంవత్సరాల యువకుడిని కత్తులతో పొడిచి హత్యచేయడం జరిగింది. మహబూబ్‌తో వున్నటువంటి వేరే వ్యక్తి అక్కడినుండి తప్పించుకొని పోవడం జరిగింది. ఈ సందర్భములో యింకా పరిస్థితులు అదుపు తప్పుతాయేమోననే అనుమానముతో పోలీసు బందోబస్తును పెంచడం జరిగింది. అలాగే పట్టణములో రౌడీ షీటర్సు ఎవరైతే వున్నారో వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నం చేసిన సందర్భములో ఇద్దరు కానిస్టేబుళ్ళు ఒక యింటికి వెళ్ళగా వారిమీద ఈ సంఘ వ్యతిరేక శక్తులు దాడిచేసి

వారిని గాయపరచడం జరిగింది. ఆ యిద్దరిని హాస్పిటల్‌లో చేర్చడం జరిగింది. వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఈ సందర్భంగా పట్టణములో 144 సెక్షను విధించడం, పోలీసు పికెటింగు ఏర్పాటుచేయడం, పోలీసు పెట్రోలింగు ఏర్పాటు చేయడం జరిగింది. 7వతేదీ సాయంత్రము మళ్ళీ సుమారు 8 గంటల ప్రాంతములో అంజిరెడ్డి అనే వ్యక్తిపైన సంఘ వ్యతిరేకశక్తులు దాడిచేసి కత్తులతో పొడిస్తే అతను మరణించడం జరిగింది. యింకో యిద్దరు వ్యక్తులపైన. కృష్ణయ్య, శ్రీనివాసరెడ్డిల మీద దాడిచేసి గాయపర్చడం జరిగింది, వారినికూడ హాస్పిటల్‌లో చేర్చడం జరిగింది వారు ప్రమాదంనుంచి బయటపడి కోలుకుంటున్నారు. ఈ సందర్భములో పట్టణములో పరిస్థితిని అదుపులో పెట్టడానికి అదనపు పోలీసు బలగాన్ని తరలించడం జరిగింది. అక్కడవున్న శాంతి సంఘాల సభ్యులను సమావేశపరిచి పట్టణములో ప్రశాంత పరిస్థితిని నెలకొల్పడానికి తోడ్పడమని చెప్పడం జరిగింది. అదేవిధంగా పట్టణములోకి వచ్చే ఆర్. టి. సి. బస్సులనుగాని ప్రయాణీకులనుగాని పరిశీలించి సంఘ వ్యతిరేక శక్తులను అదుపులోకి తీసుకోవడానికి ప్రయత్నం జరుగుతున్నది. అలాగే పెద్దమనుషులద్వారా వివిధ ప్రాంతాల పర్యటన జరిపించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి కృషి జరుగుతున్నది. ఇందులో మొదటి సంఘటన అనగా మహబూబ్ మరణం అనుమానస్పద పరిస్థితులలో జరిగింది. వ్యక్తిగత కక్షలవల్లగాని, ముఠాతగాదాలవల్లగాని జరిగిందని అనుకున్నారు. 7వ తేదీనాడు జరిగిన హత్యగాని దాడిగాని మతసంబంధమైనదనే అనుమానముతో వెంటనే చర్య తీసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకురావడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జాని : ఆ స్టేటుమెంటు కాపీలను మాకు సప్లయి చేయాలి.

డా॥ కె. శివప్రసాదరావు : అలాగే.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలి : అధ్యక్షా, నల్లగొండలో మంత్రిగారు చెప్పినట్లుగా ఏదో మతకలహాలు కావచ్చు. కాని ప్రజలలో యిది యింకా స్ప్రెడ్ అయి శాంతిభద్రతలకు నష్టం వాటిల్లుతుందనే భీతావహముతో అక్కడి ప్రజలు వున్నారు. కర్ఫ్యూ విధించారు. అక్కడ తీసుకున్న కట్టుదిట్టమైన చర్యలు బాగానే వున్నవి. కాని అది లోలోపల, ఒకటి రెండుసార్లు ఆయన చచ్చాడు. యీయన చచ్చాడు అని చెప్పి పెద్ద మహామారిగా తయారై నిగూఢంగా వుండే పరిస్థితి వుంటుంది. భీతావహం కలిగించే పరిస్థితి. దానిని మొగ్గలోనే త్రుంచివేయకపోతే కష్టం అవుతుంది. మనము హైదరాబాదులో చూశాము. యితర నగరాలలో జరిగింది చూశాము. దానికి అంతం వుండదు, క్యాన్సర్ లాంటిది, ఎప్పుడో బరెస్టుఅయి నానా జాఢ్యం పెరిగిపోతుంది. మీరు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని మొక్కలోనే దానిని త్రుంచివేసి ప్రశాంతతను కాపాడవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : అధ్యక్షా, మొదటిరోజు జరిగినటువంటి సంఘటన అనుమానస్పద పరిస్థితులలో జరిగిందని ఏర్పాట్లుచేశారు. కాని అంత కట్టుదిట్టంగా చేయలేదు ఎందుకంటే ఆనాడు నేను నల్లగొండలోనే వున్నాను. ఆరోజు గనుక మరునాడు చేసిన కట్టుదిట్టమైనటువంటి ఏర్పాట్లు చేసివుంటే రెండవ సంఘటనను నివారించడానికి అవకాశం వుండేది, కాని అక్కడ జరిగిన దానిని మీరు అన్నట్లుగా అదో. యిదో అనే సందేహముతో చూడకూడదు. ఆ సంఘటన గురించి విచారించడం జరిగింది. సంఘటన జరిగిన దానికి మేము వుండేదానికి దగ్గర అయినందున మేము చూశాము. మొదటి రోజునే ఆ పరిస్థితిని గనుక పసిగట్టివుంటే రెండవ దానిని నివారించడానికి వీలువుండేది. ఇప్పటికైనా కట్టుదిట్టమైనటువంటి ఏర్పాట్లు చేశారు, సంతోషము: పుకార్లు లేవు, కాని ఏర్పాట్లు యింకా కొంతకాలము కొనసాగించవలసిన ఆవసరం వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జాని : అధ్యక్షా ఈ విషయం నేను జీరో అవర్‌లో కూడా మంత్రిగారి దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఇది అవాంచనీయమైన సంఘటన. మనం కావాలని కోరుకోకూడదు. కాని ఇది ఏర్పడింది. ఏర్పడి పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు పోలీసులు వెంటనే తగినచర్య తీసుకుంటే ఇంతవరకు వచ్చేదికాదు. గోటితో పోయేది గొడ్డళ్ళ పరిస్థితి వరకు అక్కడి పాలనా అధికారులు చేశారు, కర్ఫ్యూ పెట్టారు. అదుపులో ఉంది. ఏమైతే మనం కావాలని కోరుకోవడం లేదో అటువంటి సంఘటనలు మళ్ళీ జరుగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమయిన చర్యలు తీసుకోవాలి అవసరమయితే పీస్ కమిటీలు ఏర్పాటుచేసి మళ్ళీ అటువంటి సంఘటనలు జరుగకుండా చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి : అధ్యక్షా, 6వ తేది సాయంకాలం ఎప్పుడైతే మహబూబ్ హత్య జరిగిందో అప్పుడు అది కమ్యూనల్ రైట్సుకాదు వ్యక్తిగత కక్షలు అని పోలీసు ప్రకటించింది. అది నిజమయితే మెహబూబ్ అనే ఆయన నల్లగొండకు 25 కిలోమీటర్ల దూరంలో చిట్యాల అనే గ్రామంలో వంటమనిషిగా ఉంటాడు. ఆయన ఇంటిపని నిమిత్తం అక్కడికి వచ్చాడు. ఆయన బైటకువెళ్ళి ఇంటికి తిరిగివస్తూఉన్న సందర్భంలో రామగిరి చౌరాస్తాలో హత్య జరిగింది. ఇది 6వ తేది సాయంకాలం జరిగింది. 7వ తేదీన మేము అక్కడే ఉన్నాము. నేను, నాతోటి శాసన సభ్యుడు శ్రీ చంద్రరావుగారు ఇద్దరం కలసి ఎస్. పి. గారితో మాట్లాడాము. మాట్లాడితే ఇది కమ్యూనల్ రైట్సుకాదు అని చెప్పారు ఇదివరకటి నుంచి ఈ సాంప్రదాయం వస్తున్నది. మేము శాంతి సంఘ సభ్యులుగా ఇక్కడ అనేక రోజులుగా జీపు వేసుకొని తిరిగాము. హత్య జరిగిన సందర్భంలో ఇద్దరు

పోలీసులు పోతే ఆ ఇద్దరి తలకాయలు పగలకొట్టారు, ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు, ఇది కమ్యూనల్ రైట్సు కాదని అంటే ఎలాగఅని అడిగితే అదికాకుండా చూస్తామని ఎస్.పి. గారు మాకు హామీఇచ్చారు. అదేరాత్రి మేము నల్లగొండ నుంచి వచ్చిన రెండుగంటలకు ముగ్గురిని కత్తిపోట్లతో పొడిచారు. నాగార్జున కాలేజి గ్రౌండు మెయిన్‌రోడ్డుమీద జరిగింది. స్పాట్‌లోనే అంజిరెడ్డి చనిపోయాడు. శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయ్యలను తీవ్రమయిన గాయాలతో హాస్పిటల్‌లో చేర్పడం జరిగింది. ఇది ఇంతటితో ఆగడం అనేది లేదు. పోలీసు 20 సెక్షన్సు పెట్టారు. 8వ తేదీన హోం మినిష్టరుగారు పర్యటనచేసి వచ్చారు. ఇది తీవ్రమయిన సమస్యగా గుర్తించాలని మేము మినిష్టరు గారికి మనవిచేసాము. ఇంతటితో ఆగుతుందని అనుకొనడానికి వీలులేదు. నల్లగొండలో ఈ విధంగా కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నది. అది మా అనుభవం. మేము స్వయంగా బస్తీబస్తీ తిరుగుతూ శాంతికోసం ప్రయత్నం చేస్తున్నాము. తగిన బందోబస్తు ఏర్పాటుచేస్తూ మెహబూబ్ హత్యకు కాని అంజిరెడ్డి హత్యకుకాని సంబంధించిన వారిని అరెస్టుచేసి అదుపులోకి తీసుకుంటే తప్ప పరిస్థితి అదుపులోకి రాదు. అందువల్ల మంత్రిగారు దీనిపైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ : గత 5 సంవత్సరాలనుంచి రాష్ట్రంలో మతకలహాలు లేకుండా వచ్చాము. దీనిని ఒక హెచ్చరికగా తీసుకోవాలి. నల్లగొండ పట్టణంలో అదుపుచేయడానికే పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాపితంగా ఇది ఒక అలారమింగ్ సిట్యుయేషను అని భావించి దానికి తగిన చర్యలు తీసుకొనడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు : మతకల్లోలను రెచ్చగొట్టడానికి కార్యకలాపాలు ఎక్కడయినా జరిగితే దానిని నిర్దాక్షిణ్యంగా అణచివేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దానితోబాటుగా ప్రభుత్వపరంగా వాళ్ళయొక్క అసమర్థతను కప్పిపుచ్చుకొనడానికి అక్కడున్నటువంటి పోలీసు అధికారులు ఎవరినో ఒకరిని అరెస్టు చేయడం, ఎరాష్ చేయడం అనె ఒక కార్యక్రమం చేబట్టారు. ఇటువంటి ప్రొవొకేటీవ్ స్టెప్స్‌వల్ల పరిస్థితి ఇంకా అధ్వాన్నం అయ్యే అవకాశం ఉంది. అక్కడ మా భారతీయ జనతాపార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లను అరెస్టుచేసి ఇల్లీగల్ కస్టడీలో పోలీసులు ఉంచారు. అటువంటి స్టెప్స్ తీసుకోవడానికి వీలులేదు. అందువల్ల వారిని వెంటనే విడుదల చేస్తామనే హామీని హోం మంత్రిగారు ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మంత్రిగారూ, మీ సేటుమెంటు కాపీలను గౌరవ సభ్యులకు తరువాత అందజేయండి.

ప్రభుత్వ బిల్లులు :

శ్రీ కె. శివప్రసాదరావు : అలాగే ఇస్తాను వారు తెలియజేసిన విషయాలన్నీ మననం చేసుకొంటున్నాము. మొదట్లో జరిగిన విషయం కమ్యూనల్‌కు సంబంధించింది కాదు, వ్యక్తిగతమయినదికాని మతాతగాదాకు సంబంధించింది కాదు అని సమాచారం తెలిసింది. ఏమయినప్పటికి వెంటనే తగు జాగ్రత్తలు తీసుకొని ఎక్కడయితే యాంటీ సోషల్ ఎలిమెంట్స్ ఉన్నారో అక్కడ వారందరినీ అరెస్టు చేయడం ప్రారంభించాము. ఆ సందర్భంలో అక్కడ ఇద్దరు పోలీసులకు గాయాలు తగిలాయనీ మనవిచేస్తున్నాను. నేను శివ తేదీన అక్కడకు వెళ్ళిరావడం జరిగింది. పరిస్థితి అదుపులో ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : అక్కడ కౌన్సిలర్లను మీరు అరెస్టు చేసారు. మతపరమయినవని మొత్తం ముస్లిమ్సును, మొత్తం హిందువులను అరెస్టు చేసిపెడతారా? అక్కడ మా పార్టీకి చెందిన కౌన్సిలర్లు చాలామంది ఉన్నారు. ఇంతకుముందు ముగ్గురిని అరెస్టు చేసారు. అరెస్టుచేసి ఇల్లిగల్ కస్టడీలో ఉంచారు. ఇటువంటి ప్రొవొకేటీవ్ చర్యలు తీసుకోవద్దని, వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను.

డా॥ కె. శివప్రసాదరావు : ఈ సంఘటనలో బాధ్యులైనవారిని గుర్తించడం జరిగింది. వీలైనంత త్వరలో వారిని అరెస్టు చేస్తాము. అయితే పరిస్థితి అదుపులోకి వచ్చేవరకు అనుమానం ఉన్నటువంటి వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారు కౌన్సిలర్లు లేక ఇంకొకదానిలో ఉన్నారనిచూసి వారిని కస్టడీలోకి తీసుకోలేదు. విచారణలో వారు అమాయకులైతే ఎవరినీ దౌర్జన్యంగా శిక్షించాలనే ఉద్దేశం లేదు. దానికి సంబంధించిన వారైతే వెంటనే విడుదల చేస్తామని మనవి చేస్తున్నాము.

## సభా కార్యక్రమము

Mr. Deputy Speaker : Now, the Minister for Excise, will make a statement.

Minister for Excise (Sri P. Ashok Gajapathi Raju) : Sir, the Government have approved the excise policy for the excise year 1988-89.

(Interruption)

Sri D. K. Samarasimha Reddy : What is this ? When the Minister is making a policy statement, no copies of the statement are available with us.

Sri P. Ashok Gajapathi Raju : I will make it available.

Sri D. K Somarasimha Reddy ; Then, let the minister first furnish the copies the members and then make thepolicy statement.

(Interruption)

Sri Mohd. Jhony : First let the copies be given and then only he should read the statement.

Sri Ch. Vidyasagara Rao : Let the copies of the statement be given to the Members.

(Interruption)

Sri P Ashok Gajapathi Raju ; This is a simple statement and let me complete the statement, Sir. Then, I will circulate the copies to you. I am assuring you.

(Interruption)

Sri D. K. Samarasimha Reddy : What is the urgency ?

Sri K. aBpi Raju (Kaikalur) : There is a system. Do you violate the system ?

Mr. Deputy Speaker : As per Rule 292, the statement will be made and no question shall be asked.

Sri D. K. Samarasimha Reddy : Tae established practice is that whenever the Minister is making a policy statement. a copy of the statement is made available to the Members. Then, we do not ask any questions. That too, he is making a policy statement on excise. Let us have a copy of that statement. He can postpone making the statement.

Sri P. Ashok Gajapathi Raju : There is no violation of the Rules' Sir. I will definitely make the copies available in the evening. Let me read the statement.

Sri D. K. Samarasimha Reddy : Let us not depart from the established practices.

Heavens are not falling if you do not make the statement right now.

Sri P. Ashok Gajapathi Raju : Either way the heavens are not falling, Sir. Let me complete the statement and I assure you that I will furnish the copies.

(Interruption)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : స్టేటుమెంటు చేయకముందు వారు కాపీలు అందచేస్తే బాగుంటుంది. ఎక్సైజు అనేది బడ్జెటులో ప్రధానమైన పాత్ర వహి

స్తుంది. యిందులో యిదివరకు ఎన్నో అవకతవకలు జరిగినవి. మంత్రిగారు మరీ జిడ్డిగా ఉండకూడదు. ముందు స్టేటుమెంటు కాపీలు సప్లయి చేయమనండి. బయట ఏదో స్టేటుమెంటు మంత్రిగారు చేస్తె అది వేరేసంగతి. శాసనసభలో ముందుగా స్టేటుమెంటు కాపీలు యివ్వకుండా చదవడం ఏమి బాగుంటుంది. అనవసరంగా సమయం వృధాకాకుండా చూడాలి.

Sri P. Ashok Gajapathi Raju : I will definitely make available the copies of the statement to be made. today.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు : దీని ఇంపార్టెన్స్ ఉంటే చెప్పమనండి మంత్రిగారిని.

మిష్టర్ డిప్యూటీ స్పీకరు : స్టేటుమెంట్సు యిస్తానని మంత్రిగారు చెబుతున్నారుకదా.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : స్పీకరు డిసిక్రిషనుమీద - ఏదైనా చేయవచ్చు.

శ్రీ కె. బాపిరాజు : ఉన్నటువంటి కన్వెన్షన్ ప్రకారం పోదాము.

శ్రీ యం. ఓంకార్ : విధాన ప్రకటన చేసేటప్పుడు ముందు స్టేటుమెంటు సభలో సభ్యులకు యివ్వడం సాంప్రదాయం. కాని వారు చదువుతాను అంటే చదవకుండా అడ్డము వెళ్ళడం వలన దానివలన వారికి అవకాశం ఉండదు. స్టేటుమెంటు యిచ్చాక వారు యిస్తామని అంటున్నారుకదా.

Sri D. K. Samarasimha Reddy : Do not make it a precdent. Let him first circulate the copies of the statement and then read.

శ్రీ యన్. రాఘవరెడ్డి : మంత్రిగారు పాలసీ స్టేటుమెంటు చదువుతున్నారా?

మిష్టర్ డిప్యూటి స్పీకరు : ఈవాళ కాపీలు అందిస్తారు.

శ్రీ యన్. రాగవరెడ్డి : వారేమో ఇంగ్లీషులో చదువుతారు. మాకు ఇంగ్లీషు రాదు. వారు స్టేటుమెంటు మాకు అందివ్వలేదు.

Sri P. Ashok Gajapathi Raju : I will get the copice and I will also get it transilated and circulate the copies.

మిష్టర్ డెప్యూటీ స్పీకరు : ఎక్సైజు పాలసీమీద స్టేటుమెంటు ఇస్తారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) : ఎక్సైజు పాలసీమీద స్టేటుమెంటు యివ్వడానికి మాకు అభ్యంతరం లేదు. ఈవిధంగా యిప్పుడు మంత్రిగారిచేత స్టేటుమెంటు యిప్పించినట్లయితే ఆచారాన్ని బ్రేక్ చేసినట్లవుతుంది. యిక ఈ విధంగానే ప్రతి మినిస్టరు ప్రకటనచేసే పరిస్థితి ఏర్పడుతుంది. యిప్పుడు తొందర ఏమి

వచ్చింది ? అర్ధగంటలోపల కాపీలు అందించి ప్రకటన చేయించండి మంత్రిగారి చేత.

Sri P. Ashok Gajapathi Raju : I will furnish the copies of the Statement.

మిష్టర్ డెప్యూటీ స్పీకరు : స్టేటుమెంటు చదివిన తరువాత కాపీలు అందిస్తారా ? ఈవినింగు యిస్తారా ?

Sri P. Ashok Gajapathi Raju : I will definitely give the copies of the statementevening, Sir. I am reading the statement,Sir,

(Interruption)

శ్రీ కె. యర్రంనాయుడు : సాంప్రదాయం ఉందికదా అని వారిని కంపెల్ చేయడానికి మాత్రము వారు ప్రయత్నించడం మంచిదికాదు. మంత్రిగారిని ముందు చదవనివ్వండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు : సాంప్రదాయాన్ని బ్రేక్ చేయడం మంచిదికాదు

Sri D. K. Samarasimha Reddy : It is verey very bad Sir. You first stop him from reading the the estatement.

(Interruption)

(ఎక్సైజు మినిష్టరుగారు స్టేటుమెంటు చదువుతూ ఉండగా చాలామంది సభ్యులు లేచి చదవకుండా ఆపవలసిందిగా డేప్యూటీ స్పీకరును కోరారు)

శ్రీ మహమ్మద్ రజబలి : మంత్రిగారు సాయంకాలమే చదవవచ్చుకదా. సాంప్రదాయాన్ని కాలరాస్తారా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకరు : కావాలంటే మరల చదివిస్తాగా. .

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి : స్టాప్ ఇట్ ఫస్ట్.

శ్రీ యం. బాగారెడ్డి : మనం సాంప్రదాయాలను ఈ సభలో 40 సంవత్సరాలుగా పాటించుతూ ఉన్నాము; ఈ శాసన సభ నిన్ననో, మొన్ననో బిగిన్ కాలేదు కొన్ని నిబంధనలు, ప్రొసీజర్సు పెట్టుకున్నాము. ఎప్పుడయినా మంత్రిగారు పాలసీ స్టేటుమెంటు యిచ్చినట్లయితే ఆ పాలసీ స్టేటుమెంటు కాపీలు మంత్రిగారు సప్లయి చేయడం అనేది ఆచారంగా నడుస్తూ వచ్చినది. ఇంత తొందరపడి మంత్రిగారు చదవవలసిన అవసరం ఏమివచ్చింది ? కాపీలు ఈవినింగు సప్లయిచేసి ఈవినింగు మంత్రిగారు చదవవచ్చుకదా; ప్రపంచం ఏదైనా మునిగిపోతున్నదా? లేక ప్రభుత్వము పడిపోతున్నదా? అట్లాగు అయితే మేము కూర్చుంటాము. యిది ఏదో

ప్రమాదకరమైన విషయంగా మంత్రిగారు భావిస్తున్నారా ? ప్రభుత్వం పడి పోతున్నదా ?

Sri P. Ashok Gajapathi Raju : Hon. Leader of the Opposition was also a Minister in the earlier Government. They read out similar statements earlier. Please permit me. Sir.

శ్రీ యం. బాగారెడ్డి : ఎప్పుడూ అట్లాగ జరుగలేదండి.
If it i so important and if the Government is in danger, he can make a statement. Is it so ?

Sri P. Ashok Gajapathi Raju : It is an imortant and urgent matter.... Let me first read the statement and later tn the evening, I will furnish the copies of the statement. It is a very small statement.

(Interruption)

శ్రీ సి. నర్సిరెడ్డి : ఇప్పుడు ఒకవేళ స్టేటుమెంటు ఇవ్వకపోతే కొంపలు మునిగిపోతాయా? తీవ్రమైన ప్రమాదమేదైనా ఏర్పడుతుందా? మంత్రిగారు రూల్సు ను వయొలేట్ చేసి. .

శ్రీ పి. అశోకగజపతిరాజు : నేను రూల్సు వెయొలేట్ చేయడంలేదు. .

శ్రీ సి. నర్సిరెడ్డి : సాంప్రదాయాన్ని ప్రక్కకునెట్టి ప్రకటన చేయబోతు న్నారు. దీనిమీద మీరు ఎందుకు ఇంత జిద్దుగా పట్టుకున్నారు. అంత అత్యవసర పరిస్థితి లేనప్పుడు సాంప్రదాయాల్ని ప్రక్కకు పెట్టవలసిన అవసరం లేదు. మీరు స్టేటుమెంటు కాపీలు సప్లయి చేసిన తరువాత ఏమి మునిగిపోలేదు. అప్పుడే చదివితే సరిపోతుంది. అట్లాగ యిప్పుడు చదవకపోతే ఏదైనా తీరని నష్టము వస్తుందా? అట్లాంటి విషయం ఏదైనా ఉంటే ఆలోచించవచ్చు. జిద్దుగా పట్టుపట్టి సాంప్ర దాయాలను ప్రక్కకుపెట్టి చదవడానికి ప్రయత్నం చేయడం మంచిపద్ధతి కాదు. మంత్రిగారు ఆలోచించాలి.

Sri P. Ashok Gajapathi Raju : No rule is being violated. It is not that all statements
are read like this. It is a simple matter and allow me to read and complete the statement. I will definitely assure you that I will furnish copies of the statement in the evening.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : ఈ ప్రభుత్వానికి ఏమీ మునిగిపోదు. ఇది పార్టీల సమస్యకాదు. సభయొక్క హక్కుల సమస్య. మా చేతిలోనికి స్టేటుమెంటు కాపీ రాలేదు. పట్టిసలపోలు ఇచ్చే బొమ్మలక్రింద శాసన సభ్యులను స్థితయారుచేయకూడదు ఈ సభా గౌరవాన్ని తగ్గించే విధంగా చేయకూడదు. స్టేటుమెంటు మాకు అంద నీయండి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా, మీరు వెంటనే నిర్ణయం తీసుకోండి. మీకు పవర్సు ఉన్నాయి. హెల్తి కన్వెన్షన్సు పాలో అవడం మంచిది. ఇది ఇంపార్టెంటు పోలసీకి సంబంధించింది. స్టేటుమెంటు ముందుగా మేము చదువుకోవాలి.

(ఇంటరప్షను)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మంత్రిగారు మీరు 1-30 కు స్టేటుమెంటు ఇవ్వండి. కాపీలు ముందుగా అందజేయండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు : అట్లాగే. కాపీలు ఇంగ్లీషులో మాత్రమే అందజేయగలను.

# 1988–89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెటు)

## 1988–89 సంవత్సరమునకు గ్రాంట్లుకొరకు అభ్యర్థన

### XLV —శాస్త్రీ సాంకేతిక, విజ్ఞాన పరిసరాలు

### XXXVII—నీటిపారుదల

### XXXVIII—చిన్నతరహా నీటిపారుదల

### XXXIX—విద్యుచ్ఛక్తి అభివృద్ధి

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) : అధ్యక్షా, మన ఇర్రిగేషన్ శాఖామాత్యులవారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌కి సంపూర్ణ సహకారం తెలియజేస్తూ మరి ఈనాడు రాష్ట్రంలో దాదాపు 300 పైచిలుకు కోట్ల రూపాయలు ఇర్రిగేషన్‌పైన ఖర్చుచేయాలని చెప్పి ప్రభుత్వం నిర్ణయించింది. కాని ఇన్నికోట్లు మనం ఖర్చు చేయాలని అనుకున్నా కొన్ని అడ్డంకులవలన చేయలేకపోతున్నాము. మరి ఈఅడ్డంకులను దూరము చేసుకున్నేంత వరకు ఈ కేటాయించిన బడ్జెట్‌ను సక్రమంగా వినియోగించుకోలేకపోతామని నాకు అనుమానంగా ఉంది. దానికి అడ్డంకులు ఏమి అంటే ఒక చిన్న గేయము వ్రాశాను అధ్యక్షా. ఇది చదవడానికి అనుమతి ఇవ్వమని అడుగుతున్నాను :

కట్టాలి పోలవరం
కాని అనుమతి ఇవ్వదు కేంద్రం
కావాలి తెలుగుగంగ

దొరకలేదు అనుమతి ఎంతో తిరగంగ
శ్రీశైలము కావాలి ఎడమకాలువ
కాని ఇంతవరకు లేదు కేంద్రం చలువ
ప్రకృతి ప్రసాదించిన వరాలు మన జీవనదులు
కాని కేంద్రం కల్పిస్తున్నది నీటి పంపకంలోనే తగవులు
సముద్రంలో కలిసినా ఫరవాలేదు మిగుల నీరు

శ్రీ సి. నర్సిరెడ్డి : మహబూబ్‌నగరులో నీళ్ళులేవుగాని కవిత్వంమాత్రం బ్రహ్మాండంగా ప్రవహిస్తున్నది.

శ్రీ పి. చంద్రశేకర్ : సముద్రంలో కలిసినా ఫరవాలేదు మిగుల నీరు
కాని అడ్డుకట్టలువేసి అన్నపూర్ణను మరపించి బాగుపడకూడదు
అంటారు కేంద్రంవారు.
మరి అందుకే వారికి మనపై ఇంత చిన్నచూపు
నిజాన్ని గమనించడానికి లేదు కేంద్రనాయలకు కంటిచూపు
కృషితో నాస్తి దుర్భిక్షం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : మొన్న సమరసింహారెడ్డిగారు ఇక్కడ చదివితే వారి సంగీతానికి చక్కని మ్యూజిక్ వచ్చింది ఆ ప్రక్కనుంచి. చదవనీయండి. కాని మన రూల్సులో స్పష్టంగా ఉంది. ఒక పేపరు సభలో సభ్యుడు చదవడానికి వీలులేదని. వారి స్వీయ రచన అయితే చూడకుండా చదవమనండి. వారి రచన కాకపోతే ఎసంబ్లీలో చదవడానికి వీలులేదు. తరువాత మీయిష్టం.

శ్రీ పి. చంద్రశేఖర్ : ఇది నా స్వీయ రచన.
కృషితో నాస్తి దుర్భిక్షం
కేంద్రం అడ్డురాకుంటే అంతా సుభిక్షం,
లేదుఅంటే ఎన్నటికి మిమ్ము క్షమించం అంటారు తెలుగుజనం.
అందుకే ఇకనైనా చాలించండి దుష్టప్రసంగాలు,
చేయూతనివ్వండి మనం జరుపుకోడానికి అభివృద్ధి కార్యక్రమాలు.

మరి ఈ అడ్డంకులు అన్నీ తొలగించుకొని మనం కేటాయించుకొన్న ఈ బడ్జెట్‌ని సక్రమంగా వినియోగించుకోవాలి అని చెప్పి మంత్రిగారిని కోరుతూ శలవు తీసుకుంటున్నాను. ధన్యవాదాలు,

శ్రీ పి. అప్పలనాయుడు (పరవాడ) : అధ్యక్షా, నీటిపారుదల శాఖా మాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ డిమాండ్సును మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను ఈ బడ్జెట్‌లో సేద్యపునీరు విద్యుచ్ఛక్తి రంగాలకు అధిక ప్రాధాన్యం కల్పించడం

## 1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయం వ్యయపట్టిక (బడ్జెట్) 1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్దన

జరిగింది. మరి అలాగే అదనపు ఆయకట్టుకూడా సాగు అయ్యేటట్లు ఏర్పాట్లుకూడా చేయడం జరిగింది. మనం ఈ సంవత్సరం అదనంగా 89 వేల ఎకరాలు భూమికి అదనపు నీటిసౌకర్యం కల్పించడానికి ఏర్పాట్లు చేయడంకూడా జరిగిందని చెప్పి గౌరవ సభ్యులందరికి తెలుసును అలాగే సింగూరు ప్రోజెక్టు మొదటిదళ పూర్తి కావస్తున్నది. జంటనగరుల తాలూకు మంచినీటి సమస్య పరిష్కారం అవడానికి కూడా ఎంతో అవకాశం కనిపిస్తున్నది. జంట నగరాల తాలూకు మంచి నీటిసమస్య పరిష్కారం అవడానికికూడా ఎంతో అవకాశం కనిపిస్తున్నది. నిన్న సోదర ప్రతి పక్ష శాసన సభ్యులు కాంగ్రెస్ సభ్యులు శ్రీ దివాకరరెడ్డి గారు మాట్లాడుతూ 45 సంవత్సరాల నుండి ప్రారంభించినటువంటి ప్రోజెక్టులు ఇంకా పూర్తికాలేదు అని చెప్పి ఒక ఆరోపణ చేశారు. అయితే నేను ఒక విషయం మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం 1983లో వచ్చింది. 40 సంవత్సరాలు అంటే 1983 నుంచి వచ్చిన ఈ ప్రభుత్వంమీద నెపమువేసేకన్న గత 35 సంవత్సరాలు వారు ఏమిచేశారు, ఎందుకు కాలేదు అనే విషయాన్ని వారు మరచిపోయి మాట్లాడారు అని నేను అనుకొంటు న్నాను. అదేవిధంగా చాల విషయాలమీద వారు ప్రసంగించడంకూడా జరిగింది. అప్పుడు సంక్షేమ కార్యక్రమాలను గురించి విమర్శించడంకూడా జరిగింది. ఇరిగేషన్ పద్దులమీద మాట్లాడుతూ, మరి ఈ ప్రభుత్వం 1983 లో ఏర్పడిన తరువాత సామాన్య పేదప్రజానీకానికి, పేద రైతాంగానికి ఎన్ని రాయితీలు కల్పించిందో ఎన్ని సదుపాయాను కల్పించిందో వారికి తెలియనిదికాదు. మరి మొట్టమొదటినుంచి ఈ ప్రభుత్వం తలపెట్టినటువంటి కార్యక్రమాలు అన్నిటికికూడా అందరికి తెలిసినటువంటి విషయమే. రాయలసీమను గురించి మీరు ఏమిచేశారు అని చెప్పి దివాకరరెడ్డిగారు ప్రశ్నించారు. మద్రాసు నగరవాసులందరికి మంచినీటి సౌకర్యం కల్పించాలని, అది కల్పిస్తే రాయలసీమని రత్నాలసీమగా మార్చడానికి ఈ తెలుగు గంగను మేము తీసుకుంటున్నామని చెప్పి అన్నగారు, మన ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుగారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరితే మరి కేంద్రం పక్షపాత ధోరణి పెట్టుకుని రాజకీయ కక్ష పెట్టుకుని క్లియరెన్సు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న విషయం కూడా మీ అందరికి తెలుసు. రాష్ట్రం పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పారు. జమ్ములోను, కాశ్మీరులోను, గుజరాత్‌లోను ఎన్నో పరిసరాలు దెబ్బతిన్న పరిస్థితిలో ఎన్నో ఎకరాలు మునిగిపోతున్న సందర్భాలలో క్లియరెన్సులు ఇచ్చినప్పటికి కూడ, ఈ రాష్ట్రంలో ఎన్నో రకాలుగా మేలుజరుగుతుంది. రాయలసీమకు ఎంతో మేలు జరుగుతుంది, కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు అన్నిటికికూడా ఎక్కువ భూమి సాగుచేయడానికి అవకాశం కలుగుతుంది అనేటటువంటి పరిస్థితులల్లో ఈ

తెలుగుగంగ ప్రోజెక్టుని చేపడితే దీనికిమాత్రం ఈ రోజువరకు క్లియరెన్సు ఇవ్వకుండా ఏదో ఒక అడ్డుపెడుతున్న విషయంకూడా తమద్వారా మనవిచేస్తున్నాను. సోదర ప్రతిపక్ష కాంగ్రెస్ సభ్యులు చాల కష్టపడుతున్నారు రామారావుగారిని తిట్టడానికిగాని ముఖ్యమంత్రిగారి ప్రభుత్వాన్ని తిట్టడానికిగాని వారు 90 పర్సెంటు ఎనర్జీని ఇక్కడ ఉపయోగిస్తున్నారు, అట్లాకాకుండా వారి తాలూకు 90 శాతం ఇక్కడ తిట్టడానికి ఉపయోగించేకన్న 25 శాతం ఎనర్జీని ఉపయోగించి సెంట్రల్ గవర్నమెంటు దగ్గర పెండింగుఉన్న ప్రాజెక్టులు అన్నిటికి క్లియరెన్సు తీసుకువస్తె మంచిదని సోదర సభ్యులకు మనవిచేస్తున్నాను. ఎందుచేతనంటే కేంద్రం కేవలం రాజకీయ కక్ష పెట్టుకుని పక్షపాత ధోరణి పెట్టుకుని, ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనలోనికి వచ్చింది ప్రజల తాలూకు అభిమానాన్ని సంపాదిస్తున్నది అనే దురుద్దేశంతో ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడానికి వీలులేదు ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా అయినాసరే త్రొక్కిపెట్టాలి అని చెప్పి కొంత నిర్లక్ష్యధోరణి పక్షపాత ధోరణి కక్షధోరణి పెట్టుకుని చేస్తున్నదని చెప్పి నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా విశాఖపట్టణం జిల్లా మైనర్ ఇర్రిగేషన్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉంది. ఎందుచేతనంటే మా ప్రాంతం అంతా, విశాఖపట్టణం జిల్లా అంతా వర్షాధారము అయిన ప్రాంతం. ఎక్కడో తూర్పుగోదావరిలోనో వెస్టుగోదావరిలోనో వర్షాలుపడితే ఫ్లడ్సువస్తే మాకు మంచినీళ్లు దొరికే పరిస్థితి. మా జిల్లాలో ఉన్నటువంటి రిజర్వాయర్లుగాని మా జిల్లాలో త్రవ్వబడుతున్న కాలువలుగాని రైతాంగానికి ఎవరికి ఉపయోగము లేకుండాఉన్న విషయుంకూడా మనవిచేస్తున్నాను మేఘాద్రిగడ్డ రిజర్వాయరు నా నియోజక వర్గప్రాంతంలో ఉంది. 2,800 ఎకరాల భూమి ఎక్వయిరుచేసి అక్కడ రిజర్వాయరు కట్టారు. దానిక్రింద సాగుకి నీరు యివ్వకుండా విశాఖపట్టణానికి మంచినీళ్ళు సరఫరా చేస్తున్నారు. అలాగే ఏలేరు రిజర్వాయరు క్రింద స్టీలుప్లాంటుకి నీరుఇస్తున్నారు తప్పించి వ్యవసాయానికి ఇవ్వడంలేదు. మా పరిస్థితి గాంబ్లింగ్ విత్ దిస్కై అన్నట్లు ఉన్నది. అధిక ప్రాధాన్యత మైనర్ ఇర్రిగేషన్‌కి ఇవ్వాలని మనవిచేస్తున్నాను. యీ బడ్జెట్‌లో మాకు మైనర్ ఇర్రిగేషన్‌కి కేటాయింపులు లేవని కొంచెము బాధపడుతున్నాను. యీ మైనర్ ఇర్రిగేషన్ సంబంధించి మైనర్ ఇర్రిగేషన్ టాంకులు జిల్లాపరిషత్తులోను ఇటు పి. డబ్ల్యు. డి లోను వేరువేరు విభాగాలు వేరువేరు కంట్రోలులో ఉన్నాయి. యీ చెరువులు అన్ని బ్రీచెస్ గతసంవత్సరం ఫ్లడ్సులో పడగా ఇంతవరకు వాటిని క్లోజు చేయనటువంటి పరిస్థితి ఉంది. ఎందుకంటే విశాఖపట్టణం జిల్లాలో విశాఖపట్టణం మండలంలో ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు యీ బ్రీచెస్ ఏమీని క్లోజు చేయకుండా ఏమి పట్టించుకోకుండా వారికి పట్టనట్లుగా 18 లక్షల రూపాయ

లను ప్రభుత్వానికి సరెండరు చేశారు. మాజిల్లా ఇన్‌చార్జి మంత్రిగారినికూడా తెలుసు మేము ఎన్నో పర్యాయాలు జిల్లా ప్లానింగు బోర్డులోగాని జిల్లా ప్రజాపరిషత్తు సమావేశంలోగాని యీ బీ్రిచెస్ గురించి నేను ప్రస్తావించడం జరిగింది, చెప్పడం జరిగింది. నిధులు మురిగిపోయి ఆఖరుకి గవర్నమెంటుకి సరెండరుచేసే పరిస్థితి తీసుకువచ్చారు. వారు దానిని గురించి ఏమీ శ్రద్ధతీసుకోలేదు. అటువంటి అధికారులమీద గౌరవ మంత్రిగారు చర్య తీసుకోవాలి. విశాఖపట్టణం డివిజనులో ముఖ్యంగా పరవాడ మండలంలో డ్రాటు గ్రాంటులు ప్రభుత్వం ఇచ్చినవి ఒక పైసాకూడా కట్టకుండా నిర్లక్ష్యంచేసి పక్షపాతం చూపిస్తున్నారు. మంత్రిగారికి కలెక్టరు గారికీ ఉన్న అధికారులందరికి కూడా మనవిచేసినప్పటికి కూడా మంత్రిగారు ఆదేశాలు జారీచేసినప్పటికి కూడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు పైసా ఖర్చుపెట్టకుండా పక్షపాత ధోరణిలో చేశారని యీ సభద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. వారిపైన తక్షణం చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. అదేవిధంగా యీ రోజున సామాన్య పేదప్రజానీకం సన్నకారు రైతులు దగ్గర రిజర్వాయరు కట్టడానికి అక్కడ ఉన్న భూమిని ఎంక్వయిరు చేశారు. మేఘాద్రి రిజర్వాయరులో 2,600 ఎకరాలు మీరు ఎక్వయిరుచేస్తే 260 ఎకరాలు ప్రభుత్వ పరంగా మిగిలిపోయి ఉంది. దానిని అక్కడ వున్నటువంటి కాంగ్రెసు నాయకులు సరుగుడు తోటలు వేసుకొని అనుభవిస్తున్నారు. వెంటనే అటువంటి ఆక్రమణలు అన్నికూడా తొలగించి వాటిని ప్రభుత్వ పరంగా వేలము వేయించి అది ప్రభుత్వానికి జమకట్టి యీ మైనరు ఇరిగేషనుకి ఖర్చుపెట్టే ఏర్పాటుకూడా చేయాలనే మనవిచేస్తున్నాను. మా నియోజక వర్గానికి సంబంధించివస్తే మొట్టమొదటిసారిగా 1962వ సంవత్సరంలో మా గ్రామంలో ఊరచెరువు ఒకటి ఉన్నది. దానిమీద నేను షార్టునోటీసు క్వశ్చనువేస్తే డిస్ ఎలౌ అయింది. అది 15వ సారి డిస్ ఎలౌ అవడం. పబ్లిక్ ఇంపార్టెన్సు దృష్టితో నేను ఇచ్చాను. ఇరిగేషన్ పద్ధతిలో ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి మనవి చేస్తున్నాను.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు)

ఆ చెరువుకు మూడు కొండవాగులు ఉన్నాయి. ఆ మూడు తానాంగడ్డ, దత్తువాని పాల్లెంగడ్డ, కొండ్రగడ్డ వాగులువచ్చి పరవాడ చెరువులో కలుస్తాయి. ఆ చెరువు సర్వే నెం. 93 క్రింద ఉన్నాయి. దానితాలూకు యజమాని తప్పుడు భోగట్టాయిచ్చి దానికి పట్టా పొందారు. ఆయన కొండవాగులకు అటంకం కలుగజేస్తూ చెరువులలో నీరు పడకుండా మంయలో కాజూనట్సు మొదలైన పంటలు పండించుకుంటున్నారు. దానికి అప్పటి ప్రభుత్వం పట్టించుకోకుండా ఉన్నపుడు నేను 1983 లో శాసనసభ్యుడైన తరువాత యీ ప్రభుత్వమునకు ఒక రిప్రిజెంటేషన్ చేసాను

దానిమీద ముఖ్యమంత్రిగారు ఉత్తరువు చేసారు. తరువాత దానిని తనిఖీ చేయించటం జరిగింది. అక్కడ ఫుల్ టాంకు లెవెల్ 30 6 మీటర్లు మినిమమ్ వాటర్ లెవెల్ 31.5 టాంకు బెడ్ లెవెల్ 32.4 లెంగ్తు ఆఫ్ ది బెడ్ 700 మీటర్లు. స్లూయిస్ నెం. 1.29.9, నెం. 2 28.57. నెం. 8.28.07 మీటర్లు- ఆయకట్లు ఫీడింగు నెం. 2 అండ్ 3 21.82 ఎకరములు. ఆ చెరువు కొంతభాగం లిమిట్స్‌లో ఉంది. కొంతభాగం యీదురుపాక లిమిట్స్‌లో ఉంది. అక్కడవున్న అధికారులకు తప్పుడు భోగట్టా యిచ్చి అక్కడవారు పట్టాలు పొందారు. దానిమీద కోర్టుకు పెడితే పేదరైతులు నెగ్గలేకపోయారు. అందువల్ల అక్కడ రైతులకు న్యాయం జరగాలి. ఆ చెరువుక్రింద ఆయకట్లు 400 ఎకరాలే కాకుండా అదనంగా 300 ఎకరాలకు నీరు యివ్వవచ్చును. ఇరిగేషన్ అధికారులు అయితే దీనిమీద తనిఖీచేసి రెవెన్యూ అధికారులకు పంపించారు. కాని అక్కడ రెవెన్యూకు సంబంధించిన జాయింటు కలెక్టరు కొంత మనసులోని బాధతో నేను రిప్రజెంటేషన్ యిచ్చాననే కోపంతో ఆ మూడు చానల్స్ ప్రవహించడానికి 6.63 ఎకరాలు ఎక్వయిర్ చేయవలసిన అవసరంలేదని, చానల్‌లో ఒక పోర్షన్ ఎక్వయిర్‌చేస్తే సరిపోతుందని ఇరిగేషన్ డిపార్టుమెంటువారి రిపోర్టుకు ఎగినెస్టుగా ఒక రిపోర్టు యిచ్చారు. ఇరిగేషన్ డిపార్టుమెంటువారి అక్రమణలకు తొలగించడానికి రివెన్యూ డిపార్ట్‌మెంటుకు వ్రాయాలి. ఇరిగేషన్ డిపార్ట్‌మెంటువారు చేసే ప్రతిపనికి రెవెన్యూ డిపార్ట్‌మెంటువారు అడ్డంవస్తున్నారు. కాబట్టి చెరువుల క్రింద ఆయకట్టు విషయంలో ఎక్వయిర్ చేయడానికి డిపార్ట్‌మెంటువారికే పవర్సు యివ్వాలని మంత్రిగారిని కోరుచున్నాను. కాబట్టి పరవాడ టాంకు ఎస్. నెం. 93 కొరకు ఎక్విజిషన్‌చేసే ఏర్పాటు విషయమై మంత్రిగారు యీ సభలో సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మొత్తం అక్కడ ఆయకట్టుకు నీరు అందించేలా చూడాలని మైనర్ ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను. ఇక మా విశాఖపట్నం జిల్లాలో ఒక కాల్వ లేకపోయినా మాకు ఉన్న చిన్నచిన్న కాలువలుకూడా సరిగా ప్రవహించే పరిస్థితిలేదు ఏజెన్సీద్వారా వచ్చే వాగులగుండా అనకాపల్లికి నీరు రావాలి. అట్లాగ నీరు రాకుండా చాలా ఆటంకాలు కలిగిస్తున్నారు. ఇక ఆటుపల్లి పంపింగు స్కీము విషయం ఆయిల్ యింజన్‌ను శాంక్షన్‌చేసి వెంటనే ఆ స్కీము చేపట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా మునవపాక మండలం ప్రతి సంవత్సరం వర్షాలు కురిసినదు ముంపుకు గురిఅవుతున్నది అది ప్రభుత్వానికి తెలుసు. గతంలో 1962 సంవత్సరంలో దీని పనికి 40 లక్షల రూపాయలతో ఎస్టిమేటు చేసారు. దాని విషయంలో ముఖ్యమంత్రిగారితోనూ మనవిచేయడం జరిగింది. కాని ఆస్కీము

ప్రపోజల్సు లేవని అంటున్నారు. ఆ స్కీము ప్రభుత్వం దగ్గర ఉందని మనవి చేస్తూ ఆ స్కీమును ఇంప్లిమెంటుచేసి ఈ మునవపాక మండలాన్ని ముంపుకాకుండా చూడాలని కోరుతున్నాను. అట్లాగే ఉరవపాడు మండలానికి సంబంధించినంత వరకూ అక్కడ ఒక చెక్ డామ్‌ను ఏర్పాటుచేసి సముద్రంలోకి నీరుపోకుండా లిఫ్టు ఇరిగేషన్ స్కీముద్వారా నీరును ఆదుపుచేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

(బెల్)

నాకు మాట్లాడటానికి యింకా చాలా విషయాలున్నా అవకాశం యివ్వనందుకు నిరసన తెలుపుకుంటున్నాను.

శ్రీమతి ఇ. సీతారామమ్మ : (కూచినపూడి) అధ్యక్షా, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండులను నేను బలపరుస్తున్నాను. మన రాష్ట్రం వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం కాబట్టి వ్యవసాయానికి సంబంధించిన ఈ నీటిపారుదలశాఖ చాలఅవసరం. మన తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినతరువాత శ్రీశైలం, తెలుగుగంగ, శ్రీరాంసాగర్ ప్రోజెక్టులు, పులిచింతల ప్రోజెక్టుచేపట్టిరాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని చూచిస్తున్నది. వంశాధార శ్రీకాకుళంజిల్లా ప్రోజెక్టుద్వారాతెలంగాణాను అభివృద్ధిలోనికి తీసుకురావడానికి చూస్తున్నది. అట్లాగే శ్రీశైలం కుడికాల్వ ద్వారా రాయలసీమకు నీరు అందించి రాయలసీమను రాళ్ళసీమ కాకుండా రతనాలసీమ చేయాలని చూస్తున్నారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధికొరకు తెలుగు గంగ ప్రోజెక్టును ప్రారంభించారు. తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి సింగూరు ప్రోజెక్టును కట్టి దానిద్వారా జంటనగరాలకు నీరు అందించే ఏర్పాట్లుకూడా చేస్తున్నారు. విద్యుచ్ఛక్తి కొరకు ముద్దనూరు దగ్గర పవర్ ప్రోజెక్టుకు శంకుస్థాపన చేసారు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కువ మొత్తంలో నీటిపారుదలకు 80 కోట్లరూపాయలు కేటాయించడం జరిగింది. అట్లాగే పెద్దతరహా మధ్యతరహా, చిన్నతరహా ప్రోజెక్టులను మైనర్ ఇరిగేషన్ స్కీములను చేపట్టి గ్రామాలలో పంటలకు నీరు అందించడానికి ఈ తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తున్నది. గుంటూరు జిల్లాలో నీటిసమస్య విషయానికివస్తే నా నియోజకవర్గంలోని భూములు చివరి భూములు అవడంచేత నీళ్ళు సరిగా అందడంలేదు. అందువల్ల మంత్రిగారికి ఒక సూచన చేయదలచుకొన్నాను. చివరి భూములకు నీరు అందడంలేదు కాబట్టి వాటికి లిఫ్టు ఇరిగేషన్ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. గుంటూరు జిల్లాలోని నా నియోజక వర్గంలో 1987 లో 50 వేల ఎకరాలు ఆయకట్టు భూమివుంటే ఇప్పుడు 65 వేల ఎకరాల ఆయకట్టు భూమివుంది. అయితే ఈ 15 వేల

ఎకరాలకు నీరు అందడం చాలా కష్టంగా వుంది. అందువల్ల ఇరిగేషన్ చానల్స్ లోతుగా త్రవ్వించడమైనా చేయాలి లేదా లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్స్ అయినా చేపట్టాలని కోరుతున్నాను. ఇక నా నియోజకవర్గంలో రేపల్లె మెయిన్ డ్రేయిన్, రేపల్లె ఓల్డ్ ఫోర్స్, భట్టిప్రోలు మెయిన్ డ్రెయిన్ ఈ మూడు డ్రెయిన్స్ ఉన్నాయి. ఈ మూడు డ్రెయిన్స్ తెనాలి డివిజన్ నుంచి నా నియోజకవర్గం ప్రాంతంలోకి వచ్చేసరికి నీరు ఎక్కువై పొలాలలో నీళ్ళు నిండిపోతున్నాయి కాబట్టి ఈ డ్రెయిన్స్ విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా నా నియోజకవర్గంలోని నగరం మండలంలో డ్రెయిన్ త్రవ్వడానికి 10 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. కాని అక్కడ ఒక డ్రెయిన్‌కూడా సరిగా త్రవ్వలేదు. డ్రెయిన్స్ సరిగా త్రవ్వకపోవడం వల్ల నా నియోజవర్గంలో పంటలన్నీ నష్టపోతున్నాయి. అందువల్ల ఏదైనా డ్రేయిన్ త్రవ్వేటప్పుడు మధ్యనుంచి త్రవ్వడం కాకుండ చివరివైపునుంచి అంటే డ్రెయిన్ సముద్రంలో కలిసేచోటినుంచి త్రవ్వుకుంటూ రావాలని మనవిచేస్తున్నాను. ఇక ఇరిగేషన్ విషయంలో ఇంతకుముందు చెప్పినట్టు నా నియోజకవరంలోని చివరి భూములకు నీరు సరిగా అందడంలేదు కాలువలను లోతుచేసి ఆ భూములకు నీరు అందించలేకపోయారు, అలాంటి భూములకు లిఫ్టు ఇరిగేషన్ స్కీము వెంటనే
మంజూరు చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గత సంవత్సరం నా నియోజకవర్గంలో 10 వేల ఎకరాల భూమిలో నీరులేక నాట్లు పడలేదు. అందువల్ల పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం జరిగితే అక్కడినుంచి వచ్చేనీటిని కృష్ణా బరాజ్‌లో నింపుకొని నా నియోజకవర్గంలోని భూములకు, గుంటూరు జిల్లాలోని ఇతర ప్రాంతాలలోని భూములకు సక్రమంగా నీరు అందించవచ్చు. అందువల్ల దీనిని పూర్తిచేయాలని కోరుతున్నాను. అలాగే పోలవరం ప్రాజెక్టు పనులుకూడా పూర్తి చేయవలసిందిగా కోరుతూ నా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ టి. భద్రయ్య : అధ్యక్షా. నీటిపారుదల శాఖామాత్యులు ప్రవేశపెట్టిన డిమాండును పూర్తిగా సమర్థిస్తూ 1983 లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోకి వచ్చాక శ్రీకాకుళం జిల్లాలో చిన్నతరహా నీటిపారుదల ప్రాజెక్టులను—అలాగే కలింగదళ, డబార్‌సింగు, పెన్నలపెలస, బొమ్మిక, లోపుత్తవలస, జంపరకోట— ఈ ఆరు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను శాంక్షన్‌చేసి వాటి నిర్మాణపు పనులను చురుకుగా కొనసాగిస్తున్నందుకుగాను మా జిల్లాపుర పున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టులకు శంఖుస్థాపన జరిపినప్పుడు మంత్రిగారు

వాగ్దానం చేసిన ప్రకారం 1990 జూన్ నాటికి పూర్తిచేసినట్లయితే ఈ ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వమని ప్రజలకు, రైతాంగానికి నమ్మకం కలుగుతుంది కాబట్టి వాటిని నిర్ణీత సమయంలోగా పూర్తిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇక పోతే మా జిల్లాలో మేజర్ ప్రాజెక్టు అయిన వంశధార ఎడమకాలువను తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక పూర్తిచేసి అక్కడి రైతాంగానికి — ఒకవైపు వ్యవసాయ రంగానికి. మరొకవయిపు త్రాగునీటి సౌకర్యాన్ని కలుగజేసిన ఈ ప్రభుత్వానికి ధన్య వాదాలు తెలియజేస్తున్నాను. అయితే వంశధార కుడికాలువ విషయం వచ్చేసరికి అది ఈనాటికీ పూర్తికాలేదు. అందుకు కారణం ఏమిటంటే దానిక్రింద ఒరిస్సా రాష్ట్రంలో వున్నటువంటి 106 ఎకరాల భూమి సబ్‌మర్షన్ అవుతుంది. అయితే అందుకు ఈనాటికీ క్లియరెన్సు ఇవ్వలేదన్న సంగతి మీకుతెలుసు. ఈ విషయమై రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో ఎన్నోమార్లు చర్చించడం జరిగింది. చివరికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎన్.టి. రామారావుగారు కూడా ఒరిస్సా ముఖ్యమంత్రిగారితోనూ, ఆనాటి కేంద్ర నీటిపారుదల శాఖా మంత్రిగావున్న శంక రానంద్ గారితో చర్చలు జరిపి ఒక అంగీకారానికి వచ్చినప్పటికీ, ఈ విషయమై పార్లమెంటులోకూడా హామీ ఇచ్చినప్పటికీ దీనికి క్లియరెన్స్ ఇవ్వకపోవడం అంటే అది కేవలం కాంగ్రెస్‌పార్టీ, కేంద్రప్రభుత్వంవారి దురుద్దేశపూర్వకమైన చర్య. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఒరిస్సా రాష్ట్రంలోని భూమి కేవలం 106 ఎకరాలు మాత్రం దీనిక్రింద సబ్‌మర్షన్ అవుతుంది. దానికి కావలసిన నష్టపరిహారం చెల్లించేందుకు మన ప్రభుత్వం ముందుకువస్తున్న తరుణంలో కేంద్రప్రభుత్వం ఈ ప్రాజెక్టును చిన్నచూపు చూడడం, క్లియరెన్సు ఇవ్వకపోవడం చాలా దురదృష్ట కరం. ఎందువల్లనంటే దేశంలోని అన్ని రాష్ట్రాల సంక్షేమాన్ని చూడవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంది, కేంద్రం తన బాధ్యతను మరచిపోకూడదని మనవిచేస్తున్నాను. ఇక నా నియోజక వర్గానికి సంబంధించినంతవరకు మద్దివలస రిజర్వాయరు నిర్మాణానికి 1978 లో ఆనాడు ముఖ్యమంత్రిగావున్న జలగం వెంగళ రావుగారు శంఖుస్థాపన చేశారు. కాని ఆ రిజర్వాయరు నిర్మాణం అనాటినుంచి ఈనాడివరకు నత్తనడక నడుస్తున్న విషయం ఇంతకుముందు ఈ సభ దృష్టికి, మంత్రిగారి దృష్టికి తెచ్చిన విషయం తమద్వారా మరొకమారు గుర్తుచేస్తున్నాను. బ్రిడ్జి విషయంలో ప్రతి సంవత్సరం రూ. 80 లక్షలు లేదా కోటి రూపాయలను మాత్రమే కేటాఇస్తున్నారు. అందువల్ల ఆ కార్యక్రమం నత్తనడక నడుస్తున్నది. మట్టువలస ప్రాజెక్టు యొక్క డిజైన్‌కూడా పూర్తిఅయింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే అక్కడి రైతుల ఆశలు కొంతవరకు చిగురిస్తాయి. ప్రతి సంవత్సరం

కనీసం రూ. 5 కోట్ల చొప్పున కేటాయిస్తే ఈ సంవత్సరం రూ. 5 కోట్లు కేటా యిస్తూ. సత్వరంగా పూర్తిచేయగలుగుతామని మంత్రిగారికి తమద్వారా తెలియ జేస్తూ, ధన్యవాదాలను తెలియజేస్తూ, శలవు తీసుకుంటున్నాను.

Sri D. Sripada Rao : Sir, I have to say about the Budget.It I have to begin with Irrigation subject.

(Interruption)

బడ్జెటులో చూపించిన విధంగా యిరిగేషన్, పవర్ విషయంలో మీరు కేటాయించ డం లేదు. బడ్జెటులో చూపినదానిలో, అందులో ఒకటికూడా యిందులో ప్రతిబిం బించడంలేదు.

In order ta ensure Agriculture Develjopment as self-sustained, it is impertative to develop Irrigation. It has become usage and customary if I say correctly old Wine in New Bottle''
1964 లో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ స్టేజ్‌వన్‌కు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా క్లియ రెన్సు యిచ్చిందని మీరే అన్నారు. దీనిలో ఒరిజినల్ ఎస్టిమేట్ ఏది ? రివైజ్డు ఎస్టి మేట్ రూ. 870 కోట్లని మీరన్నారు. క్లియరెన్సు వచ్చినప్పుడు ఒరిజినల్ ఎస్టిమేట్ లేదా ? పని మొదలు పెట్టినప్పుడే ఒరిజినల్ ఎస్టిమేట్ సబ్‌మిట్ చేయవలసి వుం టుంది. మనం అసెంబ్లీలో వున్న సభ్యులనే కాకుండా, ప్రపంచాన్నే ఆందులోను ఆంధ్రప్రదేశ్‌లో నివశించే వారిని చీకట్లో పెట్టినట్లు అవుతుంది. స్టేజ్ వన్‌కు రూ. 870 కోట్లు అని అన్నారు. రూ. 870 కోట్లను ప్రాజెక్ట్ టోటల్ కాస్టుక్రింద ఇచ్చా రు. మనం మొదలు పెట్టినప్పుడు కాస్టు ఎంత ? ఎంతవరకు రివైజ్ చేశారనేది చెప్పవలసిన ధర్మం ప్రభుత్వంమీద వుంది. కాని ప్రభుత్వం చెప్పలేదు. 1988 సంవత్సరం వరకు ఎక్స్‌పెండిచర్ ఈ ప్రాజెక్ట్ క్రింద రూ. 508.9 కోట్లని ఇచ్చా రు. ఈ ఎలాట్‌మెంట్సు ఒక సంవత్సరం ఎక్కువ, ఒక సంవత్సరం తక్కువ చేసుకుంటూ పోతే. ఈ ప్రభుద్వం ఏ పనినికూడా పూర్తిచేయలేని పరిస్థితిలో వుం టుంది. 1964 లో క్లియరెన్సు వచ్చ పని మొదలుపెడితే 1988 మార్చి వరకు రూ. 508.8 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఇంకా రూ 362 కొట్లు ఖర్చుపెట్టవలసి వున్నది. ఎప్పటికి స్టేజు వన్ పూర్తిచేస్తారు ? ఈ యొక్క ఖర్చుపెట్టవలసిన డబ్బులో రూ. 35 కోట్లు 1988-89 సంవత్సరానికిగాను కేటాయించడం జరిగింది. యీ విధంగా తక్కువ డబ్బును ప్రతి సంవత్సరం కేటాయిస్తూవుంటే ఎన్ని సంవ త్సరాలకు స్టేజువన్ పూర్తిఅవుతుంది. ? స్టేజు రెండు విషయం తీసుకుందాం. అది ఎప్పటికి పూర్తి అవుతుంది ? శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోని నీటిని ఎన్నివేల ఎకరా లకు యిస్తున్నారంటే, యీ సంవత్సరం 10 లక్షల ఎకరాలకు యిస్తామంటున్నారు.

## 1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయం, వ్యయపట్టిక (బడ్జెట్)
## 1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

ఒరిజినల్ వర్క్ పూర్తికాకుండానే వెయ్యి ఎకరాలకు నీరు పారుతోందని తప్పు లెక్క చెబుతున్నారు. ఉదాహరణకు నా నియోజకవర్గంలో యింతవరకు ఒరిజినల్ వర్క్స్ పూర్తికాలేదు. కాని వెయ్యి ఎకరాలకు నీరు పారుతున్నట్లు ప్రతి సంవత్సరం లెక్కలోకి వస్తోంది. ఈ యొక్క ఎక్స్‌పెండిచర్‌కు పైన చెప్పిన విధంగానె జరిగిందేమో అని నా అనుమానం, ఈ విషయం ప్రభుత్వంవారి దృష్టికి నాలుగు సార్లు తెచ్చాను. మంథని దగ్గర ఓగేరు ప్రాంతంలో ఒరిజినల్ వర్క్ జరుగలేదు. కెనాల్స్ మెయింటెనెన్స్ కూడా సరిగాలేదు. కానీ ప్రతి సంవత్సరం 1000 ఎకరాలకు నీటి పారుదల వున్నట్లు తప్పు చూపిస్తున్నారు. ఎక్స్‌పెండిచర్ విషయంలో కూడా అదేమాదిరిగా తప్పులెక్క చూపిస్తున్నారు. ఆ యొక్క రు. 870 కోట్లలో యిదికూడా వుందేమో. ఈవిధంగా తప్పు ఎక్స్‌పెండిచర్ చూపించడం అనేది ప్రజలను చీకటిలో వుంచడము అవుతుందేమోనని మనవిచేస్తున్నాను. నేను వొరిజినల్ వర్క్స్ గురించి అడిగాను. సింగూర్ ప్రాజెక్ట్ విషయం తీసుకుంటే ఒరిజినల్ ఎస్టిమేట్స్ యిచ్చారా? ఒకవైపున ప్రాజెక్టు కాస్టు పెరుగుతూవుంటే, ఎక్స్‌పెండిచర్ ఎక్కువ యివ్వకుండా వుంటే, దానిమీద మళ్ళా కాస్టు పెరుగుతుంది. ప్రతివస్తువు ధరా పెరుగుతోంది. సింగూర్ ప్రాజెక్టును ఉదాహరణగా తీసుకుంటె, 1979-80 లో రూ. 43.34 కోట్లు అంచనావేస్తే 1985-86 నాటికి వచ్చేసరికి రూ. 104 368 కోట్లు అవుతుంది. అంటే మీరు పనిచేయకుండా వుండడంవల్ల కాస్టు యింత పెరిగింది అన్నమాట.

(బెల్)

అధ్యక్షా. బెల్‌కొడితే డిస్టర్బ్ చేసినట్లు అవుతుంది. ఈ విషయం గౌరవంగా అధ్యక్షుల వారికి తెలియచేస్తున్నాను. సింగూరు ప్రాజెక్ట్ విషయంలో, రివయిజ్డు ఎస్టిమేట్సు ప్రకారం యిప్పటివరకు రూ. 104.368 కోట్లు ఎక్స్‌పెండిచర్ చేయవలసిన పరిస్థితి వుండగా 1987-88 నాటికి అది రూ. 890 కోట్లకు పెరిగిపోయింది. ఈ విధంగా ఎస్టిమేట్సు పెరిగిపోతూ వున్నప్పుడు ఒక సంవత్సరంకంటే: తరువాత సంవత్సరం ఎక్కువ ఖర్చు చేయవలసి వుంటుంది. ఒక సంవత్సరం ఎక్కువ, ఒక సంవత్సరం తక్కువ కేటాయిస్తె మిగతా ఎక్స్‌పెండిచర్ ఎక్కడనుండి తెస్తారు? ఏ ప్రాజెక్టూ పూర్తికావడంలేదని మొత్తుకుంటున్నాము. కేంద్రాన్ని తిట్టడమేతప్ప బడ్జెట్ విషయంలో ఒరిజినల్ ఫిగర్స్ యిచ్చి మాట్లాడడం తక్కువ అయినందుకు విచారిస్తున్నాను. కేంద్రం ప్రాజెక్ట్‌లకు క్లియరెన్సు యిచ్చిన వాటివిషయంలోకూడా లెక్కలు సరిగాలేవు, క్లియరెన్సు వచ్చిన తరువాత యీనాటివరకు పూర్తికాని ప్రాజెక్టులు వున్నాయి. సింగూరు ప్రాజెక్ట్ విషయంలో 1986-87 కు గాను రు. 20 కోట్లు

ఎలాట్ చేయగా అందులో ఖర్చుచేసింది రు. 18 కోట్లు. రు. 2 కోట్లు అట్లాగే పెట్టారు. 1987-88 సంవత్సరానికిగాను రు. 10 కోట్లు శాంక్షన్ చేశారు. అందులో రు. 6.2 కోట్లు ఖర్చుచేశారు వర్క్ ఎందుకు డిలే అవుతున్నది? సకాలంలో శాంక్షన్ రాకనా? లేక ఖర్చుచేయలేక పనికావడంలేదా ? కేంద్రం యివ్వడంలేదని, కేంద్రంనుండి డబ్బు రావాడంలేదని అంటున్నారు. క్లియరెన్సు వచ్చినవాటి విషయంలో డబ్బును సరిగా యుటిలైజ్ చేసి లెక్కలు చూపించకపోవడం తప్పు. ఒక ప్రభుత్వాన్ని యింకొక ప్రభుత్వం దూషించడం తప్ప బడ్జెటులో యింకేమి లేదనుకుంటే, నిరసన చెప్పవలసిన పరిస్థితి వస్తుంది.

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గురించి మీరు ఇంతకుముందు చెప్పారు. నీరు గోదావరినుంచి చాలా వేస్టయిపోతోంది. అదికూడా కేంద్రప్రభుత్వం చెప్పాలా మీకు అని అడుగుతున్నాను. విలేజ్ వాటర్, వేస్టువాటర్ వృధాకాకుండా దీని మీద కాంక్రీట్ పనిచేసి చెక్ డామ్స్ కట్టి వాటర్ యుటిలైజు చేసేపని ఏమైనా చేశారా అని అడుగుతున్నాను. ఎక్కడికి పోతున్నాయి గోదావరి నీళ్ళు? వేస్టుఅయి పోతోంది. చెక్‌డామ్స్ మీచేతిలో ఉందికదా, కేంద్రప్రభుత్వం నుంచి రావాలా?
మ 12-30 దీనికి పోలవరం ప్రాజక్టు కడుతున్నాము అన్నారు. బక్రీద్ పండుగకు బ్రాహ్మణుని పూజకు పిలిచినట్లు ఉంది ఇది. అందుకోసం శ్రీరాంసాగరు ప్రాజక్టు క్రింద కెనాలాలో వేస్టు వాటరు పోతూఉంటే చెక్‌డామ్స్ కట్టి కొన్నివేల ఎకరాలకు మనం పారించుకొనే ప్రయత్నం చేయాలి.

When I come again to the subject of Irrigation
ఎ.పి.ఎస్.ఐ.డి.సి. ఉంది మనము సెల్ఫ్ మెన్ టెయిన్డ్‌గా వ్యవసాయాన్ని పెంచాలి. అనుకున్నప్పుడు ఎ.పి ఎస్.ఐ.డి ని వెల్స్ ఉన్నాయి. ఇరిగేషన్‌లో 50 ఎకరాలు, 60 ఎకరాలు, 100 ఎకరాలకు పారేటట్లు బావులను సాంక్షన్‌చేసి అగ్రికల్చరును ఎక్కువగా డెవలప్ చేయాలి అనుకున్నాము. ఎదైనా ఎలక్ట్రిసిటీలో వాల్టేజుపుంటే లేక వాటరు సఫిషియంట్‌గా లేకుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని పాడయిఉన్నాయో కాని నాదగ్గరఉన్న 44లో 4 ఎ.పి.ఎస్.ఐ.డి.సి. వెల్స్ మాత్రమే పనిచేస్తున్నాయి మనము ఏమిచేస్తున్నాము? లెక్కలకు ఆంధ్రప్రదేశ్‌లో 1983 నుంచి 1987 వరకు మేము అగ్రికల్చర్ ఇన్‌పుట్ కొరకు వ్యవసాయం పెంచడానికి ఇంత ఇన్‌పుట్ తెచ్చామని చూపిస్తూ ఇవన్నీ లెక్కలో వేసుకుంటారు, కెనాల్ త్రవ్వామని ఒరిజినల్ వర్క్ లేకుండా లెక్కలలో వేసుకుంటారు పని అయినట్లు ప్రభుత్వం చూపించడం 44 బావులకు 4 పనిచేస్తున్నాయి అంటే ఇరిగేషన్ ఔట్‌పుట్ ఇన్‌పుట్ ఇంత పెంచామని చెప్పితే ఇది మనకు తల తీసేసినట్లు అవుతుందని, దీనిగురించి విచారించుకోమని మరొకసారి చెపుతున్నాను.

Again it was not a convention; I have not given the order, but I request all the Members In Treasury Benches not to disturb me. ఇప్పుడు దీనిమీద ప్రాజక్టులు తీసుకున్నారా అంటే పోలవరం తీసుకోలేదు అంటున్నారు. తెలుగుగంగ ప్రాజక్టు మొదలెట్టినప్పుడు నేను అభ్యంతరం చెప్పలేదు. ఏ క్లియరెన్సు ఉందని చేశాము ? అడవి ఉందా, లేదా అంటే

We don't mind for it; but it is essential to Andhra Pradesh. At the same time

ఇచ్చంపల్లి ప్రాజక్టులో ఎంతదూరం సర్వే చేయారో -గోదావరిమీద ప్రాజెక్టు కడితే తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు వచ్చే ఫ్లడ్స్ ఎంత కంట్రోల్ అవునో అన్నది విచారణ చేశారా అని అడుగుతున్నాము. మరి ఇచ్చంపల్లి ప్రాజెక్టు వచ్చేది నా కానిస్టిట్యుయన్సీలోనే. కొన్ని గ్రామాలు మునగవచ్చు. చాలావరకు ఇరిగేట్ కావచ్చు. కాని ఇచ్చంపల్లి ప్రాజక్టు దగ్గర కనీసం రిజర్వాయర్ అయినా మీరు తీసుకుంటే నింగూరునుంచి వచ్చే 4 టి.ఎమ్.సి. హైదరాబాదుకు వచ్చే వాటర్ హైదరాబాదులో నీటికి ఎంత బాధపడుతున్నారో, ఎక్కడయితే హిమాలయాలవద్దర చానల్‌కట్టి వేరే గ్రామాలకు నీరు ఇస్తున్నారో, ఇక్కడ ఇచ్చంపల్లి ప్రాజక్టు ఉంటే మీ హైదరాబాదు సిటీకి నీటికి ఏమి కరువు ఉండేది ? యీ కర్మ మనకు ఎందుకు వచ్చేది అని ఒకసారి విచారణ చేయమని మిమ్ములను కోరుతున్నాను.

మనకు యూరోపియన్ ఎకనామిక్ కమిటీలో ఇంత ఎమౌంట్ సాంక్షన్ చేయాలి అనడం ప్రాజక్టులకు ఇస్తాము అన్నారు. ఒకదిక్కు మాకు ప్రాజెక్టులు కావాలంటే వారిని ప్రాజెక్టులు అడగలేదు. అయితే మా దగ్గరఉన్న ప్రాజెక్టులు చిన్నవి. వాటికి క్లియరెన్స్ అక్కరలేదు. తీగలవాగు ప్రాజెక్టు ఉన్నది. మర్రివాగు, ఊఁతలచె ..పు అని మైనర్ ఇరిగేషన్ వచ్చేవి ఉన్నాయి. 7, 8 సంవత్సరాలు అయింది అడవిలేదు. తీగలవాగు అడవివున్న కొంతప్రాంతం. 62 ఎకరాలు ఫారెస్టులో మునుగుతూ ఉంటే రెవెన్యూనుంచి ఇప్పించినా, మర్రివాగు ప్రాజెక్టుకు క్లియరెన్సు లేదని అది ప్రజలకు కేంద్రప్రభుత్వం క్లియరెన్సులేదు, డబ్బురాలేదు అంటే యీ చిన్న ప్రాజక్టులకు కేంద్రప్రభుత్వం డబ్బు ఇవ్వాలా ? మైనర్ ఇరిగేషను క్రింద అడుగుతున్నాము. కెనాల్స్‌కి లైనింగు కావాలంటే ఆపడం, భావ్యమేనా అని మనవిచేస్తున్నాను.

When I come t› the subject of Electricity, I have left Minor and Medium Irrigation subjects after giving a little bit of examination క్లియరెన్సులేదు, క్లియరెన్సులేదు ప్రాజక్టులకు అన్నారు. మరి 23 గ్రామాలకు ఆంధ్రప్రదేశ్‌నుంచి నేను ఇచ్చిన ఒక కాపీ ఫైలు పట్టుకొని క్లియరెన్సు తెచ్చారు. 23 గ్రామాలకు క్లియరెన్సు తెచ్చారు తెచ్చినా ఫండ్సు లేవంటున్నారు. మరి

ఫండ్సు పీటికయినా పెట్టాలి. అసలు ఎలక్ట్రిసిటీ బుగ్గ, అచ్చతెలుగులో చెప్పాలంటే ఎలక్ట్రిక్ బుగ్గలు ఆముదంతో వెలుగుతాయా, గేస్ నూనెతో వెలుగుతాయా అనేది తెలవని ప్రాంతం-సచ్ ఎ రిమోట్ కార్నర్. ఆ ప్రాంతానికి అడవి ఉందని క్లియ రెన్సు తెచ్చినప్పుడు ఎలక్ట్రిసిటీకి అయిదు సంవత్సరాలా? ఏమైనా స్పెషల్ ఫండ్సు శాంక్షన్ చేశారా? ఉన్నవాటిల్లో ఎందుకు ఇవ్వలేదని నేను అనను. ప్రభు త్వములో డబ్బులేదంటే మా ప్రభుత్వం ఏమి చేయలేదు అంటున్నారు, 23 గ్రామా లలో ఒక స్థంభం అయినా ఇచ్చామా ? సక్సెస్‌పుల్‌గా మిగతా గ్రామాలు అన్న ప్పుడు పూర్తిచేయలేదు. పూర్తి చేయనిదే అక్కడి బావులకు నీరురాదు. బావులలో నీరు లేకుంటే వ్యవసాయం పంట ఉండదు. పంట లేకుంటే వడ్లులేవు. వడ్లురానిదే బియ్యంలేదు. మీ రెండురూపాయల కిలోబియ్యం పథకానికి బియ్యంలేదు. మరి ఏపంటా లేకుండా ఎక్కడినుంచి వస్తుందని రు. 370 కోట్లు దీనిమీద పెట్టడం ? లేకుండా తీసుకుంటే ఎలా సస్టెయిన్ అవుతుంది? మనము సస్టెయిన్‌చేస్తామని టెంప రరీ స్కీములు తీసుకొని చేసుకుంటే ఇది తప్పు అవుతుంది. మళ్ళీ లో వోల్టేజి. ఎ.పి.ఎస్.ఐ.డి.సి. వెల్స్ నేను ఎందుకు రిఫర్ చేశాను అంటే మోటార్సు కాలి పోతాయి. స్టాండ్‌బై మోటార్సు ఉండవు. మరి వ్యవసాయానికి పనికివచ్చేటట్లు వుండవు. మరి ఎవరినైనా ఎ.పి.ఎస్. డి సి., ఇ.ఇ. ని అడిగితే ఇంతకన్నా థర్డ్ క్లాస్ డిపార్టుమెంటు ఉందా అని చెప్పడానికి నేను వెనుకంజ వేయడంలేదు. చేయ నప్పుడు ఇది ప్రభుత్వ ధర్మంకాదా? మరి నోటీసుకు తేలాదా అంటే

Right from the District Collector to the Head of the Depaetment in the State, it has been brougqt to their notice several times. But they have not looked into.

అందుకే మీరు ఏదైనా తీసుకుంటే. ప్రాజక్టులు తీసుకుంటే వరల్డు బ్యాంకు ఇచ్చి నది, యూరోపియన్ ఎకనామిక్ కమిటీనుంచి తీసుకున్నారు. ఇదికాకుండా మీ చేతిలో ఉన్న డబ్బుతో ఎక్కడయితే పారెస్టు క్లియరెన్సు అవసరంలేదో, ఎక్క డయితే కేంద్రప్రభుత్వం క్లియరెన్సు అవసరంలేదో అక్కడ చిన్న ప్రాజెక్టులు ఉంటే, ఏమైనా వేలాది ఎకరాలకు నీరుఇచ్చే ప్రయత్నం చేయండి. మైనర్ ఇరి గేషన్‌కు సంబంధించి మాదగ్గరఉన్న పెద్దచెరువులకు 5 సంవత్సరాల నుంచి డిజైన్ లేదంటే ఇంజనీరింగు డిపార్టుమెంటు మీదికాదా? ఇది తప్పించుకొనే విషయంకాదా? అసలు లేదంటే లేదనండి. మేము 1983 నుంచి 88 వరకు చాలా అభివృద్ధిచేశాము అంటే ఇది ఎవరికి చెప్పుకుందామని అడుగుతున్నాను. ఇది చేయవలసిన ధర్మం, అవసరం ఉందా, లేదా ?

1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయం వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

ఈ ప్రాజెక్టులను తీసుకొనడంలో చేసేవి చేస్తామని చెప్పండి. లేకపోతే చేయలేమని చెప్పండి. గోదావరిలోవున్న నీటిని డైవర్టుచేసి లిఫ్టు ఇరిగేషన్‌లో ఇవ్వండి. మైనర్ ఇరిగేషన్ విషయములో మా ప్రాంతములో వాగులపైన, గోదావరిపైన లిఫ్టు ఇరిగేషన్ తీసుకోండి. నేను పోచంపాడు కెనాల్ అడగడంలేదు, సింగూరు ప్రాజెక్టు నుంచి 4 టి.ఎమ్.సి. అడగడంలేదు. గోదావరి నీటిని, వృథాగా పోయే నీటిని అక్కడ వ్యవసాయం పెంచడానికి పనికివస్తుందని అడుగుతున్నాను. దానిమీద లిఫ్టు ఇరిగేషన్ తీసుకొని ఇమ్మీడియేట్‌గా సర్వేచేయండి. మాది వెనుకబడ్డ ప్రాంతం అని మరొకసారి మనవిచేస్తూ కొంత ఎక్కువ టైమ్ ఇచ్చినా, ఎక్కువ సమయాన్ని నేను వాడుకున్నట్లుగా మీకు అనిపించినా ఈ సమయం నాకు ఇచ్చినందుకు మీకు మరొకసారి కృతజ్ఞతలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కాసిరెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టబడిన చిన్ననీటితరహా, మధ్యతరహా, పెద్దతరహా నీటిపారుదల డిమాండ్లు, విద్యుత్ డిమాండు మొదలైన వాటిని నేను సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ఈనాడు ప్రకాశంజిల్లాలో అప్‌లాండ్ ఏరియాలలో నిరంతరం కరువు పరిస్థితులున్నాయి. అట్లాగే కోస్తా ప్రాంతంలో ప్రత్తిరైతులు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు. వరదలవల్ల విపరీతమైన నష్టాలు సంభవించి మా ప్రకాశం జిల్లాలో త్రాగడానికి నీరులేని ప్రాంతాలున్నాయి. అటువంటి అప్‌లాండ్ ఏరియాలలో చెక్ డ్యాంలు, పర్క్యులేషన్ ట్యాంకులు నిర్మించవలసిన అవసరం ఉంది. నాగార్జునసాగర్ రైట్‌కెనాల్ 128వ మైలు నుంచి ఎక్స్‌పాండ్ చేయాల్సిఉండగా-రెండవ ఫేజ్‌లో-కారణాంతరంవల్ల మా జిల్లాకు తీరని అన్యాయం జరిగింది. దానిని నివారించడానికిగాను మంత్రిగారుకూడా చాలాసార్లు హామీ ఇచ్చారు. గుండ్లకమ్మ, మూసీ, పాలేరు, మానేరు, మాకేతులపై బాలెన్సింగ్ రిజర్వాయర్లు కడతామని వాగ్దానం చేశారు. కాలయాపనచేస్తే ఆ ప్రజలకు న్యాయం జరగదు. త్వరగా కార్యరూపంలోకి తేవాలి కనిగిరి ప్రాంతం నుంచి 60 శాతం మంది వలసపోయిన వారున్నారు. మిగిలినవారుకూడా వలసపోకుండా చర్యలు తీసుకోవాలి. మా నియోజకవర్గంలో మోపాడు రిజర్వాయరు ఉంది 1904 లో బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో కట్టారు. 20 వేల ఎకరాలు దానిక్రింద వుంది. నా నియోజకవర్గంలో 12 వేల ఎకరాలు, నెల్లూరులో 6 వేల ఎకరాలు పారుదలకు వస్తుంది. ఇది మాన్యుమెంట్‌గానే ఉంది. నీరు సరఫరాకాని పరిస్థితి ఉంది. పాలేరునుంచి నప్లయి చానల్‌ద్వారా నీరు సరఫరా చేయాలి. చంద్రశేఖరపుర మండలం, వెలిగొండ్ల మండలం, పెదచెర్లపల్లి, పామూరు. కనిగిరి, హనుమంతునిపాడు, కొనకనిమిట్ల, తర్లపాడు మండలాలు ఎడారి భూములుగా మారాయి. కనీసం చెట్లు, చాకులుకూడా లేవు. గ్రౌండు వాటర్‌లేని పరిస్థితి

ఉంది. సర్క్యులేషన్ ట్యాంకులు నిర్మించి, న్యాయం చేకూర్చాలి. కనిగిరి నియోజక వర్గంలో హార్డురాక్ షీట్సు ఫార్మ్ అయినందున ఐ.డి.సి. సర్వీస్ బోర్స్‌వల్ల ప్రయోజనంలేని పరిస్థితి ఉంది. డీప్ డ్రిల్‌ద్వారా డ్రిల్‌చేస్తే, అవకాశం వుంటుంది. అందుకు నిధులు కేటాయించాలి. ఐ.డి.సి. నామమాత్రంగా రు. 6 కోట్లు ఇచ్చారు. ఇది చాలా తక్కువ. ఎక్కువ నిధులు సమకూర్చాలి. మైనర్ ఇరిగేషన్‌ద్వారా కొన్ని చిన్నచెరువు ఉంటే 100 ఎకరాలకు పారుదల వస్తుంది. కొన్ని సన్నకారు, చిన్నకారు కుటుంబాలకు ఉపాధి లభిస్తుంది. మైనర్ ఇరిగేషన్‌కు ప్రతిపాదించిన పద్దులలో నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. వెనకబడిన ప్రాంతాలలో చిన్న స్కీములు పెట్టాలన్నా మైనర్ ఇరిగేషన్ కావాలి. కనుక వచ్చే బడ్జెటులో ఆయినా ఎక్కువ నిధులు కేటాయించాలి. మునక భూములకు పేమెంట్ జరగలేదు. 10 సంవత్సరాలనుంచి రావాలి. కాంపెన్‌సేషన్ వచ్చేట్లు చేయాలి.

శ్రీ యం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి) : అధ్యక్షా. మైనర్ ఇరిగేషన్ శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును నేను బలపరుస్తున్నాను కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. ప్రత్యేకంగా క్రొత్త ప్రాజెక్టులపైన పెడుతున్న వ్యయాన్ని అభినందిస్తున్నాను. ఇరిగేషన్ డెవలప్ అయిన ప్రాంతాలలో ప్రాజెక్టులు కొంత నిర్లక్ష్యానికి గురి అవుతున్నదనే అభిప్రాయాన్ని నేను చెప్పకతప్పదు. ప్రత్యేకించి మా అనుభవంలో చెబుతున్నాను. నిజాంసాగరు ప్రాజెక్టుక్రింద మా అనుభవాల దృష్ట్యా కొన్ని సూచనలు ఇస్తాను. ఈనాడుగల కెనాల్స్ పరిస్థితి చాలా దౌర్భాగ్యంగా ఉంది. అవి కెనాల్సా, చిన్నచిన్న కాలువలో అదే పరిస్థితి ఏర్పడింది. ఈనాడు ఎకరాకు రు. 20 చొప్పున ఇచ్చే మెయిన్‌టెనెన్సు గ్రాంటు అధికారుల జీతాలకే సరిపోతుంది. ఈ విషయం ప్రభుత్వానికి తెలియదనికాదు. కెనాల్స్ డిస్ట్రిబ్యూటరీస్ రిపైర్సు చేయకపోతే ఎన్ని క్రొత్త ప్రాజెక్టులు కట్టినా, క్రింద నుంచి డెవలప్ అయిన ప్రాంతాలు మళ్ళీ మెట్టలోకి మారే పరిస్థితి వస్తుంది. ప్రత్యేకంగా ఈ ప్రాంతాలు మేటవేసే పరిస్థితి ఉంది. మెయిన్‌టెనెన్సుకు ఖచ్చితంగా ఎక్కువ నిధులు ఇవ్వాలి తెలంగాణా ప్రాంతంలో చెరువులు ఎక్కువగా ఉన్నాయి ఇక్కడగల సికంభూములు చాలా పట్టాలుగా చేయడం జరిగింది. నిజాంసాగరులో చాలా చెరువులు దున్నేసి, పంటభూములుగా మార్చారు. వర్షాలవల్లకాని, పైన ప్రాజెక్టులు కట్టడం వలనకానీ నీటి సమస్య మాకు వచ్చింది. అక్కడగల ట్యాంకులను పునరుద్ధరించాలి. అందుకు ప్రభుత్వంకూడా అంగీకరించింది. కాని దానిమీద శ్రద్ధ తీసుకున్నట్లులేదు. ఆమేరకు ఆదేశాలను రెవెన్యూ డిపార్టుమెంటుకు ఇప్పించి ఆ కార్యక్రమాలను తీసుకోవాలి. ఐ.డి.సి. విషయంలో కాని, మైనర్ ఇరిగేషన్

విషయంలోకాని చెప్పాలి. ఐ.డి.సి కి నిధులు ఇచ్చామని సంతృప్తి పడుతున్నారే కాని ఇచ్చేది 75 శాతం ఎస్టాబ్లిష్‌మెంటు ఖర్చులకే సరిపోతుంది. ప్రాజెక్టులు తీసుకోవడానికి, క్రొత్త స్కీములను చేపట్టడానికి నిధులు తక్కువగా ఉన్నాయి కనుక ఐ.డి.సి.కి మైనర్ ఇర్రిగేషన్‌కు నిధులు చాలినంత ఇవ్వాలి. మావద్ద రామడుగు ప్రాజక్టు ఉంది. బోచారం ప్రాజక్టు ఉంది. వీటిని అప్‌గ్రేడ్ చేసి, ఆయకట్టుప్రాంతం పెంచాలని మనవిచేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఆర్. ఎస్. డి. పి. అప్పల నరసింహరాజు (భీమునిపట్నం): అధ్యక్షా ఈరోజు ప్రవేశపెట్టబడిన డిమాండ్లను నేను బలపరుస్తున్నాను. శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం, కరువుజిల్లాలు. ఆయినా నాట్ టేకెన్ ఓవర్ విలేజెస్ ఉన్నాయి. 30, 40 చెరువులకు 40 సంవత్సరాలనుంచి మరమ్మత్తులులేవు. వాటిని కలెక్టరుచూసి వెంటనే కాన్ఫరెన్సుకూడా పెట్టి, రిపైర్ చేయాలని అన్నారు. ఆకార్యక్రమాలను చేపడతారా? లిఫ్టు ఇర్రిగేషన్ స్కీములను మేము ప్రపోజు చేసినవి టేకప్ చేయలేదు. గోరుకొండ, జెక్కొటివలస ప్రాంతాలకు సంబంధించి స్కీములు తీసుకోవాలి. ప్రజలు వలసపోయే పరిస్థితి వచ్చింది. ఇంపిల్‌ట్రేషన్ వెల్స్‌క్రింద ట్రీట్ చేస్తే. అటు పి. డబ్ల్యు.డి కి కానీ పి హేచ్ కి కాని టేకప్ చేసేందుకు ఎటువంటి అభ్యంతరం ఉండదు కనుక ఆ రకంగా ఈ కార్యక్రమం చేపట్టాలి. ప్లాన్ గ్రాంటులో ఇచ్చే నిధులు ఎస్టిమేషన్‌లోనే పీసెన్‌గా కట్‌చేస్తున్నారు కనుక పనిలో నాణ్యత లోపం ఉంటోంది. కనుక ఆర్.డి.వో లెవెల్ అధికారులతో దర్యాప్తుచేసి, మైనర్ ఇర్రిగేషన్ వర్క్సుని చేపట్టేందుకు కృషిచేస్తారా? సిమెంటును పనులకు ఇవ్వడం అనే విషయంలో ప్లాను గ్రాంటులో డిపార్టుమెంటుకు సప్లయి చేస్తామంటారు. 1986-87 వర్క్సుకి నా నియోజకవర్గంలో సిమెంటును పద్ధతి ప్రకారంగా ఎంతవరకు ఇస్తున్నారు? 1986-87 పనులకు ఇప్పుడు 500 బస్తాల సిమెంటు ఇచ్చారు. గత నెలలో అది ఇవ్వడమైంది. ఈరకంగా డిపార్ట్‌మెంట్ పనిచేస్తోంది. సరైన దర్యాప్తు చేశారా? క్రొత్తగా మైనర్ ఇర్రిగేషన్ స్కీములు చేపట్టేబదులు చెన్నారెడ్డిగారి కాలంలో ప్రారంభించబడిన కనువాలకట్టు పూర్తిచేయాలి. కాలువకు నీరు రావడంలేదు. మామిళ్ళచెరువుంది. ఉన్న చెరువులను మరమ్మత్తులు చేయలేని విధంగా పరిస్థితి ఉంది. అటువంటప్పుడు క్రొత్తవాటికి ప్రాధాన్యం ఇస్తున్నారంటే ప్రజలుకూడా అడుగుతన్నారు. స్వాతంత్రం వచ్చి 40 సంవత్సరాలైందే, యింకా ఎంతకాలం వీటికి టైము తీసుకుంటారని అడుగుతున్నారు. అఫీసులకుపోయి అడగాలంటే ఎన్నిసార్లు త్రిప్పించుకొంటారో లెక్కలేదు. ప్రభుత్వం ఏరకంగా చేయిస్తుంది? ఏవిధమయిన శ్రద్ధ తీసుకొంటుంది అనేది మంత్రిగారు చెప్పాలి. 12-30

1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ ఎ. ధర్మారావు : అధ్యక్షా, యిరిగేషన్,పవర్ అనేవి రాష్ట్రాభివృద్ధికి: దేశాభివృద్ధికికూడా అత్యంత ప్రధానమైనవని అందరమూ గుర్తించినవే. అదృష్ట వశాత్తు ఆంధ్రప్రదేశ్‌తో యిరిగేషన్ పవర్‌కు కావలసిన రీసోర్సెస్ సమృద్ధిగా ఉన్నాయి. యిప్పుడున్న పరిస్థితి ప్రకారం ఏవో కొన్ని యిరిగేషన్ ప్రాజెక్ట్సు కట్టు కొన్నాము. కొన్ని ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్సు ఉన్నాయి. యింకా ప్రారంభించవల సినవి ఉన్నాయి. అలాగే ఎలక్ట్రిసిటీకూడా ఉన్నపరిస్థితి ప్రకృతిసిద్ధంగానో లేక సహజ సిద్ధంగానో ఉండిపోయిందనో లేక బ్రిటీష్‌వారు ఆ పరిస్థితి కల్పించి వెళ్ళా రనో అనుకొని ఒక భ్రమలో, దురభిప్రాయంలో, అపోహాలో ఈ ప్రభుత్వం ఉండిపోయింది. నాగార్జునసాగర్ డ్యాంమీద నిల బడి ఉపన్యాసం చెబుతూకూడ ఏమి చేసింది ఈ ప్రభుత్వం 35 సంవత్సరాలనుంచి అంటారు. విజయవాడ థర్మల్ స్టేషన్ ఎదురుగ యిబ్రహీంపట్నంలో నిలబడి ఏమిచేసింది ఈ ప్రభుత్వం అని ఉప న్యాసం యిస్తారు. ప్రకృతి సిద్ధమయిన గిఫ్ట్స్ వున్నాయి. రీసోర్సెస్ ఉన్నప్పటికి ప్రాజెక్టులు మానవ నిర్మితంకాదా ? అది కాంగ్రెసు ప్రభుత్వకాలంలో నిర్మించ బడినాయనేది ఒక్కసారి గుర్తించుకొంటే మంచిది. కల్పవృక్షములాంటి ప్రాజెక్టు కాంగ్రెసు హయాంలో నిర్మించారు. అలాంటి గుర్తింపు లేకుండా పోవడంవల్ల, అన్ని వనరులు ఉన్నాయి, అడగగానె కావలసినన్ని వచ్చేస్తాయి, పప్పుబెల్లాలు పంచినట్లు పంచవచ్చు అని అవసరం ఉన్నా లేకున్నా అని అన్నీ మొదలుపెట్టారు. దాని ఫలితంగా గత 5, 6 సంవత్సరాలనుంచీ పప్పుబెల్లాలు పంచిపెట్టే ప్రధాన మయిన సోర్సెస్ డెవలప్ చేయకపోవడంవల్ల శ్రద్ధ తీసుకోకపోవడంవల్ల, రాష్ట్రం అధోగతిలో పడిపోయింది. ఆన్‌గోయింగ్ ప్రాజెక్ట్సు గురించి మంత్రిగారు యిచ్చిన నోట్‌లో వుంది. ఆన్‌గోయింగ్ మేజర్ ప్రాజెక్ట్సుకు రు. 7240 కోట్లు ప్రస్తుతం కావలసివుంది. అని ప్రభుత్వం యిచ్చిన యిన్ఫర్మేషన్‌లో వుంది. అందుకుగాను ఈ సంవత్సరం బడ్జెటులో రు. 253 కోట్లు ఎలాట్ చేశారు. ఒక సంవత్సరం అయ్యేసరికి దీనిమీద అక్యుములేషన్‌కు యీ మొత్తము చాలదు. ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్‌కు కూడా యీ డబ్బు చాలదు. రు. 253 కోట్లు పెట్టి, రు. 3240 కోట్ల తాలూకా ప్రాజక్ట్సు ఎట్లా నిర్మిస్తారు? పెద్ద మేజర్ ప్రాజెక్ట్సు ప్రారంభించవలసినవి వున్నాయి. యింకా రు. 1242 కోట్లు వాటికి కావాలి అన్నారు. వాటిని నామమాత్రం గా ప్రారంభించడానికి రు. 2.50 కోట్లు ఎలాట్ చేశారు. మీడియం ప్రాజెక్ట్సుకు రు. 381 కోట్లు యిప్పుడు ప్రారంభించేన వాటికే కావాలన్నారు. ఎలొకేట్ చేసింది కేవలం రు. 28 కోట్లు. ఫ్లడ్‌కంట్రోల్, డ్రైనేజుకు సంబంధించి రు. 290 కోట్లు కావాలన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన పనులకు, కేవలం రు. 5 కోట్లు మాత్రమే

ఎలాకేట్ చేసారు. మైనరు యిరిగేషన్ గురించి చివరలో మాట్లాడిన ముగ్గురు సభ్యులు చక్కగా చెప్పారు. కేంద్రం ఏమీ చేయలేదనే ఊతపదం వదిలిపెట్టి మైనర్ ఇరిగేషన్‌యొక్క ప్రాధాన్యత గురించి చక్కగా చెప్పారు. రు. 500 కోట్లు మైనర్ ఇరిగేషన్‌కు కావలసివుంటే కేవలం రు 32 కోట్లు ఎలాకేట్ చేశారు. ప్రభుత్వంవారు ఇచ్చిన ఈ లెక్కల ప్రకారం టోటల్‌గా ఇప్పుడు మనకు ఉన్న అన్‌గోయింగ్ ప్రాజక్టుల్నిగాని, లేక ప్రారంభించవలసిన ప్రాజెక్టులు పూర్తిచేయడానికి గాని, రు. 5 700 కోట్లు కావలసి ఉంది. బడ్జెటులో ఎలాకేట్ చేసుకొన్నది రు. 301 కోట్లు. అంతేకాదు ప్రభుత్వంవారు ఇచ్చిన ఈ అంచనాలు, ఈ లెక్కలు ఎంతమాత్రం కరక్టుకాదు. రాఘవరెడ్డిగారు వారి అంచనా ప్రకారం కనీసం రు. 10 కోట్లు కావలసి ఉంటు దని అన్నారు. ఎప్పుడో 3 సంవత్సరాల క్రితం వేసిన లెక్కల ప్రకారం వారు అన్నారు. ఈనాడు పరిస్థితినిబట్టి రు. 20వేలకోట్లు కావలసి ఉంటుందని ఓంకార్‌గారు ఆయన అంచనా ప్రకారం చెప్పారు. దానిలో అతిశయోక్తి ఉందని నేను చెప్పను. పరిస్థితులు అ చనావేసి వారు చెప్పారు. వారి అంచనాలు వాస్తవానికి దగ్గరగా వున్నవి. ప్రభుత్వంవారు ఇచ్చిన లెక్కలు కేవలం మనవి మనం మోసం చేసుకొనేట్లు ఉన్నాయి. సైంటిఫిక్‌గా ఒక బెసెస్‌తో ఆలోచించటము పోలవరం ప్రాజక్టుపై రు. 884 కోట్లు కావలసి ఉంటుందని మంత్రిగారే అన్నారు. కేంద్రం అప్రూవల్‌కు పంపితే కొన్ని క్వెరీస్‌వేసి ఇంకా ఏదో ఇన్ఫర్మేషన్ కావాలని త్రిప్పిపంపారు. కేంద్రంవారు లేటెస్టు ఎస్టిమేషన్ ప్రకారం రు. 2,665 కోట్లు కావాలంటూ ప్రభుత్వం అంచనా వేసింది. వారు ఇచ్చిన నోటులోనే అదికూడాఉంది ఈనాడు ప్రభుత్వంవారు మనకు ఎంతో అవసరం ఉంటే దానిలో మూడవవంతు మాత్రమే తమ అంచనాలలో చూపిస్తున్నారు. ఇప్పుడున్న రేట్ల ప్రకారం సరియైన అంచనాలు వేసినట్లయితే రు. 5,706 కోట్లు అనేదిస్వల్పం. దానికి దాదాపు ఇప్పుడు చూపినకంటే మూడురెట్లు అధికంగా కావాలి. పోలవరం మాదిరిగానే ఇతర ప్రాజక్టులకు కూడా మూడురెట్లు ఎక్కువ నిధులు ప్రాజక్టు పనులు పూర్తిచేయడానికి కావలసి ఉంటుంది. వాస్తవ పరిస్థితులు ఆలోచించినట్లయితే రు. 15,000 కోట్లు ఇప్పుడు ప్రారంభించిన వాటికి, ప్రారంభించినవి పూర్తిచేయడానికి, ముందు ఉన్న ప్రాజక్టులు పూర్తిచేసుకోవడానికిగాని ఈ ప్రభుత్వానికి అవసరం అవుతాయి. దీనికిఉన్న వనరులు ఏమిటి? ఎలా సాధ్యం అవుతాయని ప్రశ్నిస్తున్నాను. క్లియరెన్సు ఇవ్వడం లేదు. కేంద్రంవారు అడ్డంపెడుతున్నారనేది ఒక ఊతపదం అయిపోయింది. వాస్తవ పరిస్థితులు ఆలోచించినట్లయితే మనముందున్న వాటికెన్నిటికో ఖర్చుపెట్టుకోవలసి ఉంది ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల మీద. మొత్తం ఉన్నవాటిలో కొన్నిటి గురించి మనవిచేస్తాను. నాగార్జునసాగర్ చాలాకాలంనుంచి దాదాపు 30 సంవత్సరాలనుంచి మ 11-20

కడుతున్నారు. సప్లమెంటరీ స్కీమ్స్‌ద్వారా. పేరెంట్ లాక్యండ్స్‌కు ఇరిగేషన్ ఇవ్వాలంటే దాదాపు ఇంకా రు. 69 కోట్లు ఖర్చు చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వం ఇచ్చిన అంచనాలలో వుంది. ఎలాకేట్ చేసింది రు. 15 కోట్లు. కేంద్రం క్లియరెన్సు దీనికి అక్కరలేదు. వారి అడ్డంకులు లేవు. రు. 69 కోట్లు ఖర్చుపెట్టి ఈ ఒక్క సంవత్సరంలో పూర్తిచేసుకొంటే బ్రహ్మాండమయిన రిజల్ట్సు వస్తాయి. దీనిని పూర్తిచేయకుండా 5 సంవత్సరాలనుంచి మూలపెట్టారు 1986లో కంప్లీట్ చేస్తామన్నారు ఒక స్కీం తయారుచేశారు. దానిని ఇంతవరకు పూర్తిచేసిందిలేదు. కేవలం రు. 15 కోట్లు ఎలాకేట్ చేసారు. రు 69 కోట్లు కావలసివుంటే ఇది అమలు చేయనందునే ప్రకాశం, గుంటూరు జిల్లాలలో వారికి నీళ్ళందక ప్రత్తివేయటం, ప్రత్తి పండకపోతే ఆత్మహత్యలు చేసుకోవటం జరిగింది. శ్రీరాంసాగరు ఫస్టుఫేజ్‌కు కావలసింది రు. 360 కోట్లు. కేవలం 35 కోట్లు ఎలోకేట్ చేసారు. దీనికి ఎప్పుడో కేంద్రం క్లియరెన్సు వచ్చినపుడు వంశధార స్టేజ్-2 కు రు. 150 కోట్లు కావలసి వుంది. రు. 10 కోట్లు ఎలాకేట్ చేసారు తుంగభద్రా హైలెవెల్ కెనాల్‌కు అంచనా ప్రకారం రు. 34 కోట్లు కావాలి రు. 7 కోట్లు ఎలాకేట్ చేసారు సోమశిల ప్రాజక్టు రు 82 కోట్లు కావలసి వుంది. రు. 10 కోట్లు ఎలాట్ చేసారు. ఏలేరు రిజెర్వాయరు ప్రాజక్టుకు రు. 93కోట్లు ఖర్చుపెట్టవలసి వుంది. రు. 46కోట్లు ఎలాకేట్ చేసారు. కేంద్రం ఇచ్చిన రు. 70 కోట్లు కలుపుకొని ఇది ఈ డిశంబరుకు పూర్తికావలసి వుంది. ఎస్ ఆర్ ఎస్.పి రైటు బ్యాంకు కెనాల్‌కు రు. 365 కోట్లు కావలసివుంటే, దానికి ఏ క్లియరెన్సు అడ్డములేదు. ఎప్పుడో ఇచ్చారు క్లియరెన్సు 5 సంవత్సరాల క్రితం. రు. 361 కోట్లు కావలసివుంటే రు. 14 కోట్లు ఎలాకేటు చేసారు. శ్రీశైలం ఎడమ కాల్వకు రు. 332 కోట్లు కావలసివుంటే కేవలం రు. 20 కోట్లు ఎలాకేటు చేసారు. తెలుగుగంగకు ఇప్పటికి ఇంకా రు. 634 కోట్లు కావలసి వుంది. రు. 35 కోట్లు మాత్రం ఎలాకేటు చేసారు.

జూరాల ప్రాజక్టుకు 157 కోట్ల రూపాయలు కావలసివుండగా 20 కోట్లరూపాయలు మాత్రమే అలాట్ చేశాము. సింగూరు ప్రాజెక్టుకు 39 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసి వుండగా కేవలం 20 కోట్ల రూపాయలు మాత్రమే మాత్రమే అలాట్ చేశాము. ఇప్పుడు సింగూరు ప్రాజెక్టుకు నీరు ఇస్తున్నాము. దీనివలన ఈ సంవత్సరమే సిటీకికూడా నీరు వస్తున్నదని చెబుతున్నారు. ఈ అలాట్‌మెంటుతో ప్రాజక్టులు ఎలా పూర్తిఅవుతాయి ? నాగార్జునసాగర్ ప్రాజక్టు డిలే వర్క్సుకుకానీ, శ్రీరాంసాగరు ప్రాజక్టుకానీ, యస్.ఆర్.బి పైకి సోమశిలకుకాని, జూరాలప్రాజక్టుకు కాని. జూరాల ప్రాజక్టుకు కాని, సింగూరు ప్రాజక్టుకు కాని కేంద్రం అడ్డంకులు ఏమీలేవు. తొందరగా పూర్తిచేయాలని క్లియరెన్సు యిచ్చింది. మరి ఎందుకు ఆగి

పోయాయి? వేటికి డబ్బులేక ఆగిపోయాయా? వున్న డబ్బేమో వప్పుబెల్లాలకు ఖర్చు పెట్టి, ఈ ప్రాజెక్టులను మూలపడేసి కేంద్రాన్ని నిందించడం అనేది ప్రజలను తప్పుదారి పట్టించడమే అని మనవిచేస్తున్నాను. ఏడవ పంచవర్ష ప్రణాళికలో యిరిగేషన్ పద్దుక్రింద 2వేల 50 కోట్ల రూపాయల ఖర్చుపెట్టడం అనేది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తయారుచేసిన ప్రణాళిక. అదికూడా చాలా తరుగే. గత మూడు సంవత్సరాలనుంచి ఖర్చుపెట్టిన 8.0 కోట్లరూపాయలు మాత్రమే ఈ 4వ సంవత్సరంలో ఖర్చుపెడుతున్నది మొత్తం కలిపి 11 వందల కోట్ల రూపాయలు యిరిగేషన్ గురించి ఖర్చుపెడుతున్నది. యింకా 950 కోట్లరూపాయలు మనం ఖర్చుపెట్టకుండా ప్లాన్‌లో వదిలివేస్తున్నాము. వచ్చే సంవత్సరం అయిదవ పంచవర్ష ప్రణాళికలో మహా ఖర్చుపెడితే 250 కోట్లరూపాయలు ఖర్చుపెడుతున్నాము. అంటే 700 కోట్ల రూపాయలు మేరకు ప్రణాళికలో చూపెట్టిన మొత్తాన్ని ఖర్చుపెట్టలేని అధోగతిలో పడిపోతున్నాము. దాదాపు మూడవవంతు అనగా 33 శాతం ప్లాన్ ఎక్స్‌పెండిచర్ మనం ఖర్చుపెట్టలేక వదిలివేసే పరిస్థితి ఏర్పడింది. 1987-88 వ సంవత్సరం బడ్జెట్ 512 కోట్లరూపాయలతో చాలా ఘనంగా చేపట్టారు. ఘనంగా సాధించబోతున్నాము. గతంలో తప్పుచేసినా యికనుంచి వారు వారు దాని ప్రాధాన్యత గుర్తించామని చెప్పారు. బడ్జెట్ అయితే పాస్ చేయించారు. కాని ఖర్చుపెట్టింది మాత్రము 257 కోట్ల రూపాయలు మాత్రమే. 50 శాతం బడ్జెట్ ఖర్చుపెట్టలేదు. బడ్జెట్‌లో ఈ విధంగా తప్పుడు ఫిగర్సు చూపించి, శాసనసభలో పాస్ చేయించుకొని, జనాలను మోసముచేసి, చివరకు సగముకూడా ఖర్చుపెట్టలేకపోతే బడ్జెట్ యొక్క విలువ పోతుంది. శాసనసభ గౌరవం దెబ్బతింటుంది: ఈ ప్రాజెక్టులకు సరైన అలకేషన్ యివ్వలేక పనులు సాగించలేని పరిస్థితి రావడంచేత ఈ ప్రభావం తప్పనిసరిగా ఆహారధాన్యాల ఉత్పత్తిమీద పడుతుంది. 1983 సంవత్సరం నాటికి ఈ రాష్ట్రంలో 1 కోటి 18 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అయ్యాయి. ఈ అయిదు సంవత్సరాల తరువాత చూసినట్లయితే గత సంవత్సరం కేవలం 91 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసుకోగలిగాము. ఈ రకంగా క్రమక్రమంగా జనాభా పెరుగుతున్నా అవసరాలు పెరుగుతూవున్న రిసోర్సెస్‌ను పెంచుకోవలసింది పోయిదిగజారిపోయే పరిస్థితి వచ్చినది. నీటిఎద్దడి తగ్గించాలంటే కొన్నిచర్యలు తీసుకోవలసి వున్నది. మొదలు దీనిగురించి తెలుగుగంగను మొదలుపెట్టి ఒక తగాదాను సృష్టించారు. కృష్ణాడెల్టాను మోడరైజేషన్ చేసుకొని నీటిని సేవ్ చేసుకోవలసిన అవసరం ఉన్నది. పులిచింతల బాలెన్సింగు రిజర్వాయర్‌ను కట్టినట్లయితే ఆడెల్టాను స్టెబిలైజ్‌చేసి తక్కువ నీటితో జరుపుకోడానికి అవకాశం ఉన్నది. నాగార్జునసాగర్ సప్లిమెంటల్ స్కీమ్, డైవర్షన్ స్కీము, రీజనరేషన్ స్కీమ్సు, మైనర్ ఇరిగేషన్

స్కీమ్సు ఇవన్నీ చేసినట్లయితే కొంత నీటిని సేవ్ చేసుకోడానికి అవకాశం ఉన్నది. ఈ రకంగా మనం నీటిని సేవ్ చేసుకొని తెలుగుగంగకు అస్యూర్ వాటర్ను చూపించి కేంద్రాన్ని పర్మిషన్ అడిగినట్లయితే ఏమీ తగాదా వుండేదికాదు. పర్మిషన్ రాకపోవడమనే ప్రశ్నే వుండేదికాదు. అస్యూర్డ్ వాటర్ మనకు లేదనిచెప్పి కేవలం సర్‌ప్లస్ వాటర్ను యూజ్ చేసుకొంటామనే ధోరణిలో తెలుగుగంగకు పర్మిషన్ అడిగేసరికి దానిలో డిస్‌ప్యూట్ వచ్చినది. కర్ణాటక, మహారాష్ట్ర పెట్టిన ఆ డిస్‌ప్యూట్‌ను పరిష్కారం చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తు జాయింట్ మీటింగు కన్‌వీన్సు చేస్తె మన ముఖ్యమంత్రి దానిలో పార్టిసిపేట్ చేయకపోవడం ఎంత దురదృష్టకరము. మన ముఖ్యమంత్రి దానిలో పాల్గొనకపోవడం చాలా దురదృష్టకరము, మరి ఇది ఎలా పరిష్కారమవుతుంది? ఈ ప్రాజెక్టుకు అబ్జక్షన్ పెట్టేది హెగ్డేగారే అయినా మన ముఖ్యమంత్రి మాత్రం ఆయనతో నెలకు మూడుసార్లు మంతనాలు జరుపుతూ వుంటారు యీ విషయం మాట్లాడరు పర్మిషన్ యివ్వలేదని నిందించేదిమాత్రం కేంద్రాన్ని. ఇది వాస్తవంగా తెలుగుగంగ కావాలనే చేసేపనా? ముఖ్యమంత్రిగారి యాడ్‌మెంట్ యాటిట్యూడ్ పల్లి ప్లాన్‌లో అస్యూర్డ్‌వాటర్ అని అడగడంచేత దీనిని అసలు బంగిల్‌చేసేని మన ప్రభుత్వమే అని మనవిచేస్తున్నాను. దీనివలన ఆలస్యమయింది తప్ప కాకుంటే క్లియరెన్సుకు ఇంత డిలే అయి వుండేదికాదు. ప్రారంభించవలసిన ఇచ్చంపల్లి, పోలవరం ఇలా ఆంధ్రలో వున్న ప్రాజక్టులన్నిటికి కూడా ఇన్ ప్రిన్సిపుల్‌ది సెంట్రల్ హాజ్ అగ్రీడ్ ఫార్ ఎగ్జిక్యూషన్. సెంట్రల్ ఏదీ కాదనలేదు. కాని కొన్నింటికి క్లియరెన్సు యివ్వడానికి దానికి కావలసిన ఫార్మాలిటీస్ అన్నీ కంప్లెయి రావాలి. ప్రాజెక్టుల క్రింద భూములు మునిగిపోయిన రైతులకు కాంపెన్‌జేషన్ అల్టర్‌నేటివ్ భూమి యివ్వాలి. ఎకలాజికల్ బాలెన్సు మెయిన్‌టైన్ చేయకపోతే వర్షాలవల్ల దెబ్బతింటాయి. అడవులు మునిగిపోయేవి వుంటే వదలకా అడవులకు భూమి చూపాలి. క్లియరెన్సు ఇచ్చిన ప్రాజెక్టులు అలాగే పడివున్నాయి. ఇండస్ట్రీస్ అలాగే వున్నాయి. మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీకి క్లియరెన్సువస్తె ఎప్పుడో కట్టెవాళ్ళమని అన్నారు, ఇల్లుపీక పందిరి వేసినట్లుగా ఆరుమాసాలు ఆగంచేశారు. దాని క్లియరెన్సువచ్చి నాలుగున్నర సంవత్సరాలు యింతవరకు పునాదిరాళ్ల తప్ప రెండవరాయి పడలేదు. పునాదిరాయికూడా కొట్టుకుపోయింది. యీరకంగా డబ్బులేక క్లియరెన్సు రాలేదని ప్రజలను పెడత్రోవ పట్టించేదానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం చేయవలసిన పనులుచేసి క్లియరెన్సుకు ఎక్కడయినా న్యాయంగా అడగవలసింది. మేముకూడా కేంద్రంతో ఫైట్‌చేయడానికి సిద్ధంగా వున్నాము. యిక్కడ ఎలాంటి సందేహంలేదు. డబ్బులేక తాత్సారం అంతా రాష్ట్రానిదేకానీ అనవసరంగా కేంద్రంపైన నిందలు

వేస్తున్నది. యికపోతే కర్ణాటకలో కాంగ్రెసువారు ఆబ్జక్షన్ రైజ్ చేసారని రాఘవ రెడ్డిగారు అన్నారు, యిక్కడ కాంగ్రెసువాళ్ళు సీరియస్‌గా పనిచేయడంలేదనే రిమార్కు చాలా దురదృష్టకరము. కర్ణాటకలో కాంగ్రెసువాళ్ళు, మహారాష్ట్రలో మార్క్సిస్టు సోదరులది తెలుగుగంగకు ఏలాంటి అబ్జక్షను లేదా? వారిచే తీర్మానం చేయించి మార్గదర్శకత్వం అయితే అలాగే మేముకూడా పట్టుపట్టి చేస్తాము. కర్ణాటకలో, మహారాష్ట్రలో వున్న మా కౌంటరు పార్టీతో పర్‌స్యూ చేస్తాము. కర్ణాటకలో, మహరాష్ట్రలో వున్న అన్నిపార్టీలు అబ్జక్టు చేస్తున్నాయి. యీ విధంగా కాంగ్రెసు వారిమీద నెపం వేయడం న్యాయంకాదు.

ఇక నేషనల్ ప్రాజెక్టులు తీసుకోవాలంటే అందుకే కేన్ బిల్డప్ చేయాలితప్ప అలాకాకుండా పంజాబులో భక్రాంనంగల్ కట్టారు కాబట్టి, దామోదర్‌వ్యాలి కట్టారు కాబట్టి మాదికూడా తీసుకోవాలని వితండవాదం చేయడం న్యాయంకాదు. కృష్ణాలో క్యాచ్ మెంట్ ఏరియా ఎక్కువగా మహారాష్ట్రలో, కర్ణాటకలో వుంది. వారు అక్రమంగా మైనర్ ఇరిగేషన్‌కు నీరు వాడుకుంటున్నారు. కనీసం లీన్ మన్త్సులోకూడా బచావత్ ఎవార్డుకు వ్యతిరేకంగా నీరు వాడుకొంటూవుంటే మన ప్రభుత్వం నిర్లిప్తంగా వుండి అభ్యంతరం పెట్టకపోవడం దురదృష్టకరమైన విషయమని మనవి చేస్తున్నాను. వాటర్ మేనేజిమెంటు ప్రోగ్రాంకు కేంద్రం పద్నాలుగున్నర కోట్ల రూపాయలు ఇస్తున్నది. ఇరిగేషన్ ఎడ్వాన్సు ప్రోగ్రాం క్రింద ఈ సంవత్సరం రు. 9.82 కోట్లు ఇస్తున్నది. ఎన్.టి. గ్రాంటుక్రింద ప్రత్యేకంగా యిరిగేషన్‌కు ఇస్తున్నది. ఎన్.ఆర్.బి.సి శ్రీరామసాగరుకు వరల్డు బ్యాంకు క్లియరెన్సు ఇప్పించింది. ఈరోపియన్ ఎకనమిక్ కంట్రీస్ నుండి సహాయం యిప్పిస్తున్నది. కేంద్రం మనకు తోడ్పడటంలేదని చెప్పడం అన్యాయమని, ఇస్యూలను పొలిటికలైజు చేయవద్దని మనవిచేస్తున్నాను. మ 1-30

శ్రీ ఎన్. రాఘవరెడ్డి : భారతదేశంలో మార్క్సిస్టులు ఎక్కడవున్నా ఒకటేమాట మాట్లాడతారు.

శ్రీ ఎ. ధర్మారావు : ఒకవైపు నిధులులేక ప్రాజెక్టులు కుంటుపడుతూ వుంటే మరోవైపు వున్న వాటరి సోర్సెస్‌ను ప్రాపరుగా వుపయోగించుకోకుండా ఎడ్మినిస్ట్రేషన్‌లో పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్సు ప్రవేశపెట్టే పరిస్థితి తీసుకువచ్చారు. ఏ ఇంజనీరును ఎక్కడ వుండాలనేది మెరిట్ ప్రకారం జరగటంలేదు. కృష్ణా డెల్టాకు గత 30 సంవత్సరాలలో ఎప్పుడూ పాడుపెట్టలేదు. ఈ రెండు సంవత్సరాలలో 10 వేల ఎకరాలు పాడుపెట్టవలసివచ్చింది. పొలిటికల్ ఇంటర్‌ఫియరెన్సువల్ల ఈ నష్టం జరుగుతున్నది.

1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

ఇక ట్రయినేజికి సంబంధించినంతవరకూ ఇదివరలో బోర్డు వుండేది. దానికి విజాయతీకి పేరుమోసిన ప్రతిపక్షనాయకులు పుచ్చలపల్లి సుందరయ్యాగారు చైర్మన్‌గా వేశారు. ఇప్పుడున్న బోర్డులో కనీసం తమ మిత్రపక్షాలు, అందులో ప్రధానంగా అప్తమిత్రులైన మార్కిస్టులకు కూడా అవకాశం ఇవ్వలేదు. మొత్తం వారి పార్టీవారితోనే నింపుకున్నారు ఇప్పుడది ఎంత చక్కగా పనిచేస్తున్నదో అందరకు తెలుసు....

శ్రీ ఎం. ఓంకార్ : అధ్యక్షా, సుందరయ్యగారి పేరు వాడి చెప్పారు కనుక నేను ఒకమాట చెబుతాను. సుందరయ్యగారిని అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారు చైర్మెన్‌గా వేశారు. వారిని అప్రతిష్టపాలు చేస్తే వారు రాజీనామా చేశారు.

శ్రీ ఎ. ధర్మారావు : తరువాతకూడా ప్రతిపక్షానికి చెందిన సుబ్బరాజు గారినే చైర్మెనుగా వేశారు. ఈరోజు ఆ బోర్డుసంగతి చెప్పనక్కరలేదు. శ్రీమతి సీతారామమ్మ గారు 10 లక్షలు గోల్‌మాల్ అయిందని అన్నారు. ముఖ్యమంత్రిగారే మన్న ఈ సభలో చెప్పారు. రు. 23 కోట్లలో రైతులవద్ద వసూలుచేస్తే అందులో 18 కోట్లు ఎస్టాబ్లిష్‌మెంటు క్రింద ఖర్చయిందని, రెండు మూడు కోట్ల రూపాయల పనిమాత్రమే జరిగిందని చెప్పారు అంది. ఎంత అన్యాయమో ఆలోచించండి. ఎగ్జిక్యూషన్ సైడ్‌చూస్తే కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను రద్దుచేశారు. పెద్దపెద్ద కంట్రాక్టర్లు సిండికేటుగా ఫారమ్ అయ్యారు. తెలుగుగంగ పనిలో వేరేవారిని రానివ్వకుండా వారే తక్కువ రేటుకు టెండర్లుపెట్టి సబ్‌కాంట్రాక్టు ఇచ్చారు.

ఇక విద్యుచ్ఛక్తి విషయం చూస్తే ఈ ప్రభుత్వం వచ్చేనాటికి మన రాష్ట్రం విద్యుచ్ఛక్తి సర్‌ప్లస్‌లో వుంది. ఇతర రాష్ట్రాలకు సప్లయిచేసే స్థితిలో వుండేది. థర్మల్ ప్రాజక్టులు, హైడ్రో ప్రాజక్టులు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్సు పూర్తిచేసుకొని ఒకటవ ఫేజ్ పూర్తిచేసుకున్నవి వున్నాయి. అవి అయిన తరువాత రెండు మూడు ఫేజెస్ పూర్తిచేయడం కష్టంకాదు. కాని ఎక్కడవేసిన గొంగళి అక్కడే వున్నట్లు ఇప్పటికీ ఆ పరిస్థితిలోనే వున్నాము. ఈ పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తి క్రింద రు. 1502 కోట్లు పెట్టవలసి వుండగా యీ సంవత్సరం వరకూ రు. 747 కోట్లు ఖర్చుపెట్టారు. ఇది లాస్ అయ్యే పరిస్థితి వుంది. ఇక గవర్నమెంటు ఇన్వెస్టిమెంటు చూస్తే 1981-82 లో క్యాపిటల్ ఔట్‌లే క్రింద రు. 32 కోట్లు విద్యుచ్ఛక్తి క్రింద ఖర్చుపెడితే 1985-86లో రు 8 కోట్లు, 1986-87లో రు. 15 కోట్లు, 1987-88లో రు. 15 కోట్లు ఖర్చుపెట్టాము. యీ సంవత్సరం రు. 15 కోట్లు అని చూపిస్తున్నాము రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ క్రింద ఎలక్ట్రిసిటీకి 1981-82 లో రు. 85 కోట్లు పెడితే 1985-86 లో అది రు. 30 కోట్లు అయింది.

1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయం వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

1981-82 సంవత్సరం రూ. 30 కోట్లు, 1985-86 సంవత్సరంలో రు. 30 కోట్లు అధ్యక్షా, 1987-88 సంవత్సరంలో రు. 31 కోట్లు, ఈ సంవత్సరం రు. 34 కోట్లు చేయబోతున్నారు. గతంలోకంటే ఎలక్ట్రిసిటీమీద ఎక్స్పెండిచర్ తగ్గిపోతూ వుంటే ఎట్లా? ఏవిధంగా మనం ముందుకుపోతామో ఆలోచించవలసినదిగా మనవి చేస్తున్నాను. 6వ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి వున్న పరిస్థితి చూస్తే ఎలక్ట్రిసిటీకోసం 30 నుండి 40 శాతందాకా ప్లానులో ఖర్చుచేసినట్లు వున్నది. 7వ పంచవర్ష ప్రణాళికా కాలంలో 20 శాతం మాత్రమే ఎలక్ట్రిసిటి క్రింద చూపించారు. అందులోకూడా సగానికిపైన మరలా ఖర్చుపెట్టకుండా వుండే పరిస్థితి, దౌర్భాగ్యం ఈ రాష్ట్రంలో ఏర్పడింది. విజయవాడ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు శ్రీమతి ఇందిరా గాంధీ 1974 లో పౌండేషన్ స్టోన్ వేశారు. 1976లో కమిషన్ వేయడం జరిగింది ఆసియాలోనే అత్యద్భుతంగా పనిచేస్తూ, గత 5 సంవత్సరాలుగా అవార్డ్సు రావడం అనేది సంతోషం. సెకండ్ ఫేజ్ సంగతి ఏమిటి? రెండవ ఫేజ్‌కు 1982లో శ్రీమతి గాంధీగారు పౌండేషన్ వేశారు 1986 లో పూర్తికావలసి వున్నది. అది అలాగే మూలపడి వుంది. ఈనాడు దానికి రు 200 కోట్లు ఖర్చు చేయవలసిన అవసరం వుంది. అందుకుగాను చూపింది రూ. 75 కోట్లు ఈవిధంగా ఎలక్ట్రిసిటీ లేకుండా దుర్భర పరిస్థితిని రాష్ట్రం అనుభవించిన తరువాత, యింత నష్టపోయిన తరువాత, పూరు తడసిన తరువాతనైన గుడిసె పరిగ కప్పకుండ. ఎలక్ట్రిసిటీ విషయంలో యింత తక్కువ ఎలాట్‌మెంటును ఈ ప్రభుత్వం చేస్తున్నది. వి.టి.పి.యస్. రెండవ ఫేజుకూడా నిర్ణీత గడువు పూర్తిఅయి వుంటాయి. ఈ దుస్థితి పట్టిందికాదు ఇరిగేషన్ విషయంలో కేంద్రం నుండి క్లియరెన్సు రాలేదని ఒకమాట నేర్చుకున్నారు. ఎలక్ట్రిసిటీ విషయంలో ఎవరినుండి క్లియరెన్సు రాలేదు? కేంద్రంనుండి క్లియరెన్సే కాకుండా అప్పు, గ్రాంటుకూడా వస్తోంది ఎలక్ట్రిసిటీ ప్రాజక్టుల విషయంలో క్లియరెన్సు వున్నా నిధులులేక ప్రభుత్వం నెగ్లెక్టుచేసి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసారు. ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషన్‌కు రు. 500 కోట్లు కావలసి వుండగా రూ. 10 కోట్లు చూపించారు. ఎన్నటికి పూర్తి చేస్తారు? రాయలసీమను ఉద్ధరిస్తామని చెప్తారు నాగార్జునసాగరు కుడికెనాల్ క్రింద ప్రాజక్టుకు రు. 48 కోట్లు కావలసి వుండగా, దానికి యిప్పటివరకూ కేవలం రూ. 14 కోట్లు మాత్రమే ఎలాట్ చేసి 1989 నాటికి తయారయిపోయి వస్తుందని చెబుతున్నారు. డబ్బులేకుండా యెలా వస్తుంది? ఎలక్ట్రిసిటీలో లైన్ లాసెస్ అరికట్టలేకపోయారు. లో వోల్టేజిని అరికట్ట లేకపోయారు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. మోటార్లు కాలిపోతున్నాయి. రైతులు విపరీతంగా నష్టపోతున్నారు. మోటార్సు డ్యామేజి ఎక్కువగా వున్నది. మెయింటెనెన్సుకూడా బాగుండలేదని మనవిచేస్తున్నాను. సర్వీసు కనెక్షన్సు విష మ 1-4

య్యాలో ఆర్.ఇ.సి. డిల్లీ నాగ రూరల్ ఏరియాలో కావలసిందంతా సప్లయి చేయడానికి, సహాయం చేయడానికి సిద్ధంగా వున్నారు. వారు యిచ్చే సహాయాన్ని వినియోగించుకోలేక పోతున్నాయి. ఇది చాలా విచారకరము.

దురదృష్టవశాత్తు ఎలక్ట్రిసిటీ బోర్డు పొలిటిషియన్సుకు, పొలిటికల్ రిహాబిలిటేషన్ క్రింద తయారయిపోయింది. ఖుందుమూలంగా ఎన్నో అవకతవకలు జరిగి, యిప్పటికే అధోగతిలో వున్నటువంటి ఎలక్ట్రిసిటీ సరఫరాను మరింత దురదృష్టకరమైన పరిస్థితిలో చూడవలసి వస్తుంది. ముఖ్యమంత్రిగారు కూడా యిటీవల అంగీకరించారు. ఎలక్ట్రిసిటీ విషయంలో పొరబాటు వడ్డామవి ఒప్పుకున్నారు. సామాన్య మానవుడు తప్పుచేస్తె అతనితోనే పోతుంది. కాని ముఖ్యమంత్రి తప్పుచేస్తె రాష్ట్రానికి, ప్రభుత్వానికి శనివడుతుంది రాష్ట్రానికి, దేశానికే తీరని నష్టాన్ని ఈ ప్రభుత్వం తెచ్చిందని మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటీకి, యిరిగేషన్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం చేసిన తప్పుకు, అన్యాయానికి, ద్రోహానికి ఆ ధ్రప్రదేశ్ చరిత్రలో బ్లాక్ లెటర్సుతో ఈ ప్రభుత్వ చరిత్ర చిత్రించబడి ఎల్లకాలం వుంటుందని చెబుతున్నాను. ఇందువల్ల మనమే కాకుండా రాబోయే తరాలవారుకూడా నష్టపోతారని మనవిచేస్తున్నాను.

రాష్ట్రానికి జీవనాడి, ప్రాణనాడి అయిన యిరిగేషన్‌మీద ఖర్చు తగ్గించి గత సంవత్సరం రు. 257 కోట్లు మాత్రమే ఖర్చుచేయడం జరిగింది. ఎలక్ట్రిసిటీ కోత విధించడం, ఎలక్ట్రిసిటీని యితర రాష్ట్రాలనుండి అప్పు తీసుకోవడం కూడా జరిగినా రు 265 కోట్లు ఎలాటుచేసి కేవలం రు 184 కోట్లు మాత్రమే ఎలక్ట్రిసిటీ క్రింద ఖర్చుచేశాము. అటువంటి పరిస్థితులలో ఈనాడు ఎలకేషన్ రు. 215 కోట్లు మాత్రమే. అందులోకూడా రు. 150 కోట్లు ఖర్చుచేస్తామో, రు. 100 కోట్లు ఖర్చు చేస్తామో అని అనుమానంగా వుంది. అన్ని విధాలుగాను రాష్ట్రాన్ని అంధకారంలో ముంచే పరిస్థితి ఈ ప్రభుత్వం తీసుకువెడుతోందని చెప్పడానికి విచారిస్తున్నాను. ఫండ్సు విషయంలో వేస్టుఫుల్ ఎక్స్‌పెండిచర్ విపరీతంగా జరుగుతోంది. ప్రభుత్వాధికారుల వయోపరిమితి విషయంలో చెలగాటం ఆడడంవల్ల రూ. 85 కోట్లు, సారా బాట్లింగు విషయంలో రు. 42 కోట్లు, చెరువుకట్టమీద బొమ్మలకోసం రు. 10 కోట్లు, బుద్ధ విగ్రహం రవాణాకోసం రు. 2 కోట్లు, ఈ విధంగా వేస్టుఫుల్ ఎక్స్‌పెండిచర్ చాలావుంది. నిమ్మకూరులో జూనియర్ కాలేజీకోసం రు. 50 కోట్లు రిలీజ్ చేశారు అధ్యక్షా: ఆరకంగా ప్రభుత్వంయొక్క డబ్బు మొక్కపై పనుండి వేస్టు చేస్తున్నారు. నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్‌లో అధిక నిధులను సాధించుకోవడం కోసం ఆర్గ్యూ చేయవలసినచోట. యన్.డి.సి.కి ముఖ్యమంత్రి వెళ్ళి యిరిగేషన్ విష

యంలో అధిక నిధులు కావాలని అడిగేదానికి బదులు, యన్. డి. సి మీటింగులో మాట్లాడకుండా, తన వాదనలు వినిపించకుండా, కాశ్మీర్ యీ ముఖ్యమంత్రికి అన్యాయం జరిగిందని యన్.డి.సి. నుండి వాకౌట్ చేశారు. రెండవసారేమో, లెజిస్లేచర్ కౌన్సిల్‌ను రద్దుచేసి కేంద్రప్రభుత్వం తనకు సహాయం చేసిందట. "సారే జహాసే అచ్చా," అంటూ యన్.డి.సి లో పాటలుపాడి వచ్చారు. నిధుల సంగతి అడగనే లేదు. ఈ రకంగా యీ రాష్ట్రాన్ని యీ ప్రభుత్వం దివాలా తీయించిందని వాస్తవాన్ని మనవిచేస్తున్నాను. యీ డిమాండును వ్యతిరేకిస్తున్నాను.

## ఎక్సైయిజ్ శాఖా మంత్రి ప్రకటన :

## 1988-89 సం॥నకు ఎక్సైయిజ్ విధానము

Sri P. Ashok Gajapati Raju : The Government have approved the Excise Policy for the Excise year 1988-89. The salient features of the Policy are as follows :

I. ARRACK : The Government have decided to implement the system of individal licensing of Arrack shops through-out the State for the Excise Year 1988-88 replacing the existing system of ground-wise auctions in order to enable small enterpreneurs to enter the trade and to discourage mordopolistic tendencies.

The salient feature of the new syatem are as follows :

1) Licences for Arrack shops will be granted to individuals

2) Individual shops will be disposed of on the basis of a system of tender-cum-auctions. Tenders and bids will be taken on the quantity of Arrack offered to be sold by the applicants. The licence will be given to that applicant who offers to sell maximum arrack in a shop.

3) The issue price of 30° U. P. Arrack will be the rate of uniform at Rs. 9.05 throughout the State and Rs. 5.60 per B.L for 60° U. P. arrack for the Excise year 1988-89.

4) A privilege fee per litre of accack will be notified in respect of each Mandal based on the current level of revenue derived from the Mandal and expected increase in the ensuing Excise Year.

5) A graded licence fee will be collected based on the classification of the local area in which the shop is located.

ఎక్సైయిజ్ శాఖా మంత్రి ప్రకటన :
1988-89 సంవత్సరమునకు ఎక్సైయిజ్ విధానము

6) As a socio-economic measure there will be a ban on commercial vending of arrack in villages having more than 50% tribal population and located in the scheduled areas of the State. The above ban will also be applicable to villages with less than 50% tribal population but surrounded by villages with more than 50% tribal population. In the remaining parts of the scheduled areas the licencing system as detailed above will be in force.

II. TODDY : The Government have decided to conduct auctions for toddy shops existing in all special grade selection grade and Grade I Municipalities, notified industrial and project areas, whenever the current licencing period of existing TCS expires by 30-9-1988.

The Government have also decided to increase the Tree Tax on Excisable Trees by 25% and Tree Owners rent by 50% over the existing rptes.

The duration of licences for TFTs and TCSs will be increased to 3 years as a measure of providing continuity to the Toddy appers.

In all other aspects the Policein respect of Toddy for the current Excise year will be followed for the Excise year 1988-89.

III. I.M.F.L. : The Government have also decided in principle to enhance the existing Excise duty on IMFL from Rs 35/- to 45/- per P.L. Necessary amendments to relevent provisions of the A. P. Excise Act, 1968 to implement the decisions regarding onhancement of Tree Tax, Tree Owners' Rent and enhancement of Excise duty on IML will be introduced in the Assembly.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు : అధ్యక్షా, యు. పి. అని యిచ్చారు. అంటే ఏమిటండి ?

శ్రీ పి. అశోకగజపతిరాజు : యు. పి. అంటే అండర్ ప్రూఫ్ అని, ఐ యం. యఫ్ యల్ అంటే యిండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ అని అర్థం.

చైర్మన్ : సభను సాయంత్రం 4-00 గంటలకు వాయిదావేస్తున్నాను.
(సభ తిరిగి సాయంత్రం 4-00 గంటలకు సమావేశమగుటకు మ॥ 1-52 గంటలకు వాయిదా పడినది)

# 1988-89 సంవత్సరమునకు ఆదాయ, వ్యయపట్టిక (బడ్జెటు)

# 1988-89 సం॥నకు గ్రాంట్లకొరకు అభ్యర్ధన

సభ సాయంకాలము 4-00 గంటలకు సమావేశమైనది.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

XLV - శాస్త్రి సాంకేతిక, విజ్ఞాన పరిసరాలు

XXXVII - నీటిపారుదల

XXXVIII - చిన్నతరహా నీటిపారుదల

XXXIX - విద్యుచ్ఛక్తి అభివృద్ధి

Mr. Deputy Speaker ; Reply by Hon. Minister for Major and Medium Irrigation.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : అధ్యక్షా, ఇరిగేషను పద్దుపై దాదాపు 15మంది గౌరవ సభ్యులు వారియొక్క అమూల్యమైన అభిప్రాయాలను తెలిపారు. మొట్ట మొదటిగా ఇరిగేషను పద్దుమీద కనీసము చర్చించడానికి అవకాశం వచ్చినందులకు మొత్తం సభ్యులకు నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ సంవత్సరం అన్ని ప్రాజక్టులలోని అన్ని రిజర్వాయర్ప పొజిషను బాగావుంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ పి. నర్సిరెడ్డి : వారు సంతోషపడుతూఉంటే మీరు సహకరించకపోతే ఎట్లాగు ?

శ్రీ మహమ్మద్ జాని : పైన ఉన్న భగవంతునికి ధన్యవాదాలు తెలపండి

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : యీ సంవత్సరము వచ్చినటువంటి నీటిమట్టము గురించి సభకు తెలియజేయదలచుకున్నాను. శ్రీరంసాగరు ప్రాజెక్టు దగ్గర నిరుటి సంవత్సరము 1091.00 యఫ్ ఆర్ యల్ ఉంటే ఈ సంవత్సరము 1086.04 యఫ్ ఆర్ యల్ అయిదు కావలసిఉన్నా వదలిచేశారు. నిజాంసాగరులో 1405 ఉంటే నిరుటి సంవత్సరము, ఈ సంవత్సరము 1404.38 ఉంది. తుంగభద్రవద్ద నిరుటి సంవత్సరము 1633 అడుగులు వుంటే ఈ సంవత్సరము 1632.03 అడుగులుఉంది. శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర నిరుటి సంవత్సరము 885 అడుగులు ఉంటే ప్రస్తుతం 879.90 అడుగులు వుంది. నాగార్జునసాగరు ప్రాజెక్టు దగ్గర 590 యఫ్ ఆర్ యల్ నిరుటి సంవత్సరం ఉంటే ఈ సంవత్సరం 582.60 యఫ్ ఆర్ యల్ ఉంది. అంతే

కాకుండా నాలుగు లక్షల క్యూసెక్కులు నీరు క్రిందకు వదలడం జరిగిందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. 16/70 మిలియన్ల హెక్టార్ల వ్యవసాయ భూమి ఉందని అంచనా వేయడం జరిగింది, అందులో 11 మిలియన్ల హెక్టార్ల వ్యవసాయ భూమి మాత్రమే కొనసాగుతున్నది. 4.9 మిలియన్ల హెక్టార్ల సాగుకు నీటి సౌకర్యము కలిగినది. ఉపరితలానికి సంబంధించి పెద్దనదులు గోదావరి. కృష్ణా మొదలైన 35 చిన్న నదులు కలిపి 75 పర్సెంటు డిపెండుబులిటీ 2746 టి యం సి వాటరు అని అంచనా వేయడం జరిగింది. ఇది ఉపయోగించుకోవటం వలన 8 78 మిలియన్ల హేక్టార్లకు సరిపోతుంది. ఉపరితల సంపదతోపాటు భూగర్భజల సంపదవలన 6 మిలియన్ల హెక్టార్లకు సరిపోతుందని అంచనా వేయడం జరిగింది. 1.1 మిలియన్ల హెక్టార్లకు వినియోగించబడుతున్నది. అది 8 శాతం మాత్రమేనని తెలియజేస్తున్నాను. శ్రీ జె. సి. దివాకర రెడ్డిగారు పద్దుపై చర్చను ప్రారంభిస్తూ ప్లాను బడ్జెటులో గతములో ప్రభుత్వము ఖర్చుచేసినంత మొత్తం ఈ ప్రభుత్వము ఖర్చుపెట్టడం లేదని చెప్పడం జరిగింది. గతములో మొదలు పెట్టినటువంటి ప్రాజక్టులు ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత ఈ ప్రభుత్వం వాటికి కేటాయించిన విషయాన్ని గుర్తు చేసుకోవలసి ఉంటుంది. కేవలం నేను 12 బహుళార్థ సాధక ప్రాజక్టుల గురించి మీకు చెప్పదలచుకున్నాను. హేచ్ సి యల్ గాని, జూరాల ప్రాజక్టుగాని. యస్ యల్ సి గాని, శ్రీశైలంగాని, యన్ ఆర్ బి యల్ గాని, సోమశిలగాని. వంశధార స్టేజ్ 1 అండ్ 2 గాని, ఏలేరు మొదలుగాగల 12 ప్రాజక్టులు తీసుకుంటే 1956 సంవత్సరములో మొదలు పెట్టినటువంటి ఈ ప్రాజక్టులుమీద ఆ ప్రభుత్వము 945 కోట్ల రూపాయలు ఖర్చుపెడితే వివిధ ప్లానులలో ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత గత అయిదు సంవత్సరాలుగా 818-53 లక్షల రూపాయలు ఖర్చు పెట్టిందని తెలియచేస్తున్నాను. యిది తక్కువకాదు. దాదాపు 20 సంవత్సరాలలో 900 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మేముకూడా గత అయిదు సంవత్సరాలుగా అంతే ఖర్చు పెట్టాము. ఈవెన్ పర్సెంటేజ్ తీసుకున్నా ఈ ప్రభుత్వమే ఎక్కువ ఖర్చుపెట్టినది. యిది ఒక ఉదాహరణగా చాలు. జూరాల ప్రాజక్టు తీసుకుందాము. జూరాల ప్రాజక్టు గురించి 1980 సంవత్సరము సి డబ్ల్యు సి కి ఆమోదం కోసము పంపించారు. దీనికి క్లియరెన్సు ఉంది లేటెస్టు ఎస్టిమేట్ ప్రకారం 204 కోట్ల రూపాయలు అవుతుంది 1980 సంవత్సరములో మొదలు పెట్టిన ఈ ప్రాజక్టుకు 1983 వరకు వారు ఖర్చు పెట్టినది 3 కోట్ల 30 లక్షల రూపాయలు ఖర్చుపెడితే 1983 సంవత్సరములో ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత ఈ నాలుగున్నర సంవత్సరాలలో 48 కోట్ల 82లక్షల రూపాయలు ఖర్చుపెట్టడమే కాకుండా 20 కోట్ల రూపాయలు కేటాయించి యింకా నాలుగుకోట్ల రూపాయలు ఖర్చుపెట్టడానికి ప్రోగ్రాము యిచ్చాం. ఒక విధమైన

ఖచ్చితమైన అభిప్రాయంతో ముందుకు పోయాం. జూరాల ప్రాజక్టువలన వెనుకబడ్డ ప్రాంతాలు ఉన్నటువంటి తెలంగాణా ఏరియాలో ఉన్నాయని దీనికి చాలా అత్యంత ప్రాధాన్యత యిచ్చి యిచ్చినమాట నిలబెట్టుకోవడం కోసము 91 నాటికి పూర్తిచేయాలనే ప్రోగ్రాము పెట్టుకుని ఖర్చుపెడుతున్నాము. 1989-90 సంవత్సరానికి 39 కోట్ల రూపాయలు, 1990-91 నాటికి 37 కోట్ల రూపాయలు, చివరి సంవత్సరము 91-92 నకు 14 కోట్ల రూపాయలు కలిపి మొత్తం 90 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని ప్రోగ్రాము పెట్టుకున్నాము 91 నాటికి 40 వేల యకరాలకు పార్షియల్‌గా నీరు అందిస్తామని చెబుతున్నాము. అదేవిధంగా, టి బి.పి.హెచ్.ఎల్.సిల చూచినట్లయితే ఎంత నిరాదరణగా గత ప్రభుత్వాలు చూశాయో మనవి చేస్తున్నాను. దానికి దాదాపు 16 సంవత్సరాల నుండి మొదలుపెట్టి జరుపుతూ వున్నారు. గత ప్రభుత్వాలు కేవలం 42 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, మేము వచ్చిన తరువాత కేవలం 3 1 2-4 సంవత్సరాలలో 30 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. అంతేకాకుండా, మా ప్రోగ్రాము ప్రకారం, 1989-90 కి రు. 18 కోట్లు ఖర్చుచేసి, 1990-91 లో రు. 18 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 36 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన తరువాత, జూన్ 1990-91 కి హెచ్.ఎల్.సి. లో నీరు యివ్వాలని ఈ ప్రభుత్వము ఉద్దేశించింది.

ట్విన్ సిటీస్‌కు నీరు ఇవ్వాలని ప్రత్యేకంగా తయారు చేసిన సింగూరు ప్రాజెక్టుకు- ఇది 1976లో మొదలు పెట్టారు. 1976 నుండి 7 సంవత్సరాలలో 15 కోట్లు వారు ఖర్చు చేస్తే, మేము 1983 నుండి 52 కోట్ల 35 లక్షల రూపాయలు ఖర్చు చేశాము అంతేకాకుండా, ఇపుడు రు. 104 కోట్ల వరకు దీనికి ఖర్చుపెట్టి తీసుకొని రావలెనని- అంటే వచ్చే సంవత్సరము రు. 16 కోట్లు ఖర్చు చేస్తె ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది. ఈసారి కూడా పాక్షికంగా గేట్లు అమర్చి ట్విన్ సిటీస్‌కు 3 1/2 టి.ఎం.సి.లు ఇవ్వడం జరిగింది.

ఏలేరు ప్రాజెక్టు చూస్తె ఇది 1980 నుండి నత్తనడక నడిచే ఈ ప్రాజెక్టు- ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత దీనికి అత్యంత ప్రాధాన్యత యిచ్చింది సెంట్రల్ గవర్నమెంటు కేవలం లోను క్రింద అసిస్టెన్స్ యిచ్చింది. వారిచ్చిన లోనుతో మొత్తం 129 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం సుమారు రు. 46 కోట్లు ఖర్చు ఇప్పటికే చేయడం జరిగింది రు. 284 కోట్ల విలువగల ఈ ప్రాజెక్టు కేవలం వచ్చే సంవత్సరం 34 కోట్లు ఖర్చుపెడితే దానిలో 19 కోట్ల రూపాయలు కేంద్రం యివ్వాలి. మిగతాది మేము ఖర్చు చేస్తె వచ్చే సంవత్సరానికి పూర్తి అవుతుంది. ప్రాజెక్టులకు ప్రాధాన్యత యిచ్చి, ఈ ప్రభు

త్వము ఖచ్చితమైన ఒక అభిప్రాయానికి వచ్చి, ఆ ప్రోగ్రాం ప్రకారం ప్రాజెక్టు లన్నీ పూర్తి చేయాలనే దృక్పథముతో వెళ్లుతున్నదని మనవి చేస్తున్నాను.

తెలుగుగంగ ప్రాజెక్టును గురించి ప్రస్తావన చేశారు. తెలుగుగంగను మీరు మిగులు జలాలతో చేయడం కంటే అస్యూర్డ్ వాటర్‌తో ఎందుకు చేయలేదని దివాకర రెడ్డిగారు, ధర్మారావుగారు అన్నారు. ఈరోజు తెలంగాణా ఏరియా మహ బూబ్‌నగరులో భీమా పథకం కానీ, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం కాని ఎస్.ఎల్. బి.సి. కాని, మైలవరం ఎక్స్‌టెన్షన్ కాలువగాని ఇటువంటివి ఎన్నో పథకాలను రాయలసీమలో, తెలంగాణాలో తీసుకోవలెనని అనుకుంటున్నాము. కేవలం ఒక తెలుగుగంగకే సర్‌ప్లస్ వాటరు కాదు. రాబోయే ప్రాజెక్టులకు అన్నిటికి మార్గ దర్శకంగా ఉంటుందనే వుద్దేశముతో మనకు లభ్యమయ్యే, బచావత్ ఎవార్డు ప్రకారం యిచ్చిన తీర్పు ప్రకారమే ఎక్స్‌పర్ట్ కమిటి చెప్పిన 330 కోట్లు లభ్యమయ్యే నీటిని సద్వినియోగం చేసుకోవలెనని, ప్రాజెక్టులకు అంతా రాబోయే రోజుల్లో భవిష్య త్తుంటుందనే ఉద్దేశముతో, అధికంగా సర్‌ప్లస్ వాటరుకే పట్టుపట్టి వున్నాము. ఈ రోజు కేవలం సర్‌ప్లస్ వాటరు కాకుండా, ఎస్యూర్డు వాటరుతో క్లియరెన్స్ తెచ్చు కోవచ్చుకదాయని వారు అడుగుతున్నారు. ఒక తెలుగు గంగకు తీసుకుంటే, మిగతా ప్రాజెక్టుల గతి ఏమిటని అడుగుతున్నాను? అక్కడ నుండి సరియైన సమాధానము రాలేదు. ధర్మారావుగారు పులిచింతల కావాలని అంటున్నారు. అక్కడున్న వారియొక్క మిత్రులే, సోదరులే పులిచింతల వద్దని అంటున్నారు. వారిలో వారికే అభిప్రాయభేదాలున్నాయి. కాబట్టి వారిని గురించి పట్టించుకోవలసిన అవసరం లేదనే ఉద్దేశముతో, ఈ తెలుగు గంగకు గాని మిగతావాటి విషయంలో గాని మా ప్రభుత్వము చేస్తున్న కార్యక్రమాలలో ఏ మాత్రం లోపము లేకుండా, ముందుకు సాగిపోతున్నామని తెలియజేస్తున్నాను.

శ్రీరాంసాగర్ రిపైడు స్టెజి: తీసుకొంటే, దానిలో కొంత ప్రపంచ బ్యాంకు వారితో జాప్యము జరగడ వల్ల, కార్యక్రమాల్లో కొంత అలస్యమయిందని. నేను ఒప్పుకుంటున్నాను ఈ ప్రపంచ బ్యాంకు లోను అసిస్టెన్స్ యిచ్చేటప్పుడు వారియొక్క నిబంధనలను పాటించవలెనని వారు పట్టుపట్టినప్పుడు, మేము దానికి సిద్ధమయినా కూడా కేంద్ర ప్రభుత్వము "ఇది కుదరదు అన్ని ప్రాజెక్టులలో ఈ క్లాజులు పెడితే కష్టమని", దాదాపు 1 1/2 సవత్సరం డిలే చేయడంవల్ల, కొన్ని బ్యాంక్స్ వర్క్స్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో దెబ్బతినడం జరిగింది. ఈ సంవ త్సరం, ఏడు పాకేజస్‌లో అప్పుడే టెండర్లు 84 కోట్ల రూపాయల మేరకు పిలవడం, ఈ సంవత్సరం నుండి ఈ కార్యక్రమం చేపట్టి, ఈ సంవత్సరం

1988-89 సంవత్సరమునకు వార్షిక ఆదాయం వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

ప్రోగ్రాములో 50 వేల ఎకరాలకు నీరు అందించాలనే ప్రోగ్రాం వుంది. ఇప్పటికి 6 లక్షల 30 వేల ఎకరాలకు నీరు యిచ్చాము. ఈ సంవత్సరం కలుపుకుంటే, 7 లక్షల ఎకరాల వరకు ఈ ప్రాజెక్టులో మనం ఈ సంవత్సరం నీరు యివ్వవచ్చని తెలియజేస్తున్నాను. ఎస్.ఆర్.బి.సి. ని ప్రపంచ బ్యాంక్ నిధులు కాకపోయినా నాన్ బ్యాంక్ నిధులతో జరిపించవచ్చుకదాయని సభ్యులు అడిగారు. కానీ, కేవలం, 10 కి మీ. నుండి 153 కి మీ. వరకు అన్ని కూడా ప్రపంచ బ్యాంక్ క్రింద రీచెస్ వున్నాయి. కాబట్టి ప్రపంచ బ్యాంకు నిధులు అప్పుడో, ఇప్పుడో వస్తాయనే ఉద్దేశముతో దాన్ని ప్రపంచ బ్యాంకు నుండి తొలగించలేకపోయాము. ఇపుడు ప్రపంచ బ్యాంక్ అప్రూవల్ అయిపోయింది కాబట్టి, దాదాపు అన్ని టెండర్లను పిలవడం జరిగింది. ఈ కార్యక్రమం ఉధృతంగా ఈ సంవత్సరం నుండి చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ప్రపంచ బ్యాంకు క్లాజెస్ గురించి ఫరదర్‌గా చెప్పవలసిన అవసరం లేదు. డిఫాల్టు ఆఫ్ ఎంప్లాయర్— ప్రభుత్వము 15 రోజులలో గనుక కంట్రాక్టరుకు బిల్లు పేమెంట్ చేయకపోతే, కంట్రాక్టరు 15 రోజులు నోటీసు యిచ్చి, తాను చేసిన డిపాజిట్‌గాని విత్‌డ్రాచేసే క్లాజు వారు పెట్టారు. దాన్ని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. అదేవిధంగా ప్రయిస్ వేరియేషన్ క్లాజ్ అనిచెప్పి, ఇపుడు ఎస్కలేషన్ 75 శాతం వుంటే, దాన్ని 85 శాతం చేయాలని వారు అడిగారు. దానిమీద సంవత్సరంపాటు కరెస్పాండెన్స్ జరిగింది. ఆఖరికి 75 శాతంకు ఒప్పుకున్నారు. అదేవిధంగా పేమెంట్ ఆఫ్ మొబిలైజేషన్ ఆఫ్ ఎడ్వాన్సు టు కంట్రాక్టర్ అని దానిలో 15 శాతం వడ్డీ మనం చార్జి చేస్తూ వుంటే, ఇంటరెస్టు ఫ్రీగా చేయాలని బ్యాంకు వారు అడిగారు. దానిపైన కరెస్పాండెన్స్ జరిగి ఆఖరికి 14 శాతం వడ్డీ వారిచేత ఒప్పించడం జరిగింది. ఎస్.ఆర్.బి.సి వారు పన్నులు 1981-82 లో కేవలం రు. 107 లక్షలు, 1982-83 లో రు. 157 లక్షలు ఖర్చు అంటే మొత్తం రు. 505 కోట్లు 1977 నుండి మెయిన్ కెనాల్ నుండి ఖర్చు చేస్తే, మేము వచ్చిన తరువాత 1983 నుండి దాదాపు 20 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. మెయిన్ కెనాల్ కలుపుకుంటే రు. 63 కోట్లు ఈ ప్రాజెక్టుపైన ఖర్చు చేశాము.

పెండింగు ప్రాజెక్టుల గురించి ప్రస్తావించారు. ఒక విధమైన విమర్శలు — ఈ ప్రభుత్వములో వున్న సభ్యులు గాని, ప్రభుత్వ ప్రతినిధులు గాని, ఇది సాకు పెట్టుకొని, పెండింగు ప్రాజెక్టుల గురించి మేము పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎందుకు పెండింగు ప్రాజెక్టుల గురించి సభ్యులు ప్రస్తావిస్తున్నారంటే, రాష్ట్రములో వున్న పరిమితమైన తనకున్న వనరులతో ఇన్ని ప్రాజెక్టులను చేపట్టాలంటే అది

సాధ్యమయ్యే పని కాదు. సకాలంలో పూర్తి చేయలేము. పెండింగు ప్రాజెక్టు గురించి పదేపదే చెబుతున్నారంటే, ఒకవేళ ప్రభుత్వము యొక్క క్లియరెన్స్ వున్నటువంటి ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకుకు పోవచ్చు, లేక ప్రాజెక్టు ఋణాన్ని వసూలు చేయవచ్చు, లేక ఇంకా ఏ ఎయిడుకైనా దీన్ని ముందు పెట్టవచ్చు కాబట్టి ప్రాజెక్టు క్లియరెన్స్ కావాలనే సభ్యులు అందరూ సూచనలు చేస్తున్నారు. అందులో తప్పులేదు. కాని కేంద్రములు, పెండింగులో ప్రాజెక్టుల గురించి సీరియస్‌నెస్ చూపలేదు. ఈ రోజు అనేకంగా అడ్డంకులు పెడుతున్నారు. పెండింగు క్లియరెన్స్ ముఖ్యంగా క్లియరెన్స్ ఫ్రమ్ ఎన్విరాన్‌మెంటల్ యాంగిల్, ఫారెస్టు క్లియరెన్స్, రిహాబిలిటేషన్ ప్రోగ్రాం. అదేవిధంగా క్యాచ్‌మెంట్ ఏరియా ట్రీట్‌మెంట్, అలాగే కమాండ్ ఏరియా డెవలెప్‌మెంట్ ఇవన్ని కూడా పూర్తిచేస్తేనేతప్ప క్లియర్లన్స్ యివ్వడంలేదని కేంద్ర ప్రభుత్వము. సి.డబ్ల్యు.సి వారు చెబుతున్నారు. క్లియరెన్స్ ఫ్రమ్ ఎన్విరాన్‌మెంటల్ యాంగిల్ అంటే ఈరోజు వారు చెబుతున్నారు-ఏమంటే ల్యాండ్ టు ల్యాండ్ యివ్వాలని లేకపోతే ఎవరయితే ఎక్కడ ప్రకృతి సిద్ధంగా వున్న మిగతా కార్యక్రమాలను ఒక ప్రోగ్రాం ప్రకారం చేయాలని చెబుతున్నారు దానికి మా అభ్యంతరం ఏమీలేదు. రు. 25 వేలు కాంపెన్సేషన్ ఎవరికయితే వస్తుందో అంటే ఒక ఇల్లు కాలిపోతే లేక పొలం పోతే అటువంటివారు వుంటే తప్పనిసరిగా రిహాబిలిటేషన్ ప్రోగ్రాం చేస్తామని ఈ ప్రభుత్వము వ్రాయడం జరిగింది. రిహాబిలిటేషన్ ప్రోగ్రాం అంటే వారికి క్యాంపు పెట్టినారు నడపాలంటే ఇంతవరకు ప్రాక్టిస్ లేకపోయినా ఇకమీదట అటువంటి వారంటే సెపరేట్‌గా కాలనీస్ పెట్టి, స్కూళ్లు పెట్టి, రోడ్సు గాని, ఎలెక్ట్రిసిటీ సదుపాయాలు గాని అన్నీ చేస్తామని వ్రాయడం జరిగింది.

క్యాచ్‌మెంట్ ఏరియా ట్రీట్‌మెంట్ ఏ స్టేటులో ఎక్కడా కూడా ఇంప్లిమెంటు కాలేదు. ఉదాహరణకు - జూరాల ప్రాజెక్టు చూస్తే దీనికున్న క్యాచ్‌మెంట్ ఏరియా అంతా కర్ణాటకలో వుంది. దాని యొక్క డెవలప్‌మెంట్ అప్పుడు ఆ ప్రభుత్వము వాళ్లు చేయాలి. అది సాధ్యముకాదు. ఒక ప్రభుత్వములో బెనిఫిట్ పొందే రైతుల కోసం, యింకో ప్రభుత్వము ఖర్చు చేయాలనే విధానాన్ని మనం ఎక్కడా చూడలేదు. కాబట్టి ఇది ఇంప్రాక్టికబుల్ అని సి డబ్ల్యు సి.కి వ్రాయడం జరిగింది.

పా॥ 4-30 అదే విధంగా కమాండు ఏరియా డెవలప్‌మెంటు అన్నారు. ఇంకా ప్రాజెక్టు రాలేదు. ప్రాజెక్టు రాకముందే ఈ కమాండు ఏరియా డెవలప్‌మెంటు ఏ విధంగా ఉందో ఏక్షన్ ప్లాన్ చేయమని చెబితే సరే దానికి కూడా తల ఒగ్గి, వారు ఏమి

1988_89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

చెప్పినా ఏమీమో కావాలన్నా కూడా ఈ రోజు పంపడానికి సిద్ధముగా ఉంది ఈ ప్రభుత్వం అని తెలియజేస్తూ మరి ఎందుకు వారికి సీరియస్‌నెస్ లేదు అని అన్నాను అంటే మరి ఈ రోజు నేను ఎస్.ఎల్.బి.సి. కోసము మరి మాకు టన్నెల్ సర్వే కార్యక్రమానికి జర్మనీ పార్టీతో కొలాబరేషన్ కావాలి. మాకు కేవలం 41 లక్షలు విడుదల చేయండి. శాన్‌క్షన్ చేయండి అని చెప్పి అడిగితే మాకు ఇవ్వలేదు సరి కదా అదే నెలలోనే హిమాచల ప్రదేశ్‌లో ఉన్నటువంటి మొనారి ప్రాజెక్టుకి వారు 81 లక్షలు శాన్‌క్షన్ చేయడం జరిగిందికూడా అవి మనవిచేస్తున్నాము. అదే విధంగా తెలుగు గంగకి ఈ రోజు క్లియరెన్స్ ఎందుకు ఇవ్వడంలేదు. మీరే సెవన్తు ప్లానులో ఫుడ్ టార్గెట్‌లో చూపించినారు కదా, తెలుగు గంగను గురించి ప్లానింగు కమిషన్‌లోనే మీరుచూపించిన దానికి ఎందుకు మీరు క్లియరెన్సు ఇవ్వడం లేదు అని అడిగితే మరి ఇటువంటి క్వరీస్ అన్నికూడా వేస్తూ ఉన్నారు. అదే విధంగా జూరాలను మేము అడుగుతూ ఉన్నాము. అది ఎప్పుడో ప్రారంభించిన టువంటి దానికి, ఫారెస్టు అబ్జక్షన్ లేదు, టెక్నికల్ అబ్జక్షన్ లేదు, ఇంటర్ స్టేట్ డిస్‌ప్యూట్స్‌లేవు. ఇవిఏమీలేవు కాబట్టి దీనికికూడా ఎందుకు విత్ హెల్డు చేశారు? దానికి సరిఅయిన సమాధానం రావడంలేదు, కేవలం క్వరీస్‌మాత్రమే ప్రతిసారి వేస్తూ పోతున్నారు అనికూడా తెలియజేస్తున్నాను. కానిమనసు ఉంటే మార్గం ఉంటుంది అనేది ఇప్పుడు వారే రుజువు చేస్తున్నారు. ఎందుకంటే ఈ రోజు సర్దార్ సరోవర్ ప్రాజెక్టు గాని, ఇంకో ప్రాజెక్టుగాని ఎమరన్సీ క్యాబినేట్ మీటింగులు పెట్టుకుని ఎన్నో లక్షల ఎకరాలు ఈ రోజు భూమి అక్కడ మునిగిపోతూ ఉన్నా ఎన్నో గ్రామాలు మునిగిపోతూ ఉన్నా వాటికి క్లియరెన్సు ఇస్తూ ఉన్నారు గాని ఇక్కడ కేవలం 200 ఎకరాలు ఈ రోజు కన్‌కరెంటు లిస్టులో పెట్టుకుని మీరు ఫారెస్టుని 200 ఎకరాలు మాత్రం మాకు క్లియరెన్సు ఇవ్వండి తెలుగుగంగలో 1990కి అంతా పార్షియల్‌గా వెనుకబడినటువంటి రాయలసీమకి నీళ్ళు ఇచ్చేటటువంటి శక్తి మాకు ఉంది అని తెలిపితే దానికి కూడా అడ్డంకులు పెడుతున్నారని తమ ద్వారా తెలియజేస్తున్నాను. నేను తమ ద్వారా ఈ సభ్యులకు ఇంకొకటి మనవి చేస్తున్నాను. నేను చాల సంతోష పడుతున్నాను. దాదాపు 45 ప్రాజెక్టులు మీడియమ్, మేజర్, లిఫ్టు ఇరిగేషన్ అన్నీకూడా ఉన్నాయి ఇన్‌వెస్టిగేషన్ అయి మా దగ్గర సిద్ధముగా ఉన్నాయి గాని ఎప్పుడైతే బ్రేక్ త్రూ అనేది, ఈ క్లియరెన్స్ అనేవి ఒకసారి గవర్నమెంటాఫ్ ఇండియానుంచి కొన్ని ప్రాజెక్టులకు అయినా వస్తే ఈ ప్రాజెక్టులు అయినా పూర్తి చేయడానికి మాకు అవకాశం ఉంటుంది అనే ఉద్దేశంతోనే ఈ పెండింగు క్లియరెన్సులు గురించి సభ్యులు పదే పదే దృష్టికి తీసుకు వస్తున్నాము అని చెప్పి తమ ద్వారా మనవి చేస్తున్నాను. వంశధార స్టేజి 2, ఇచ్చంపల్లి

గురించి చాలమంది సభ్యులు చెప్పారు. అధ్యక్షా, వంశధార స్టేజి 2 ను గురించి దివాకర రెడ్డిగారు చెబుతూ కేవలం 106 ఎకరాల సబ్‌మెర్షన్ కోసం ఒకగోడ కట్టమంటే ఈ ప్రభుత్వం అంగీకరించడంలేదు అని చెప్పి వారు చెప్పడం జరిగింది. కాని అది వాస్తవం కాదు. ఈ 162 ఎకరాలకు సబ్‌మెర్షన్‌కి మార్కెట్ రేటు ఎంత అడుగుతారో అది ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉందని 5 సంవత్సరాల క్రితం ఒక ఎగ్రిమెంటు జరిగింది, అదిగాక రీసెంటుగా 1987 జనవరిలో కూడా మళ్లీ ప్రభుత్వము చీఫ్ మినిష్టరు ద్వారా ఎగ్రిమెంటు కూడా ఒరిస్సా చీఫ్ మినిష్టరుతో ఎంటర్ అవడం జరిగిందని తెలియజేస్తూ, ఇప్పుడు పొజిషన్ ఏమిటంటే టెక్నికల్ ఆఫీసర్స్ ఏప్రిల్‌లో కలిశారు. అది ఒరిస్సా గవర్నమెంటు ఎప్పుడు ఆమోదం తెలిపితే ఈ కార్యక్రమాన్ని అప్పుడే చేయడానికి సిద్ధముగా ఉన్నాము అని తెలియజేస్తూ, ఇచ్చంపల్లి తెలంగాణా ఏరియాలో చాల ప్రాముఖ్యము గల ప్రాజెక్టు అధ్యక్షా, ఈ గవర్నమెంటుకి చాల ఇంటరెస్టుఉంది, ఆ ప్రాజెక్టుని తీసుకు రావాలని చెప్పి అందుకోసం మా ప్రభుత్వం అనేకసార్లు ఎన్నో ఉత్తరాలు వ్రాయడం జరిగింది. మహారాష్ట్ర చీఫ్ మినిష్టరుకి అదే విధంగా మధ్యప్రదేశ్ చీఫ్ మినిష్టరుకి కాని అక్కడ నుంచి ఏ విధమైనటువంటి ఎన్‌కరేజ్‌మెంటు మీటింగులు పెట్టుకోడానికి రాలేదు, కనీసం రిప్లయిస్ కూడా రాలేదు గాని మేము ఏమి చెప్పాము, అంటే మేము జాయింట్ కంట్రోలు బోర్డు ఫారమ్ చేస్తాము, దానికైనా ఒప్పుకోండి అని చెబితే ఆఫ్టర్ ప్రొలాంగుడు కరెస్పాండెన్సు అధ్యక్షా, వారు ఒక టాస్కు ఫోర్సు సి. ఇ. లు ముగ్గురు స్టేటు సి.ఇ.లతో పెడితే బాగుంటుందని సజేషన్ ఇచ్చారు, దానిని మేము వెంటనే ఒప్పుకోవడం జరిగింది గాని ఇది నిజంగా ఇచ్చంపల్లి ప్రాజెక్టు వస్తె ఒక తెలగాణాకే కాదు ఈ రోజు రాయలసీమకి కూడా చాల అభివృద్ధి సాధించగల ప్రాజెక్టు ఇది. ఎందుకంటే అక్కడనుంచి గోదావరి నీరు కూడా తీసుకు వెళ్లి, శ్రీశైలములోకి కూడా తీసుకు వెళ్లడానికి, అవకాశం ఏర్పడుతుంది ఇది ఎప్పటికైనా భవిష్యత్తులో అయినాసరే ఇంతమంచి ప్రాజెక్టుని వదులుకోకూడదు ఈ ప్రభుత్వము అని కూడా నేను మనవి చేస్తున్నాను. ఈ ఇన్వెస్టిగేషన్ కార్యక్రమంలో అనేక మంది సభ్యులు అడిగినటువంటి ప్రాజెక్టులు అన్ని కూడా సమాచారం నా దగ్గర ఉంది. వాళ్లు సప్లిమెంటరీస్ అడిగితే తప్పనిసరిగా చెప్పగలను. మరి అనేక విధాలుగా కమాండు ఏరియా అథారిటీని వాటర్ యొక్క బెటర్ మేనేజిమెంటు కోసం తరువాత అక్కడ ఉన్నటువంటి కమాండు ఏరియా డెవలప్‌మెంటు కోసం కూడా ఒక ఇంజనీరింగు చీఫ్ లెవెలులో ఒక అధికారిని నియమించడం జరిగింది. వారు కూడా ఈ ప్రత్యేకమైన ప్రోగ్రాము చేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఈరోజు అమెరికన్ ఎయిడ్‌తో అనేక ట్రయినింగు ప్రోగ్రా

ములు రైతులకు గౌరవనీయ శాసనసభ్యులతో పాటే వారికి లెక్చర్సు ఇచ్చే అవకాశం మీటింగులు కూడా ఏర్పాటు చేశాము. కొన్ని ప్రాజెక్టులలో టర్న్ సిస్టం వారా బంది అటువంటి వన్ని పెట్టి విజయవంతంగా నిర్వహించడం కూడ జరిగిందని తెలియజేస్తూ మరి టెండరు కమిషనరేట్ అనే దానిని 1987 సెప్టెంబరులో పెట్టాము. దాదాపు ఇప్పటికే అది రు. 88 కోట్లు విలువ గల టెండర్లను పాస్ చేయడం జరిగింది మరి 180 నంబర్సు గల ఈ టెండర్సు కార్యక్రమం కూడా అతి త్వరలో ఏమాత్రం కూడా మళ్లీ ఫరదర్ క్లెయిమ్స్ లేకుండా ఈ టెండరు కమిషనరేట్ పెట్టటం జరిగింది. దీని ముఖ్యోద్దేశం అక్కడ ఉన్నటు వంటి కంట్రాక్టర్సు రింగ్సుగా ఏర్పడకుండా ఆ రింగులను తొలగించడమే అని తెలియజేస్తున్నాను. మరి అనేక విధాలుగా ఈ మీడియమ్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయి అని ఈ సంవత్సరం 16 మీడియమ్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులు 5వ పంచవర్ష ప్రణాళికలో మొదలు పెట్టినటువంటి కంప్లీటు చేస్తూ ఉన్నాము ఇంకాక 16 ప్రాజెక్టులు వచ్చే సంవత్సరానికి కంప్లీటు చేయాలని చెప్పి ప్రోగ్రాములో ఉన్నాయి ఇప్పుని సరిగా అవికూడా కంప్లీటు చేస్తామని తెలియజేస్తూ మరినేను ఎంత చెప్పినా కూడా సభ్యులు ప్రశ్నలు అడుగుతారు కాబట్టి వారిని ప్రశ్నలు అడగమని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :- శాశ్వత పరిష్కారానికి నేను కొన్ని సూచనలు చేశాను. మనకు ఉన్న భారీ తరహా, మధ్య తరహా చిన్న తరహా నీటివనరులు అనీ కూడా ఎన్ని మనం ఉపయోగించుకోవడానికి వీలు ఉంటుంది? అట్లాగే కరెంటు విషయంలో కూడా ఎన్నిరకాలుగా మనం ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందో అంచనా కట్టడానికి మీరు నిపుణులతో ఏక కమిటీని వేయండి అని అన్నాను. దీనిని ఒక సంవత్సరంకాలం లోపల చేస్తారా? రెండవది ఇంకొక్క కమిటీని వేయమన్నాను. మనకు కావలసిన డబ్బు ఏదైతే ఉందో అది ధనికులమీద పన్ను వేసి వసూలు చేయడానికి వీలుగా వనరులుఅన్నీ చూసి సలహాలు ఇవ్వడానికి కావాలి. వీటి విషయంలో మీ వైఖరి ఎలా ఉంది కాస్త చెప్పండి?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- మొదటి సూచన. అల్ రెడీ 45 ప్రాజెక్టులు ఇన్వెస్టిగేషన్ చేయబడి రెడీగాఉన్నాయి. ఏర్పాట్లలో ఏమైనా అంటే కరెంటు ఖర్చు అవి ఎలక్ట్రిసిటీ బోర్డుతో కోఆర్డినేషన్తో చేయిస్తాము. రెండవది, ప్రకృతి వైపరీత్య పన్ను అని చెప్పి చాల సంవత్సరాలనుంచి ఓంకార్గారు చెబుతూ ఉన్నారు. పన్ను వేయాలి అనే కార్యక్రమం ప్రభుత్వానికి అయినా అంత సులభమైన పని కాదు. ప్రకృతి వైపరీత్య పన్ను అన్నపుడు వరదలలోను వాటి లోను చిక్కుకున్నప్పుడు సహాయం చేయికపోగా పన్ను వేస్తున్నారు అనే అపవాదువస్తుంది.

1988–89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

పసుపుపోయినా కుంకుమపోయినా పన్ను వేశాము అనే అపవాదు మామీద వస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్ :- ధనికులమీద పన్ను వేయమన్నాను గాని పసుపు పైన జీలకర్ర పైన వేయమనికాదు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- ప్రకృతి వైపరీత్యపు పన్ను కదా.

గం॥ 4-30 శ్రీ ఎం ఓంకార్:- ప్రకృతి విపత్తుపన్ను అన్నది వరద బాధితుల సహాయం కోసం కాదు. మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు మన రాష్ట్రంలో ఎన్ని ఉన్నవి అనేది అంచనా వేసి వాటిని కనీసం 30 సంవత్సరాలలో అయినా పూర్తిచేయాలంటే సంవత్సరానికి 1000 కోట్లు రూపాయలు వసూలు చేయడానికి ప్లాను చేయాలి. ఆ పన్నును 5 లక్షల ఆస్తుల పైబడినవారిదగ్గర కలెక్టు చేసే విధంగా ప్లాను వేసి దానికొరకు సలహాలు యివ్వడం కోసం, నీటి పారుదల ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయి అనేది అంచనా వేయడం కోసం ఒక కమిటీని వేయాలి ప్రాజెక్టుల విషయంలో టెక్నికల్ కమిటీని ఇదివరకు వేసామని మంత్రిగారు అంటున్నారు. కాని అది సమగ్రమైనది కాదు. దీనిని ఆషామాషిగా తీసివేయకుండా దీనిమీద ఒక ఆలోచన చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:- తప్పని సరిగా ఆలోచన చేస్తాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- జూరాల ప్రాజెక్టు క్రింద దాదాపు 300 మెగా వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పాదన ఉన్న విషయం వాస్తవమేనా? అటువంటపుడు మేజర్, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రులకు సంబంధించిన జాయింటు ప్రశ్న యిది. మేజర్ ఇరిగేషన్ మినిష్టరుగారు సంబంధిత అధికారులతో కొన్ని చర్యలు తీసుకోవాలి. ఇంటర్ స్టేటు ఎగ్రిమెంటుక్రింద, బచావత్ ఎగ్రిమెంటుక్రింద పవర్ జనరేషన్ జరిగినపుడు సగం పవర్ కర్నాటకకు వెడుతుందికాబట్టి సగంఖర్చుకూడా వారు భరించాలని ట్రిబ్యునల్ ఎవార్డు ఉంది. దానివిషయంలో మంత్రిగారు ఏమిచర్యలు తీసుకొంటున్నారు. ఈ 300 మెగావాట్సు పవర్ ఉత్పత్తిఅయ్యే ప్రాజెక్టు విషయం ఎందుకు ఇంపార్టెన్సు చూపెట్టడంలేదు రెండవది ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు విషయంలో ఒక్క పయాపైసా కూడా బడ్జెటులో చూపలేదు ఇకముందు ఏమి పద్ధతిలో ఆర్.డి.ఎస్. క్రింద చేస్తారో తెలియడంలేదు. ఇల్లాంటి పరిస్థితినే కంటిన్యూ చేస్తే ఇరిగేషన్ మాప్‌లో ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు ఉందనేది మరిచిపోయే అవకాశం ఉంది. కాబట్టి మంత్రిగారు ఆర్.డి.ఎస్. గురించి ఏమి చెబుతారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- జూరాలలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కోసం

మేము ముందుగా హెడ్ వర్క్స్ పనిచేస్తున్నాము. ఆ హెడ్ వర్క్స్ పూర్తిచేసి అగ్రిమెంటు ప్రకారం పని పూర్తిచేస్తాము. ఇక ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు విషయంలో యీ ఆర్థిక సంవత్సరానికి 1½ కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది. మొత్తం దీనికోసం సెంట్రల్ వాటర్ మేనేజిమెంటు బోర్డునుంచి 5కోట్ల రూపాయలు శాంక్షను అయింది. అందులో యీ సంవత్సరానికి 1½ కోట్లు పెట్టడం జరిగింది.

శ్రీ సి నర్సిరెడ్డి :- ఈ ఆర్.డి ఎస్ క్రింద ఒరిజనల్‌గా 80,000 ఎకరాలకు నీరు అందించాలి. దానికి గాను 50,000 ఎకరాలకు మాత్రమే నీరు అందిస్తున్నారు. తక్కిన 30,000 ఎకరాలకు నీరు అందించడానికి ఏమైనా ప్రయత్నం ఉందా? రెండవది మక్తల్ తాలూకాలో భీమా ప్రాజెక్టు విషయంలో మొత్తం సర్వే చేసి దానిక్రింద సంగంబండ రిజర్వాయరు కూడా ఏర్పాటు చేయడానికి సర్వే చేసి ఎస్టిమేట్ కాస్టు 92 కోట్ల రూపాయలకు వేసి దానిక్రింద 24,000 ఎకరాలకు నీరు పారించడానికి వేసినది ప్రభుత్వానికి పంపడం జరిగింది. అది ప్రభుత్వం దగ్గర శాంక్షన్‌కు పెండింగులో ఉంది. అసలు యీ భీమా ప్రాజెక్టు పని చేస్తారా? లేదా మంత్రిగారు పత్రికలలో సంగంబండ ప్రాజెక్టు కడతామని ప్రకటన చేసారు. కాని యిపుడు మంత్రిగారి సమాధానంలో ఏమీ చెప్పలేదు.

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :- గతములో చేసిన ప్రకటన ఆధారంగానే సంగంబండ విషయంలో సర్వే పూర్తి చేసాము. దానికి ప్రిలిమినరి ఎస్టిమేటు వేసినపుడు 50 కోట్ల రూపాయల చిల్లర అవుతుందనుకున్నాము. కాని ధరలు పెరగడం వల్ల అది 90 కోట్లరూపాయిలు అయింది. అది గవర్నమెంటు వద్ద ఉంది. నిధులు చూసుకొని ఆ ప్రాజెక్టును మొదలు పెడతాము. ఇక ఆర్.డి.ఎస్ ప్రాజెక్టు క్రింద 30,000 ఎకరాలకు నీరు అందించడం విషయం అడిగారు. దానిని జూరాల ప్రాజెక్టుతో కలిపి నేషనల్ వాటర్ మేనేజిమెంటునుంచి వచ్చే నిధులతో పూర్తి చేయాలని చూస్తున్నాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :- భీమా ప్రాజెక్టు అంతర్భాగమైన సంగంబండ ప్రాజెక్టు ప్రాంతం చాలా వెనుక బడిన ప్రాంతం, ఇరిగేషన్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయడంలో చాలా అన్యాయం జరిగిన ప్రాంతమది. కాబట్టి దానికి డబ్బు కేటాయించడంలో ప్రయారటి యివ్వాలి. మంత్రిగారు యీ భీమా ప్రాజెక్టు క్రింద ఉన్న సంగంబండ రిజర్వాయరుకు సర్వే చేయించామని అన్నారు. అది మంజూరు దశలో ఉంది. ముఖ్యమంత్రిగారు కూడా ఎన్నికల సమయంలో యీ భీమా ప్రాజెక్టును కట్టడానికి వాగ్దానం చేసారు. కాబట్టి ఆ కార్యక్రమం ఎపుడు చేబడతారని మంత్రిగారిని మరల అడుగుతున్నాను.

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ కే. ఇ. కృష్ణమూర్తి :- 90 కోట్ల రూపాయల ప్రాజెక్టు చేపట్టాలంటే ఒక మంత్రి హామీ యిస్తే జరగదు. కాబినెట్‌లో పెట్టాలి. అది అవసరమైన ప్రాజెక్టు అనేది వాస్తవం. అది చాలా వెనుకబడిన ప్రాంతం. కాబట్టి వీలైనంత త్వరలో దీనిని మొదలు పెట్టడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- జూరాల ప్రాజెక్టుకు ఎంత ఆయకట్టు ఉంది. ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు ఎంత ఆయకట్టు ఉంది. ఇపుడు నరిసిరెడ్డిగారికి సమాధానం చెబుతూ యీ జూరాల ప్రాజెక్టుకు ఆర్.డి ఎస్ కలుపుతామంటున్నారు. అది సరైన పద్ధతి కాదు. జూరాల ప్రాజెక్టునుఆర్.డి.ఎస్. ప్రాజెక్టుకు కలపడం మంచిదికాదు. ట్రిబ్యునల్ ఇంటరెస్టుకు గాను ఆ విధంగా మంత్రిగారు జవాబు చెప్పడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- నేషనల్ వాటర్ మేనేజిమెంటు ద్వారా యీ ప్రాజెక్టు క్రింద శాంక్షను జరిగింది. ఫస్టు ప్రయారిటీ ఆర్.డి.ఎస్. కు యిచ్చి ప్రతి సంవత్సరం కూడా ఫస్టు అండ్ సెకండ్ క్రాపులకు నీరు యిస్తున్నాము. ఇపుడు 5 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే యీ ఆర్.డి.ఎస్ ప్రాజెక్టు క్రింద 30,000 ఎకరాలు సాగులోనికి తీసుకురావచ్చనే అభిప్రాయం ఉంది. కాబట్టి తప్పని సరిగా యీ ఆర్.డి.ఎస్. ప్రాజెక్టు పనులను వీలైనంత త్వరలో చేపట్టి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు :- నాగార్జునసాగర్ ఎడమ కాల్వ క్రింద చెపుటూరు మేజరుకు కాలవ అటూ, యిటూ త్రవ్వితే 14,000 హెక్టార్ల భూమి సాగులోకి వస్తుంది నాగార్జునసాగర్ ఎడమ కాల్వ క్రింద ఉన్న జిల్లా ఎం ఎల్.ఏ లను మంత్రిగారు సమావేశము చేసి ఆ చెపుటూరు మేజరు స్కీము క్లియరెన్సు తీసుకోవడం కోసం కేంద్రప్రభుత్వానికి పంపుతున్నపుడు భూమికి బదులు భూమిని చూపిస్తామని అన్నారు. దాని విషయంలో సెంట్రల్ గవర్నమెంటువారితో నెగోషియేషన్స్ చేస్తున్నామని అంటున్నారు. ఇటీవల పత్రికలలో భూమికి గాను నగదు అడిగినట్లు ప్రకటన వచ్చింది. దాని విషయంలో మంత్రిగారు ఏమి చేస్తున్నారు? అక్కడ కాలువలు త్రవ్వడానికి చర్యలు తీసుకుంటున్నారా?

సా॥ 4-40 రెండవ ప్రశ్న ఖమ్మం జిల్లాలో, కృష్ణా జిల్లాలో ఎడమ కాలువక్రింద కొన్ని సప్లిమెంటేషన్ స్కీమ్స్, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఇదివరకే మంజూరు అయినాయి. సప్లిమెంటేషన్ స్కీమ్స్ విషయంలో యం.ఎల్.ఏ.లను ప్రతిపాదనలు అడిగారు వాటిని సర్వేచేయించి ఈ సంవత్సరం చేపడతారా? ఈ సంవత్సరం సప్లిమెంటేషన్

స్కీమ్స్‌కు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు నిధులు ఏమైనా కేటాయించారా? ఈ సంవత్సరం చేపడతారా? ఇక మూడవ విషయం ఏమిటంటే ప్రాజెక్టులకు మెయింటెనెన్స్ కోసం ఏ రకమైన కేటాయింపులు లేవు. ఎకరాకు 20 రూపాయలు ఇస్తున్నారు, ఈ 20 రూపాయలలో ఉద్యోగుల జీతభత్యాలుపోను ఎకరాకు ఒక్కింటికి రూపాయిన్నర మాత్రం మిగులుతోంది. నాగార్జునసాగర్‌లాంటి ప్రాజెక్టులకు కనీసం ఎకరాకు 40 రూపాయలైనా మెయింటెనెన్స్ గ్రాంట్ లేకపోతే ఇబ్బంది అందువల్ల ఉద్యోగుల జీత భత్యాలతో నిమిత్తంలేకుండా ఎకరాకు అదనంగా 5 రూపాయలు మెయింటెనెన్స్‌కు కేటాయించాలని గత ఎన్నో సంవత్సరాలుగా ఆందోళన జరుగుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం ఏమిచర్య తీసుకొన్నది? ఆ రకంగా కేటాయించబోతున్నారా లేదా? ఈ మూడు ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి : చౌటూరు సప్లిమెంటరీ కెనాల్‌గురించి వారు అడిగారు. ఫారెస్టు ల్యాండ్ వుండడంవల్ల కాస్త అబ్జక్షన్ ఉంది. ఎం.ఎల్.ఏ. లతో, ఫారెస్టు అఫిషియల్స్‌తో, ఇరిగేషన్ డిపార్టుమెంట్ అఫిషియల్స్‌తో మీటింగ్ పెట్టడం జరిగింది. ఆ మీటింగ్‌కు ఫారెస్టు మినిస్టరుగారు కూడా వచ్చారు. అక్కడ కేవలం కొద్ది భాగంలో మాత్రమే ఫారెస్టులాండ్ ఉంది. దానికి ఆల్టర్నేటివ్‌గా కొంత ల్యాండ్ ఇస్తున్నాం కాబట్టి దీనిని క్లియర్‌చేయవలసిందిగా ఫారెస్టు డిపార్ట్ మెంట్‌వారికి చెప్పడం జరిగింది. అందుకు సెంట్రల్ పర్మిషన్ కావాలన్నారు. ఈ విషయమై చర్చించేందుకు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టును ఢిల్లీకి పంపించడం జరిగింది. అక్కడవారు రెండుసార్లు చర్చలు జరిపారు. చర్చల ఫలితాలు ఇంకా బయటకు రాలేదు కాని క్లియరెన్స్ వచ్చే అవకాశం వుందని మనవిచేస్తున్నాను. ఇక సప్లిమెంటేషన్ స్కీమ్సుగురించి అడిగారు. అవి ఇంకా పరిశోధన దశలో వున్నాయి, తప్పనిసరిగా చేపట్టబడతాయి. ఇక మెయింటెనెన్స్ గ్రాంటు ఎకరాకు 5 రూపాయలు పెంచాలంటున్నారు. ఇది పాలసీ మేటర్ కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా పరిశీలిస్తుంది.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, చాలామంది తమతమ ప్రాంతాల సమస్యలగురించి మంత్రిగారిని అడిగారు. మా ప్రాంత సమస్య ఇప్పుడు తీరేది కాదు కాని ఒక విషయంమాత్రం అడుగుతున్నాను. రాష్ట్రంలో ఏఏ స్కీమ్స్ కావాలని అడిగారో చాలా మటుకు వాటిని మంజూరుచేస్తామని మంత్రిగారు హామీ ఇస్తున్నారు. కాని ఈ సంవత్సరం ఇరిగేషన్‌కు బడ్జెట్ ఎలొకేషన్ చూస్తే అందులో దాదాపుగా 347 కోట్లు నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ క్రింద, అంటే జీతభత్యాలకు

మెయింటెనెన్స్ మొదలైన వాటికి పోతుంది. అలాంటప్పుడు మిగిలిన డబ్బుతో ఏ ప్రాజెక్టు అభివృద్ధి చెందుతుందో మంత్రిగారు వివరిస్తె బాగుంటుంది. ఇక రెండవ విషయం ఏమిటంటే రాష్ట్రంలో రిటైర్ అయిన ఛీఫ్ ఇంజనీర్సును స్పెషల్ ఆఫీసర్స్‌గా నియమిస్తున్నారు. ఇప్పుడు పనిచేస్తున్న ఇంజనీర్లను ఛీఫ్ ఇంజనీర్సుగా ప్రమోట్ చేయడానికి వారికి తగిన అర్హతలేదా? రిటైర్ అయినవారిని ఎంతమందిని స్పెషల్ ఆఫీసర్సుగా వేసుకున్నారు? వారు ఎవరు? ఇక మరొక విషయం ఏమిటంటే సుంకేసుల బరాజ్ నిర్మాణానికి కోటి రూపాయలు ఇస్తామంటే మంత్రిగారు వద్దన్నారు, వచ్చే సంవత్సరం తీసుకొందామన్నారు. డబ్బుఇస్తానంటే మంత్రిగారు ఎందుకు వద్దన్నారు అని ఆ ప్రాంతం ప్రజలు అనుకొంటున్నారు. కాబట్టి ఇప్పటికైనా ఈ బడ్జెట్‌లో కోటి రూపాయలు ఎలొకేట్ చేయించుకొంటారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, నాన్‌ప్లాన్‌లో రు. 347 కోట్లదాకా వుంది, ప్లాన్‌లో రు. 351 కోట్లదాకా ఉంది. మొత్తం రు. 898 కోట్లకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ప్రాజెక్టు వైజ్ ఎలొకేషన్స్‌కు సంబంధించిన వివరాలు డిమాండ్సులోనే క్లియర్‌గా ఉన్నాయి. ఈ సంవత్సరంలోనే ఏ ప్రాజెక్టును కూడా కంప్లీట్ చేసుకొనే స్థితిలో లేము, వివరాలు డిమాండ్స్ పుస్తకంలో వున్నాయి కాబట్టి నేను చెప్పనవసరంలేదు. పోతే రిటైరు అయిన ఛీఫ్ ఇంజనీర్లను ఎంతమందిని అపాయింట్‌చేశారని అడిగారు. శివరామకృష్ణయ్యగారిని అపాయింట్ చేశాం. ఇటీవలేరామకృష్ణరావుగారిని అపాయింట్ చేశాము. మోహన్‌రావుగారు, ప్రభాకరరావుగారు వీరికి రీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. ధవళేశ్వరంలో మదన్ గోపాల్ అనే సి.ఇ ఉన్నారు, టి. హనుమంతరావుగారు రిటైరు అయ్యాక మళ్ళీ అపాయింట్ చేయడం జరిగింది.

శ్రీ యం. బి. చౌహాన్ :- ఈ వేళ మన రాష్ట్రంలో గోదావరి, మరికొన్ని నదులు ఉప్పొంగి దిగువ ప్రాంతం కొట్టుకుపోతున్నది. కాని నా దేవరకొండ నియోజకవర్గంలో ఇంకా చెరువులు, గుంటలు నిండలేదు. అక్కడ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు 3 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరుచేసి 80 లక్షలు విడుదలచేస్తామన్నారు. వాటికి శంఖుస్థాపనకూడా చేశారు. రెండు, మూడు బడ్జెట్ సమావేశాలలో కూడా డబ్బు విడుదలకు కె. ఇ. కృష్ణమూర్తిగారు హామీ ఇచ్చారు. గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు నా నియోజకవర్గానికి వచ్చినప్పుడు స్పెషల్ జిల్లాపరిషత్ జనరల్‌బాడీ మీటింగు జరిగినప్పుడు డిండి ప్రాజెక్టుపై 3అడుగుల ఎత్తు షట్టర్సు పెడతామని వాగ్దానం చేశారు. కృష్ణమూర్తిగారు కూడా వాగ్దానం చేశారు.

అందుకై ఈ బడ్జెట్‌లో కేటాయింపు చేయనట్లయితే నేను ఈ మినిష్టరుగారి ఇంటి ముందుగానీ లేక డిండి ప్రాజెక్టు ముందుగానీ నిరాహారదీక్ష చేయవలసివస్తుంది. డిండి దిగువ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పెడతామని ఒక ప్రపోజల్‌కూడా అధికారుల దగ్గర ఉంది. ఆ ప్రాజెక్టుపైన 3 అడుగుల షట్టర్స్‌గురించి ముఖ్యమంత్రిగారినోట మూడుసార్లు వాగ్దానం వచ్చింది. దీని విషయం చెప్పండి

శ్రీ కే. ఇ. కృష్ణమూర్తి :- ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారని చెప్పారు. కాబట్టి వారు వచ్చిన వెంటనే వారితో సంప్రదించి వీలుంటే ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం, లేకపోతే వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో పెడతాము.

శ్రీ యం. బి. చౌహాన్ :- ముఖ్యమంత్రిగారు వాగ్దానంచేశారు. వెంబడి వచ్చిన అధికారులను అడగండి. నేను పేపర్ కటింగ్స్ తెచ్చి చూపిస్తాను. ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేయలేదని తేలితే నేను శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. వాగ్దానంచేసివుంటే మీరు ఏమిచేస్తారో చెప్పండి.

శ్రీ యం. బాలకృష్ణారావు (గన్నవరం) :- కృష్ణా జిల్లాలో నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కు సంబంధించి నూజివీడు డివిజన్ ప్రాంతంలో 50 వేల హెక్టార్లకు నీరు ఇవ్వడం జరుగుతోంది. దానిలో భాగంగా గన్నవరం డివిజన్‌లోని 8 వేల హెక్టార్లకు నూజివీడు మేజర్ నుంచికూడా ఇస్తామన్నారు, కాని ఈరోజువరకురాలేదు.
సా॥ 4-50 ఈరోజుకు కూడా అది పూర్తికాలేదు. అదే విధంగా నూజివీడు మేజర్ నుండి బ్రహ్మయ లింగంపల్లి లీడింగ్ ఛానల్‌ను రిన్నవేట్ చేస్తే, ఇప్పుడు సాగు అవుతున్న 8 వేల ఎకరాల ఆయకట్టే కాకుండా, అదనంగా ఐదు, ఆరువేల ఎకరాలభూమి సాగు కావటానికి అవకాశం వుంటుంది. కృష్ణా జిల్లాలో కాల్వల సిమెంట్ లైనింగ్‌కు ప్రపంచబ్యాంక్ సహాయంతో చేపడతామని చెప్పారు. ఎప్పటి నుండి కొనసాగిస్తారు? బ్రహ్మయ లింగపల్లి సప్లిమెంటరీ స్కీమును ఎప్పుడు చేపడతారు.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. రిపోర్టు అందగానే వెంటనే తగు చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి (నాగర్‌కర్నూలు) :- అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాలో డిండి ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. ఇందువల్ల మహబూబ్ నగర్ జిల్లాలోని ఒక్క ఎకరం నేలకు కూడా లాభం కలగడంలేదు, కొందరు సభ్యులు మూడు అడుగులు పెంచండని అడుగుతున్నారు. నల్గొండ జిల్లాకు నీరు యివ్వకుండా అన్యాయం చేయండని మేము అనడంలేదు. కాని, యిప్పుడు 3 అడుగులు పెంచితే

మాకు నీరు పారడానికి అవకాశం వుంటుందా? మాకు నీరు పారడానికి అవకాశం కల్పిస్తారా? మొలచింతలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌స్కీమ్ విషయంలో రెండు లక్షల ఎకరాలకు నీరు పారే అవకాశం వున్నట్లు, సర్వే చేశారు. అది ఎంతవరకు వచ్చింది? ఆ వర్క్ చేపట్టడానికి చర్య తీసుకుంటారా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- రిపోర్టు వచ్చిన వెంటనే తగు చర్య తీసుకుంటాము.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, సరిగా సమాధానం రాలేదు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: దిండి ప్రాజెక్టు షట్టర్స్‌ను 3 అడుగులు పెంచే విషయం సిడివోను అడిగాము. డిజైన్ ఎగ్జామిన్ చేసిన తరువాత తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఏ ప్రాంతానికి అన్యాయం జరుగకుండా వుండే విధంగా డిజైన్ తయారు చేస్తాము.

SRI D. SRIPADA RAO :— I have asked a very pertinent point about the lift irrigation scheme on Manair and he has not replied. I have also asked about Sriram Sagar Project works. The works that have to be completed by now were not completed. Let the Minister answer, Sir.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, శ్రీరాంసాగర్ వర్క్స్ గురించి గతవారంలోనే ఎం.ఎల్.ఎ. లతో మీటింగ్ జరిగినప్పుడు, ఇదే విషయం చెప్పారు. దాని గురించి ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ అల్ యాస్పెక్ట్స్ గురించి స్టడీచేసి, అందరూ చెప్పిన ఎలిగేషన్స్ గురించి ఎంక్వయిరీ కూడా చేయవలసిందిగా చెప్పాము. సప్లి మెంటరీ స్కీమ్స్ ఆల్టర్‌నేటివ్ స్కీమ్స్, శ్రీరాంసాగర్‌లో ఏర్పడుతున్న సిల్ట్ గురించి కూడా స్టడీ చేయవలసిందిగా కోరాము, ఇందులో మానేరు కూడా వస్తుంది. వెంటనే సర్వే కార్యక్రమం చేయించి, ఫిజిబిలిటీని బట్టి ప్రభుత్వం చేస్తుంది.

శ్రీ డి. చినమల్లయ్య :- అధ్యక్షా, లోయర్ మానేరు డ్యాంలో, నా నియోజక వర్గంలోని 5 గ్రామాలు మునిగి పోయినాయి. ముంపు వల్ల మునిగిపోయిన గ్రామాలలోని ప్రజలకు యింకా కాంపెన్‌జేషన్ పే చేయలేదు? గత సంవత్సరం అడిగితే, వచ్చే సంవత్సరం చూద్దామని మంత్రిగారు అన్నారు. ఈ సంవత్సరం నష్టపరిహారం యిచ్చే ఆలోచన చేస్తారా?

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, ల్యాండ్ ఎక్విజిషన్ కాంపెన్‌జేషన్ గురించి, ముంపు స్ట్రక్చర్స్ గురించి, ప్రభుత్వం కొన్ని ప్రయారిటీస్‌ను ఫిక్స్ చేసింది. ఆ ప్రయారిటీ ప్రకారం అందరికీచెల్లించడం జరుగుతుంది. ప్రయారిటీలో ఆ గ్రామాలు కూడా వుంటే తప్పకుండా చూస్తాము.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి -: అధ్యక్షా, మా మెదక్ జిల్లాలో సింగూరు ఒక్కటే భారీ ప్రాజెక్టు వుంది. కానీ ఈ ప్రభుత్వంలో శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి గారు ఒక స్టేట్‌మెంట్, చీఫ్ సెక్రటరీ గారు ఒక స్టేట్‌మెంట్, మా జిల్లా మంత్రి గారు మరొక రకమైన స్టేట్‌మెంట్ యిస్తున్నారు. నీరు యిస్తామని మా మంత్రిగారు స్టేట్‌మెంట్ యిస్తే, చీఫ్ సెక్రటరీగారు నీరు యివ్వము అని స్టేట్‌మెంట్ యిచ్చారు కానీ గతంలో వున్న జీవో ప్రకారం 4 టియంసి నీరు ఎగ్రికల్చర్ కోసం యివ్వ వలసి వుంది. ఆ నీరు యిస్తారా, లేదా? మీరు సస్పెండ్ చేసిన ఆ యొక్క జీవో విషయం స్పష్టంగా చెప్ప వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్ననే నేను క్లుప్తంగా అడుగుతాను. చీఫ్ సెక్రటరీ గారు అక్కడకు వెళ్లిచూసి ప్రెస్ కాన్ఫరెన్సులో సింగూర్ ప్రాజెక్టులో యిరిగేషన్ కొరకు ప్రొవిజన్ లేదని చెప్పారు. వెంటనే పంచాయతీ రాజ్ శాఖామాత్యులు చీఫ్ సెక్రటరీగారు చెప్పింది తప్పనీ, అక్కడ ప్రొవిజన్ వుందనీ, 40 వేల ఎకరాల కొరకు 2 టియంసి నీరు, మా ముఖ్యమంత్రిగారు దయదలచి యివ్వదలచారని చెప్పారు. ఈ సంవత్సరం బడ్జెట్ లో యిరిగేషన్ కొరకు ప్రొవిజన్ వుందా? ఎందుకంటే 1981 లో యిష్యూ చేసిన జీవో యింకా రద్దుకాలేదు. అందువల్ల నిజాంసాగర్ క్రింద ఆగ్‌మెంటేషన్ కొరకు 8 టియంసి యిస్తాము. హైదరాబాదు సిటీకి 9 టియంసి, ఘనాపూర్ ఆయకట్టుకు 5 టియంసి, 11 టియంసి క్యారీఫర్‌వార్డ్ పొజిషన్ కొరకు పెట్టడం జరిగింది. టెండర్స్ కాల్‌ఫర్ చేసే పరిస్థితిలో, 1983 మే నెలలో యిక్కడ ముందే టెలిగ్రామ్ యిష్యూ చేయడం జరిగింది. ఫండ్సు లేక పోవడంవల్ల పర్క్స్ తీసుకోవడం లేదని చెప్పారు. 19 83 నుండి యిప్పటివరకు ఫండ్స్ లేకపోవడం అనేది కంటిన్యూ అవుతున్నదా? రూ. 12 కోట్లు లేదా రూ, 13 కోట్ల కొరకు ఈ ప్రభుత్వం ఫండ్స్ లేవనడం భావ్యంకాదు. 15 శాతం మాత్రమే ఫ్లో యిరిగేషన్ వున్న ఈ జిల్లాను ప్రభుత్వం నెగ్లెక్టు చేస్తుందా? పంచాయతీరాజ్ మంత్రిగారు చెప్పినట్లుగా యిరిగేషన్ కెనాల్ కొరకు మంత్రిగారు ఎంత నీరు కేటాయించారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, సింగూరు ప్రాజెక్టు 30 టియంసి

1998-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

నీరు ఎలకేషన్ వుంది. దానిలో 4 టియంసి నీరు ట్విన్ సిటీస్‌కు, 9.35 టియంసి నీరు నిజాంసాగర్ క్రిందవున్న ఆయకట్టు, ఘనాపూర్ ఆయకట్టుకు 4.06 టియంసి, ఎవాపరేషన్ లాసెస్‌కు 11.59 టియంసి, యిరిగేషన్‌కు 2 టియంసి, మొత్తం 30 టియంసి నీరు ఎలాట్‌మెంట్ సింగూరుకు వుంది. జంటనగరాలలో వున్న నీటి సమస్య ప్రధానంగా దృష్టిలో వుంచుకొని ఈయొక్క మొత్తం ఎలాట్ చేసిన వాటర్ సప్లయ్‌లో ట్విన్ సిటీస్‌కు పూర్తి చేసిన తరువాతనే మిగతా విషయాలను ఆలోచించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాని ప్రకారం, ఇది కంప్లీట్ అయేంతవరకు యిరిగేషన్ ప్రోగ్రామ్ ప్రభుత్వం తీసుకోవడం లేదని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :- అధ్యక్షా, పంచాయతీరాజ్ మినిష్టర్ గారు యిచ్చిన స్టేట్‌మెంట్ కరెక్టు కాదన్న మాట. ట్విన్ సిటీస్‌కు 4 టియంసి ప్రొవిజన్ పెట్టిన తరువాతనే తరువాతి సంవత్సరానికి క్యారీఫరువార్డు కొరకు 11 టియంసి నీరు మిగిలి వుంటుంది. 11 టీయంసి నీరు మిగిలి వున్నప్పుడు, దాన్ని యిరిగేషన్ కొరకు యివ్వడానికి అభ్యంతరం ఏమి వుంటుంది. బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టమనండి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఈ ప్రాజెక్టు కంప్లీట్ కాలేదు. గేట్స్ ఎరక్షన్ అనేది వచ్చే సంవత్సరం తయారు అవుతుందని అనుకొంటున్నాము. ఒకసారి ప్రాజెక్టు కంప్లీట్ అయి ట్విన్ సిటీస్‌కి వాటరు సేఫ్టీ ఏర్పడిన తరువాత మిగతా అన్ని విషయాలు నిర్ణయించవచ్చు. పంచాయితీ రాజ్ మినిష్టరుగారి స్టేట్‌మెంట్ నేను చూడలేదు. ఇది ప్రభుత్వ డెసిషన్ అని మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :- కెనాల్ త్రవ్వకం కాని హెడ్ వర్క్సు పనికాని ప్రాజెక్టు కంప్లీట్ అయ్యాక ఏ తీరుగా సాధ్యమవుతుంది?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- కెనాల్స్ త్రవ్వడానికి ఏదీ అడ్డంరాదు. ఇప్పుడు డ్రింకింగ్ వాటరుకి ఫస్టు ప్రయారిటీ ఇవ్వదలచుకొన్నాము ట్విన్‌సిటీస్‌కి. దీని కోసం ప్రయారిటీస్ ఇచ్చి, ఎలొకేషన్స్ చేసి ఈ సింగూరు ప్రాజెక్టు కంప్లీట్ చేస్తున్నాము. గేట్స్ ఎరక్షన్ కాలేదు. లాస్టియరు కాని ఈ ఇయిరు కాని కేవలం టెంపరరీ అరేంజ్‌మెంట్స్ చేసి వాటరు సప్లయి చేశాము. వచ్చే సంవత్సరం గేట్స్ ఎరక్షన్ కంప్లీట్ స్టేజ్ అవుతుంది. ఆ కంప్లీట్ స్టేజ్ ఆయిన తరువాత ఒకసారి పెర్మనెంట్ సేఫ్టీ డ్రింకింగ్ వాటరు ట్విన్‌సిటీస్‌కి ఏర్పడిన తరువాత ఎలకేషన్ ఉంది. దాని ప్రకారం ఆలోచన చేస్తాము.

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ యం. భాగారెడ్డి :- ఎలొకేషను ఉంది కాని యుటిలైజేషను లేకపోతే ప్రాజెక్టు కంప్లీట్ అయిన తరువాత అది పూర్తి చేయకపోతే అనవసరమైన వాగ్దానాలు కాని అస్యూరెన్సెస్ కాని ఏ రెస్పాన్సిబుల్ మంత్రి అయినా కాని ఇవ్వడం అనేది మంచి విషయమా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్ (ఖనాపూర్) :- అదిలాబాద్ జిల్లాలో 31వ తారీఖున కురిసిన భారీ వర్షాలవల్ల 12 వేల ఎకరాలలో ఆబి తాబి పండే ఖానాపూర్ లోని సదరన్ మెయిన్ కెనాల్‌కు 30 చోట్ల గండ్లుపడి అక్కడ వేసిన నాట్లు దెబ్బతినే ప్రమాదం ఉంది. సరస్వతి కెనాల్ ద్వారా వచ్చే నీరు ఎక్కువ అవడం వల్ల ఆ ఏరియాలో ఉన్న పెద్దపెద్ద టాంక్స్ బ్రీచ్ అవడం వల్ల దాని క్రింద కొన్ని వేల ఎకరాలు దెబ్బతినడం జరిగింది. కడెం ప్రాజెక్టులో నీరు ఎక్కువ అవడం వల్ల ఉన్న18 గేట్స్ ఒక్కసారే వదలడం వల్ల ఆ ప్రాజెక్టు క్రింద ఉన్న పెద్ద పెద్ద రోడ్స్, బ్రిడ్జస్, టాంక్స్ చాలా నష్టపడడం, కెనాల్ చాలాచోట్ల దెబ్బ తినడం ఈ మూడు కెనాల్స్ క్రింద దాదాపు 50 వేల ఎకరాలలో వేసిన నాట్లు దెబ్బ తినే ప్రమాదం ఉంది. ఈ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వం అంటున్నారు. ఈ ప్రభుత్వం వెంటనే వీటి కోసం డబ్బు రిలీజ్‌చేసి ఆ 50 వేల ఎకరాలలోని పంటను ఆదుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

SRI K. E. KRISHNAMURTHY :- Sir, The Commissioner, Command Area Development brought to the notice of Government on 5th August that damages have occured in Khanapur Channel System and wing walls of Kadam Dame. Immediate repairs will cost Rs. 15.10 lakhs. Government have instructed the Commissioner to proceed ahead with the repairs and the required amount has been sanctioned. This will save standing crop in about 8000 acres.

Already some M.L.As including Sri K. V. Narayana Rao, Chief Whip brought the problem to the notice of Government and we will take up the entire works on emergent basis and ensure that the restoration to original standards is completed soon.

The Commissioner, CAD has also reported flood damages to Saraswathi Canal due to heavy rains on 29th and 30th July. Emerget repairs to lining and breached have already been taken

up the necessary funds about Rs.2.70 lakhs requested by the Commissioner, CAD has also been sanctioned.

In all these csases, instructions have been given to take up the works immediately waiving the normal tender procedure in view of the emergency.

శ్రీ ఎ. గోవిందనాయక్ :- థాంక్స్ సార్.

శ్రీ వి. చంద్రశేఖర్ :- జూరాల ప్రాజెక్టు పైన హై లెవెల్ కెనాల్ కావాలని చెప్పి మంత్రిగారిని ఇదివరలో చాలాసార్లు కోరడం జరిగింది. మరి దాని విషయం పరిశీలనవో ఉందా? అలాగే సుంకేశులపైన ఇప్పుడు ఉన్న ఆనకట్టను తీసేసి కొత్త ఆనకట్ట కడుతున్నారు. అది రాజోలి గ్రామంలోని భూములను ముంచుతుంది. అలంపూర్, మహబూబ్‌నగర్ జిల్లా వారికి లాభం కలిగించే ఆలోచన చేస్తున్నారా? అలాగే మా జనార్ధనరెడ్డిగారు అడిగినట్లుగా దిండి ప్రాజెక్టు కట్టినప్పుడు మహబూబ్ నగర్ జిల్లాలో వెయ్యి ఎకరాల భూమికి నీరు ఇవ్వాలని ఆనాటిఅగ్రిమెంట్‌లో ఉంది. కాని ఇంతవరకు ఒక్క ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదు. ఈనాడు మరొక 3 ఫీట్ దానిపైన కట్టబోతున్నారు. దీని వల్ల ఎన్ని వందల ఎకరాలు మునుగుతుంది? తద్వారా మా జిల్లాకు లాభం కలుగుతుందా లేకపోతే మా జిల్లాను ముంపు జిల్లాగా చేస్తారా? లేకపోతే చవాన్‌గారి ప్రక్కన మేముకూడా హంగర్ స్ట్రయిక్ చేయవలసిన అవసరం ఉన్నదా అన్నది మంత్రిగారు చెప్పాలి.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- సుంకేశుల బరాజ్‌లో ఏ గ్రామాలు ముంపుకు గురి కాకుండా దానికి కట్టాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఒకవేళ ముంపుకి గురైతే తప్పని సరిగా ఆ గ్రామాలకు లిఫ్టు ద్వారానో, దేని ద్వారానో చేసి ఆదుకుంటాము. అదే విధంగా జూరాల పైన హై లెవెల్ కెనాల్ గురించి కొంతమంది ఎమ్.ఎల్.ఎస్. రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దానిని కూడా పరిశీలనకు పంపాము.

శ్రీ కె. ఆదెన్న :- నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టులో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన కాజ్‌వేస్ అప్రోచ్ రోడ్సు లేక గత ఏడెనిమిది సంవత్సరాలుగా అదే విధంగా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకుండా ఉన్న విషయం వారి దృష్టికి వచ్చిందా? వాటినిబాగు చేయించడానికి ఫండ్స్ కేటాయిస్తారా? నాగార్జునసాగర్ కుడి కాలువ ఆయకట్టులో ఐ. డి? క్రియేట్ చేయవలసింది చాలా తక్కువ ఉన్నది కాబట్టి దానిని ఐ. డి. సిస్టమ్‌గా చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా?

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద దాదాపు రు. 50 లక్షలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద అప్రోచ్ రోడ్స్‌కి ఇవ్వడం జరిగింది. మరి ఆదే విధంగా నాగార్జునసాగర్ రైట్ కెనాల్ లైనింగ్ కార్యక్రమం, మిగతా ఏరియాలను ఆయకట్టులోకి తీసుకురావడం ప్రతిపాదనలు ఉన్నాయి. అది కూడా చేయడం జరుగుతుంది. వారు చెప్పిన చివరి భూములకు సప్లిమెంటేషన్ స్కీమ్సు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె జయరామ్ :- అనంతపురం జిల్లాలో పి.ఎ.బి.ఆర్. అని చెప్పి ఒక రిజర్వాయర్ కడుతున్నారు. దానికి దగ్గర దగ్గరగా ఎనిమిది ఏళ్ళ క్రిందట ఫౌన్‌డేషన్ వేసినా ఇంతవరకు దాని పని పూర్తికాలేదు. అది ఏ స్టేజ్‌లో ఉంది? మిగిలిన పని ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్నది తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- రెండు నెలలక్రిందటి వరకు అది కోర్టులో ఉంది. కోర్టు తీర్పు వచ్చింది కాబట్టి దీనికి వెంటనే టెండర్స్ కార్యక్రమం మొదలుపెట్టి పని జరిపిస్తాము.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :- అదృష్టవశాత్తు ఇప్పుడు తుంగభద్ర ప్రాజెక్టులో నీరు చాలా ఎక్కువగా వచ్చింది. రెండు మూడు రోజుల్లో అది ఫ్లడ్ క్రింద మారే అవకాశాలు కనబడుతున్నాయి. ఆ ఫ్లడ్ వాటర్ ఊరికే వేస్టు కాకుండా హెచ్.ఎల్.సి ద్వారా డ్రా చేసి పి.ఎ.బి.ఆర్. మైలవరం ద్వారా కాని ఇచ్చేందుకు ఈప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో ఆలోచన చేస్తుందా? ఇప్పుడు మెయిన్‌టినెన్స్ క్రింద ఎకరానికి కేవలం రు. 20 ఇస్తున్నారు. దానిని రు. 50 చేసి ఎకరాల పద్ధతి పైన ఇస్తున్న దానిని కాకుండా కెనాల్ లెంగ్తు క్రింద ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం దగ్గర ఉందా? లేకపోతే దానిని ఆచరించవలసిన అవసరం కూడా ఉంది.

5-10 అది వెంటనే చేయాలని కోరుతున్నాను. అనంతపురానికి ప్రాణప్రదమైనది, ముఖ్యమైనది పార్‌లెల్ హై లెవెల్ కెనాల్. ముఖ్యమంత్రిగారు కూడా హామీ ఇచ్చారు. అందరు మంత్రులూ కూడా హామీ ఇచ్చారు. ఎప్పుడు ప్రారంభిస్తారు? అందుకు చర్యలు ఏమైనా తీసుకున్నారా? కర్ణాటక ప్రభుత్వం వారితో మాట్లాడారా? పి.ఎ.బి.ఆర్ కెపాసిటీని తగ్గించే ప్రతిపాదన ఉందని ప్రజలలో అపోహ ఉంది. 10 టియంసికి చేస్తున్నారా? కెపాసిటీని ఎంత పెంచినప్పటికీ కూడా, నీరు ఎక్కడ నుంచి తెస్తారు? కె.సి.కెనాల్‌లో 10 టియంసి వాటరు సేవ్ చేసి తుంగభద్ర కెనాల్‌లోకి రావాలి. కర్ణాటక ప్రభుత్వం వారితో మాట్లాడారా? మాటాడితే పాజిటివ్ ఆన్సరు వచ్చిందా? ఇచ్చిన ప్రామిస్‌ని ప్రభుత్వం ఏ రకంగా

1998-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్ధన

నిలుపుకుంటుంది? వాగల్లు రిజర్వాయరుకు ఎప్పుడు ఫౌండేషన్ వేస్తారు. 1990లో సి. ఎం. గారు ఇచ్చిన ప్రామిస్‌ను ప్రభుత్వం ఏరకంగా నిలబెట్టుకుంటుంది?

శ్రీ కె ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, తుంగభద్ర ఫ్లడ్ వాటర్సు ఇపుడు హై.ఎల్.సి. ద్వారా తరలించి, మైలవరానికి స్టోరు చేయాలని అంటున్నారు. ఈ ఫ్లడ్‌లో వీలయినంత వరకు కారీయింగ్ కెపాసిటీని ఒట్టి చేయడానికి కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడాము. అభ్యంతరం ఉండకపోవచ్చు, వీలయినంత త్వరలో చేస్తాము. ఎకరానికి రు. 5 అన్నా మెయిన్‌టెనెన్సు గ్రాంటు పెంచాలని అన్నారు. అది పాలసీ మాటను. గవర్నమెంట్ ప్రపోజల్‌లో ఇప్పుడు లేదు. పి.ఎ.బి.ఆరుకి ఏ విధంగా సప్లయి చేస్తారన్నారు. గతంలో చాలాసార్లు ముఖ్యమంత్రిగారు స్టేట్ మెంట్ ఇచ్చారు. కె.సి. కెనాల్‌కి ఇస్తున్న అసిస్టెన్సు శ్రీశైలం నుంచి డ్రా చేసి, అదే అసిస్టెన్సు డైవర్టు చేస్తామని చెప్పారు. ఆ విషయం ఒకటి, రెండు సార్లు తుంగభద్ర బోర్డు అధికారులతో చర్చించాము. ఫైనల్ డెసిషన్‌కు రాలేదు. తప్పకుండా ఆలోచిస్తాము. వాగల్లు రిజర్వాయరుకు అంతా రెడీ అయింది. వీలయినంత త్వరలో చేస్తాము. పారలల్ హై లెవెల్ కెనాల్ కార్యక్రమం ఇన్వెస్టిగేషన్ కార్యక్రమం జరుగుతోంది. కర్ణాటక గవర్నమెంటు అంగీకరించాలి కనుక ఆ సంప్రదింపులు జరుగుతున్నాయి.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, మా నియోజక వర్గంలో చాలా విచిత్రమైన పరిణామాలు ఉన్నాయి. మేము కృష్ణా జిల్లాలో ఉన్నాము. మా పొలాలు కృష్ణా డెల్టాలో ఉన్నాయి. కృష్ణా డెల్టాఆఖరి చుక్క మాత్రమే మా నియోజక వర్గానికి రావాలి. వెస్టు గోదావరి, కృష్ణ, ఖమ్మం జిల్లాలలో గల ములకముందు రిసీవ్ చేసుకోవలసింది పాంతమే. ములకకు ఫస్టు మంచినీటికి ఆఖరు. తరచుగా మంత్రిగారు కైకలూరు రావడం వారి బాధలు మా కంటే ఎక్కువగా అర్థం చేసుకోవడం, ఏదో చేయాలనే తపన చెందడంలో సందేహం లేదు. కాకపోతే కార్యక్రమాల విషయమేమిటి? చేయదలచుకున్నారా లేదా? మాతో కారులో కూర్చుని చెప్పిన దాని కంటే శాసన సభలో చెబితే ప్రజలకు, వినే వారికి బాగుంటుంది. రు. 25 మురికి వాడల సెస్ అంటున్నారు. ఎకరానికి రు. 3 మెయిన్‌టెనెన్సుకి అంటున్నారు. కేవలం 8 లక్షల ఎకరాలకు గాను రు. 2కోట్లు కలెక్టు చేసుకుంటున్నారు. దానిలో సుమారు రు. 1కోటి 80 లక్షలు జీతాలకే ఖర్చు చేస్తున్నారు. ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జిస్ క్రిందనే ఖర్చవుతోంది. సి. యం. గారు "భగవంతుడిచ్చిన నీటికి పన్నేల" అన్నపుడు మేము, రైతులంతా ఎంతో సంతోషించాము ఆ పన్ను కలెక్టు చేయకుండా ఎవరికి సాధ్యం కాదనేది మాకూ తెలుసు.

1988–89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

)(ఇంటరప్షన్)(

ఆ పన్ను గతంలో రు. 44 ఉండేది. ఈ రోజు రు. 88 అయింది. రు. 40 ఉన్నప్పుడు 20 మెయిన్‌టెనెన్స్ గ్రాంటు క్రింద తీసుకోవడం జరిగింది. ఆ రు. 20 యే ఇప్పుడూ తీసుకుంటున్నారు. ఉదాహరణకు చెబుతాను. ఒక గండి పడింది. ఒక వెయ్యిరూపాయలు ఇవ్వండి, బాగుచేసుకుంటాము అంటే నిధులు లేవు అన్నారు రు. 50 వేలు అదే గండికి ఖర్చు చేయాల్సి వచ్చింది. కాటన్ దొరగారు ఆనకట్ట వేసి వెళ్లాడు, మా జిల్లాకు, మీ జిల్లాకు. కనీసం మెయిన్‌టెయిన్ చేయడానికి తగిన వనరులు మంత్రి గారు తీసుకోవాలి. ప్రపంచ బ్యాంకు ఎప్పుడో రు. 420 కోట్లు ఇస్తుందని చెప్పకుండా కనీసం, డెల్టా ఏరియాలకు రాష్ట్ర ప్రభుత్వం ఏదయినా చర్య తీసుకోవాలి. మురికి కాలువలు బాగు చేసే విధానం ఉందేమో అనే ఆశతో అడుగుతున్నాను. ఆయన దయ.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- ఈ డ్రెయిన్స్ వలన వెస్టు గోదావరి, కృష్ణా జిల్లాలు బాగా దెబ్బతిన్నాయి. మేము కూడా అక్కడ ప్రత్యక్షంగా చూశాము. అక్కడ గల రైతులు కొంతమంది సహకరిస్తామన్నారు. కొందరు సహకరించడం లేదు. దాళ్వా పంట ఆపి డ్రెయిన్స్ బాగు చేయడానికి అభ్యంతరం పెడుతున్నారు. ముఖ్యంగా పోల్‌రాజ్ డ్రెయిన్స్‌కి గాను మేము మూడు సంవత్సరాల నుంచి అడుగుతున్నాము. దాళ్వా ఆపి, చేపట్టాలని అంటే రైతులు సహకరించడంలేదు.దాళ్వా ఆపకుండా చేసే కార్యక్రమం ఉందా అంటే, ప్రభుత్వం డ్రాగ్ లైన్సు మిషినరీ తెప్పించాలని చూస్తున్నది. వాటి ద్వారా వీలయినంత వరకు పైనుంచే, బరి నుండి వీలయినంత తీయడానికి అవుతుంది. కాకపోతే దాని ద్వారా కార్యక్రమం చురుకుగా సాగకపోవచ్చు. పోలరాజ్ డ్రెయిన్ పెద్దది 50 కి మీ. ఉంటుంది. దాదాపు రు. 1కోటి ఎస్టిమేషన్ ఉంది ఒకసీజన్‌లో చెయ్యలేము. చంద్రయ్య కాలువ ఉంది ఇంకా కొన్ని ఉన్నాయి. కృష్ణా డెల్టాలో గత సంవత్సరం చాలావరకూ డ్రెయిన్స్ కార్యక్రమం చురుకుగా జరిగింది. చక్కగా చేశాము. అప్పుడు చేసిన చోట్ల ముంపు రాలేదు. వారూ ఎప్రిషియేట్ చేశారు. వెస్టు గోదావర్లో ఈ కార్యక్రమం ఉధృతంగా చేయాలని మెషనరీ కావాలని ప్రపోజల్ పంపడమైనది. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. వీలైనంత వరకు ముంపు రాకుండా డ్రెయిన్ కార్యక్రమం ప్రత్యేక శ్రద్ధతో చేయాలన్న ఉంది. రు. 25 సెస్ డ్రెయిన్ పైన వసూలు చేస్తున్నారని అన్నారు. ఈ విషయంలో కలెక్షన్స్ అంత ఎక్కువ కాలేదు. కనుక ప్రభుత్వం మరొక ప్రపోజల్ ఆలోచిస్తున్నది. రైతులు ముందుకు వచ్చి మెయిన్‌టెనెన్స్ కార్య

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

క్రమం చేయడానికి ముందుకు వస్తే, ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అటువంటి కార్య క్రమం ఉంటే పత్రికలలో ప్రకటిస్తున్నాము. అది కూడా ప్రజలు ఒకసారి ఆలో చిస్తే బాగుంటుంది కృష్ణా డెల్టా అభివృద్ధి కొరకు రు. 420 కోట్లకు సి. డబ్లు. సి.కి పంపాము. పర్స్యూ చేసే కార్యక్రమం జరుగుతోంది. దాని విషయంలో కూడా శ్రద్ధ తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :- ఈ లోగా చేయరా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- డ్రాగ్‌లైన్స్ మిషనరీ తెస్తామని చెప్పాను కదా!

శ్రీ ఎ. మాధవ రెడ్డి :- అధ్యక్షా, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద లోకి లైజేషన్ చేసిన భూములకు వేలాది ఎకరాలకు నీరు రావడం లేదు. దీని మీద సప్లిమెంటరీ స్కీములు వేసి ఎస్యూర్డ్ ఆయకట్టుకి వాటర్ ఇచ్చే అవకాశం ఉందా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- గత వారం నాడు శ్రీరాంసాగర్ విషయంలో మీటింగ్ పెట్టాము. గౌరవసభ్యులందరికి తెలిపాము. కమిటీ వేశాము. అది ఎంక్వయిరీ చేస్తుంది ఇటువంటి సమస్యలను ఎంక్వయిరీ చేసి రిపోర్టు ఇవ్వాలని చెప్పాము. మూడు, నాలుగు నెలలలో ఇవ్వమని చెప్పాము. వచ్చిన తరువాత అవసరమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి. ఎస్. ఎస్. శివాజీ :- శ్రీకాకుళంలో వంశధార పరిస్థితి అందరికి తెలుసు. ఒరిస్సా ప్రభుత్వం కలిసి రానందువల్ల రెండవ దశ ఆగింది. దానిమీద లింక్ కెనాల్ ప్రపోజల్ ఉంది. దాని విషయం ఎంత వరకు వచ్చింది? ఈ సంవ త్సరం అయినా చేపడతారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- లింక్ కెనాల్ గురించి మూడు, నాలుగు ఎస్టి మెంట్సు డిపార్టుమెంట్ ఇచ్చింది. వాటిలో ఏది తక్కువ కాస్టు అయితే దానికి చేపట్టడానికి త్వరలోనే ఆలోచిస్తాము.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :- అధ్యక్షా, మాజీమంత్రి ఎస్. శ్రీని వాసులు రెడ్డి గారు తెలుగుదేశం పార్టీ నుంచి వెళ్ళిపోయిన తరువాత పదే పదే నెల్లూరు జిల్లాకు వచ్చినప్పుడల్లా, తెలుగుదేశం ప్రభుత్వం నెల్లూరు ప్రజలకు అన్యా యం చేస్తోంది ముఖ్యంగా నిధుల కేటాయింపులలో ఘోరమైన అన్యాయం జరుగు తోందని చెబుతూ వచ్చినట్లుగానే కేటాయింపుల విషయంలో చూస్తే సోమశిలకు కేవలం రు. 10 కోట్లు మాత్రమే ఇచ్చారు. ఆ రు. 10 కోట్లు సివిల్ వర్క్సుకి

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్ధన

కూడా సరిపోని పరిస్థితి ఈ రోజు ఉంది. 55 టియంసి నీళ్లు మాత్రం నిలువ చేసే దానికి పనులు చేస్తున్నది. 75 టియంసి నీళ్లు నిలువ చేసేదానికి డ్యామ్ రెడీగా ఉంది. రెగ్యులేటర్సు కడుతున్నారు. ల్యాండ్ ఆక్విజిషన్‌కు దాదాపు రు. 22 కోట్లు కావాలని గత అసెంబ్లీ సమావేశాలలో కూడా అడగడం జరిగింది. అక్కడున్న గ్రామాలు మునిగిపోతున్నాయి, ఇప్పుడు సివిల్ వర్క్సు ప్రారంభించినారు. ప్రమాదంగా ఉంది. భూములున్న పేద రైతులు ఎక్కడా ఏ పనీ చేసుకొనేదానికి వీలు కాకుండా ఉంది. గ్రామస్తులు మూడు సంవత్సరాల నుంచీ ఈ ప్రభుత్వం చుట్టూ తిరుగుతున్నారు. పూర్తి స్థాయిలో పనులు అయిపోయాయి. నీరు వృధాగా పోతోంది రైతులు నష్టపోతున్నారు. రు. 10కోట్లు మాత్రమే కేటాయించారని ఆయన చెప్పిన మాట వాస్తవమేనాను? ప్రజలకు పనికి వచ్చేది. దానికి నిధులు కేటాయిస్తారా? తెలుగుగంగ మాకుకూడా ఉపయోగపడే ప్రాజెక్టు. గత బడ్జెట్‌లో దాదాపు రు.85కోట్లు దీనికి కేటాయించారు ఆ పనులు పూర్తి కాకమునుపే ఇప్పుడు రు. 33 కోట్లు తగ్గించారు. ఇద్దరు చీఫ్ ఇంజనీర్లు పని చేస్తున్నారు. వారి జీత భత్యాలకే రు. 20 కోట్లు పోతే మిగిలినదిచాలదు. 1990 నాటికి పూర్తి చేస్తారా? ఈవిధంగా కేటాయింపు చేస్తే 30 సంవత్సరాలకు కూడా వీలు కాదు. ఇప్పటికైనా నెల్లూరు జిల్లాలోని స్వర్ణముఖిపైన అడిక్వేట్ కట్టాలి. పైనఉన్న చిత్తూరు. నెల్లూరు జిల్లా తరువాత మద్రాసుకు నీల్లుఇచ్చేదానికి అవకాశం ఉ టుంది. దీనికి ఇప్పటి కైనా ప్రాజెక్టులకు కేటాయించిన నిధులలో కొంత కేటాయింపు చేయగలరా? కావలి కాలువ దాదాపు పూర్తి అయింది. కొంత భాగం మాత్రం ల్యాండ్ ఆక్విజిషన్, ఫారెస్టు తగాదాలో ఉన్నట్లుఉంది. అది పూర్తి అయితే అక్కడ ఉన్న రైతాంగానికి ఉపయోగపడుకుంది. దీనిని దానికిచేర్చి వెంటనే పూర్తి చేస్తారా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- సోమశిల ప్రాజెక్టుకు, ఏ ప్రాజెక్టులో లేని విధంగా ఒక సంవత్సరమే రు. 23 కోట్లు కేటాయించి ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ తీర్చడం జరిగింది. అంత పెద్ద ఎత్తున మరెక్కడా కేటాయించడం జరగలేదు. ఈ సంవత్సరం రు. 10 కోట్లు కేటాయించాము. ఈ సంవత్సరం చాలా ముఖ్యమయిన తెలుగు గంగ, ఎస్ ఆర్.ఎస్.పి.. ప్రాజెక్టులకు కూడా నిధులు పరిమితంగా ఉన్నందున నిధులు తగ్గించడం జరిగింది. ఆ రేషియోలో సోమశిలకు రు. 10 కోట్లు కేటాయించడం జరిగింది. 16 టియంసి లనీరు స్టోరేజ్ గేట్లు 315 వరకూ అరేంజ్ చేయడం జరిగింది. 16 టియంసి ల నీరు సక్రమంగా వాడుకొనే పరిస్థితిలో రైతులున్నారు. ఎప్పుడూ ఏ ప్రభుత్వమూ చేయని కార్యక్రమాలు ఈప్రభుత్వం చేసింది.

1998-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

16 టి. ఎం. సి నీరు పెన్నా డెల్టాలో పుష్కలంగా ఉంది. గత సంవత్సరం కూడా ఉంది. ఈసంవత్సరంకూడ ఉంది. కొంత ల్యాండ్ అక్విజిషన్ చేసి 50 టి.ఎం సిల నీరు నిలువ చేయవచ్చు అంటున్నారు. ప్రభుత్వం దానికి కూడా నిధులు కేటాయింపులు చేస్తుంది.

శ్రీ ఏ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడా) :- అధ్యక్షా, నల్గొండ తాలూకాలో దాదాపు 4 సంవత్సరాలుగా వర్షాలు లేక కరువుతో ఉన్న సంగతి తమకు తెలియనిదికాదు. ఈ సందర్భంలో ప్రభుత్వం వారు చాలా చురుకుగా శ్రీశైలం లెఫ్ట్ కెనాల్ తీసుకువచ్చి, కాలువ త్రవ్వే కార్యక్రమం చెప్పారు. ప్రజలు దానిమీద ఆశలు పెట్టుకొన్నారు. లిఫ్ట్‌ద్వారా నీళ్ళు వస్తాయా. సొరంగం ద్వారా వస్తాయా అని ఇక్కడ మీమాంస జరుగుతోంది. ప్రజలు ఆందోళనగా ఉన్నారు. కరువు పరిస్థితుల నుంచి బయట పడవేయడం కోసం వెంటనే చర్య తీసుకోవాలి. రెండవ విషయం. అదే విధంగా కాకతీయ కెనాల్ రెండవ స్టేజ్ మూసీ ప్రాజెక్టులో నీళ్ళులేక ఎండిపోతుంది. రెండవ స్టేజ్ 65 కి.మీ. త్రవ్వితే పూర్తి అవుతుందని ఇంజనీర్లు చెబుతున్నారు. దానిని కూడా టేకప్ చేస్తే నల్గొండ జిల్లాలో శాశ్వతంగా ఉన్న కరువును తొలగించడానికి అవకాశం ఉంది.వీటన్నిటికి తమరు వాగ్దానం చేయాలి. ఏమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలి అదే విధంగా నాగార్జునసాగర్ ఏరియాలో డైవర్షన్ స్కీమ్స్ ఏవయితే ఉన్నాయో. ప్రతి కెనాల్ ఏ ఊరి పేరుతో ఉందో, ఆయా ఊళ్ళకు నీరు రావడం లేదు. అందువల్ల మూడు వంతుల సాగులో ఒక వంతు మాత్రమే అవుతోంది. దీనిని పూర్తి చేయడానికి ప్రభుత్వం డైవర్షన్ స్కీమ్స్ తీసుకొంటే మంచి మాటేగాని, వీటిని సరయిన ఏర్పాట్లు చేయక పోవడంవల్ల, కొందరు తమ భూములలో నుంచి కాలువలను వెళ్ళనీయనందున పనులు ఆగిపోతున్నాయి. ప్రభుత్వం వారే ఆ భూమి తీసుకొంటారా అన్నది ప్రశ్న? ప్రభుత్వం అవసరం అయితే రైతుల నుంచి భూమి తీసుకొని నష్టపరిహారం ఇప్పించి భూమిని సేకరిస్తారా? మీడియం ఇరిగేషన్ సమస్య ఉంది. మా దగ్గర వేమూరు ప్రాజెక్టు ఉంది. ఆ ప్రాజెక్టు కరువు కాలంలో కూడా నీరు వరదలా పారుతూ ఉంటుంది. ఆ ప్రాజెక్టు క్రింద కూడా టేలెండ్ ఉంది. దానికోసం ఏ చర్యలు తీసుకొంటారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి నాగేశ్వరరావు (సత్తుపల్లి) :- అధ్యక్షా, చిన్ననీటి పారుదల శాఖ నీటి పారుదల సౌకర్యాలు కలుగజేసె 9 లక్షల హెక్టార్లకు నీరు అందించడం జరిగింది. ఈ ఇరిగేషన్ పద్దుల విషయంలో అనేకమంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ఈ యొక్క 7వ ప్లాన్ పిరియడ్‌లో రు. 100 కోట్లు ఖర్చు పెట్టి ఈ శాఖ 70 వేల హెక్టార్లకు సాగు నీటి క్రింద తీసుకురావాలని ప్రణాళిక రూపొందించింది.

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

అందులో భాగంగానే ఈ 3 సంవత్సరాల కాలంలో రు. 64 కోట్లు వెచ్చించి 43వేల హెక్టార్లకు చిన్న తరహా నీటిపారుదలశాఖ సాగులోకి తీసుకువచ్చింది. ఆదే విధంగా గతంలో ఎప్పుడూ లేనటువంటి విధంగా గత 5 సంవత్సరాలలో ఈ ప్రభుత్వం వచ్చాక ఈ శాఖకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి ప్రతి సంవత్సరం 12 వేల హెక్టార్ల భూమిని సాగులోకి తెచ్చే కార్యక్రమం ఈ శాఖ నిర్వహిస్తున్నది అందులో భాగంగానే 1988-89 సంవత్సరానికి సంబంధించి 12 వేల హెక్టార్లకు రు. 23 కోట్లు ఖర్చు పెట్టి సాగులోనికి తీసుకురావాలని ప్రణాళిక రూపొందించింది. అదే విధంగా ఈ రాష్ట్రంయొక్క నిధులతో సంతృప్తి పడకుండా. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కరువు పీడత ప్రాంతాలను. గతంలో రాజకీయ అలక్ష్యం వల్ల వదిలి వేయబడిన ప్రాంతాలను సమ దృష్టితో. సమ పాళ్ళలో చూస్తూ ఈ యొక్క చిన్నతరహా నీటి పారుదల శాఖ ముఖ్యంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతానికి గత 5 సంవత్సరాలలో 1215 ప్రాజెక్టులు తీసుకోడం జరిగింది. అందులో 657 ప్రాజెక్టులను రాయలసీమ ప్రాంతంలోనూ, 392 ప్రాజెక్టులను తెలంగాణా ప్రాంతంలోనూ 166 ప్రాజెక్టులను ఆంధ్ర ప్రాంతంలోనూ తీసుకోవడం జరిగింది. అదే విధంగా యూరోపియన్ ఇకనామిక్ కంపెనీ యొక్క ఆర్థిక సహాయంతో ఈ రాష్ట్రంలో 57 ప్రాజెక్టులకు సంబంధించి రు. 50 కోట్ల పనులు జరుగుతున్నాయి. వాటిన్నిటిని 1989 జూన్ నాటికి పూర్తి చేయాలని. రైతాంగానికి ఇవ్వాలని ధృడస కల్పంతో ఈ ప్రభుత్వం ఉంది. యు.ఎస్.ఏ. తోటి కూడా 98 స్కీమ్సును రు. 56 కోట్ల రుణం పొందాలని వారిని కూడా ఒప్పించడం జరిగింది. అది కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఆదే విధంగా నీటిపారుదల అభివృద్ధి సంస్థ ద్వారా కూడ గతంలో ఎప్పుడూ లేనటువంటి విధంగా ఈ యొక్క ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ రాష్ట్రంలో అద్వితీయమైన కృషి సాధించింది. ఇవి 1974 లో పెట్టిన సంస్థ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే రోజుకు ఈ సంస్థ కేవలం 932 బోర్‌వెల్స్ భూగర్భ జలానికి సంబంధించి నిర్వహిస్తే. గత 5 సంవత్సరాలలో 8 వేల బావులను నిర్మించింది. శ్రీపాదరావుగారు వారి జిల్లాలో ఐ డి.సి. సంస్థ ఏర్పాటు చేసిన బావులు పని చేయడం లేదన్నారు. ఆయితే ఈ ప్రభుత్వం రాకముందు ఆ జిల్లాలో కేవలం మూడు బావులే ఉండేవి. ఈ 5 సంవత్సరాలలో కనీసం 200 బావులు ఆ జిల్లాలో వేయడం జరిగింది. అయితే ఆ 200 బావులలోపని చేయనివి వుండవచ్చు. ప్రభుత్వం తరపున వెంటనే చర్యలు తీసుకొంటాము. గత ప్రభుత్వ హయాంలో 63 లిఫ్ట్ పథకాలు వుంటే ఇప్పటికి ఈ ప్రభుత్వం 123 పథకాలను పూర్తిచేసింది. గత ప్రభుత్వ హయాంలో 82 వేల ఎకరాలు మాత్రము సాగులోకి తీసుకవస్తే ఇప్పుడు ఈ సాll

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

ప్రభుత్వం 2 లక్షల 38 వేల ఏకరాలను సాగులోకి తీసుకరావడం జరుగుతున్నది. అదే విధంగా కరువు పీడిత ప్రాంతాలలోను, గిరిజన ప్రాంతాలలోను ముఖ్యంగా కొండల్లో, కొనల్లోను ఎస్ పి. కాంపొనెంట్ ప్లాన్ క్రింద ట్రైబల్ సబ్‌ల్యాండ్ క్రింద సబ్‌సర్వీసు డామ్‌లు. చెక్ డాములు, డైవర్షన్ స్కీమ్స్ ద్వారా ఇలా అనేక మైన పథకాలు రూపొందించి ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. కాబట్టి ఈ శాఖకు సంబంధించిన పద్దులను దయతో ఆమోదించాలని కోరుతూ సెలవు తీసు కొంటున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :- ఖమ్మం జిల్లాలో సింగభూపాలా నికి షెట్టర్స్ పెడతామని రెండు సంవత్సరాల నుండి వాగ్దానం చేస్తున్నారుకానీ ఇంత వరకు పెట్టడం లేదు. దాని క్రింద షెట్టర్స్ లేకపోవడం వలన ప్రతి సంవత్సరం కావలసినంత సాగు కావడంలేదు. ఆ షెట్టర్స్ కట్టడానికి ఏమయినా ఏర్పాట్లు పున్నాయా, లేవా?

శ్రీ టి. నాగేశ్వరరావు :- గత శాసన సభలో అస్యూరెన్స్ యివ్వడం జరిగింది. ఈ సంవత్సరం గేట్లు ఆర్డర్ యివ్వడం జరిగింది. త్వరలోనే ఏర్పాట్లు చేస్తాము.

శ్రీ పి. నర్సిరెడ్డి :- మహబూబ్‌నగర్ జిల్లాలో ముడుమాల గ్రామం దగ్గర కృష్ణా నదిపైన ఒక లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును ఒక కోటి 84 వేల రూపాయలతో గవర్నమెంట్ శాంక్షన్ చేసింది. ఈ పనికి టెండర్స్ కాల్‌ఫార్ చేయమని ఆర్డర్ వేసి మరల టెండర్స్‌ను ఆపివేయమని ఇక్కడినుండి ఆదేశాలు వెళ్ళినట్లు తెలిసింది. ఆ విధంగా గాకుండా ఈ కార్యక్రమాన్ని సక్రమంగా చేయడానికి తగిన చర్యలు తీసుకొంటారా? మైనర్ ఇరిగేషన్ క్రింద పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు కానీ లేపోతే ఇతరత్రా కానీ వున్న మెయిన్‌టెనెన్స్ గ్రాంట్స్ సక్రమంగా రిలీజ్ కావడం లేదు. కారణం ఏమిటి?

శ్రీ టి. నాగేశ్వరరావు :- కృష్ణానది మీద ముడుమాల ఎత్తిపోతల పథకా నికి ప్రభుత్వం శాంక్షన్ చేయడం జరిగింది. అయితే నాబాడ్ ఫైనాన్స్ కోసం పంపడం జరిగింది. వారు ఒప్పుకొన్న వెంటనే పని ప్రారంభిస్తాము. మెయిన్ టినెన్స్ గ్రాంట్స్ పాలసీ మాటర్‌కు సంబంధించిన విషయం కాబట్టి ప్రభుత్వ పరంగా ఆలోచిస్తాము.

1988_89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ కె. బుజ్జి (భద్రాచలం) :- ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్‌లో తాల్ బెరీ కుడికాలువ క్రింద గిరిజన ఎరియాలో ఆరువేల ఎకరాలు సాగు అయ్యే భూమి వున్నది. దీని గురించి కొన్ని కోట్ల రూపాయల ఖర్చుతో ఎడమ కాలువ కొంత భాగం పూర్తి అయింది. మరికుడి కాలువ పని ఎప్పుడు మొదలు పెడతారు?

శ్రీ టి. నాగేశ్వరరావు :- బుజ్జిగారు అడిగిన రైట్ కెనాల్‌కు ఫారెస్టు ఆబ్జక్షన్ వుంది. ప్రపోజల్స్ కేంద్ర ప్రభుత్వానికి పంపించాము. అది రాగానే పని ప్రారంభిస్తాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- మహబూబ్‌నగర్ డిస్ట్రిక్టులో ఏన్నో మైనర్ ఇరిగేషన్ సోర్సెస్, ఎన్నో బ్రీచ్ బ్యాంకులు వున్నాయి పోయిన సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ మెయిన్‌టినెన్స్‌కు. రెస్టోర్ చేయడానికి ప్రభుత్వం మంచి నయాపైసా యివ్వలేదు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఏమి పెట్టలేదు. మరి రీచ్ అయిన సోర్సెస్‌నన్నిటిని రెస్టార్ చేస్తూ మెయిన్‌టెనెన్స్ గ్రాంట్స్ ఎన్ని యివ్వడానికి ప్రతిపాదనలు, చర్యలు ఏమయినా వున్నాయా?

శ్రీ టి. నాగేశ్వరావు :- ఈ మెయిన్‌టెనెన్స్ గ్రాంట్స్‌కు సంబంధించి ప్రతి జిల్లాకు యిచ్చినట్లుగానే మహబూబ్‌నగర్ జిల్లాకు పెంచడం జరిగింది. బ్రీచ్ బ్యాంకులకు సంబంధించి వెంటనే పూర్తి చేయడానికి నిర్ణయం తీసుకొంటాము.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- మైనర్ మరియు మేజర్ ఇరిగేషన్ శాఖలకు చెందిన మంత్రులు ఏది అడుగుతే దానికి సమాధానం ఇస్తున్నారు. దాన్ని బడ్జెట్ ప్రపోర్షనేట్‌గా చూస్తే చెప్పలేకుండా వున్నాము. ముఖ్యంగా యూరోప్ ఎకానామిక్ కమ్యూనిటీ గ్రాంట్స్ క్రింద చాలా స్కీములు యి ప్రభుత్వం చేపట్టింది. వీటిని చేపట్టడమేగాకుండా కొన్ని స్కీములలో ఏంతో వాటర్ నిలిపి ఈ సంవత్సరం సేద్యానికి వుపయోగపడే అవకాశం కల్పించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. యి ప్రోగ్రామ్ క్రింద ప్రపంచ బ్యాంక్ ఇచ్చిన డబ్బు అయిపోయింది. క్రొత్తగా ఇలాంటి పథకాలు రాష్ట్రంలో చేపట్టడానికి ప్రభుత్వం అమెరికన్ ఏయిడ్ కాని, ఇంకా ప్రపంచంలో ఎదయినా ఒక కొత్త స్కీమును వెంటనే వెతికి దానితో నెగోషియేట్ చేసి దానిని మెటీరియలైజ్ చేయడానికి ఏదయినా ప్రయత్నం చేస్తున్నారా? భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో బ్యాంక్స్ ప్రపోర్షనేట్ ఎక్కువ వుంది కాబట్టి ప్రతి సంవత్సరం బ్రీచ్ అవుతూ వుంటాయి. మరి ఈ సోర్సెస్ అన్నిటిని కూడా కంప్యూటరైజ్ వ్యవస్థ ద్వారా - బ్రిచ్‌కు

ఎలా అవుతుంది. ఏన్ని బ్రీచ్ అయివున్నాయి. ఎంత అమౌంట్ దీనికి అలకేట్ చేస్తే అవి రిపేర్ అవుతాయి అనే అవగాహన కోసం ఏదయినా అలాంటి ఒక రోష్టర్‌ను రూపొందిస్తారా?

శ్రీ టి. నాగేశ్వరరావు :- విద్యాసాగరరావుగారు చెప్పినట్లు ఈ ఇ. సి. కార్యక్రమం 1989 జూన్ వరకు వుంటుంది. వచ్చే సంవత్సరంకూడా ఈ నిధుల తోటే పనులు కొనసాగిస్తాము. అదేవిధంగా యు.ఎస్ ఎ.తో 50 కోట్ల రూపాయల కొరకు నెగోషియేట్ చేయడం జరిగింది. వారు ఒప్పుకోవడం జరిగింది. ఈస్కీము అయిపోగానే దానిని కూడా ప్రవేశ పెడతాము. అదే విధంగా హాలెండ్ నుంచికూడా 56 కోట్ల రూపాయలకు సంబంధించి నెగోషియేట్ చేశాము వారు కూడా ఒప్పుకొన్నారు. హాలెండ్ నుంచి రు. 56 కోట్లు, యు.ఎస్. ఎ. నుంచి రు. 50 కోట్ల సహాయాన్ని పొందడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నది.

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :- చెరువులు, మైనర్ ట్యాంక్స్ మన ఆంధ్రదేశంలో బాగానే ఉన్నాయి. చెక్ డ్యామ్స్ రిపేర్ చేసుకోవడానికి, బ్రీచ్ తీయడానికి మైనర్ ఇరిగేషనుకు ఒక వ్యవస్థ అవసరం. కాబట్టి కంప్యూటరైజు చేసి దాని ద్వారా ట్యాంక్స్‌ను చెక్ చేసేదానికి ఒక వ్యవస్థ మీరు రూపొందించాలి.

శ్రీ టి. నాగేశ్వరరావు :- ఈ సంవత్సరమే మూడు చోట్ల కంప్యూటర్ సిస్టం ప్రారంభించి మొదలు పెట్టాము. తెలంగాణా, రాయలసీమ, కోస్తా, ఆంధ్ర ఈ మూడు సర్కిల్స్‌లో కంప్యూటరైజేషన్ చేసి ఎన్నో ట్యాంక్స్ మండలవారిగా పెట్టి వాటి యొక్క ఆయకట్ పరిస్థితిని కూడా కంప్యూటరైజేషను చేస్తున్నాము. త్వరలో ఆ కార్యక్రమం పూర్తి చేస్తాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతనగరు) :- అధ్యక్షా, నాగార్జునసాగరు పైన ఎత్తిపోతల పధకంలో వెంకటాయపాలెం, మోతాపురం, ఏనుకూరు శాంక్షను అయి ఉన్నవి. వాటిని ఇంతవరకూ ప్రారంభం చేయకపోవడానికి గల కారణం ఏమిటి? దీనితోపాటు నాగార్జున ఎడమ కాలువ పైన ఎత్తిపోతల పథకాలు పాలసీ నిర్ణయం అయిపోయింది. వెంకటాయపాలెం మంజూరు చేసారు. మోతాపురం మంజూరు చేసారు. ఏనుకూరు మంజూరు చేసారు. యీ మూడు విషయాల్లో ఇంతవరకూ పని ప్రారంభించకుండా ఉండడానికి గల కారణం ఏమిటి? సత్వరమే అమలు చేయడానికి సమాధానం చెప్పండి. అలాగే ఆకేరు, మునేరు కలిసేచోట తీర్థాల కొలతలు అయిపోయి. ఫిజిబిలిటీ ఉందని తెలిసింది. సాంకేతిక పరంగా కూడా నిర్ణయం జరిగింది న్నారు. 1988-89 లో పెడతామన్నారు. దానిని కూడా పెడతారా? తెలియజేయవలసిందిగా కోరుతున్నాను

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ టి. నాగేశ్వరరావు :- ఎడమ కాలువ క్రింద మూడు లిఫ్ట్ ఇరిగేషన్స్ చెప్పారు. మోతాపురం, వెంకటాయపాలెం, శాంక్షను చేయడం జరిగింది. యీ ఏనుకూరు సంబంధించి వాటరు ఏలొకేషను లేదు. ప్రాజెక్టు రిపోర్టులో లేదు. అంటే ఎత్తిపోతల పథకం నుంచి దాని కూడా సర్దాలని డిఫెక్ట్ ద్వారా గ్రామ ప్రజలు పూర్తిగా నష్టపోయారన్న ఉద్దేశంతో, ఖమ్మం జిల్లాకు కూడా ఎలాట్ చేసిన వాటరు ఏలాకేషనులో ఐ.డి.సి. ద్వారా రెకమెండు చేయడం జరిగింది వాటరు ఎలాకేషను అయిన తరువాత ఏనుకూరును కూడా తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. తీర్ధాల ఎత్తిపోతల పథకం యీ సంవత్సరం తీసుకొంటాము.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :- మొన్న వచ్చిన తుపాను వర్షాలకు జూలైలో 16, 17, 18 వ తేదీలలో 5 మైనర్ ప్రాజెక్టు తెగిపోయాయి వాటిని వేయడానికి అలోచన చేయడం లేదు. ప్రభుత్వానికి రిప్రజెంటేషన్ కూడా ఇచ్చాము. గండ్లు పూడ్చడంవల్లగాని, రింగ్ బండ్స్ వేయడం ద్వారా గానీ కనీసం రెండవ పంటకు అవకాశం ఎర్పడుతుంది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని నిధులు విడుదల చేస్తారా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ టి. నాగేశ్వరరావు :- యాదగిరిరెడ్డిగారు రిప్రజెంటేషన్ చూడగానే మైనరు ఇరిగేషను చీఫ్ ఇంజనీరును అక్కడికి పంపడం జరిగింది. 5 రింగ్ బండ్స్ వేసి పంట కాలం నాటికి పూర్తి చేస్తాము. తరువాత పర్మనెంట్ రిపేర్సు చేస్తాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- మైనరు ఇరిగేషను డిపార్టుమెంటు క్రింద ఉన్నటువంటి చిన్న చిన్న 100 ఎకరాలు, 150 ఎకరాలు లోపు ఉన్న ట్యాంకులను పర్కొల్యేషన్ ట్యాంక్స్‌గా మార్చే దానికి ప్రభుత్వం ఏమయినా ప్రత్యేక యాక్టు ఈ సమావేశంలో తీసుకువస్తుందా? దాని వల్ల కరువు ప్రాంతాలలో చాలా ఉపయోగం ఉంటుంది. రెండవ విషయం అనంతపురం జిల్లాలో ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు 20 వేల బావులు త్రవ్విస్తామని అన్నారు. వాగ్దానం చేసారు. దానిపైన కలెక్టరుగారు 3 సంవత్సరాల క్రితమే ప్రపోజల్స్ డీటెయిల్డ్ ఎస్టిమేషన్స్ వేసి ప్రభుత్వానికి పంపించారు. 3 సంవత్సరాలుగా పెండింగ్ ఉంది. ఎప్పుడు వెలుగు చూస్తుంది, అనంతపురం జిల్లాకు 20 వేల బావులు త్రవ్విస్తారా?

శ్రీ టి. నాగేశ్వరరావు :- పర్కొల్యేషన్ ట్యాంక్సు కంపల్సరీ చేసేదానికి యాక్టు ప్రవేశ పెట్టె ఉద్దేశం లేదు. ఈ ప్రాజెక్టు క్రింద ఉన్న రైతులు ఒప్పుకొంటే దానిని పర్కొలేషన్ ట్యాంక్‌గా మార్చేదానికి ఒప్పుకోవడానికి నిర్ణయించాము.

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

రాయలసీమ, ప్రాంతంలో ఇప్పటికే అనేక చెరువులను పర్కుృలేషన్ ట్యాంక్స్‌గా మార్చడం జరిగింది. బావులకు సంబంధించిన విషయం నా పరిధిలోకి రాదు.

శ్రీ బి. హనుమంతు (పాలేరు) :- నా నియోజక వర్గంలో మల్లెపల్లి, మోటాపురంలో లిఫ్ట్ ఇరిగేషన్ సర్వేచేసిఉంది. పని ఏప్పుడు ప్రారంభిస్తారు? మాదాపురం చెరువు దగ్గర నీరు వృధాగా పోయి ఇరిగేషన్‌కు పనికి రాకుండా పోతున్నది అది ఎప్పుడు ప్రారంభిస్తారు? లిఫ్ట్ ఇరిగేషన్ పెడతామన్నారు. ఎప్పుడు పెడతారు. 19 వ కాలువ మీద 7 సప్లమెంటరీ స్కీమ్స్ గురించి అప్లికేషన్ ఇవ్వడం జరిగింది. ఎప్పుడు చేపడుతున్నారు?

శ్రీ టి. నాగేశ్వరరావు :- చెరువు మాదారం లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి శాంక్షన్ చేయడం జరిగింది. అది వెంటనే ప్రారంభిస్తాము. దివాకరరెడ్డిగారు చెప్పిన బావుల సంగతి మా పరిధిలోకి రాదు.

శ్రీ డి. నారాయణరావు (పాతపట్నం) :- శ్రీకాకుళం జిల్లాలో వరహాలగడ్డ అని ఒక రిజర్వాయర్ స్కీం ఉంది. దానికి వన్ ల్యాక్ అండ్ అబౌ స్కీం మైనర్ ఇరిగేషన్ క్రింద గత సంవత్సరం వరకూ కేటాయించారు. కానీ ఈ సంవత్సరం కేటాయింపు ఏమీ కనిపించడం లేదు. రివైజ్డ్ ఎస్టిమేట్ కూడా అయింది. దానికి శాంక్షన్ ఇవ్వక అది ఆగిపోయింది. కనుక మంత్రిగారిని ఈ సంవత్సరం మంజూరు చేయాలని కోరుతున్నాను అలాగే ఇర మండలంలో గిరిజన పూలపేట అనే ఒక కొత్తచెరువు నిర్మాణంకు ఎస్టిమేషన్ పంపించారు. గొట్టా బ్యారేజ్ క్రింద వంశధార నదికి ఎడమ పైపున కట్టలేనందున సుమారు 100 మంది ప్రాణాలు కోల్పోయారు. దానికి కూడా వరకట్ట ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. అది ఈ మంత్రిగారి కంట్రోల్‌లో ఉందట. మన రాష్ట్రంలో 33 వేల పంచాయతీ రాజ్ చెరువులకు పునర్నిర్మాణానికి 45 లక్షల రూపాయలు ఇస్తున్నారు. దానివల్ల ఏమి జరగడం లేదు. పంచాయతీరాజ్ ఆధీనంలో ఉన్న చెరువులకు కేటాయించే 45 లక్షలు కాకుండా కనీసం వాస్తవ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని రు. 10. కోట్లు కేటాయించడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదా?

శ్రీ ఎం. కాశిరెడ్డి :- ప్రకాశం జిల్లాలో కనిగిరి నియోజక వర్గంలో పాలేరు సమీపంలో పైన ఒక కోటి 80 లక్షలకు స్కీం తయారు చేసి ఎస్టిమేట్స్ అన్నికూడా సిద్ధమయ్యి, ఇ.ఐ.సి స్కీంలో ఇన్‌క్లూడ్ అయ్యేదానికి ముఖ్యమంత్రిగారు ఆమోదించారు. నాకు తెలిసిన విషయం ఇ ఐ స్కీంలో ఇన్‌క్లూడ్ కాలేదు అంటున్నారు. 5 పంచాయతీ ప్రజలు సగం మంది వలసి పోయారు. రాళ్ళపల్లి స్కీం నార్మల్ స్కీం

1988–89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988–89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శాంక్షన్ కాలని మంత్రిగారిని కోరుతున్నాము. నాగార్జునసాగర్ రైట్ కెనాల్ రెండవ ఫేజ్ 124 మైళ్ళ నుంచి అది ఏక్స్టెండ్ కాలేదు. తీరని అన్యాయం ప్రకాశంజిల్లాకు జరిగింది. మంత్రిగారు కూడా సభలో ఒప్పుకొన్నారు. ఆల్టర్నేటివ్‌గా గుండ్లకమ్మ, పాలేరు, మాదేరు, మన్నేరు మూసీనది మీద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కట్టడానికి ఏ విధమయిన చర్యలు తీసుకొంటున్నారు? మోపాడ్ రిజర్వాయర్ క్రింద 20 వేల ఎకరాలకు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో వ్యవసాయం ఇరిగేషన్ క్రింద ఉన్నటువంటి ట్యాంక్ 1904 సంవత్సరంలో బ్రిటిష్ హయాంలో నిర్మాణం చేసారు. అది 7సంవత్సరాల నుంచి కూడా రైతులకు ఉపయోగపడక, పంటలు పండక నాశనం ఆయిపోయే పరిస్థితి ఉంది. 1986 సెప్టెంబర్‌లో రిజర్వాయర్ దర్శించారు. దాని మీద ఏలేరు నుంచి సప్లయి చానల్ ఉండడానికి, ఫ్లడ్ వాటర్ డైవర్ట్ చేస్తామని మంత్రిగారు చెప్పారు. ఏమి చర్యలు తీసుకొన్నారు? అసలే కరువు సమస్యలతో సతమతమవుతున్న ప్రకాశం జిల్లా.

శ్రీ టి. నాగేశ్వరరావు :- గౌరవ సభ్యులు అడిగిన పాలేటిపల్లి చెరువుకు ఒక కోటి డబై లక్షల శాంక్షన్ చేయడం జరిగింది. అయితే ఇ.ఇ.సి స్కీం క్రింద ఇప్పటికే రు. 57 కోట్ల పనులు చేపట్టడం జరిగింది. యు.ఎస్ ఎయిడ్ క్రింద ప్రపోజల్స్ చేసాము అది రాగానే దానిని టేకప్ చేస్తాము. రాళ్ళపల్లి చెరువు నార్మల్ స్కీంలో ఈ సంవత్సరం తీసుకొంటాము.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన నాగార్జున
సా॥ 5-50 సాగరు రైటు కెనాల్ ఎక్స్టెన్షను, మొదట ప్రతిపాదనలోవుంది ఒరిజనల్ ప్రాజెక్టులో ఆ తరువాత నాగార్జునసాగరు ప్రాజెక్టులో సప్లిషియంట్ వాటర్ ఎలోకేషను లేదని 126 మైలు వరకు అపు చేయడం జరిగింది. దానిపైన, అక్కడి ప్రాంతాలు చాలా వెనుకబడి వున్నవి. దుర్భిక్షముతో సతమతమవుతున్నాయి గాబట్టి అ ప్రాంతాలకు అల్టర్నేటివ్ స్కీమ్సు ఏవైనా సజెస్టు చేయాలని అక్కడి నుండి ప్రభుత్వానికి రిప్రిజంటేషన్సు యివ్వడం జరిగింది. దాని తరువాత గుండ్లకమ్మ మీద ఒకస్కీంను డీటైల్డ్‌గా యిన్వెస్టిగేట్ చేసి సిడబ్ల్యు సి.కి కూడ పంపించడం జరిగింది.

మూసీ పైన మానేరు పైన రెండు స్కీమ్సు ప్రభుత్వ యిన్వెస్టిగేషనులో వున్నవి యిప్పుడు. ప్రిలిమినరీ యిన్వెస్టిగేషను జరిగింది. డీటేల్డు యిన్వెస్టిగేషనులో వున్నవి అదే విధంగా వారు చెప్పినటువంటి రిజర్వాయరుకు పాలేరు నుండి సప్లిమెంటల్ చానల్ యిస్తురా దాని కార్యక్రమము ఏ విధంగా చేయ్యాలనేది యిన్వెస్టిగేషనులో వుందని తెలియ జేస్తున్నాను.

1998-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

లక్ష్మీనారాయణగారు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ గురించి అడిగారు. ఈ కాలవల త్రవ్వే కార్యక్రమము ఆపలేదు. అవి చురుకుగా జరుగుతున్నాయి. టన్నెలా లిఫ్టా అనే దాని గురించ ఒక ఎక్స్‌పెర్ట్ కమిటీని వేశాము. ఇప్పటికి ఒకసారి డిల్లీకి పోయి అక్కడ వున్న ఎక్స్‌పెర్ట్స్‌తో ఒక సిటింగ్ జరపడం అయింది. రెండవసారి డిల్లీకి వెడుతున్నారు. పైనల్ డిసిషను రెండు మూడు నెలల్లో తీసుకొని దాని కార్యక్రమము ఉధృతంగా చేపడుతామని తెలియజేస్తున్నాను. రెండవది. శ్రీరాం సాగరు ప్రాజెక్టు-II స్టేజీని గురించి అడిగారు. దానిని కూడా సిడబ్ల్యుసి. ఆమోదము వచ్చిన వెంటనే ఆ పని కూడ మొదలు అవుతుందని తెలియజేస్తున్నాను. ఎస్.ఎస్. ప్రాజెక్టు క్రింద డైవర్షన్ స్కీమ్సు గురించి అడిగారు. అని కూడ చేపడుతామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి (పర్గి) :- అధ్యక్షా. రంగారెడ్డి జిల్లాలో వున్నటువంటి గండిపేట. హిమాయత్ సాగర్ పర్మనెంట్ ఏరియా క్రింద వున్నవి. మాకు గ్రౌండువాటరు వుపయోగించుకోడానికి మంత్రిగారు బోర్‌వెల్స్ యివ్వడం జరిగింది కాని పెద్ద మొత్తంలో యివ్వాలని చెప్పడం జరిగింది. వాటి నుండి హైదరాబాద్ సిటీకి వాటరు సప్లయి జరుగుతున్నది. కాబట్టి అక్కడ మాకు ప్రాజెక్టులు కట్టుకోడానికి వీలులేదు. కాబట్టి గ్రౌండు వాటరును వుపయోగించుకోడానికి, ఐడిసి. క్రింద ఎక్కువ బోర్‌వెల్స్‌ను యిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- రంగారెడ్డి జిల్లాలో గతములో 17 బోర్‌వెల్స్ వుండేవి. ఈ ప్రభుత్వం గత అయిదు సంవత్సరాలలో 300 బావులను నిర్మించింది. అదే విధంగా ఆ జిల్లాలో ప్రత్యేకమైనటువంటి స్ప్రింకులర్ ఇరిగేషను సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని అందుకు మూడుకోట్ల రూపాయలు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

డాక్టర్ ఎస్. వేనుగోపాలచారి :- అధ్యక్షా, వెనుకబడిన ఆదిలబాదు జిల్లాలో ఐడిసి. స్కీమ్సు - సుద్దవాగు, కమలకోట, చిట్యాల లిఫ్ట్ యిరిగేషను స్కీములు, గత సంవత్సరము నుండి 6 లక్షల రూపాయలు లేక ఆగిపోయి దాదాపు వేయి ఎకరాలలో పంట కావడం లేదు. దాని గురించి మంత్రిగారికి రిప్రజంటేషను యివ్వడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెటులో 5 లక్షలు యిచ్చి 800 ఎకరాల పారకానికి అవకాశం కల్పిస్తారా? మరొకటి. మేజరు ఇరిగేషనుకు సంబంధించిన ప్రశ్న. ఆదిలాబాదు జిల్లాలో గత మూడు దశాబ్దాలుగా స్వర్ణ ప్రాజెక్టుకు పర్మనెంటులైనింగు లేదు. నేను శాసనసభ్యుడిగా ఎన్నిక అయినప్పటినుండి రిప్రజంటేషన్సు ఇస్తున్నాను

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్ధన

మొన్న దయతో ముఖ్యమంత్రిగారు లైనింగ్‌కు ఒప్పుకున్నారు. కాబట్టి యీ సంవత్సరము అయినా లైనింగు కొరకు డబ్బులు మంజూరు చేస్తారా అని అడుగుతున్నాను. పోతే గతసంవత్సరము అదిలాబాదు, నిజామాబాదులకు సంబంధించి ఎత్తిపోతల పథకము చేపట్టడానికి ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ రికమండేషన్సు ప్రకారము సరస్వతీ కాలువ బ్యాక్ వాటర్సుతో నిజామాబాదు జిల్లాలో, అదిలాబాదు జిల్లాలో ఎత్తిపోతల పథకాలను చేపట్టాలనే ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద వున్నవి. అందుకని యీ సంవత్సరానికి నిజామాబాదు జిల్లాలో ఒక స్కీముకు, అదిలాబాదు జిల్లాలో ఒక స్కీముకు, మంజూరీ యిస్తారా?

శ్రీ టి. నాగేశ్వరరావు :- గౌరవ సభ్యులు చెప్పినటువంటి మూడు ఎత్తిపోతల పథకాల పని నడుస్తున్నది. పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వానికి వుంది. పూర్తి చేస్తాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- నా ప్రశ్న యిద్దరు మంత్రులకు సంబంధించినది. నల్లగొండ జిల్లాలో లెఫ్ట్ కెనాల్ మీద వున్నటువంటి లెఫ్టు ఇరిగేషన్లు, మేజరు యిరిగేషను వారి బిడ్డ. మైనరు ఇరిగేషను వారు ఐడిసి. ద్వారా పెంచుతున్నారు. అందుకని వారు ఏమంటారంటే నాబిడ్డ కాదు. నన్ను ఎందుకు మేంటేన్ చేయమంటారు అని మోటారు చెడిపోయినా, స్టార్టరు చెడిపోయినా, పైప్ పగిలిపోయినా. నేను పెట్టను, నావద్ద పైస లేదంటాడు యం.డి. గారు. వీరు డబ్బులివ్వరట, వారు అక్కడ అప్పు కట్టడం లేదు. మేంటెయిన్ చేయకపోతే ఏమిటీ పరిస్థితి? ఉన్న ప్రాజెక్టులను బందు పెట్టెదానికా? తల్లి, పిల్లా కొట్లాడుకొని అల్లుడిని యిరుకులో పెట్టినట్లుగా వుంది ఇద్దరు మంత్రుల మధ్య మా పరిస్థితి. దీనికిఏమి చెబుతారు? మీరుడబ్బు ఎందుకు యివ్వడం లేదు? అప్పు ఎప్పుడు కడుతారు. అసలు వాటిని మేంటేన్ ఎందుకు చేయడం లేదు?

శ్రీ టి. నాగేశ్వరరావు :- ఆ విషయము పూర్తిగా రాఘవరెడ్డిగారికి తెలుసు ప్రతి సమావేశానికి ఆయనను పిలుస్తున్నాము. అక్కడ 18 కో-అపరేటీవ్ లిఫ్ట్ యిరిగేషను పథకాలను వారు కో-అపరేటివ్ సెక్టారులో నిర్మించుకున్నారు. అయితే అవి డిఫంక్టు అయిపోయి నడవని పరిస్థితులలో మా కార్పొరేషనుకు ధారాదత్తం చేశారు. మేము నడుపుతున్నాము. అయితే వాటిని నిర్మించుకున్నప్పుడు చేసిన అప్పులకు సంబంధించిన విషయం ప్రభుత్వములో పెండింగ్‌లో వుంది. రేపు రాబోయే మూడు రోజుల్లో పైనల్ మీటింగు పెడుతున్నాము. దానికి రాఘవరెడ్డి గారిని పిలుస్తామని మనవి చేస్తున్నాను.

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ మహమ్మదు జానీ :- ఈ రాష్ట్రానికి చాలా ప్రాముఖ్యత కలిగిన ప్రశ్న. తెలుగు గంగ మొత్తం ప్రాజెక్టుకు ఎస్టిమేట్ ఎంత? ఇప్పటివరకు ఎంత ఖర్చు పెట్టారు? ఈ సంవత్సరం ఎలాట్ చేసింది ఎంత? పోయిన సంవత్సరం ఎలాట్ చేసింది ఎంత? ఖర్చు పెట్టింది ఎంత? ఈ ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :- తెలుగుగంగ ప్రాజెక్టుకు అయ్యేఖర్చు రు. 873 కోట్లు. మొత్తం యిప్పటి వరకు 209 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. దీనిలో తమిళనాడు యిచ్చిన నిధులు కేవలం రు. 47 కోట్లు మాత్రమే. ఇంతకు ముందే చెప్పాను దీని నుండి రాయలసీమ ప్రాంతాలకు 1990 ఆఖరు నాటికి పార్షియల్ బెనిఫిట్స్ యివ్వాలనే దృక్పథముతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. పోతే యీ సంవత్సరము రు. 85 కోట్లు పెట్టాము. పోయిన సంవత్సరము లెక్కలు రెడీగా లేవు, తరువాత అందజేస్తాను సమాచారము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు :- శ్రీకాకుళం జిల్లాలో మహేంద్రతనయ నది మీద పైడిగాం ప్రాజెక్టు వుంది. దాని క్రింద ఎస్యూర్డ్ ఆటరు 5 వేల ఎకరాలకు ప్రభుత్వము సంకల్పించి ఆ రోజు ప్రాజెక్టును కట్టారు. అయితే దాని మీద ఒరిస్సా ప్రభుత్వమువారు అడ్డకట్టలు కట్టి - మనకు రైపేరియన్ రైట్స్ వున్నప్పటికీ ఒక చుక్క నీరు కూడ మనకు రాకుండా చేయడం వల్ల ఆ 5 వేల ఎకరాలకు నీరు రావటం లేదు. కాని రెవిన్యూ వారు మాత్రము శిస్తు వసూలు చేస్తున్నారు. దీని మీద యింతకుముందు యీ సభలో ప్రస్తావన తెచ్చినప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్లి దాని

6-00 మీద కేసు వేసి పరిష్కారం చేస్తామని చెప్పారు. అది సుప్రీం కోర్టులో కేసు వేసారా లేకపోతే రైతులను వెళ్లమని అంటారా? ఆ సమస్యను ఏవిధంగా పరిష్కారం చేస్తారు?

శ్రీ టి. నాగేశ్వరరావు :- ఒరిస్సా ప్రభుత్వానికి మనం మెయిన్‌టెనెన్సు గ్రాంటు క్రింద కొంత డబ్బు ఇవ్వవలసి ఉంది. గతంలో ఆ బాకీ ఉంది అని అబ్జక్షను వచ్చింది. అయితే ఈ సంవత్సరం ఆ బాకీ కట్టడం జరిగింది. ఇంకా అబ్జక్షను ఉంటే మా అధికారులను ఒరిస్సా రాష్ట్రానికి పంపించి అక్కడున్నటువంటి అబ్‌స్ట్రక్షన్సు అన్నీ తీయించే ఏర్పాటు చేస్తాము.

శ్రీ పి.హెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) :- దురదృష్టవశాత్తు గత సంవత్సరం 60 కుంటలు, చెరువులు తెగిపోయాయి. మినిష్టరుగారు అసెంబ్లీలో వాగ్దానం కూడా చేసారు. కాని ఇప్పటికి నిధులు విడుదల కాలేదు. ఆ గండ్లు పూర్తి కాలేదు. అందువల్ల దయచేసి ఈ సంవత్సరం అయినా రు. 30 లక్షలు వెంటనే రిలీజ్ చేస్తారా? అని నర్సాపూర్, గజ్వేల్, జోగిపేటలలో ఉన్నాయి.

## 1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
## 1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ టి. నాగేశ్వరరావు :- అధ్యక్షా, శ్రీ విఠల్ రెడ్డిగారు చెప్పినటువంటి చెరువులసంఖ్య కరెక్టుకు. అవన్నీ పంచాయతీ రాజ్‌శాఖ క్రిందఉన్నాయి. ఇరిగేషన్ శాఖ క్రింద ఉన్న చెరువులన్నీ పూర్తి చేయడం జరిగింది. ఒకవేళ ఇంకా ఏమైనా ఉంటే తప్పకుండా పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఏ. ధర్మారావు :- అధ్యక్షా, కృష్ణా వెస్టరన్ డెల్టాలో వెస్టరన్ బ్యాంకు కెనాల్ మీద దుగ్గిరాల నియోజక వర్గంలో వల్లభాపురం అనే గ్రామం దగ్గర ఒక వంతెన నిర్మించడానికి 1984లో ఈ ప్రభుత్వం శాంక్షను చేస్తూ ఒక జి.ఓ ఇస్యూ చెసింది. 1984 ఏప్రిల్‌లో దానికి శంకుస్థాపనకూడా చేసారు. అప్పుడు తెలుగుదేశం మంత్రిగారు వచ్చారు, జిల్లా శాసనసభ్యులంతా వచ్చారు. ఇప్పుడు చీఫ్ ఇంజనీరుగా ఉన్నటువంటి రాధాకృష్ణమూర్తిగారు అప్పుడు ఎస్.ఇగా ఉండి శంకుస్థాపన చేయించారు ఆ వంతెన రు. 27 లక్షలకు ఎస్టిమేట్ చేయడం జరిగింది. నాలుగు సంవత్సరాలు గడిచిపోయింది. టెండర్లు పిలుస్తున్నారు. క్యాన్సిలు చేస్తున్నారు తప్ప ఇంతవరకు ఆ వర్కు ప్రారంభించలేదు. దీనికి కూడా కేంద్ర ప్రభుత్వం క్లియరెన్సు రాక ఆగిపోయిందా? కాంగ్రెస్ లెజిస్లేటర్ నియోజకవర్గం లోనిది కనుక చేయకూడదని ఆపారా? లేకపోతే ప్రభుత్వం దగ్గర ఆ 27 లక్షలు లేక ఆపారా? ఇది పునాదిరాళ్ళ ప్రభుత్వం అనుకొంటున్నారు. శంకుస్థాపనచేసి 4 సంవత్సరాలనుంచి అలాగే ఉంచడంవల్ల ఆ అప్రతిష్ఠ వచ్చింది. అందువల్ల ఆ అప్రతిష్ట పోగొట్టుకొనడానికి వెంటనే ఈ వర్కు చేబడతారా? ఈ మూడు సంవత్సరాలనుంచి నేను ఈ శాసనసభలో మూడు సార్లు రెయిజు చేసాను. అయినా దానిని ఇంతవరకు ప్రారంభించలేదు. వెంటనే దానిని ప్రారంభిస్తారా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :- ఎస్టిమేటు రు. 27 లక్షల నుంచి 40 లక్షలకు పెరిగింది. ఎకనమిక్ డిజైన్ మొదలైనవన్నీ గవర్నమెంటు ఎగ్జామినేషనులో ఉన్నాయి. అవి సిడిఒ దగ్గర ఉన్నాయి. సి.డి.ఒ నుంచి రిపోర్టు వచ్చిన వెంటనే మొదలు పెడతాము.

శ్రీ ఎన్. రామిరెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యులు అనేకమంది ఇరిగేషను పద్దుపై మాట్లాడుతూ 10 మంది శాసన సభ్యులవరకు ఈ పవర్ డెవలప్‌మెంటు డిమాండు మీద వారివారి అభిప్రాయాలు తెలియజేసారు. అదే విధంగా వారు కొన్ని ఆచరణయోగ్య మైనటువంటి సూచనలు కూడా చేసారు. వారిని మనసారా అభినందిస్తూ తమద్వారా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గత 5 సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పరిపాలనలో విద్యుత్ ఉత్పాదనలో కాని పంపిణీ నిర్వహణలో కాని

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

గణనీయమైన అభివృద్ధి సాధించామని మనవిచేస్తున్నాను. కాని మన విద్యుత్ ఉత్పాదన అంతా మూడు వంతులలో 2 వంతులు జల విద్యుత్ మీద ఆధారపడి ఉండడం. మూడింట ఒక వంతు మాత్రమే థర్మల్ విద్యుత్ ఉత్పాదన మీద ఆధారపడి ఉండడం జరుగుతున్నది గత 4 సంవత్సరాల కాలంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి జలాశయాలలో నీటిమట్టం కనీస స్థాయికి తగ్గిపోవడంవల్ల జలవిద్యుత్ ఉత్పాదన చేసుకోలేకపోయాము. అందువల్ల హైటెన్షను కంజ్యూమర్సుమీద విద్యుత్ కోత విధించవలసిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా ఎల్.టి. కంజ్యూమర్సుమీదకూడా కొంత తగ్గించవలసిన పరిస్థితి ఏర్పడింది. గత నెల నుంచి వర్షాలు పడడంవల్లజలాశయాలలో నీటిమట్టం పూర్తి స్థాయికి పెరగడంవల్ల ఏ విధమైన కోత లేనట్లు నిన్ననే ప్రకటించడం జరిగిందని మీకు మనవిచేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం గత 5 సంవత్సరాల కాలంలో ఎంతో ప్రగతి సాధించింది. అంతకుముందు వ్యవసాయ బావులకు 5,15,531 కనెక్షన్సు ఉంటే 5 సంవత్సరాల కాలంలో అవి 9,45,577 వరకు పెంచాము. అంటే 53 శాతం పెరిగింది.

శ్రీ కె. బాపిరాజు :- అధ్యక్షా, గత 5 సంవత్సరాలనుంచి ఎలక్ట్రిసిటీ విషయంలో బాగా చేసామని, గణనీయంగా చేసామని మంత్రిగారు చెబుతున్నారు. భగవంతుని దయవల్ల వర్షం కురిసింది. కనుక మనం ఈనాడు అసెంబ్లీలో కూర్చున్నాము. వర్షాలు లేక మీరు ఎంత పవర్ కట్ ఇంపోజు చేసారనే విషయం మరచిపోతున్నారు. మీరు చేసిన ఘనకార్యాల గురించి చెబుతున్నారు, ఇది ధర్మమా?

శ్రీ ఎన్. రాజరెడ్డి :- 1983 నాటి వరకు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి మొత్తం రాష్ట్రంలో వ్యవసాయ బావులకు 5.15,531 కనెక్షన్సు ఉంటే ఇప్పుడు మార్చి 31వ తేదీనాటికి 9,45,577 వరకు పెంచాము. ఇప్పుడు 9 లక్షల 87వేలకు పెరిగింది 85 శాతం పెరిగిందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా పారిశ్రామిక రంగంలో 66,405 ఉంటే ఇప్పుడు 99,465 వరకు పెంచడం జరిగింది అది 50 శాతం పెరిగిందని మనవిచేస్తున్నాను. సబ్‌స్టేషన్సు 404 ఉంటే మొన్న మార్చికి 820 వరకు పెంచడం జరిగింది. అంటే 100% పెరిగిందని మనవిచేస్తున్నాను. ఈ రోజున ఎలక్ట్రిసిటీ సర్‌ప్లస్ ఉంది. వ్యవసాయదారులకు, ఎల్.టి. కంజ్యూమర్సుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పొరుగు రాష్ట్రాలనుంచి సమయానుకూలంగా కొంత విద్యుచ్ఛక్తి తీసుకొని సప్లయి చేయడం జరిగింది - విద్యుత్ కోత విధించినప్పుడు ఇప్పుడు హైడల్, థర్మల్ విద్యుత్ ఉత్పాదన 3:1 ఉంది. దానిని 2:1 చేయాలని ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించారు. దానిని చేబట్టడానికి అన్ని కార్యక్రమాలు చేబడుతున్నామని మనవిచేస్తున్నాను.దానిలో భాగంగా గతసంవత్సరం సబ్‌స్టేషను

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

మెరుగు పరచి ట్రాన్స్ ఫార్మర్స్ సామర్థ్యాన్ని పెంచి లైన్‌లాసెస్ తగ్గించడం జరిగింది. 1983 నాటికి 23 శాతం ఉన్నటువంటి లైన్ లాసెస్‌ను 18.5 శాతం వరకు
సా॥ 6-10 తగ్గించడం జరిగిందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరము 75 యల్ టి. 15 ఇ యన్ టి ట్రాన్స్ ఫార్మర్స్ నెలకొల్పబడి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది ఈ సంవత్సరము 31 ఇ యన్ టి ట్రాన్స్ ఫార్మర్స్ 50 యల్ టి సబ్‌స్టేషన్స్ నెలకొల్పాలని యింకా ముందు జరగబోయే కార్యక్రమంలో సామర్థ్యముగల ట్రాన్స్ ఫార్మర్స్ ఏర్పాటు చేసి లైను లాసెస్ లేకుండా ఫ్రీక్వెంట్‌గా ఇంటరప్షను లేకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. రామగుండంలో యన్ టి పి సి మనకు 27 శాతము యివ్వవలసి ఉంటే దాని ప్రకారంగా 50 మెగావాట్స్ జూనులో యివ్వడం ప్రారంభించారు, 140 మెగావాట్స్ కావడం వలన, తరువాత కేంద్ర రంగము నుంచి 298 మెగావాట్స్, కాల్పాకం నుంచి 40 మెగావాట్స్, 90 మెగావాట్స్ ఈ విధంగా అన్నీ కలిపి 4100 మెగావాట్స్‌కు రావడం జరిగింది. అందువలన ఈ సంవత్సరం విద్యుత్ కోత ఉండదు. ముద్దనూరు థర్మల్ పవరు స్టేషనుకు ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేశారు. లే అవుట్ కార్యక్రమం పూర్తి అయింది. సివిల్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. మిగతా దాని కోసము వరల్డ్ బ్యాంకు లోను కోసము సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాయడం జరిగింది.

గ్యాసు బేస్టు ప్రాజెక్టు విజ్జేశ్వరం వద్ద 99 మెగావాట్ల ఉత్పత్తి గురించి కార్యక్రమము చేపట్టడం జరిగింది. నీటి కోసం గ్యాసు టర్బన్స్ బి.హెచ్.ఇ.యల్ వారు సప్లయి చేస్తామన్నారు. 1989 నాటికి 39 మెగావాట్స్ ఉత్పత్తి అవుతుందని అంచనా కె.టి.పి. యస్‌లోను రామగుండంలోను యింకా ఎక్కువ శక్తిని పొందే విధంగా లేటెస్టు మెథడ్స్ ఉపయోగించి ఉత్పత్తి శక్తిని పెంపొందించే కార్యక్రమాలు చేపట్టామని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ప్రస్తుతం ఉన్న వివిధ సబ్‌స్టేషన్ల ప్రసార సామర్థ్యాన్ని పెంచడం ద్వారా లైను లాసెస్ లేకుండా చేయడం ద్వారాదానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది. మనకు పెరుగుతున్న డిమాండును ఆదుకోవడానికి అనేక విధాల కార్యక్రమాలు చేపట్టామని మనవి చేస్తూ డిమాండును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె సి. దివాకర రెడ్డి :- మంత్రిగారు నిన్న మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సర్‌ప్లస్‌గా వచ్చిందని చెప్పారు. అందుకు సంతోషం. ఈ సంవత్సరం విద్యుత్ కోత ఉండదని మంత్రిగారు చెప్పగలుగుతారాఅనిఅడుగుతున్నాను. ముద్ద

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

నూరు థర్మల్ పవర్ స్టేషనుకు ఒక కోటి రూపాయలు యిచ్చారు. 500 కోట్లరూపా ఖర్చు పెట్టవలసిఉండగా ఒక కొటిరూపాయలు కేటాయించారు. ఈ విధంగా అయితే ఎప్పటికి500కోట్ల రూపాయలు మీరు ఖర్చు పెడతారు? ఒకటి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తుందని ప్రభుత్వం అనుకుంటున్నదా? థర్మల్ పవర్ స్టేషను ఇంప్రూవ్ చేసుకోవలసిన అవసరం ఉంది. థర్మల్ ప్రాజెక్టు లో ఎక్స్పర్ట్సు ఉన్నారా? థర్మల్ స్టేషన్సులో ఎక్స్పర్ట్స్ ఉండాలి. వారు ఉన్నారు?

శ్రీ యస్. రాజిరెడ్డి :- ముద్దనూరు థర్మల్ పవరు స్టేషనుకు 10 కోట్ల రూపాయలు కేటాయించబడింది. యిందులో పనులు చురుకుగా సాగుతున్నవి. మిగతా దానికి వరల్డు బ్యాంకు లోను కోసము సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాయడం జరిగింది. థర్మల్ విషయంలో అని తెలిసిన ఎక్స్పర్ట్ శ్రీ రామరావు గారు బోర్డు మెంబరుగా ఉన్నారు. చీఫ్ ఇంజనీరు గారు కూడ ఉన్నారు.

శ్రీ యస్. రాఘవరెడ్డి :- మంత్రిగారు అన్ని విషయాలు చెప్పారు. ఒక విషయం మరచిపోయారు. ప్రతి సబ్ స్టేషనుకు రోలింగు స్టాక్సు ఉండాలి. 2 శాతం ఉండాలని బోర్డు నిబంధనలో ఉంది. అది అమలు జరగడం లేదు. దీనివలన రైతులు వినియోగదారులు నష్టపడుతున్నారు. ట్రాన్సు ఫార్మర్సు కాలిపోవడం వలన 10,15 రోజుల వరకు కరెంటు ఉండడము లేదు. ట్రాన్సు ఫార్మరును 10,15 రోజులైనా తీసుకుని పోయి మార్చడం లేదు. వాటిని చూసే నాథుడులేడు. అవి కాలిపోవడం వలన రైతులు వినియోగదారులు యిబ్బందులు పడవలసి వస్తున్నది. ట్రాన్సు ఫార్మరు విషయంలో దిక్కు దివాణం లేదు యీనాటికి. అందులో అయిల్ వేయకపోవడం వలన ట్రాన్సు ఫార్మర్సు కాలిపోతున్నవి. ప్రతి సబ్ స్టేషనులోను, మండల హెడ్క్వార్టర్సులో రోలింగు స్టాకు ఎర్పాటు ఏర్పాటు చేయిస్తారా? చాలాగ్రామాలలో హెల్పర్స్, ఎలక్ట్రిసిటీ స్టాఫ్ లేదు. సబ్ స్టేషన్సులో ట్రాన్సుఫార్మర్సు కాలిపోకుండా ఎలర్ట్గా ఏర్పాట్లు చేయిస్తారా?

శ్రీ యస్. రాజిరెడ్డి :- రోలింగు స్టాకు ఉన్నవి. 645 డిస్ట్రిబ్యూషను ట్రాన్సు ఫార్మర్సు యివ్వడం జరిగింది. 1104 మండల హెడ్క్వార్టర్సు లోను 800 పైన హెడ్క్వార్టర్సు చేయడం జరిగింది. యింతవరకు అదనంగా 645 చేయబడినవి.

శ్రీ యస్. రాఘవరెడ్డి :- చేయలేదు.

శ్రీ యస్. రాజిరెడ్డి :- క్యాజువల్ లేబరును హెల్పర్సుగా తీసుకోవాలని నిర్ణయం జరిగింది. వారికి ఇంటర్వ్యూస్ జరుగుతున్నవి. సూపర్వైజర్సు, లైసు ఇనె

1988_89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

స్పెక్టర్సుకు రిటెన్ టెస్ట్ జరిగింది. రిజల్ట్సు ఎనౌన్సు చేశారు. ఓరల్ ఇంటర్వ్యూ ఈ నెలలో జరుగుతుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- ఎలక్ట్రిసిటీ ప్రాబ్లమ్సు గురించి కానిస్టిట్యూయన్సీ కమిటీలు ఏర్పాటు చేశారు. అవి ఆర్నమెంటల్ కమిటీస్ లాగానే ఉంటున్నవి. ఆ కమిటీలు మీటింగులు పెట్టినప్పుడు స్పెసిఫిక్‌గా ఇ.ఇ ను కూడా ఎటెండు అవ్వాలని స్పెసిఫిక్‌గా ఆదేశాలు యివ్వడం జరిగింది. ఆర్ ఇ.సి. స్కీము క్రింద శాంక్షను చేసినటువంటి మెటీరియలు, మనీ ఎలక్ట్రిసిటీ బోర్డు మూడు సంవత్సరాల క్రిందటే డ్రా చేసినది. అవి కంప్లీటు చేయలేదు. అస్కీమ్సు ఎప్పటికి పూర్తి చేస్తారు? నేను మేజరు ఇరిగేషను మంత్రిగారినే అడగాలని అనుకున్నాను. జూరాల ప్రాజెక్టును 300 మెగావాట్స్ ప్రాజెక్టుగా ఎలక్ట్రిసిటీ బోర్డు తక్షణమే చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి తగు చర్యలు తీసుకునే ప్రతిపాదన ఏమైనా ఉందా? అట్లాగు లేకపోతే ఆదేశాలు జారీ చేస్తారా?

Sri N. RAJI REDDY :- Installation of six units of 36.9 units at an estimated cost of Rs. 137- crores was sent by the Government of Andhra Pradesh to the Government of Karnaraka on 25.4. 1986.

దీని గురించి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. దానిని చేపట్టడం జరుగుతుంది. కానిస్టిట్యూయన్సీ కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీకి కన్‌సర్న్ యం.యల్.ఏ చైర్మనుగా ఉంటారు. అందులో మండలాధ్యక్షులు, యం డి.ఒ గవర్నమెంటు నామిని ఒకరు సభ్యులుగా ఉంటారు ఉన్న వారితో కార్యక్రమాలు చేపట్టమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పెండింగు ఎప్లికేషన్సు ప్రయారిటీ ప్రకారం ఎక్జిక్యూట్ చేయవలసి ఉంటుంది. ఏ.డి.ఇ తో. అక్కడ కమిటీ నడుపుకోవచ్చును. సక్రమంగా కమిటీ వారి సూచనలు పాటించవలసిందిగా ఆదేశాలు జారీ చేయబడతాయి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- ఎ.డి.ఇ. తో కాదు. ప్రతి సమావేశానికి ఇఇ.ఎటెండు అవ్వాలని ఖచ్చితంగా ఆదేశాలు జారీచేయాలి.కానిస్టిట్యూయన్సీ కమిటీలు వలన కార్యక్రమాలు ఏమీ జరగడం లేదు. పని జరగడంలేదు. ఏదో దీని వలన పనులు జరుగుతాయి అని ప్రజలు ఆశపెట్టుకుంటున్నారు. ఇ.ఇ కమిటీకి ఎటెండు అవ్వాలని వారు ఇచ్చిన సూచనలు ఖచ్చితంగా అమలు చేయాలని మీరు ఆదేశాలు యివ్వండి. కానిస్టిట్యూయన్సీ కమిటీకి పవర్సు యివ్వండి. ఆర్.ఇ.సి. స్కీమ్సు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ యన్. రాజిరెడ్డి :- ఎ.డి.ఇ. కన్వీనరుగా పెట్టడం జరిగింది. డి ఇ. కోరిన మీదట రావడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకరు :- డి ఇ. గారు ఎటెండు అయ్యేటట్లు చూడండి.

శ్రీ యన్ రాజిరెడ్డి :- పరిశీలిస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- ఆర్.ఇ.సి. గురించి చెప్పలేదు. డి.ఇ.సి

6-20 పంపేటట్లు ఆదేశాలిస్తున్నారా? పవర్ వుంటేనే పని జరుగుతుంది. లేకపోతే కమిటీలు వేస్టు అయినట్లే.

శ్రీ ఏస్ రాజిరెడ్డి :- ప్రతిసారి అటెండ్ కావడం కష్టము. ఈ సంవత్సరం మొదటి మీటింగునకు బడ్జెటు ఎలాకేట్ చేసే సందర్భములో అటెండ్ అవడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ డి. కె సమరసింహారెడ్డి :- నియోజకవర్గములోని కమిటి మీటింగునకు అటెండ్ అవడంలో వున్న కష్టమేమిటి?

శ్రీ ఎస్. రాజిరెడ్డి :- మొదటి మీటింగునకు ప్రయారిటీ ఫిక్స్ చేసిన దానికి తప్పకుండా, డి.ఇ. ఖచ్చితంగా అటెంట్ అవుతారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- ప్రతి మీటింగునకు అటెండ్ కావలెను. గడిగడికి మీటింగులు పెట్టరు కదా.

శ్రీ ఎన్. రాజిరెడ్డి :- ఆయనకు ఒక సర్కిలే కాదు. 4-5 సర్కిల్స్ వున్నాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- నెలకొక మీటింగు అవుతుంది. డి.ఇ. అటెండ్ కావచ్చు కదా. ఆలోచన చేయండి.

శ్రీ ఎస్. రాజిరెడ్డి :- మూడు మాసాలకు ఒకసారి అటెండ్ అయ్యేటట్లు చూస్తాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ఎ.డి.ఇ.లు నలుగురున్నారు. అటువంటప్పుడు డి.ఇ. ఎందుకు అటెండ్ కాకూడదు. ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- డి.ఇ.సి కమిటి మీటింగునకు అటెండ్ అయ్యేటట్లు చూడండి. నియోజక వర్గం మీటింగునకు ఎం.ఎల్.ఎ. చైర్మన్ కాబట్టి డి.ఇ. అటెండ్ కావాలని డైరక్షన్ ఇవ్వండి.

శ్రీ ఎన్. రాజిరెడ్డి :- ఆర్.ఇ.సి.వారు 7వ ప్లాన్‌లో 30 లక్షల 50 వేలు వ్యవసాయదారులకు టార్గెటు పెట్టారు. మొదటి 3 వంసత్సరాలలో 3 లక్షల 757

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

ఎచివ్ చేశాము. ఈ సంవత్సరము నాలుగవ సంవత్సరంలో 87 వేలు టార్గెటు పెట్టుకొన్నాము. 70 వేలు టార్గెటు వుంది. 12 వేలు రైస్ ప్రియిస్ ప్రోగ్రాం, 5 వేలు రూరల్ ఎలక్ట్రిఫికేషన్, కోపరేషన్ - 5 సంవత్సరాలకు 87 వేలు అంటే నాలుగు సంవత్సరాలలోనే లక్ష్యాన్ని అధిగమిస్తాము. అదే విధంగా 3 లక్షల 50 వేలు పెట్టడం అంటే మన దేశంలోనే మన రాష్ట్రానికి అధికంగా యిచ్చారు. వీటిని మనం సాధించాము.... ఇంటరప్షన్.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- డి.ఇ. విషయంలో మంత్రిగారు కాటగారికల్‌గా ఎస్యూరెన్స్ యివ్వలేదు. ఆర్.ఇ.సి. విషయంలో నానియోజకవర్గంలోనే 1984 లో మొత్తం 2 స్కీముల క్రింద శాంక్షన్ అయితే, మొత్తం డబ్బును బోర్డు డ్రా చేసింది. ఈరోజు వరకు గ్రామాలకు విద్యుచ్ఛక్తి యివ్వలేదు. అగ్రికల్చరల్ కనెక్షన్స్‌కు విద్యుచ్ఛక్తి రాలేదు. ఎందుకు రాలేదు?

(సమాధానం లేదు)

శ్రీ మొహమ్మద్ రజబ్ అలి :- నియోజక వర్గ కమిటీలు, లేక సలహా కమిటీలు గురించి తమరు కూడా వారికి చెప్పారు. మంత్రిగారి పర్యవేక్షణలోనే వున్నాయి డి.ఇ.గారు తప్పని సరిగా హాజరు కావలెను. రాఘవరెడ్డి గారు చెప్పేది ఏమిటంటే. కనీసం రెండు మాసాలకు ఒకసారి మీటింగు జరిపినా కూడా డి.ఇ. హాజరయితే, కొన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. స్పష్టంగా ఆదేశాలిచ్చే ఏర్పాట్లు చేస్తే, కమిటీలు బాగా ఫంక్షన్ అవుతాయి. మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ ఎన్. రాజరెడ్డి :- డి.ఇ. అటెండు అయ్యేటట్లు ఆదేశాలు ఇస్తాను.

శ్రీ ఎన్. రంగస్వామి నాయుడు (కుప్పం) :- గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థలు మన రాష్ట్రములో కొద్దిగా వున్నాయి. నా నియోజక వర్గం కుప్పం, చిత్తూరు జిల్లాలో వుంది. ఆ సంస్థకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో ప్రభుత్వము కొన్ని ఆంక్షలు విధించారు. పది లక్షలు యూనిట్స్‌పైన ఆ సంస్థ గనుక వాడుకుంటే, యిచ్చిన రేట్లను 20 నుండి 80 పైసలకు పెంచడంవల్ల, ఆ సంస్థలు బాగా బకాయిలు పడ్డాయి. ఇటీవల సబ్ కమిటిని ఏర్పాటు చేసి, బకాయిలు పడిన విద్యుచ్ఛక్తి సంస్థలను రద్దు చేయాలనే ప్రతిపాదన ప్రభుత్వము ముందు వుందని విన్నాము గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థలు మారు మూల ప్రాంతములో వున్న ప్రజానీకానికి రైతులకు, వ్యవసాయానికి వినియోగించుకొనేవి కాబట్టి దీనిపైన ప్రభుత్వము సబ్సిడీ రేటుఇచ్చి గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థలను మరింత పటిష్టంగా, గ్రామ ప్రాంతాలకు పనిచేసే

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

విధంగా చేస్తారా? అంతేకాకుండా, ఇదివరకు, పెనాల్టి రేట్లవల్ల రైతులు పెద్ద మొత్తాల్లో బకాయిలు పడ్డారు. ఆ బకాయిలను ప్రభుత్వము ఉపసంహరించుకోవలెనని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాజరెడ్డి :- ఈ గ్రామీణ విద్యుద్దీకరణ కోపరేటివ్ సొసైటీలు మన రాష్ట్రములో 9 వున్నాయి. అవి సక్రమంగా నడవడం లేదు. 2-3 మాత్రమే సక్రమంగా నడుస్తున్నాయి. మిగతావి సబ్సిడీమీద ఆధారపడే పరిస్థితి వుంది. మన ప్రభుత్వము క్యాబినెట్ సబ్ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో కోపరేటివ్ మినిస్టర్ అగ్రికల్చర్ మినిష్టరు, నేను సభ్యులుగా వున్నాము. మా సిటింగ్స్ అయిపోయినాయి ఫయినల్ సిటింగ్ 13వ తేదిన పెట్టుకొన్నాము. ఆ రోజు నిర్ణయం చేసి, ఏవిధంగా పటిష్టంగా నడపడానికి వీలుందో సూచనలు చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ :- గ్రామీణ విద్యుద్దీకరణ గాని, పట్టణ విద్యుద్దీకరణ గాని లేక కొత్త వార్డ్స్ - ఇండ్లకు కరెంటు ఇవ్వాలన్నప్పుడు, లైను చార్జీలు భరించాలని వుంది. లైను చార్జీలంటే ఒక్కొక్క ఎలక్ట్రిసిటీ స్థంభానికి 2 వేలు మొదలు 2,600 రూపాయల వరకు ఖర్చు అవుతుంది. గ్రామ పంచాయతీ గానీ ప్రజలు గానీ ఆ డబ్బును పెట్టుకోలేరు. బోర్డు వారే పెట్టుకొనేటట్లు ముఖ్యమంత్రి గారు హామీ యిచ్చారు. దానికి మంత్రిగారు సమాధానము చెప్పలేదు. నాగార్జున సాగర్ దగ్గర మనం నిర్మించతలపెట్టిన అణువిద్యుత్ కేంద్రము విషయంలో జనంలో వస్తున్న భయాందోళనలను దూరం చేయడానికి తగిన చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకొంటున్నది?

శ్రీ ఎన్ రాజరెడ్డి :- గ్రామీణ విద్యుద్దీకరణ గురించి, ఎక్స్టెన్షన్ గురించి ఇంతవరకు సర్వీసు చార్జెస్, లైను చార్జెస్ వసూలు చేస్తున్న మాట వాస్తవమే. హరిజన, గిరిజనులకు మాత్రం వసూలు చేయడం లేదు. ఈ మధ్యనే మొన్న బడ్జెట్ సమావేశములో ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేశారు కాబట్టి, వారి యొక్క వాగ్దానాన్ని అమలు చేయడానికి ఆదేశాలు జారీ చేస్తాము. అణు విద్యుత్ కేంద్రమునకు నాగార్జునసాగర్ దగ్గర కమిటీ సైటును సెలెక్టు చేసింది తరువాత ఎక్స్పర్ట్స్ సైంటిస్టులందరూ, ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యములో మీటింగు జరిపారు. దానియొక్క సర్యవసానములన్నిటినీ చర్చించడం జరిగింది. అప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వము కొన్ని షరతులు పెట్టి. అణు విద్యుత్ కేంద్రాన్ని అక్కడ నెలకొల్పడానికి ఆమోదం యిచ్చిందని తెలియజేస్తున్నాను.

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :- ఇందాక మంత్రివర్యులు సమాధానము చెబుతూ, సబ్ స్టేషన్‌లో సేవా సంఘాలను ఏర్పాటు చేశామని అన్నారు. దానిలో సభ్యులు అధికారులేనా, లేక అక్కడున్న సభ్యులా? దీనిని గురించి ఏమి తెలియదు. దానివల్ల అక్కడ ట్రాన్స్‌ఫార్మర్స్ కొన్నవాళ్ళు పెట్టుకోవలెనా? లేక ప్రభుత్వమే అక్కడ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను పెడుతుందా? నిజామాబాదు జిల్లాకు 220 కె.వి. సబ్ స్టేషన్ మంజూరు చేశారు. ఇంతవరకు పని కార్యక్రమం మొదలు పెట్టలేదు.

సా॥ 6-30 శ్రీ ఎన్. రాజరెడ్డి :- సబ్ స్టేషన్ కమిటీలో, సేవా సంఘాలలో ఈ స్టాండ్‌బై ట్రాన్స్ పార్మర్స్‌ను 3-4 పెట్టడానికి బోర్డు ఒప్పుకుంది. 220 కె.వి. సబ్ స్టేషన్ పెట్టడానికి స్థల సేకరణ నిర్ణయం జరుగలేదు. నాన్ అఫిషియల్స్ కూడా విద్యుత్ వినియోగదార్లు సేవా సంఘాలలో వుంటారు.

శ్రీ ఎం. రామకృష్ణారావు :- హరిజన వాడలకు 20 పోల్స్ అనేది రెస్ట్రిక్టు చేశారు. అట్లా రెస్ట్రిక్షను ఉండడం వల్ల అవి సరిపోవడంలేదు. ఆ రెస్ట్రిక్షను లేకుండా చేయాలని ఆర్డర్సు ఇవ్వాలి. ట్రాన్సు పార్మరు ప్రతి మండల కేంద్రంలోను పెడతాము అన్నారు. అట్లా పెట్టలేదు. ప్రతి మండల కేంద్రలోను ట్రాన్సుపార్మర్సు పెట్టడానికి ఆర్డర్సు ఇవ్వాలి. డ్రింకింగ్ వాటరు కొరకు ఫస్టు ప్రిఫరెన్సు ఇవ్వాలి. మినీ వాటర్ స్కీమ్సు, పోషీ వాటర్ స్కీమ్సు పెట్టుకున్న డబ్బులు ఖర్చు పెట్టుకుని నెలల తరబడి కోసం కరెంటు చూసినా రావడంలేదు. డ్రింకింగ్ వాటర్‌కి ప్రిఫరెన్సు ఇచ్చేట్లు ఆర్డర్సు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాజరెడ్డి :- హరిజన వాడలలో 25 వేల వరకు రెస్ట్రిక్టు చేయడం జరిగింది. ఎస్.సి. కాంపోనెంటు క్రింద 7 కోట్ల పది లక్షలు హరిజన వాడక్కి వాళ్ళకు అన్నిటికి యివ్వడం జరిగింది. ఒక్కొక్క గ్రామానికి 25 వేల వరకు పరిమితం చేయడం జరిగింది. దానికన్న అదనంగా కావాలంటే కలెక్టరుగారు వేరే మంజూరు చేస్తున్నారు.

శ్రీ ఎం. మల్లేష్ (ఆసిఫాబాద్) :- రామగుండంలో ఉన్నటువంటి ఎన్.టి.పి.సి. మొదట మనకు 27 శాతం రాష్ట్రానికి కేటాయిస్తాము అని అన్నారు. అయితే దానికి తరువాత ఇప్పుడు ఇంకో యూనిట్ తయారు అయింది. 500 మె.వా. యూనిట్ కూడా దాదాపు నెల రెండు నెలల నుంచి అధిగమిస్తూ ఉంది. మన ప్రక్క ఉన్నటువంటి మద్రాసు రాష్ట్రానికి మనకంటే 37 పర్సంటు, 38 పర్సంటు ఇస్తున్నారు ఇప్పటికే మన రాష్ట్రంలో తయారుయినటువంటి బొగ్గు క్షేత్రాలతో తయారయినటు

1998-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్ధన

వంటి విద్యుచ్ఛక్తి ఇప్పటికి 27 పర్సెంటు ఇచ్చింది. ఇకముందు ఈ 500 మె.వా. దాంట్లో కూడ మనం కేంద్ర ప్రభుత్వానికి ఎంతవరకు మంజూరుచేయగలము ఎన్ని నెలలు మనం రికమెండు చేయగలమో చెప్పాలి. రెండవది, రాష్ట్రంలో ఉన్నటు వంటి ఈలో వోల్టేజి తగ్గాలి అంటే కొన్ని కోట్లతో కట్టినటువంటి ధర్మల్ పవర్ హౌసు-రామగుండం ఉంది-అక్కడ ఉన్న మెటీరియల్స్ అక్కడే ఉన్నవి.దానిని మూడు సంవత్సరాలనుంచి తీయడంలేదు. దీనిని కూడా ఇంకో దగ్గర వెయకుండా చేయడం మంచిది. మూడవది, ఫెర్టిలైజర్ కార్పొరేషను ఆఫ్ ఇండియా ఉంది, దానికి లో వోల్టేజి ఉన్నవారికి పవరు ఇచ్చారు. ఇప్పుడు మన రాష్ట్రం పవరు బోర్డు వారు ఏమి చెప్పారు అంటే మనం దీని ద్వారా కరెంటు ఇసె లాస్ అవుతుంది అని అంటే కూడా వాడ తీసుకున్న తరువాత దాదాపు రు. 4 కోట్ల వరకుమనం డబ్బులు ఇవ్వవలసిన విషయం వాస్తవమా,కాదా దయచేసి మంత్రిగారు సమాధానాలు చెప్పాలి?

శ్రీ ఎన్. రాజరెడ్డి :- అధ్యక్షా, ఈ రామగుండంలో ఇటీవల కమిషన్ చేయబడినటువంటి మన ఎన్ టి.పి.సి. వారి, 500 మె.వా.ది, మనకు 27 పర్సెంటు రావడం జరుగుతోంది. కాని ప్రక్క రాష్ట్రం అయినటువంటి తమిళనాడులో నైవేలి కల్పాక్కం నుంచి మనకు ఈ విద్యుత్తి ప్రకారం రావడంలేదు కనుకనే మనం గవర్నమెంటాఫ్ ఇండియాతో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపించుకుంటూ మనం ప్రయత్నం చేస్తున్నాము. ఎంత ఇచ్చినా దానికి 27 పర్సెంటు మనరాష్ట్ర వాటా ఉంటుంది. మిగతాది మాత్రం మన ప్రక్క రాష్ట్రాలకు పోతుంది.

శ్రీ ఎం.బి. చౌహాన్ :- మల్లెపల్లి ట్రాన్సు ఫార్మర్ రిపేరు సెంటరును మేము, మా ఎం.పి. గారు అడిగితే మంత్రిగారు ఏర్పాటు చేస్తామన్నారు. అది ఎప్పుడు చేస్తారు? ఎన్.సి లకు ఎన్.టి.లకు బావుల కనెక్షనులో సీనియారిటీలేదు అని చెబుతారు. కాని సీనియారిటీని మెంటేన్ చేస్తున్నారు. ఉదాహరణకు 83 లో అప్లయి చేసినవి ఈనాటికి కూడా కాలేదు. దేవరకొండ మండలంలో గిరిజనుడికి రాలేదు. గిరిజనులకు సీనియారిటీ లేకుండా ఇస్తాము అనేదానిని ఇంప్లిమెంటు చేయిస్తారా?

శ్రీ ఎన్. రాజరెడ్డి :- గిరిజనులకు, హరిజనులకు వారి సీనియారిటీ వేరు ఉంటుంది. జనరల్ సీనియారిటీ కాదు. గత సంవత్సరం హరిజనులకు ఐదు వేల బావులకు ఇవ్వవలసి ఉంటే 10 వేల 65 కి ఇచ్చినాము. గిరిజనులకు 15 వందలకు ఇవ్వవలసి ఉంటే 3814 కి ఇవ్వడం జరిగింది. ఎక్కువ ఇవ్వడం జరిగింది. ట్రాన్సు ఫార్మరు రిపేర్సు వారు అడిగారు నెల రోజులు కూడా కాలేదు. తరువాత వచ్చేసంవత్సరం పరిశీలిస్తామని చెప్పాను.

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్ధన

శ్రీ మహమ్మద్ జానీ :- ఈ రోజు మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తి ఎంత మెగా వాట్లలో? ఎంత మన రాష్ట్రానికి సరిపోతుంది? ఇతర రాష్ట్రాలనుంచి ఏమైనా మనం సహాయం తీసుకుంటున్నామా, అది మెగా వాట్లలో ఎంత?

శ్రీ ఎన్. రాజరెడ్డి :- మన ఇనుస్టాలుడు కెపాసిటీ 3615. ఇప్పుడు మనం అంత ఉత్పత్తి చేయడం లేదు. ఉత్పత్తి చేస్తె ఇంకా మిగిలిపోతుంది.

శ్రీ మహమ్మద్ జానీ :- ఈ రోజుకి ఎంత ఉత్పత్తి అవుతున్నది? అది మన రాష్ట్రానికి సరిపోతున్నదా?

శ్రీ ఎన్. రాజరెడ్డి :- ఇప్పుడు ఎక్కడనుంచి తీసుకురావడం లేదు. ఇది వరకు మనం తమిళనాడు నుంచి తీసుకువచ్చిన దానికి మనం ఇప్పుడు అప్పు తిరిగి చెల్లిస్తున్నాము.

శ్రీ మహమ్మద్ జానీ :- ఇప్పుడు ఉత్పత్తి ఎంత, మెంగా వాట్లలో?

శ్రీ ఎన్. రాజరెడ్డి :- 2400 మిల్లి యూనిట్సు 3000 మెంగా వాట్లు ఉత్పత్తి అవుతున్నది.

**DEMAND No. XXXVII IRRIGATION Rs. 698, 89, 88, 000/-**

Mr. Dy. Speaker: The question is ;

To reducee the allotment of Rs. 698, 89, 88, 000/- for Irrigation by Rs. 100/-

నాగార్జున సాగర్ డామ్ పనులలో లక్షలాది రూపాయల దుర్వినియోగాన్ని అరికట్టడంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

For not-alloting the amount in the budget for a causeway over a vagu in between the Mogullapally and Kovi Kishalu Villal ges in Mogullupally Mandal in Warangal District.

To reduce the allotment of Rs. 698,89,88,0C0/ for Irrigation by Rs. 100/-

For not alloting the amount for a causeway over a vagu in between Takermetlu and Raghava Reddipalli in Chityal Mandal in Warangal District.

To reduce the allotment of Rs. 698,89,88,000/ for Irrigation by Rs. 100/-

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

కరీంనగర్ జిల్లా గొర్రెపల్లె గ్రామ భూములకు "ఎత్తిపోతల పథకాల" ద్వారా నీటి సౌకర్యాన్ని కలిగించడంలో అటవీ శాఖ అనుమతిలో జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

సింగూరు ప్రాజెక్టు నిర్మాణము పూర్తికి డబ్బు కావలసినంతగా కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగు పనులలో అధికారులు కొన్ని టన్నుల సిమెంట్ దుర్వినియోగం చేసినా చర్యతీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure to sanction Erlakatta Minor Irrigation tank Ardhaveedu Mandal, Prakasham District.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure to sanction Irrigation Tank (M.I) at Chinnabodanam on Chandravanka of Allagada, Kurnool, District.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure to take up repair to K.C. Canal tailend of Kurnool District.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure of the Government to implement the Irrigation Scheme of Potharalanka Island in Guntur District.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Because of the meagre allocation of funds to the various ongoing projects in the State.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure of the Government to relese 50% of the funds provided in the Budget of the year 1987-88 for the various on-going Projects,

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

"ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణము ఇంతవరకు చేపట్టినందుకు నిరసనగా".

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

"శ్రీరాం సాగర్ యొక్క రెండవ దశ నిర్మాణము చేపట్టినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

"శ్రీరాం సాగర్ నుండి ధవలేశ్వరం కి నీరు మళ్లించి ఇక్కడి రైతులకు నష్టం కల్పించినందుకు నిరసనగా"

To reduce the allotment of Rs. 698,89;88,000/- for Irrigation by Rs. 100/-

రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్ డిపార్టుమెంట్సులో కొన్ని వందల కోట్లరూపాయల మెషిన్సుని త్వరగా డిస్‌పోజ్ చేయకుండా అవి తుప్పు పట్టి పోతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

"జూరాల ప్రాజెక్టుకి సరియైన నిధులు సమకూర్చనందుకు నిరసనగా"

To reduee the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

"కృష్ణ నదిపై కర్ణాటక మహారాష్ట్రంలో పర్మిషను లేకుండా డ్యామ్‌ని కట్టి దాన్ని నిరోధించ లేనందుకు నిరసనగా."

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100l-

"శ్రీశైలం ఎడమ కాలువ సొరంగాన్నూ, ఎత్తిపోతల పథకము నిర్ణయించ లేనందుకు నిరసనగా"

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

విశాఖ స్టీల్ ప్లాంటు నీటి స్టోరేజీకై నిర్మించిన కనవి రిజర్వాయర్ నిర్మాణంలో అక్రమాలకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

నాగార్జున సాగర్ ఎడమ కాలువ లైనింగు పనులలో కొన్నిపనుల్లొ సిమెంటు దుర్వినియోగం చేసినా చర్య తీసుకొనందులకు.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

తెలుగుగంగను యుద్ధప్రాతిపదికపై పూర్తి చేయటంలో విఫలమైనందులకు

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

శ్రీశైలం ఎడమ కాలువకు బడ్జెటులో సరైన కేటాయింపులు లేకపోవటం.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

మహబూబ్ నగర్ లోని ఆర్.డి.ఎస్. కెనాల్‌కు బడ్జెట్‌లో ఆలోకేషను లేనం దులకు.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Sri Ram Sagar Project నుండి అనధికారికంగా వేరే ప్రాంతానికి తరలిస్తున్నందులకు.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

ఇచ్ఛంపల్లి ప్రాజెక్టుకు కేటాయింపులు లేనందులకు.

To reduce the allotment of Rs. 698,89,88,000/ for Irrigation by Rs. 100/-

అలంపూర్ నియోజక వర్గములోని పిబ్బెర మండల వాలుదుమ్మడము గ్రామములో లిఫ్టు ఇరిగేషను స్కీమ్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/ for Irrigation by Rs. 100/-

అలంపూర్ నియోజక వర్గములో కృష్ణా మరియు తుంగభద్ర నదులపై చిన్న చిన్న లిఫ్టు ఇరిగేషనులు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

భీమా ప్రాజెక్టుకు Budget allocation లేనందుకు నిరసనగా.

To reducee the allotment of Rs. 698, 89, 88, 000/- for Irrigation by Rs. 100/-

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)
1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

అలంపూర్ నియోజక వర్గములో హైడ్రాలాజికల్ క్లియరెన్సు అయిన 8 లిఫ్టు ఇరిగేషన్ స్కీములకు నిధులు విడుదల చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698, 89, 88, 000/- for Irrigation by Rs. 100/-

అలంపూర్ నియోజక వర్గములో ఆర్.డి.ఎస్. క్రింద ఉన్న 87,500 ఎకరాలు సాగుబడి కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

R.D.S. anicut యొక్క Construction Sluices మూయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,0C0/ for Irrigation by Rs. 100/-

సుంకేసుల బ్యారేజి నుండి ఎడమ కాలువ ద్వారా R.D.S. tail-end కు సేద్యపు నీరు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/ for Irrigation by Rs. 100/-

R.D.S. కు maintenance grant మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

నెట్టెంపాడు ప్రాజెక్టు శాంక్షన్ చేసి గద్వాల, అలంపూర్ నియోజక వర్గాలకు నీరు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure to sanction the construction of cause-way in Krishna river between Pesarlanka and Pedalanka in Guntur District,

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure of the Govt. to provide funds and takeup the construction work of the bridges across the Krishna Western Bank Canal at Vallabhapuram and Chilumur in Guntur Dist, sanctioned in 1984.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

Failure to sanction the extension of Sree-sailam Right Branch Canal upto Mylavaram Reservoir.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure to sanction Thummaluru Project in Cuddapah District.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

కరీంనగర్ జిల్లా మెట్ట ప్రాంతాలకు లోయర్ మానేరుడ్యాం లోపలి భాగము ఎత్తి పోతలు పెట్టి కుంటలు చెరువులు నింపి. కరువు శాశ్వత నివారణకు, మంచినీటి కొరతకు ఉపయోగపడే కార్యక్రమం చెపట్టలేనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

బైరాని చెర్వు చింతల్లోది ప్రొపర్ చానల్ ఆధేవిధంగా ఇందుర్తి ఊటుచెర్వు, లోనికి, నారాయణపురం వద్ద వాగుకు మాటు చేసి ప్రొపర్ చానల్ బాగుచేయ్యలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

కన్సల్టేటివ్ కమిటి ఏర్పరచి 3 సం.లు గడిచినా. ఒకేసారి సమావేశపరిచి. ఆ కమిటి యొక్క విలువను తగ్గించినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

Failure to give Krishna water to Cumbum, Podili, Kanigiri, Giddalur of Prakasam District.

To reduce the allotment of Rs. 698,89,88,000/- for Irrigation by Rs. 100/-

ఖమ్మం జిల్లా, భద్రాచలం డివిజనులో తాలిపేరుప్రాజెక్టు అనేక కోట్లఖర్చుతో నిర్మించి, దాని క్రింద షుమారు 6000 ఎకరాలు సాగు కావలసి, వున్నందున ప్రాజెక్టు క్రింద కుడి కాలువ నిర్మించవలసిందిగా విజ్ఞప్తులు చేసినప్పటికీ చర్యలు తీసుకొనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 54,64,14,700/- for Minor Irrigation by Rs. 100/-

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

కరీంనగర్ జిల్లా, గంభీర్‌పూర్ మండల్ తాళ్ళచెరువు నిర్మాణంలో స్వాధీనం చేసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లింపులో జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 54,64,14,700/- for Minor Irrigation by Rs. 100/-

కరీంనగర్ జిల్లా కల్హాపూర్ మండల్ "రాళ్ళవాగు ప్రాజెక్టు" నిర్మాణంలో జాప్యంలో నిరసనగా.

To reduce the allotment of Rs. 54.64,14,700/- for Minor Irrigation by Rs. 100/-

For not sanctioning the amount for the formation of Malakunta - Pambapura - Bhopulpally Mandal in Warangal District.

To reduce the allotment of Rs. 54,64,14,700/- for Minor Irrigation by Rs 100/-

Failure of Government to release half of the amount allocated in the Budget for the year 1987-88.

To reduce the allotment of Rs. 54,64,14,700/- for Minor Irrigation by Rs. 100/-

మెదక్ మండలములోని కోమటూరి చెర్వుకు ఎస్.సి. (ఫీడర్ కెనాల్) రాయిడ్‌పల్లి ప్రాజెక్టునుండి బాగు చేయుటకు క్రొత్తగా సర్వేచేసి నిర్మాణము చేయుటకు నిధులు కేటాయించుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 54,64,14,700/- for Minor Irrigation by Rs. 100/-

భీమా ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయింపులు జరుగనందున.

To reduce the allotment of Rs. 54,64,14,700/- for Minor Irrigation by Rs. 100/-

శ్రీశైలం ఎడమ కాలువ ఎత్తిపోతల పథకము ద్వారానా సొరంగం ద్వారాన అనే విషయం యింకా తేలునందులకు.

To reduce the allotment of Rs. 54,64,14,700/- for Minor Irrigation by Rs. 100/-

అలంపూర్ నియోజక వర్గములో Check Daw లు మరియు Percolation Tanks నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 54,64,14,700/- for Minor Irrigation by Rs· 100/-

1998-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయపట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

చిన్న కుంటలు, చెరువుల రిపేరుకు ఎకరాన (9) తొమ్మిది రూపాయలేనని పాతకాలపు నిర్ణయాన్ని ధరలు 100 అంతలు పెరిగినా మార్చి పెంచలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 54.64,14,700/- for Minor Irrigation by Rs. 100/-

పాతకాలపు చెరువులు, కుంటలు పూడిపోయి, నీరు నిల్వక పంటలు పండకుండా పోయే ప్రమాదాన్ని తొలగించుటకై పూడికలు తీయించలేనందుకునిరసనగా.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

విద్యుదుత్పాదన రంగంలో రాష్ట్ర ప్రభుత్వ పైఫల్యంపై నిరసనగా.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

సుల్తానాబాద్ మండల్‌లో విద్యుత్ అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడినా చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotmen tof Rs. 139,91,64,000/ for Power Development by Rs. 100/-

For imposing power-cut during the last 6 - months.

To reduce the allotment of Rs. 139,91,64,000/ for Power Development by Rs. 100/-

Failure of the Government to ralease Rs. 81 crores, allocated in the Budget of the year 1987-88 for spending on the generation of power.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

ముద్దనూరు సూపర్ థర్మల్ స్టేషన్ నిర్మాణానికి సరియైన నిధులు సమకూర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

రాష్ట్రం తీవ్రమైన విద్యుత్ కోత విధించి ఎలక్ట్రిసిటీ జనరేషను పెంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 139,91.64,000/- for Power Development by Rs. 100/-

1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

ఎ.పి.ఐ.ఐ.సి. వారు కేటాయించినటువంటి ప్లాట్‌లలో చాలా స్థలాలలో కరెంటు సప్లయి లేక హూడా మున్సిపాలిటిలో పర్మిషను లేక యిబ్బందులు పడుతునందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

ధర్మల్ విద్యుత్ ఉత్పాదనకు సరైన కేటాయింపులు లేనందున.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

Failure to allott sufficient funds to complete the work quickly for Muddanoor Thermal Station.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

అలంపూర్ నియోజకవర్గములో మానోపాడ్ ఇటిక్యాల, రాజోళి గ్రామాలలో సబ్-స్టేషను ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

కార్వాన్ నియోజక వర్గంలోని కార్వాన్ వద్ద విద్యుత్ సబ్-స్టేషను సాంక్షను అయినను యింతవరకు మొదలు పెట్టనందులకు నిరసన తెలుపుచున్నాను.

To reduce the allotment of Rs 139,91 64,000/- for Power Development by Rs. 100/-

విద్యుత్ కొరతను అరికట్టటములో విఫలము చెందినందున పంటలు ఎండిపోవడం పరిశ్రమలు మూతపడి, ధరలు పెరిగిపోయి ప్రజా జీవన విధానము పడిపోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

ఎం.ఎల్.ఏ లు యివ్వమన్న కరంటులేని గ్రామాలకు కూడ ఎ.స్.ఎల్.సి చార్జీలు విధించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

వెనుకబడిన కులాలు, హరిజన, గిరిజన వాడలకు కరంటు యిచ్చినా, ఇండ్లకు తీసుకున్నా, క్లాసు చార్జీలు వసూలు చేయడానికి నిరసనగా.

To reduce the allotment of Rs 139,91,64,000/- for Power Development by Rs. 100/-

## 1988-89 సంవత్సరమునకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్)

## 1988-89 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

దోభీఘాట్లు నిర్మాణానికి డబ్బులు గ్రాంటుగా యిచ్చి వాటికి కరంటు మంజూరీ పరిశ్రమలకిచ్చే చార్జీ విధించి రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వాగ్దానము చేసినా జి.ఓ. రానందున పల్లె నిర్మించిన దోభీఘాట్లు కూలిపోవడం నష్టపడటము కరువులో దోభీలు కష్టపడుచున్న గుడ్డి దర్బార్ పాలనకు నిరసనగా.

To reduce the allotment of Rs. 139,91,64,000/- for Power Development by Rs. 100/-

హరిజనవాడ కాలనీలు ఎంత పెద్దవైనప్పటికి 20 కరంట్ పోల్సుకు మించి శాంక్షనివ్వ నిరాకరించే వైఖరికి నిరసనగా.

DEMAND No. XLV SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT Rs. 2,08,93,000/-

To reduce the allotment of Rs. 2,08,93,000/- for Science, Technology and Environment by Rs. 100/-

Failure of the Government in achieving any progress in the Science & Technology.

Mr. Dy. Speaker : Cut motions were negatived.

The Question is :

"That the Government be granted a sum not exceeding Rs. 2,08,93,000 under Dehand No. XLV-Science, Technology and Environment"

"That the Government be granted a sum not exceeding Rs. 698,89,88,000 under Demand No. XXXVII - Irrigation".

"That the Government be granted a sum not exceeding Rs. 54,64,14,700 under Demand No. XXXVIII - Minor Irrigation."

That the Government be granted a sum not exceeding Rs. 139,91,64,000 under Demand No.XXXIX - Power Development.

Motion was adopted and Demands were granted.

చట్టబద్ధ తీర్మానము :

"1988, మే 16వ తేదీన గవర్నరు జారీచేసిన **1988**, ఆంధ్రప్రదేశ వినోదముల పన్ను (సవరణ) ఆర్డినెన్సు (**1988** సం.పు ఆంధ్రప్రదేశ **8** నెం. ఆర్డినెన్సు)ను ఈ సభ నిరాకరిస్తున్నది."

ప్రభుత్వ బిల్లు

Sri N. Raghava Reddy : Sir, I beg to move :

"This House disapproves the Andhra Pradesh Entertainment Tax (Amendment) Ordinance, 1988 (Andhra Pradesh) Ordinance No. 8 of 1988) promulgated by the Governor on 16th may, 1988."

MR. DEPUTY SPEAKER : Motion moved.

## ప్రభుత్వ బిల్లు :
## 1988, ఆంధ్రప్రదేశ వినోదముల పన్ను (రెండవ సవరణ) బిల్లు
## (1988 సం.పు 17 నెం. ఎల్.ఎ.బిల్లు)

SRI K. KALA VENKATA RAO : Sir, I beg to move :

"that leave be granted to introduce the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1988."

Mr. DEPUTY SPEAKER : Motion moved.

శ్రీ కె. కళావెంకటరావు :- అధ్యక్షా, తమద్వారా గౌరవ సభను కోరేది
సా॥ 6-40 ఏమంటే యీ "రెండవ సవరణ" అనే బదులు "సవరణ" అని తీసుకోవాలని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ వినోద పన్ను సవరణ బిల్లును పరిశీలనలోనికి తీసుకోవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మోషన్ మూవ్ అయినది. బిల్లు మీద చర్చ జరుపబడుతుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- మంత్రిగారు యీ బిల్లును ప్రవేశపెడుతూ పైనాన్షియల్ స్టేటుమెంటులో దీనిప్రకారంగా 16 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని చెప్పారు.

శ్రీ కె. కళావెంకటరావు :- 16 లక్షలరూపాయలు ఆదాయం తగ్గుతుందని చెప్పాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ఇపుడు బిల్లులో వివరణ ప్రకారంగా కొన్ని సీట్లు థియేటర్లలో పెంచారు. కొన్ని సీట్లు తగ్గించారు. ఆ విధంగా ఎంతతగ్గించారు. ఎంత పెంచారు అనేది వివరణలో సరిగా లేదు. అందుచేత మంత్రిగారు దీనికి సక్రమమైన వివరణ యివ్వాలని కోరుతున్నాను.

ఇకపోతే యీ శాసనసభ త్వరలోనే సమావేశం అవుతున్నపుడు ఆర్డినెన్సు ద్వారా దీనిని ఎందుకు అమలులోకి తీసుకువచ్చారు? ఎందుకంటే యిదివరకు కొన్ని హామీలు యిక్కడ మంత్రులు యిచ్చారు. మేము అత్యవసరం అయితే తప్ప ఆర్డినెన్సులు తేవడం జరుగదు అని చెప్పారు. అయినా యీసారి యీబిల్లును ఆర్డినెన్సు వేసిన తరువాత ప్రవేశపెట్టారు. సాంప్రదాయానికి భిన్నంగా యిచ్చిన హామీలకు భిన్నంగా ఎందుకు చేస్తున్నారు! ఈ విధంగా ఆర్డినెన్సు పరిపాలన మంచిది కాదని మనవి చేస్తున్నాను? మంత్రిగారు యీ బిల్లుమీద వివరణ యివ్వాలని కూడా కోరుతున్నాను

శ్రీ కె కళావెంకటరావు :- అధ్యక్షా, యీ ఆంధ్రప్రదేశ్ వినోదపు బిల్లును తీసుకువచ్చిన ఆవశ్యకత యిక్కడ అందరికి తెలుసు దీనిని రెండుమూడు సార్లు అసంబ్లీలో చర్చించడం జరిగింది. అంతకుముందు యీ యాక్టును ఎమెండు చేస్తూ యీ స్లాబ్ సిస్టమును ప్రవేశపెట్టినపుడు థియేటర్ యజమానులను, చిత్రాల ప్రొడ్యూసర్సును, ప్రతిసీమలోని ఇతరతావారిని సంప్రదించి వారుయిచ్చిన సూచనల మేరకు 3 సంవత్సరాల క్రితము యీ స్లాబ్ సిస్టమ్ తీసుకురావడం జరిగింది. ఈ స్లాబ్ సిస్టంను ప్రవేశపెట్టినపుడు 3 సంవత్సరాలకు ఒకసారి రెవ్యూ చేస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా యిపుడుకూడా థియేటరు యజమానులను, యాక్టర్సును డిస్ట్రిబ్యూటర్సును, ప్రొడ్యూసర్సును, టెక్నిషియన్స్‌ను సంప్రదించడానికి ఒక సెమినారును ఏర్పాటుచేసి వారు యిచ్చిన రికమెండేషన్స్ ప్రకారంగా యీ మార్పులను తీసుకురావడం జరిగింది. ఇది ఆర్డినెన్సు రూపంలో ఎందుకు ప్రవేశపెట్టారని సభ్యులు అడిగారు. ఫైనాన్షియల్ యియరు మార్చి నెలలో అయిపోతుంది కాబట్టి మరల మొదటివారం నుంచి అమలులోకి రావాలంటే మరలా ఫైనాన్షియల్ యియర్ వరకూ వెయిట్ చేయకుండా అపుడు వుండే పరిస్థితులనుబట్టి యిది ఆర్డినెన్సుద్వారా తేవడం జరిగింది. ఈ బిల్లు ద్వారా కొన్ని మార్పులు చేయడం జరిగింది. అవేమంటే యిదివరకు టౌన్‌మధ్యలో ఉండే థియేటర్లకు, టౌన్‌కు 2 కి మీ. దూరంలో ఉండే థియేటర్లకు టాక్సు వేయడంలో వ్యత్యాసం ఉండేది కాదు. ఇపుడు దానిని అట్లాకాకుండా పంచాయితీలలోనూ, మునిసిపాలిటీలోనూ ఉండే థియేటర్లలో అక్కడ ఏవిధంగా టాక్సులు ఉంటాయో ఆ విధంగా టాక్సు వేయడానికి నిర్ణయించడం జరిగింది. అదేవిధంగా స్లాబ్ రేటు 1 శాతం తగ్గించాము. ఫస్ట్‌గ్రేడు, స్పెషల్‌గ్రేడు మునిసిపాలిటీలలో యింతకుముందు ఉండేవి అమలులో ఉంటాయి, ఆ క్రింద గ్రేడులో ఉండేవారికి యీ వన్ పెర్సంటు తగ్గించాము. అంతేకాకుండా ఇంతకుముందు సంవత్సరానికి ఒకేసారి ఎగ్రిమెంటు తీసుకుంటే మరలా ఫైనాన్షియల్ యియర్ అయ్యేవరకూ అదే ఎమౌంటును పూర్తిగా చెల్లించవలసిన పరిస్థితిఉండేది. ఇపుడు అట్లాగ కాకుండా అ థియేటరును ఏదైనా వేరే వ్యాపారానికి మార్చుకోవాలంటే మధ్యలో నోటీసు యిచ్చి మార్చుకునే అవకాశం కల్పిస్తున్నాము. అంతకు

ముందు నష్టాలులో ఉన్నా యియర్ చివరివరకూ పైట్ చేయవలసిన అవసరం ఉండేది. అదేవిధంగా ఇంగ్లీషు పిక్చరు ఏదైనా థియేటరులో ఆడాలంటే షోకు 75 రూపాయలు టాక్సు విధించడం జరిగిండి. ఈ విధంగా కొన్ని మార్పులూ చేర్పులూ యీ చట్టానికి చేస్తున్నందువల్ల ప్రభుత్వానికి 16 లక్షలరూపాయలునష్టము వస్తున్నది, అయినా వారికి ఉండే కొంత భారం తగ్గించి ఎడ్జెస్ట్ చేసాము. దీని కొరకు చిత్రసీమవారితో సెమినార్సు ఏర్పాటు చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :- ఇపుడు యీ ఆర్డినెన్సును రిప్లేస్‌చేస్తూ ప్రవేశపెట్టిన వినోదపుపన్ను విషయంలో అబ్జెక్టివ్స్ లాడబుల్‌గానే ఉన్నాయి. కాని కొన్ని ప్రొవిజన్సులో మంత్రిగారు పునరాలోచనచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను ఈ ఆర్డినెన్సుద్వారా యాక్టులో సెక్షన్సు 3, 4, 5 కు ఎమెండుమెంట్సు చేసారు. వాటిని యిదివరకే ఆర్డినెన్సుద్వారా ఎఫెక్టులోనికి తీసుకువచ్చారు. కాని యీ బిల్లుద్వారా 16 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయములో తగ్గిపోతోందని మంత్రిగారు చెప్పారు. ఈ చలనచిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలని రాష్ట్రంలో యీచిత్రపరిశ్రమ అభివృద్ధికోసం, సంక్షేమంకోసం దానికి సంబంధించిన సెమినార్సు ఏర్పాటుచేసి దానికి అనుగుణంగా యీ విధంగా చేసినపుడు అదిమంచిదే. ఏ పరిశ్రమ అయినా అభివృద్ధి చెందాలంటే కొన్ని రాయితీలు ప్రకటించాలి ఆ విధంగా రాయితీలు కల్పిస్తున్నపుడు ఖజానాకు నష్టం వచ్చినాఫరవాలేదు అని మంత్రిగారు ప్రకటించడం కూడా సంతోషమే. ఇప్పుడు బిల్లులో 3 వ సెక్షను ఎమెండుమెంటులో యీ సినిమాటోగ్రఫీకి సంబంధించి పైడెన్‌చేస్తూ ఎమెండుమెంటుచేసారు. దాని విషయంలో ఏలాంటి అభ్యంతరంలేదు. కాని సెక్షను 4,5 లకు సంబంధించి ఇంతకుముందు ఏ పిక్చరు అయినా స్క్రీన్‌చేస్తే 6 రూపాయలు షోటాక్సుఉండేది. ఈ బిల్లు ప్రకారం దానిని 2 రూపాయల నుంచి 12 రూపాయల వరకూ తెలుగు ఫిలిమ్‌కూ, 75 రూపాయలు ఇంపోర్టు చేసుకున్న ఇంగ్లిషుఫిలిమ్‌కు పెట్టారు. అంటే ఇగ్లీషు ఫిలిమ్‌కు యింతకుముందు 6 రూపాయలు షోకు కట్టెవారు యిపుడు 75 రూపాయలు కట్టాలి. ఎక్స్‌క్లూజివ్‌గా ఇంపోర్టెడ్ ఫిలిమ్స్‌ను స్క్రీన్‌చేసే థియేటర్సువారు ఇంగ్లీషు ఫిలిమ్ కంటిన్యువస్‌గా 30 వారాలు ఆడితే టాక్సు రూపంలో 1,10,000 రూపాయలవరకూ ఎడిషనల్ టాక్సులు కట్టాలి. కొన్ని ఇంపోర్టెడ్ ఫిలిమ్స్ రావాలన్నపుడు చాలా స్ట్రింజెంట్ రూల్సుతో ఆ ఫిలిమ్స్‌ను తీసుకురావాలి. ఎన్.ఎఫ్.డి.సి. వారు ఆ ఫిలిమ్స్‌ను తీసుకువస్తున్నారు. కాని కొన్నింటికి ఎస్. ఆర్. ఐ వారు 15,000 డాలర్సు గవర్నమెంటుకుకట్టి నానాబాధలుపడి ఇంగ్లీషు ఫిలిమ్సు తెస్తున్నారు అటువంటి పరిస్థితులలో యీ 75 రూపాయలు షోకు ఇంగ్లీషు ఫిలిం మీద ముఖ్యంగా ఇంపోర్టెడ్ ఫిలిమ్సు మీద వేయడం మంచిది కాదు. ఇంగ్లీషు ఫిలిమ్సు కొన్ని బాడ్ ఫిలిమ్సు, కొన్ని గుడ్ ఫిలిమ్సు ఉంటాయి. కొన్ని ఫిలిమ్సు ద్వారా ఛైనా

టాలెంట్సు. న్యూటెక్నిక్స్ తెలుసుకోవచ్చును. అవి ఫిలిం ఇండస్ట్రీకి చాలా ఉపయోగపడతాయి. అటువంటి పరిస్థితులతో యీ ఇంగ్లీషు ఫిలిమ్సును ఎంకరేజ్ చేయాలి. కాబట్టి మంత్రిగారు యీ 75 రూపాయలు ఇంగ్లీషు ఫిలిమ్సుకు వేసే టాక్సు విషయంలో పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను.

దీనితోపాటు స్లాబ్‌రేటు విషయంలో, సీట్స్ రిడక్షన్ విషయంలో ప్రభుత్వం కొన్ని ఆర్డినెన్సులు జారీచేసిన పిదప కొన్ని మెమోస్ జారీచేయడం జరిగింది. దాని క్రింద Licensing authorities have been given discretionary and wide powers with regard to the reduction of seats. This is also going to have bearing on the industry. ఎగ్జిబిటర్స్ బాగున్నప్పుడు, డిస్ట్రిబ్యూటర్సు బాగున్నప్పుడు ప్రొడ్యూసర్సు బాగుంటారు. ఇవి సక్రమంగా వుండాలన్నప్పుడు - We should not try to give monopoly to the distributor alone. ఇండస్ట్రీకి దెబ్బతగిలే విధంగా సైట్ రేజింగ్ డిస్క్రిషనరీపవర్స్ స్వీపింగ్ పవర్సు లైసెన్సింగ్ అథారిటీకి యిచ్చారు. ముఖ్యంగా మెమో నెంబర్ 578, డేటెడ్ 21 మే 1988 ద్వారా ఇలాంటి పవర్సు ఇచ్చారు. కాబట్టి దీనిని పునరాలోచించుకొంటే బాగుంటుందని చెపుతూ ఇంత తంగతే అభ్యంతరం చెప్పడానికి ఈ ఎమెండ్‌మెంట్‌లో ఏమీలేదని చెపుతూ సెలవు తీసుకొంటున్నాను. సా 5-30

శ్రీ కె. ఆదెన్న :- అధ్యక్షా, వాణిజ్య పన్నుల శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్స్ ఎమెండుమెంటు బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాము. ముఖ్యంగా చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి ఇలాంటి కన్సెషన్ ఎంతగానో దోహదపడతాయని గత 3, 4 సంవత్సరాలుగా ఫిల్మ్ ఇండస్ట్రీవారు అనేకసార్లు విజ్ఞప్తులుచేస్తే వాటన్నింటినీ పరిశీలించిన మీదట ప్రభుత్వంవారు ఇలాంటి చర్యలు తీసుకొని చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికోసం ఇలాంటి చర్యలు తీసుకోవడం ఎంతో అభినందనీయమైన విషయమని మనవిచేస్తున్నాను. మునిసిపల్ టౌన్సునుగానీ, గ్రామపంచాయతీలను గాని అన్నింటినీ స్పెసిఫై చేసి నిర్దిష్టమైన సూత్రాలతో ఈ బిల్లును తేవడం అభినందనీయమైన విషయమని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు :- సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు సెక్షన్ 4 (ఎ) లో ఏదైతే టేబుల్ ఇచ్చారో దానిలో ఇంగ్లీషు పిక్చర్స్ గురించి చెప్పారు. దానితోపాటు సినిమాటోగ్రఫీ క్రింద 50 రూపాయలు అన్నారు. వీడియోదానికి 50 రూపాయలు అన్నారు. ఈ విషయమై కేవలం ఎగ్జిబిటర్స్‌తో మీటింగు పెట్టుకొన్నారు. కాని సినిమాలు చూసేది ప్రజలు. ప్రభుత్వం కేవలం సినిమా ఎగ్జిబిటర్సు, ప్రొడ్యూసర్సు, మిగతావాళ్ళతో మీటింగు పెట్టుకొన్నారు. మన రాష్ట్రంలో చాలా మళయాళం పిక్చర్సు ఎగ్జిబిట్ అవుతున్నాయి, అలాంటప్పుడు కేవలం ఇంగ్లీషు పిక్చర్సుపై 75 రూపాయలు వేయడానికి కారణం ఏమిటో స్పష్టంగా ప్రక

టించాలి. మంచి మళయాళం పిక్చర్సు అయితే ఫరవాలేదు కాని అబ్సినిటీగావుండే మళయాళం పిక్చర్సుతెచ్చి కొన్ని థియేటర్సులో ఎన్నోరోజులు ఆడుతున్నారు. అలాంటివారిపై ఎంత టాక్సువేసినా మాకు అభ్యంతరంలేదు. అట్లాంటి పిక్చర్సును హోం మినిస్టరుగారు ఏలాగూ కంట్రోలు చేయలేరు కాబట్టి ఈ మంత్రిగారైనా ఆలోచించి ఇంగ్లిష్ పిక్చర్సుపై రిలాక్సు చేయాలని కోరుతున్నాను.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు (వినుకొండ) :- అధ్యక్షా, ఈ ఆక్టులలో వ్యతిరేకించవలసినవి చాలా వున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వంవారు ఈ ఇండస్ట్రీని ఆదుకొనేందుకు కొన్ని చర్యలు తీసుకొన్నారు. అందుకు వారిని అభినందిస్తున్నాను వీరి అబ్జక్ట్సులో ఈ విధంగా చెప్పారు. The Government received several representations from various Exhibitors' Associations requesting for reduction in the slab rate of tax, sub-classification of gram panchayats on population basis, etc. After a series of meetings and discussions with the Film Industry and after careful examination of the problems faced by the Film Iudustry and the need to promote the Industry in the State in view of its employment and revenue potential the Government have decidd to....

వాస్తవంలో జరిగింది ఏమిటి అంటే ఫిలిం చేంబర్‌వారు ఇచ్చిన రిప్రెజెంటేషన్సును గానీ, సెమినార్‌లో రెయిజ్‌చేసిన అనేక పాయింట్సునుగానీ వీరు పరిగణనలోకి తీసుకోలేదు. ఈ ఆక్టులో కనపడనటువంటివి కొన్ని ఉన్నాయి. ఇందులో 1 పర్సెంట్ తగ్గించిన మాట వాస్తవం. ఓల్డ్ పిక్చర్సుకు-10 ఏళ్ళ క్రితం సర్టిఫికేట్ పొందిన పిక్చర్సుకు, 50 పర్సెంట్ అలాగే సర్టిఫికేట్ పొంది 5 ఏళ్ళు దాటిన పిక్చర్సుకు 30 పర్సెంట్ ఎంటర్‌టెయిన్‌మెంట్ టాక్సు తగ్గించారు. ఆ జి.ఓ. నెంబర్ 349 దీని వల్ల తెలుగు సినిమాల వారికి చాలా ఉపయోగం కలిగింది, కాని నష్టంకూడా జరుగుతోంది. అనేకమంది 10 ఏళ్ళ క్రితం సర్టిఫికేట్ పొందిన సినిమా అనే పేరుతో బి.సి. సెంటర్సులో కొత్త పిక్చర్సు వేసి ప్రభుత్వానికి అపరిమితమైన నష్టాన్ని కలిగిస్తున్నారు. 10 ఏళ్ళ క్రితం సర్టిఫికేట్ పొందిన సినిమా అంటే పెద్దపెద్ద తారలు గల సినిమాలు మాత్రమే బాగా ఆడతాయి. ఈవేళ సినిమా పరిశ్రమను ఆదుకొంటున్నామని చెపుతున్నారు. కాని ఈనాడు వీడియోలు, టి.వి. ల వల్ల సినిమా పరిశ్రమ అతలాకుతలం అయిపోయింది. సినిమాపరిశ్రమ దెబ్బతినిపోవడంతో ఇదివరకు వున్నట్టుగా పెద్దపెద్ద డిస్ట్రిబ్యూటర్సు ఎవరూ లేరు. చిన్నచిన్న వారే ఉన్నారు. గుంటూరు జిల్లా విషయం చూస్తే జిల్లాకు ఒకరు, తాలూకాకు ఒకరు అయిపోయారు ప్రతి బొమ్మను బజార్లో పెట్టుకొని అమ్ముకొనే పరిస్థితి ప్రొడ్యూసర్‌కు వచ్చింది. టి.వి.లు, వీడియోలవల్ల సినిమా పరిశ్రమకు ఈ పరిస్థితి వచ్చింది. ఈనాడు వీడియో కేసెట్సు లైబ్రెరీలు రెండు వేలు ఉన్నాయి. సినిమా రిలీజ్ కాకముందే కేసెట్ బజారులోకి వస్తుంది. ఒక బేగ్‌లో కేసెట్సు వేసుకొని ఇంటింటికి తిరిగి 5 రూపాయలు,

10 రూపాయలకు కేసెట్స్‌ను అద్దెకు ఇచ్చే పరిస్థితి వచ్చింది. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం సరైన చర్య తీసుకోలేదు. ఈ పరిస్థితివల్ల ఇంగ్లీషు, హిందీ, తెలుగు సినిమాలు నష్టపోతున్నాయి. అందువల్ల ప్రతి వీడియో లైబ్రెరీకి లైసెన్సు వుండే పద్ధతిని పెట్టి 5 వేల రూపాయల లైసెన్సు ఫీజు వసూలు చేసినట్లయితే రాష్ట్రంలో వున్న సుమారు 2000 వీడియో లైబ్రెరీలనుంచి 10 కోట్ల 50 లక్షల రు పాయల అదనపు ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఈ వీడియో కేసెట్స్ లైబ్రెరీలను ఎలా చేయడమంటే బ్రోతల్ హౌజెస్‌ను ఎలా చేసినట్టుగా వుందని సినిమా పరిశ్రమవారు మొత్తుకొంటున్నారు. దీనిని లీగలైజ్ చేస్తున్నారని అంటున్నారు. అందువల్ల వీడియో లైబ్రెరీలపై చర్య తీసుకోవాలి. ఇక ఇంగ్లీషు సినిమాల గురించి చెప్పారు. ఈనాడు తెలుగు సినిమాలకు ఇంగ్లీషు సినిమాలే ఇన్‌స్పిరేషన్. ఏ తెలుగు పిక్చర్ తీసుకొన్నా టెక్నాలజీని ఇంగ్లీషు సినిమాలనుంచే కాపీచేస్తున్నారు. ఎందుకు ఈ మాట చెపుతున్నాను అంటే మన ప్రభుత్వాధినేతలకు, మంత్రివర్యులకు ఇంగ్లీషు సినిమాలు అంటే నగ్న దృశ్యాలు వుంటాయన్న దురభిప్రాయం ఉంది. అలాంటి సినిమాలు రావడానికి అవకాశం లేదు, ఏమైనా వచ్చాయంటే వీడియోలద్వారా రావలసిందే. ఇంగ్లీషు సినిమాలవల్ల ఈనాడు ప్రభుత్వానికి ఫారిన్ ఎక్ఛేంజి వస్తోంది. ఇంగ్లీషు పిక్చర్స్‌కు రెండురకాల సెన్సార్ వుంది.ఎస్.ఎఫ్.డి.సి.ద్వారా సినిమారావాలి, అంటే వాళ్ళు 15 వేల రూపాయలు కడితేనే సినిమా చూడడానికి ఒప్పుకొంటారు. వారు ఎస్ అని అన్న తరువాతనే సెన్సారు వారు చూస్తారు. అనేక రకాలైన కట్స్ వారు ప్రతి పాదిస్తున్నారు. ఆర్ట్ ఫిల్మ్స్ తీసుకొని రావడానికి వీలు లేదని అంటున్నారు. ఇంగ్లీషు సినిమాలవల్ల లాభం ఏమిటంటే మనకు అపరిమితమైన ఫారిన్ ఎక్ఛేంజి డబ్బు మన దేశానికి వస్తున్నది. ఎన్ ఆర్.ఐ.స్ ను ప్రోత్సహిస్తున్నామని అంటున్నారు. ఎస్.ఆర్.ఐ.స్ డబ్బుఅంతా కూడా మన దేశానికి వస్తున్నది. ఇంగ్లీషు వాడి డబ్బు బయటికి తీసుకొని పోవడానికి వీలు లేకుండా ఈ దేశములో ఆడబ్బును ఖర్చు చేయడానికి వీలుంది. మంచి సినిమాలు, టెక్నికల్ వాల్యూవున్న సినిమాలవల్ల ప్రపంచములో వున్న విజ్‌డమ్‌ను నేర్చుకోడానికి వీలుంది. ఈ సినిమాలు వుండడంవల్ల అనేక థియేటర్లు మూతబడి, అన్ని నిలబడిపోయాయి. ఈ మధ్యన లిబర్టీ సినిమా థియేటర్, ప్లాజా, స్కాయిలైన్, ప్రభాత్ అనేక థియేటర్స్ మూసివేశారు. ఇంగ్లీషు సినిమాలు రావడంవల్ల స్కాయిలయిన్ లాంటి థియేటర్సు ఇక్కడ తెరిచారు అలాగే రాజమండ్రి, గుంటూరు అనేక సిటీలలో సినిమా థియేటర్సు మూతపడ్డాయి. ఎందుకంటే, ఇంగ్లీషు సినిమాలను అందించేవారు లేక పోవడంవల్ల, ఇంగ్లీషు సినిమా అంటే ఏదో అసభ్యకరమైన దృశ్యం వుంటుందని అనుకుంటే. నేషనల్ వెల్త్‌కు మనం నష్టముచేయడమే. ఇంగ్లీషు సినిమాలు అన్ని అలా వుండవు. సెన్సార్ కానివి చెడ్డ సినిమాలుంటాయి. వాటిమీద చర్యలు తీసుకోండి. ఎస్.ఎఫ్.డి.సి. ద్వారావచ్చే

సినిమాలు అన్ని నెంబర్ు న్ సినిమాలు. 1 1/2 గంట షో వుంటుంది. ఒక షో ఎక్స్ట్రా వేసుకొన్నా నష్టము లేదు. 2-3 జి ఒ.లు మీరు ఇక్కడ పెట్టారు. ఒక జి.ఒ.వల్ల నాలుగుషోలు అయ్యాయి జి.ఒ ఎం.ఎస్. నెం. తేది17 17-4-88నాలుగు షోలు మాత్రమే వేయాలని అన్నారు. ఈ నాలుగు షోల వల్ల నష్టమేమంటే, 1 1/2 గంట వేసే పిక్చర్ వల్ల యింకో ఎక్స్ట్రావేసుకోడానికి వీలులేదు. అందు వల్ల మంత్రివర్యులను కోరేది ఎమిటంటే, ఇంగ్లీషు సినిమాలపై ప్రెజుడీస్ పెట్టు కోకుండా - ఇంగ్లీషు సినిమాల కంటే చాలా తెలుగు సినిమాలు అతి అసభ్యకరంగా అతి భయంకరంగా, అతి వైలెన్స్తో కూడుకొని వున్నాయి. వాటిని చూసి హింది సినిమాలు కూడా వున్నాయి. అనేకం హైదరాబాదు నగరంలో నిషేధం పెట్టడంవల్ల కొన్ని థియేటర్స్ మూసివేయవలసిన అవసరం కలిగింది. అనేక మంది చిన్న చిన్న డిస్ట్రిబ్యూటర్స్ ఒక సినిమానో, రెండు సినిమాలనో కొనుక్కొని వచ్చిన వాళ్ళున్నా రు.దాదాపు 50కోట్ల రూపాయలు ఇంగ్లీషు సినిమాల మీద పెట్టుబడి పెట్టినార్ువారు. వీరంతా దెబ్బతింటారు ఈవాళ షోకు రు. 75 లు అంటే వారానికి 2,100 రు.లు కడుతున్నారు. బి,సి, క్లాసు వారు. దీనికి ఎక్కువ కట్టవలసిన పరిస్థితి కలుగుతున్న ది. అందువల్ల ఇది ఏవిధంగాసూ న్యాయం కాదు. In Section 4A of the Principal Act after sub - Section (1) the following sub - section is sought to be inserted : Viz , (1A) There shall be levied and paid to the State Government in addition to the tax under section 4,

(i) a tax of Rs. 75/- on every show of cinematograph film imported into India and exhibited in any of the local authorities of the State. అందుచేత రు. 75 లు పెట్టమని అనడం న్యాయం కాదు. ఇప్పుడు రు. 12 లు పెట్టినారు. రు. 12 నుండి షో టాక్స్ రు. 2 దాకా వుంది. అలాగే ఈ టాక్స్ సెక్షన్-5 క్రింద రు. 28 నుండి 12 శాతం దాకా వుంది మామూలుగా ఎంటర్టెయిన్మెంట్ టాక్స్గా వుంది. 28 శాతం నుండి స్టార్ట్ అవుతున్నారు 12 శాతం టూరింగ్ టాకీస్కు వస్తే వేస్తున్నారు. దీనికి వచ్చేసరికి రు. 75 లు అంద రికి రోడ్రోలర్గా ఒకటే పెట్టారు. అందువల్ల ఇంగ్లీషు సినిమా చిన్న సెంటరులో గాని, పెద్ద సెంటరులోగాని ఒక షో వేసుకొంటే సినిమాకు పెట్టేది రు. 200 వచ్చేది రు. 300 లు ఒక రు. 10 లు టాక్స్ కట్టగలరు గానీ ఎక్స్ట్రా అయితే కట్టలేరు. అందుచేత, దీనికంతా మీరు చేయదలచుకుంటే ఇంగ్లీషు సినిమాలకు ఎక్స్ట్రా వేయ కూడదు. అంతగా వేయదలిస్తే ఇప్పుడు ఏదయితే షో టాక్స్ రు. 12 లు పెట్టారో దానికి టూ టైమ్స్ లేక 3 టైమ్సునో పెట్టండి. కోరిక వుండే పక్షములో. అదే హింది సినిమా అయితే దానిమీద వేయడానికి మీరు ధైర్యము చేయలేక పోతున్నారు. ఈ రు. 75 లు తీసివేయాలి. ఒకవేళ వేయాలని పట్టుదలగా వుంటే, ఎక్కడయితే

రు. 12 లు ఉందో, దానికి 3 రెట్లు వేయండి. ఎక్కడయితే రు. 4 లు ఉందో మూడు రెట్లు వేయండి. ఇంకా డబ్బు కావలెనని కోరిక వుంటే, సిటీలో 1 1 2 గంట పిక్చర్ ఉంది. ఆడిషనల్ షో వేసుకుంటే దానిమీద రు. 75 లు వేయండి. అడిషనల్ ఆదాయం రావాలనుకుంటే వీడియో లైబ్రరీస్ వున్నాయి. అనేకరకాలుగా డబ్బు సంపాదించుకోడానికి మార్గాలున్నాయి. ఆ కార్యక్రమాలను చేయండి. కాని చిన్న థియేటర్సు. పెద్ద థియేటర్సు వున్నవారు. నాలుగు బొమ్మలు వేసుకొంటే నాలుగు 75 లు రు. 300 లు దానికే పెట్టుకుంటే ఇక ఎవరుకూడా సినిమాలు ఆడరు. దానివల్ల అనేక మంది డిస్ట్రిబ్యూటర్సు నష్టపోతారు. "ఎ" క్లాస్ సినిమాల మీద ఎంత ఆదాయం వస్తున్నది? ఇక్కడ హైదరబాదులో అన్నీ కలిపినా 400 వారాలు మాత్రమే. వేస్తారు. అదే విజయవాడలో అయితే 200 వారాలు వేసుకొంటారు.మిగతాది అంతా దేశమంతా మొదలు పెట్టినా 400 వారాలు కావడంలేదు. వాటన్నిటిమీద రు. 25 లక్షలు మాత్రమే వస్తున్నది. దీని కోసము ఈ విధంగా చేయడం మంచిది కాదు. రిపీట్ చేయాలని కోరుతున్నాను. జి.ఒ. 185లో సెప్టంబరు వరకు ఇక్కడ టైం ఇచ్చారు. దీన్ని డిసెంబరు 31 వరకు యివ్వాలని కోరుతున్నాను. 31 వరకు అప్లయి చేస్తే అది వ్యాలిడ్ అవునో కాదో చూడటానికి సంబంధించిన అధికారులకు టైం వుండాలి కదా? 31 డిసెంబరు ఇయర్ ఎండింగ్ అవుతుంది. ఇయర్ ఎండింగులో ఫయినలైజ్ అయ్యేటట్లు చేయండి. ఇపుడు సేల్స్‌టాక్స్‌వారు యిం కొకటి చెబుతున్నారు. ఈ రెండూ they are not seeing eye to eye with each other. షో టాక్స్ 12 శాతం అన్నారు. ఒకటి 2 శాతం అన్నారు. యింకొకటి 10 శాతం అన్నారు. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్‌జానీ :- అధ్యక్షా, 16 లక్షల రూపాయలు రాష్ట్రం అర్థిక భారం మోస్తూ, కన్సెషన్స్ యిచ్చారు. ఇంగ్లీషు పిక్చర్స్ వచ్చేటప్పటికి వారి మీద అధికంగా భారం వేయడం జరిగింది. ఈ రాష్ట్రములో వున్న ఏకైక చీప్ ఎంటర్ టెయిన్‌మెంట్ "సినిమా" ఒక్కటే. రాష్ట్రానికి ఆర్థిక భారము రు. 16 లక్షలు పెరిగినందుకు బాధపడుతున్నాము. అలాగే మీరు ఎలాగైనా కన్సెషన్స్ ఇస్తున్నారు కాబట్టి, దయచేసి ఈ ఇంగ్లీషు పిక్చర్సుకు వేస్తున్నదాన్ని తగ్గించి, మామూలుగా ఉన్నట్లుగా వుంచితే బాగుంటుంది. మామూలు థియేటర్ల మీద కొంత భారం వేయండి. అక్కడ పరిస్థితులు కాస్త మెరుగయ్యేటట్లు చేయండి. థియేటర్లలో సదుపాయాలు ఏమీ బాగులేవు. కొన్ని థియేటర్లతో కూర్చోడానికి సరియైన సీట్లు లేరు. హైదరాబాదులో, ప్రధానమైన నగరాలలో ప్రభుత్వపరంగా సరియైన పరిస్థితులు వుండేటట్లు చూడాలని కోరుతున్నాను. అలాంటి కార్యక్రమం తీసుకుంటే బాగుంటుందని చెప్పి సెవ ముగిస్తున్నాడు.

శ్రీ కె. కళా వెంకటరావు :- అధ్యక్షా, సభ్యులు సమరసింహారెడ్డిగారు, విద్యాసాగరరావుగారు, వెంకటేశ్వరరావుగారు, జానీగారు — అందరూ చెప్పేది షో టాక్స్ గురించి, స్లాబ్ సిస్టమ్‌లో సీటింగు కెపాసిటీ గురించి, సెప్టెంబరు 30 వరకు టైం ఇచ్చారు అది డిశంబరు వరకు పెంచమని చెప్పిన ఈ మూడు ముఖ్యమైన విషయాలు కనిపిస్తున్నాయి ఇందులో షో టాక్స్ అనేది మొత్తం స్లాబ్ అనేది ఈ థియేటరు యజమానులుగా ఉండే వారికి చాలామందికి తెలుస్తుంది. ఇందులో ఇప్పుడు డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో కూడా చాలా చేంజెస్ వచ్చాయి. అందువల్ల స్లాబ్ సిస్టం వచ్చిన తరువాత కూడా అనేక మార్పులకు గురయినప్పుడు ఈ షో టాక్స్‌ను పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది అని చెప్పి గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా సీట్స్ రిడక్షన్ అనేది మూడు సంవత్సరాల నుంచి స్లాబ్ సిస్టం వచ్చింది కాబట్టి సీట్లు ఎంతవరకు రిడక్షన్ చేయాలి, హైర్‌కి ఇచ్చినప్పుడు ఎంతకు ఇవ్వాలి అని ఒకనిర్ణయానికి థియేటరు యజమానులు వచ్చిఉన్నారు కాబట్టి మరి సెప్టెంబరు 30 అంటే ఇప్పుడు మనం ఆగష్టు ఫస్ట్ వీక్‌లో ఉన్నాము ఇంకొక రెండు మాసాల వ్యవధి ఉంది. కాబట్టి వారు అప్లయిచేసి దాని గురించి ఆ టైంలో ప్రభుత్వానికి రిప్రజెంట్ చేస్తే అప్పుడు చూడవచ్చు పరిస్థితి గురించి. దీని గురించి ఎక్కువగా ఏ విషయం కనిపింకడంలేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఇంగ్లీషు పిక్చర్సు వచ్చేటప్పటికి పిక్చరికి ఒక షో కి రు 75 అని చెప్పేవారు చెప్పడం జరిగింది. ఇందులో ఒక సున్నితమైన విషయం ఉంది. అది ఏమిటంటే ఈ ఎంటరుటెయిన్‌మెంట్ టాక్స్ ప్రభుత్వం వసూలు చేయడమే కాని నూటికి 95 వంతులు లోకల్ బాడీస్‌కే ఇవ్వడం జరుగుతుంది. లోకల్ బాడీస్ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది అనేటటువంటిది ఇక్కడ ఉన్న సభ్యులందరికి తెలిసే ఉంటుంది. మరి అలాంటి పరిస్థితులలో ఉన్నటువంటి ఆర్గనైజేషను, ఉన్నటువంటి టాక్స్‌ను రీస్ట్రిక్చరు చేస్తూ మునిసిపాలిటీస్ ఎక్కువగా ఇందులో కోల్పోకుండా ఉండాలనే ఉద్దేశముతో, ఏదో ఒకవిధంగా వారికి నష్టం కలగకూడదనే ఉదేశముతో దీని మీద ఎక్కువగా విధించడం ఒక కారణమని చెప్పి మీద్వారా మనవి చేస్తున్నాము. అదే విధంగా గత రోజులలో కూడా ఏదైనా ఒక థియేటరులో హిందీ సినిమాలు, ఇంగ్లీషు సినిమాలు కంటిన్యువస్‌గా ఆడితే దానిలో తెలుగు సినిమాలు ఆడాలనే రిస్ట్రిక్షన్ ఒకప్పుడు ఉండేది, మరి అదేవిధంగా కొన్ని థియేటర్సు ఇది పెట్టడం వల్ల ఆ రిస్ట్రిక్షన్ ఉన్నా, లేకపోయినా తెలుగు సినిమాలకు ప్రయారిటీ ఇచ్చే పరిస్థితి ఈ రోజున ఏర్పడుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. ఇందులో ఏమైనా లోపాలు ఉన్నాయని భావిస్తే మూడు సంవత్సరాలకు వారందరితో ఎట్లా అయితే మనం చర్చించామో, వారందరితో సభలు, సమావేశాలు జరిపి నిర్ణయం ఎట్లా తీసుకున్నామో అలాగే తరువాత కూడా రిప్రజెంటేషన్ ఒకటి రెండు విషయాలలో వస్తే

ప్రభుత్వం పరిశీలిస్తుందని గౌరవసభ్యులకు మనవిచేస్తూ ఈ బిల్లును పాస్ చేయవల సిందిగా తమద్వారా గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు :- టాక్సు వచ్చేటప్పటికి కార్పొరేషన్‌కి 28 శాతం ఉంటే పంచాయతీ వచ్చేటప్పటికి 12 శాతం దాకా వస్తోంది. అలాగే షో టాక్సు వచ్చేటప్పటికి ఇక్కడవచ్చేటప్పటికి రు. 12 ఉంది. అక్కడికి వచ్చేట ప్పటికి రు. 2 అవుతోంది. ఈ పిక్చరుకి వచ్చేటప్పటకి రు. 75 ఉండడం పద్ధతిగా ఉందా! ఆ ప్రకారంగానే తగ్గించవచ్చు కదా!

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- రు. 6 నుంచి రు. 75 అంటే ....

శ్రీ వి. చంద్రశేఖర్ :- వీడియోలో సినిమాచూస్తే రు. 50 అంటున్నారు బాగానే ఉంది, వీడియో హాల్సు ఎవరు పెట్టుకున్నా వారి పైన టాక్సు వేయడానికి ఇది పనికి వస్తుంది. కాని 3-స్టారు, 4-స్టారు, 5-స్టారు హోటల్సు వీడియోలు పెట్టి, టి వి. లు పెట్టి హోటల్స్‌లో ఉన్న వారి నుంచి ఎక్కువ చార్జీలు వసూలు చేస్తున్నారు. అటువంటి వారిపైన చార్జి చేయడానికి దీనిలో ఆస్కారం ఉందా?

శ్రీ కె. కళా వెంకటరావు :- లగ్జరీ టాక్సు అని చెప్పి ఒకటి పెట్టాము. ఎక్కడైతే రు. 60 కన్నా రెంట్ ఎక్కువ, రూం రెంట్ ఎక్కువ వసూలుచేస్తారో వారందరిమీద లగ్జరీ టాక్సు లాస్టియరు పెట్టాము కనుక కొత్తగా పరిగణలోకి తీసు కోవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. ఇందులో మునిసిపాలిటీస్‌కి పోయేది 95 శాతం కాబట్టి వారి మీద ఇంకా అధికంగా భారం మోపాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు.

**Mr. Dy. Speaker** :- I am putting the Statutory Resolution to vote.

The question is :

,,This House disapproves the Andhra Pradesh Entertainments Tax (Amendment) Ordinance, 1988 (Andhra Pradesh Ordinance o. N8 of 1988) promulgate by the Governor on 16th May, 1988."

(Pause)

The motion was negatived and the Statutory resolution was lost.

**Mr. Dy. Speaker** :- Now, the question is ;

"That the Andhra Pradesh Entertainments Tax (Second Amendment) Bill, 1988 be taken into consideration."

(Pause)

The motion was adopted the Bill was considered.

Mr. Dy. Speaker :- I shall now put the clauses to vote.

There are no amendments to clauses 2 to 6.

The question is :

,,That clauses 2 to 6 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 6 were added to the Bill.

Mr. Dy. Speaker :- For clauses 1 there is one amendment.

Sri Kala Venkata Rao :- Sir, I beg to move :

"That in sub-section (1) of clause 1 substitute the word 'Amendment' for 'Second Amendment.'

Mr. Dy. Speaker :- Amendment moved.

The question is :

"That in sub-section (1) of clause 1, substitute the word 'Amendment' for 'Second Amendment'."

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Dy. Speaker :- The question is :

"That clause 1 as amended do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 1 as amended was added to the Bill.

Mr. Dy. Speaker :- There are no amendments to enacting formula and long title.

The question is :

"That the enacting formula and long title do stand part of the Bill."

(Pause)

Mr. Dy. Speaker :- I now request the Minister for Commercial Taxes to move the motion for passing of the Bill.

Sri K. Kala Venkata Rao ;- Sir, I beg to move :

"That the Andhra Pradesh Entertainments (Amendment) Bill, 1988 be passed."

Mr. Dy. Speaker :- Motion moved.

The question is :

"That the Andhra Pradesh Entertainments (Amendment) Bill, 1988 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## సభాకార్యక్రమము

Mr. Dy. Speaker :- I now request the Minister to move lhe Andhra Pradesh General Sales Tax (Fourth Amendment)....

(At this stage moft of the Members were seen standing in their seats)

శ్రీ కె. కళా వెంకటరావు : అయిదు నిముషాలలో అయిపోతుంది. ఇది 1987లో ఇష్యూ చేసినది. కొత్తగా వేస్తున్న టాక్స్ కాదు. యిది ఎప్పుడో 1987 మే లో అమలులోకి వచ్చినది. రాటిఫికేషన్ కొసం ఉన్నది. ఈ రోజు సభలో కంటి న్యూహన్ కోసం పెట్టుకున్నాము. అందుకోసం సభ్యులు 10 నిముషాలు సభలో కూర్చుంటే అయిపోతుంది. యిందులో కొత్తగా, పెద్దగా చర్చించవలసిన ఇష్యూ ఏమీ లేదు.

(ఇంటరప్షన్)

Mr. Dy. Speaker ;- Now the House is adjourned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned at 7-18 p.m. to meet again at 8-30 a.m. on Thursday, 11th August, 1988)